సంపుటము XVI
నెం. 5

4 సెప్టెంబరు, 1991
బుధవారము
(శక సం. 1913
భాద్ర. - 13).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1.	సభా కార్యక్రమము. ..	561
2.	ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. ..	562
3.	స్వల్పవ్యవధి ప్రశ్న. ..	594
4.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు. ..	596
5.	సభా కార్యక్రమము. ..	606
6.	రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: - ఆక్టోపాలిష్ గ్యాన్నెట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుపై కేటాయించుటను గూర్చి. ...	632
7.	సభా సమక్షములో వుంచిన పత్రము. ..	697

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1991

J.No. 182

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

పదాధికారులు

సభాపతి		శ్రీ డి. శ్రీపాదరావు
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. నరసయ్య
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ డి. చినమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీ ఏ. పద్మనాభన్
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ వి. సత్యనారాయణమూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శేషు
	:	శ్రీ బి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్నేలాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
ప్రధాన రిపోర్టర్	:	శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము: పదకొండవ రోజు)

బుధవారము, 4 సెప్టెంబరు, 1991

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం. 4734

శ్రీ టి. విజయసింహారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, నిన్న ఎన్.టి. రామారావు గారు అన్నదానికి ముందుగా ఈ సభకు క్షమాపణ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- నో. అది తరువాత. ముందు క్వశ్చన్ అవర్.

శ్రీ టి. విజయసింహారెడ్డి:- ఇది చాలా అవమానకరమైన విషయం. సభను అవమానపరచే విధంగా....

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- పర్మిషన్ లేకుండా మైక్ ఎట్లా ఇచ్చారు? ఏమిటిది?

(ఇంటరప్షన్స్)

ఇది మాత్రం అన్యాయం. ఎట్లా మైక్ ఇస్తారు?

మిస్టర్ స్పీకర్:- నో. ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. నేను పరిశీలిస్తున్నాను. ముందు క్వశ్చన్ అవర్ కావాలి.

శ్రీ టి. విజయసింహారెడ్డి:- అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:- మీకు మాట్లాడడమే తప్ప, వినడం రాదా? స్పీకర్ ఆయనకి వినరా?

శ్రీ టి. విజయసింహారెడ్డి:- ఆయన వ్యాఖ్యానించాడు....

మిస్టర్ స్పీకర్:- ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. గాని మీరు చూస్తాను.

*An asterisk before the name indicates confirmation by the member.

శ్రీ టి. విజయసింహారెడ్డి:– అతనిని సస్పెండ్ అయినా చెయ్యండి....

మిస్టర్ స్పీకర్:– అల్‌రెడీ నేను చెప్పాను. ప్రివిలేజ్ మోషన్ ఉంది. దయచేసి కూర్చోండి. Please take your seat. Do not give mike to him. If you do not understand, privilege motion also, I cannot help. Please take your seat.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇప్పుడు తీసుకుంటున్నారా? సమాధానం చెప్పిస్తారా?

మిస్టర్ స్పీకర్:– లేదు. సమాధానం చెప్పించడం లేదు. ఆ అలవాటు పెట్టరాదు. క్వశ్చన్ అవర్ ఇది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– మెన్షన్ ఎట్లా ఇచ్చారు?

మిస్టర్ స్పీకర్:– ముందే చెప్పాను. I have already said that they have given privilege motion.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారితో సమాధానం చెప్పించడంలో మాకు అభ్యంతరం లేదు. ఇది మీ ద్వారా రావాలి. మనం ప్రొసీజర్ పెట్టుకున్నాము. తరువాత వారు స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఇస్తారు.

Mr. Speaker:– That I will tell afterwards.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయపు నిధుల అపహరణ

31– *4734– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, సివెచ్. పితల్‌రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) కె. వీక్షణం (భూర్గంపహాడ్), ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):– దేవాదాయ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెంటూరు జిల్లా, కొమ్మూరులోగల శ్రీ అగస్త్యేశ్వర స్వామి మరియు శ్రీ చెన్న కేశవ స్వామి వారి ఆలయ భూముల అమ్మకము ద్వారా లభించిన సొమ్ములో రు. 10 లక్షలు, దేవాదాయ శాఖకు చెందిన ఆలయ నిర్వహణాధికారి మరియు ఇతర అధికారులు మాబుకపు ఫిక్సిడ్ డిపాజిట్ల రసీదులు చూపి కాజేసిన విషయము వాస్తవమనా;

(ఆ) అందుకు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపించెదరా?

దేవాదాయ శాఖామంత్రి (శ్రీ పి. పద్మనాభం):–

(అ) శ్రీ అగస్త్యేశ్వర దేవాలయానికి చెందిన రు. 8,37,700/–ల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన కేసు గుంటూరు దృష్టికి వచ్చింది.

(ఆ) అవునండీ. కార్యనిర్వహణాధికారిపై విచారణను ఇప్పటికే ప్రారంభించడం జరిగింది

శ్రీ పి. నాగేశ్వరరావు:– మంత్రిగారు అవునని చెప్పారు బ్యాంకులో వెయ్యకుండా, నకిలీ రసీదు వచ్చినట్లు ఏ సంవత్సరంలో కనిపెట్టారు? ఎవరినయినా అరెస్టు చేశారా? వేస్తే పేర్లు ఏమిటి?

శ్రీ పి. పద్మనాభం:– వెన్నకేశవ స్వామి దేవాలయానికి వెంకట 7 ఎకరాల 78 సెంట్లకు సంబంధించి, రు. 1,88,000 1982వ సంవత్సరంలో అన్యాక్రాంతం అయింది. అగస్త్య స్వామి దేవాలయానికి సంబంధించి 11 ఎకరాల 12 సెంట్లు అన్యాక్రాంతం జరిగింది ఇది 30.5.83లో జరిగింది. దీని విలువ రు. 12,37,700. రెండు దేవాలయాలకు సంబంధించిన డబ్బు రు. 14,19,900 బరోడా బ్యాంకులో వేసారు. 4 లక్షలు వెనక్కు తీసుకోవడం జరిగింది మిగతా రు 10,19,900 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కొత్తగా వ్యక్తిని వేయడం వల్ల, పాత వ్యక్తి మారడం వల్ల బ్యాంకులో వెయ్యలేదనేది వెల్లడి కాలేదు. దుర్వినియోగం జరగడం నిజం. అతనిని వెంటనే సస్పెండ్ చెయ్యకపోడానికి కారణాలున్నాయి. డబ్బు రాబట్టాలనే ఉద్దేశంతో ఒక నెల గ్యాప్‌ఇచ్చి, రు 3 లక్షల 13 వేలు ఎగ్గొట్టగా ఇంకా రు. 7 లక్షలకు పైగా రావాలి అవి అతని భార్య ఎరు మీద, మామయ్య పేరు మీద ఉన్నాయి. 27 ఎకరాల భూమికి రిజిస్టర్ బాండ్ పెట్టుకుని, ఆ తరువాత సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు పెట్టాము.

శ్రీ పి నాగేశ్వరరావు – ఎవరినయినా అరెస్టు చేశారా? చేస్తే పేర్లేమిటి?

శ్రీ పి. పద్మనాభం.– అరెస్టు చయ్యలేదు క్రిమినల్ కేసు పెట్టాము ఈ రోజు వాయిదా ఉంది

శ్రీ పి నాగేశ్వరరావు:– 1982లో జరిగింది. మన నొమ్ము తింటే ఎరే పెరగదు భగవంతుడి నొమ్ము కూడా తింటుంటే ఎట్లా? మంత్రిగారి మీద ఏమీ లేదు అయినా నాకు తెలుసు. 10 సంవత్సరాలయినా కూడా ఇంత వరకూ అరెస్టు కాకుండా ఉన్నారంటే, ఎంత ఇన్‌ఫ్లుయెన్స్ గల వ్యక్తులు? డబ్బు తిని, పదేళ్లయినా, అట్లాగే ఉన్నారు అరెస్టు చెయ్యకపోతే, ఇప్పటికయినా చేస్తారా? పేర్లు కావాలి

శ్రీ పి. పద్మనాభం.– 1983వ సంవత్సరం .

శ్రీ పి. నాగేశ్వరరావు:– కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నప్పుడే ప్రారంభం అయింది 1982 నుంచే ఉంది.

శ్రీ పి పద్మనాభం.– 1983వ సంవత్సరం నుంచి మొదలయింది

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇంతకుముందు వారు 1982 అన్నారు 1983లో కాదు ఒకటి స్టార్ట్ అయింది.

మిస్టర్ స్పీకర్:– క్రిమినల్ కేసు పెట్టారు ఎవరినయినా అరెస్టు చేశారా? చేస్తే పేర్లేమిటి అని అడుగుతున్నారు.

శ్రీ పి. పద్మనాభం:– అర్థమయింది. క్రిమినల్ కేసు పెట్టాము. దానిమీద ఇన్వాళ్ళాయిదా ఉంది విషయం ఇన్వాళ్ళ తేలుతుంది.

మిస్టర్ స్పీకర్:– పేర్లు ఉంటే లిస్టు ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– 10 లక్షలు తిన్నారని చెప్పారు. అరెస్టు చేయమంటే చెప్పారు. 10, 11 సంవత్సరాలయింది

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– అతని దగ్గర నుంచీరికవరీ చేసారంతే. ఆయన భూములను కూడా జప్తు చేసుకుంటున్నారు. ఇది అయినతరువాత ఇన్వెస్టిగేషన్ ప్రారంభించిన తరువాత అరెస్టు చేస్తారు. ప్రాసిక్యూషన్ మొదలు పట్టారు. If he is proved guilty automatically arrest will follows.

శ్రీ పి. నాగేశ్వరరావు:– 1982లో జరిగింది. 10 సంవత్సరాలయింది.

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి:– 10 సంవత్సరాలు కాదు. పూర్తిగా చదవండి 10 సంవత్సరాల నుంచే ప్రారంభించి ఆయన చాలా కేర్‌ఫుల్‌గా ఫోర్జరీ చేసి ఎఫ్.డి.ఆర్.ఎ వడ్డీ కట్టినందువల్ల బయటకు రాలేదు. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాత 1990 సెప్టెంబరులో తరువాత వచ్చినాయన దీనిని బయట పెట్టారు. చాలా జాగ్రత్తగా చేసాడు దీనిని. అందువల్ల పోయిన మనీ రాబట్టే దానికి మొన్ననే క్రిమినల్ కేసు ప్రాసిక్యూషన్ మొదలు పెట్టాము. అందువల్ల 10 సంవత్సరాల నుంచీ కాదు యాక్షన్ మొన్ననే మొదలు పెట్టాము. తరువాత ఎంక్వయిరీ చేసి యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ పి నాగేశ్వరరావు:– హూ ఆర్ ది పర్సన్స్ ఇన్వాల్వ్‌డ్?

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి:– ఇ.ఓ ఒక్కరే. పేరు వి. వెంకటేశ్వర్లు.

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి:– ఈ దేవుడి సొమ్ము కాజేయడం 1982 నుంచీ ప్రారంభించాడు. భూములు విక్రయించుకుంటూ కాజేసుకుంటూ, తినుకుంటూ ఉన్నాడు. ఇప్పటికి సుమారు 9, 8 సంవత్సరాలయింది. కేసు రిజిస్టరయిందని ముఖ్యమంత్రి చెప్పారు. గౌరవనీయ ఎండోమెంట్సు మంత్రిగారు చెప్పారు. కేసు రిజిస్టరయిన తరువాత సంవత్సరాల తరబడీ డబ్బును కాజేసిన వారిని అరెస్టు చేయకుండా ఎవరయినా ఉంచుతారా?

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడే దానికి జవాబు చెప్పారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఇప్పటికయినా అరెస్టు చేసేందుకు ముఖ్యమంత్రిగారు ఇక్కడ నుండీ ఆదేశాలు ఇస్తారా?

Mr. Speaker:- When he feels it necessary he will issue instructions to arrest. ఇప్పుడే వచ్చింది ఆన్సర్. మీరు వినిఉంటే అడిగేవారు కాదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నాగేశ్వరరావుగారిని సమాధానం చెప్పమనండి వారికి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ఎంత స్మార్ట్ ఉన్నారో అర్థం చేసుకుంటున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు నాగేశ్వరరావుగారిని సమాధానం చెప్ప మంటున్నారు. ఆయన మంత్రి కాదు. ఇక్కడ సంబంధిత మంత్రి ఉన్నారు. ముఖ్యమంత్రి ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- మీ రెస్పూక్తికి వచ్చి చెబుతున్నాను. నాగేశ్వరరావుగారు ఈ ప్రశ్న అడిగినప్పుడు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- దేవుని సొమ్ముని సంవత్సరాలనుంచీ మింగేసిన, కాజేసిన వ్యక్తిని ఇప్పటికీ అరెస్టు చేయని కారణం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- క్రిమినల్ కేసు ఉంది. ప్రూవ్‌కాగానే చేస్తామన్నారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అయన్ని అరెస్టు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:- అన్నిటికీ ఆన్సర్ ఒక్కసారే వస్తుంది.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, దేవుడు కనికరించినా మన చట్టం కనికరించ కూడదు. ఒకటవ ప్రశ్నకు ఫిక్సెడ్ డిపాజిట్ బూటకం చేసారా అంటే ఎస్ అన్నారు. దేవుడు ఉన్నాడో లేదో తెలియదు కానీ ప్రభుత్వాన్ని మోసం చేసాడు. దేవుడ్ని మోసం చేసాడు. డబ్బును కాజేసాడు. ఈ రెండు నేరాల క్రిందా ఇవ్వవలసిన శిక్ష ఏమిటి? ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది?

మిస్టర్ స్పీకర్:- క్రిమినల్ యాక్షన్ తీసుకున్నారు. కేసు బుక్ అయింది. నౌ ఇ షల్ గో టు నెక్స్ట్....

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- మంత్రిగారు సమాధానం చెబుతూ ఇవ్వాళ కోర్టులో వాయిదా ఉందీ తెలుస్తుందీ అన్నారు. మంత్రిగారే జవాబు చెబుతున్నారో లేక ఆ భగవంతుడే చెప్పిస్తున్నాడో కానీ అర్థం కావడం లేదు. కానీ ప్రతిసారీ ఇలాగే అవతోంది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రాసిక్యూషన్ అయిన తరువాత అరెస్టు చేయడం అంటూ ఉంటుందన్నారు. నేను కూడా మీ ద్వారా అడుగుతున్నాను. ఫోర్జరీ చేసి, చీటింగ్ చేసినతనికి మీరు బేడీలు పెట్టించడానికి అభ్యంతరం ఏమిటి? It is clearly established. You arrest him. Prima facie is there. He has forged. ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్సు ఇన్ని లక్షల డబ్బులు తీసుకుంటే ఒక్కసారి సంకెళ్ళు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు - మీరు కూడా పాపం భగవంతుని కటాక్షాల కొరకు ఉంచారు అతనికి ఒక్కనాటికి పంకెక్కు చేయండి ఇదేమిటి?

Mr. Speaker:- You are also a senior advocate. You know it very well.

Sri Ch. Vidyasagar Rao:- Prima facie is established and you punish him. అయనను జైలులో పెట్టండి

Mr. Speaker:- Suspension is not a punishment and you know it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు - సస్పెండయిన ఆఫీసర్‌ను రీ ఇన్‌స్టేటు చేసుకుని తరువాత ప్రమోషన్ ఇవ్వండి అవన్నీ జరుగుతున్నాయి ప్రభుత్వంలో ఒక్కసారి అరెస్టు చేయండి అరెస్టు చేసి జైలుకు పంపించండి ఇంత అన్యాయం అయితే ఎట్లా సర్? ఇన్ని లక్షల మోసం చేస్తే, బీటింగ్ చేస్తే 420 అఫెన్సు కమిట్ చేస్తే యు ఆనర్ హిమ్ అసెంబ్లీలో ఆ మహాశయుని పేరు తీసుకుని మేము బాదర్ కావాలా? You honour him. Since Prima facie is there you arrest him. I expect the Hon'ble Chief Minister to tell that he will be arrested immediately.

Mr. Speaker:- He assured that action will be taken definitely.

శ్రీ పి పద్మనాభం - క్రిమినల్ కేసు పెట్టాము ఇవ్వాళ వాయిదా అయిన తరువాత చూసి యాక్షన్ తీసుకుంటాము

(Interruptions)

Mr. Speaker:- He will take action today.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.- మంత్రిగారు పోయి హాజరయ్యేటట్లుగా ఉన్నారు ఆ వాయిదాలకు

శ్రీ పి పద్మనాభం - తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము

(Interruptions)

Mr. Speaker:- He said that he would take action. Next Question.

శ్రీ సిహెచ్ విరల్‌రెడ్డి - మీరు అతనిని అరెస్టు చేస్తారా?

(జవాబులేదు)

పట్టాదారు పాసు పుస్తకములు

32-

*5015- సర్వశ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర), పి రామయ్య (నిడుమోలు), కె రాములు (ఇబ్రహింపట్నం), కె బొజ్జి (భద్రాచలం) - రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయము తెలిపెదరా

రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ఎప్పటిలోగా ఇస్తారు, ప్రస్తుతమావిషయం ఏదశలోనున్నది?

రెవిన్యూ శాఖ మంత్రి (డాక్టర్ సి.ఎల్ రవీంద్రారెడ్డి) -

హక్కుల రికార్డును ఎప్పటికప్పుడు తాజాపర్చడం పాసుపుస్తకాలు జారీ చేసే పని వ్యాదరాబాదు జిల్లా మినహా మిగిలిన 22 జిల్లాలలో జరుగుతున్నది 14,022 గ్రామాలలో ముసాయిదా హక్కుల రికార్డును ప్రచురించడం జరిగింది కాగా 28,306 గ్రామాలకుగాను 15.7 1991 నాటికి 9,625 గ్రామాలలో హక్కుల రికార్డును ఖాయ పర్చడం జరిగింది పాసుపుస్తకాలలో చేసే కొన్ని నమోదులకు సంబంధించి హక్కుల రికార్డు పట్టనికి కొన్ని సవరణలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) - 28 వేల గ్రామాలకుగానూ 9 వేలు ఇప్పుడు మూడు సంవత్సరాలలో పూర్తి అయ్యాయి ఇది 1989-90 డిసెంబరుకు పూర్తి అవుతుందని చెప్పిన కార్యక్రమం 1991 సెప్టెంబరు వచ్చేవరకు 9 వేలు పూర్తి అయ్యాయి. ఇంకా మూడు భాగాలు పూర్తికావాలి ఈ లెక్కన ఇంకా 9 సంవత్సరాలు పడుతుంది అసలు ఎంక్వయిరీ వాలా సిదానంగా జరుగుతోంది. దీనికొరకు గత సంవత్సరం జమాబందీ అపారు ఈ సంవత్సరం జమాబందీ కూడా చేసున్నారు. ఇది ఒక భాగం రెండవది ఈనాడు ఈనాందారు అబాలిషన్ యాక్ట్ క్రింద పాస్ బుక్‌లు ఇవ్వడం లేదు ఈనామ్‌దారులను పట్టాదారులను చేయకుండా, రికార్డ్ ఆఫ్ రైట్స్ తయారు చేయడం లేదు. వాళ్లకు అన్యాయం జరుగుతున్నది కేవలం కబ్జాదారులుగా చూపిస్తున్నారు. దీనివల్ల వాళ్లకు గ్రామీణ పేద ప్రజలకు అప్పు దొరకని పరిస్థితి ఉంది 5, 6 సవరిస్తూ అసలు గొడవ లేకుండా చేస్తామన్నారు చేసారా? అది ఎంక్వయిరీ అవుతోంది ఎంత కాలంలో పూర్తి చేస్తారు? ఏ తేదీకి పూర్తి చేసి రైతులకు పాస్ బుక్‌లు ఇస్తారు

Mr. Speaker:- Gist is not necessary. Question is necessary.

డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి - 1991 నాటికి పూర్తికావాలి చేరియస్ ఎఫెక్ట్‌వల్ల జనరల్ ఎలక్షన్సువల్ల, స్ట్రైక్లనువల్ల, కొంచెం ఆలే అయింది మేనువ్వెల్ కమిషనర్ ఫర్ సర్వే అండ్ సెటిల్‌మెంట్ కొన్ని ఎమెండ్‌మెంట్స్ ప్రాసెస్ చేసారు ఆ పరిశీలనలో ఉన్నాయి

శ్రీ కె. బొజ్జి:– మంత్రిగారు చెప్పిన 26 వేల గ్రామాలకు గానూ 9 వేల గ్రామాలకు ఇచ్చారని అన్నారు. ఈ 6 నెలలలో మిగతా గ్రామాలకు ఎట్లా ఇస్తారు? పాస్‌బుక్స్ లేనందువల్ల గ్రామాలలో చాలా గొడవలు జరుగుతున్నాయి. ఎప్పుడిస్తారు? ఎట్లా ఇస్తారు?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– జాప్యం జరిగిన మాట వాస్తవమే. 6 నెలలలో పూర్తి కాదు. 9వ తేదీన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో రెవ్యూ చేయడానికి ఒక మీటింగు జరపడానికి నిర్ణయం అయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈనామ్‌దారుల రైతుల పట్టా విషయం.....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మొన్న రాఘవరెడ్డిగారు ఒక క్వశ్చన్ వేసారు. దానికి ఎమెండు చేయడం జరుగుతోంది.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- The main question, itself, is what is the time-limit by which the first Pattadar Pass-books will be supplied to the ryots. మంత్రిగారు సమయం అంచనా కూడా ఇవ్వలేదు. So, can he kindly tell by what time the passbooks will be made available to the ryots?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఎమెండుమెంటు ఒకసారి క్యాబినేట్‌లో చర్చించాలి.

Sri. P. Ashoka Gajapathi Raju:- Sir, please read the amendment. With their answer do you agree? Though this is a big problem it has to be done within the reasonable time.

Mr. Speaker:- Within the scheduled time - he said.

Sri P. Ashoka Gajapathi Raju:- What is the scheduled time? Please tell us.

Mr. Speaker:- He said that within the time-limit they are going to do it.

Dr. D.L. Ravindra Reddy:- As early as possible, Sir.

Sri P. Ashoka Gajapathi Raju:- This is unfair, Sir. Is it the scheduled time?

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, మంత్రివర్యులు పాత పుస్తకాలలోని కొన్ని నకళ్లకు సంబంధించిన హక్కుల చట్టాన్ని సవరణ చేస్తామన్నారు. ఆ సవరణలు ఎన్ని?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– సవరణలు ఏడువున్నాయి. కమిటీకన్ సర్వే ఆఫ్ సెటిల్‌మెంట్‌కు వ్రాసి పంపించాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– తెలంగాణాలో ఒక సామెత వున్నది. కోతి పుట్టిన వీధి భాగవతం ప్రారంభం చేసిన సందర్భంలో ఆ వూరిలో వున్న పెద్ద రెడ్డిగారు చనిపోతే ఆ రెడ్డి వచ్చి మొదలు పెట్టమని మరల ప్రారంభం అయింది. అయితే ఎవరు సంపించిన సమరసింహారెడ్డిగారు పోయినసారి రెవిన్యూ మినిష్టర్‌గా వున్నప్పుడు నేను వెంటనే ప్రతిపక్షాల సమావేశం ఏర్పాటు చేసి ఎలాగయినా ఈ సంవత్సరంలో ఇచ్చేస్తామని మంచి పథంగా ఆయనకు వున్న అనర్గళమైన ఉపన్యాసముల ద్వారా వివరించారు. మరల మొదటికి వచ్చింది. అందుకని సవరణల స్వభావం చాలా కీలకమైనది. అప్పులు దొరకాలంటే ఇంతకంటే మంచిది లేదని అందరం పెద్ద ఎత్తున చెప్పాము.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– జ్ఞాపకం పరిగిన మాట వాస్తవమే. సవరణలు పరిశీలనలో వున్నాయి. ఆ సవరణలు అయిన తరువాత తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– మీటింగు అయింది. కానీ మంత్రిగారు సమాధానం చెప్పడంలో అసంపూర్ణంగా వున్నది. సవరణలు వున్నాయన్నారు. అందులో స్టాంపుడ్యూటీ ఎగ్జంప్షన్ కూడా ఒక సవరణ. స్టాంప్ డ్యూటీ ఎగ్జంప్షన్ చేయకపోతే రుణాలు పెట్టేవారు. పాసు పుస్తకాలు రావు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– సవరణలు, ఏడు వున్నాయి. వాటిని కూడా పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎప్పటికల్లా పాసు పుస్తకాలు ఇస్తారు?

మిస్టర్ స్పీకర్:– త్వరలో ఇస్తాము.

హైదరాబాదు నగరంలో నీటి రేట్ల పెంపుదల

33–

*4440– సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), బి. చిన్నారెడ్డి (పరిగి), పి. జగన్నాయక్ (ములుగు):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిసెదరా:

(అ) అక్రమ కుళాయిలద్వారా వాడుకుంటున్న మంచి నీటి ఖర్చును భరించే నెపంతో హైదరాబాదు నగర నీటిసరఫరా మరియు మురుగు పారుదల సంస్థవారు గత సంవత్సరములో కనీస రేటు రు. 10/– నుండి రు. 30/– లకు పెంచిన విషయము మరియు ప్రస్తుతం అమలులోనున్న రేట్లపై 20 శాతం సర్‌ఛార్జీలను విధించవలసి యొచిస్తున్న విషయం వాస్తవమేనా;

(అ) సదరు సంస్థవారు సంవత్సరంలో ఎన్నిసార్లు త్రాగునీటికై వెడుదల చేస్తున్న మంచినీటి పరిమాణం, మీటర్ల ద్వారా బిల్లులలో చూపుతున్న మంచి నీటి పరిమాణం అంచనాలు ఆ సంస్థవద్దకలవా; అయినచో, మీటర్ల ద్వారా కాకుండా వినియోగించబడుతున్న మంచినీటి పరిమాణమెంత;

(ఇ) అట్లు పెంచిన రేట్లవల్ల, సర్‌ఛార్జీలవల్ల వొందిన మొత్తాన్ని వనరులను పెంపొందించుకొనుటకు మరియు క్రొత్త పనులను చేపట్టడానికి వినియోగిస్తున్నారా; అయినచో వివరాలేమి;

(ఈ) క్రొత్త ప్రాంతాలలో మంచినీటి వసతి కల్పించడానికై ప్రస్తుత వినియోగ దారులపై ప్రస్తుతం అమలులోనున్న నీటి రేటును పెంచడం, అదనపు పన్నును విధింపటంలో గల ఔచిత్యమేమి?

మునిసిపల్ పరిపాలనా శాఖమంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):–

(అ) హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల బోర్డు 1.11.1989 నుండి అమలులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1987 సంవత్సరంలో గృహ ఆవరణలకు నీటి సరఫరా రేట్లను 27.11.87 తేదీ ఎం.ఎస్.నెం.953 జి.ఓ.లో నిర్ణయించింది. 1981 సంవత్సరంలో నిర్ణయించిన రు 10/– కనీస రేట్లను 1.12.87 నుండి నెలకు 30 రూపాయలకు పెంచుతూ ఈ జి.ఓ.లో ఉత్తరువు చేయడమయింది. అక్రమ వినియోగంవల్ల వచ్చే నష్టాలను భర్తీ చేయటానికి ప్రస్తుతం వున్న రేట్లపై సర్‌చార్జి విధించే ప్రతిపాదన ఏదిలేదు. బోర్డు, నీటి చార్జీల బిల్లుల మొత్తంలో 20 శాతాన్ని ప్రస్తుతంవున్న మురుగునీటి పారుదల కాలవలను నిర్వహించటానికి, ప్రధాన పనులకు అయ్యే ఖర్చులను భరించటానికిగాను "మురుగునీటి పారుదల సెస్సు"గా విధిస్తున్నది. 1989, హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు నీటి పారుదల బోర్డు చట్టంలోని నిబంధనలననుసరించి ఈ లెవీ విధించడమయింది.

(ఆ) ప్రస్తుతం మూడు మెయిన్‌లద్వారా విడుదల అయిన నీటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:–

1)	ఉస్మాన్‌సాగర్	—	25 ఎంజిడి
2)	హిమయత్‌సాగర్	—	20 ,,
3)	మంజీర	—	45 ,,
			90 ,, –

బాగా పాతవైన 5711పైగా మీటర్లు బిగించని గృహ సర్వీసు కనక్షన్లు, 4300 పబ్లిక్ కుళాయిలు వున్నాయి. మీటర్లు బిగించని ఒక్కొక్క ఇంటి కనక్షనుకు రోజుకు 100 గాలన్ల నీరు, పబ్లిక్ కుళాయిలకు ఒక్కింటికి రోజుకు 480 గాలన్ల నీరు సరఫరా అవుతుంది. మీటర్లు బిగించనందున వాస్తవంగా ఎంతనీరు సరఫరా అవుతున్నది లెక్కించలేము.

(ఇ) లేదండీ.

(ఈ) పెరిగిన వార్షిక నిర్వహణ పనులను వ్యయాన్ని భరించటానికి, ప్రస్తుతం వున్న నీటి సరఫరా పనులను నిర్వహించటానికి, మంజీరా 3వ దశను త్వరితంగా పూర్తి చేయటానికి అంతర్గత పనులను సమకూర్చుకొనటానికి 1987 సంవత్సరంలో గల పినియోగ వర్గం నీటి టారిఫ్‌ను సవరించటం జరిగింది. సవరించిన రేట్ల ప్రకారం ఇప్పుడు అయిన మొత్తం ప్రస్తుతం వున్న నీటి సరఫరా విధానాలను నిర్వహించటానికి సరిపోతున్నది. మంజీర 3వ దశ, 1వ దశ పనులు పూర్తి చేయటానికి అయ్యే ఖర్చును, నీటి సరఫరా సరిగా జరగని, అమలుజరగని ప్రాంతాలకు పైపులైన్లను వేస్తకించటానికి రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చే నిధులనుండి ఖర్చు చేయటం జరుగుతున్నది

శ్రీ జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, రెండవ ప్రశ్నకు సంబంధించి హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు మూడు మెయిన్ల ద్వారా 90 ఎం.జి.డి. పరిమాణం కలిగిన మంచి నీటి సరఫరా జరుగుతున్నదని గౌరవ మంత్రివర్యులు చెబుతున్నారు. ఈ 90 ఎం.జి.డి. మరిమాణం కలిగిన మంచి నీరు సరఫరా చేయడానికి ఈ మెట్రోపాలిటిన్ వాటర్ వర్క్స్ వాళ్లకు ఎంత ఖర్చు అవుతున్నది? అదే మాదిరిగా ఈ వాటర్ సప్లయ్ ఇచ్చిన తరువాత వినియోగదారుల నుంచి కలెక్షన్ చేస్తున్న బిల్లుల ద్వారా సరిపోయే డబ్బు మనకు వస్తుందా, లేదా? పబ్లిక్ టాప్స్ గురించి ఎవరిపైన ఛార్జ్ వేసే అవసరం ఉండదు. కానీ 5,711 ఆన్ మీటర్డ్ కనెక్షన్స్ వలన ప్రతి దినానికి 5,71,100 గ్యాలన్ల నీరు మనం ఉచితంగా సప్లయి చేస్తున్నాము కాబట్టి వాళ్లపైన మీటర్లు ఏర్పాటు చేసి నెలనెలా చార్జెస్ కలక్షన్ చేయడానికి అవకాశం వున్నది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:–ఇప్పుడు వాటర్ సప్లయ్ సిస్టంకు మొత్తం ఎంత ఖర్చు అవుతుందని చిన్నారెడ్డిగారు అడిగారు. ఇప్పుడు సాలరీస్ అండ్ వేజెస్ క్రింద రు. 465.71 లక్షలు పోతే పవర్ ఛార్జెస్ క్రింద రు 369.60 లక్షలు, కెమికల్స్‌కు రు. 40.17 లక్షలు, మరి రిపేర్స్‌కు, మెయిన్‌టినెన్స్‌కు రు. 234.28 లక్షలు మీగతా ఖర్చులు రు. 17.05 లక్షలు, మొత్తం రు. 1126.55 లక్షలు ఖర్చు చేస్తున్నాము.

శ్రీ జి. చిన్నారెడ్డి:– మనం సప్లయ్ చేయడానికి ఎంత ఖర్చు పెడుతున్నామో అంతా తిరిగి మనం పొందగలుగుతున్నామా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఇప్పుడు మనకు రెవిన్యూ వచ్చేది 2162.73 లక్షలు, ఇప్పుడు మనకు ఖర్చు అయేది 2198.36 లక్షలు. If you want me to read the details, I will read out the details.

Mr. Speaker:- Not necessary. The total expenditure figure is enough.

శ్రీ టి. బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్ష, డ్రైనేజ్ అనేది హైదరాబాద్ మునిసిపాలిటీలో ఉంది. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ మరియు సివరేజ్ బోర్డు వచ్చిన తరువాత కూడా

మున్సిపల్ సెస్ చార్జీలు వసూలు చేస్తున్నాము. మెట్రోవాటర్ వచ్చిన తరువాత 20 పర్సంట్ డ్రయినేజ్ సెస్ వసూలు చేస్తున్నాము. ఈ రకంగా రెండు డిపార్ట్‌మెంట్ల ద్వారా వసూలు చేయడంవలన ప్రజలకు ఇబ్బందులు జరుగుతుంది. ముఖ్యమంత్రిగారిని కూడా పదేపదే కోరడం జరిగింది. ఏదో ఒక డిపార్ట్‌మెంట్ ద్వారా వసూలు చేయమని. సివరేజ్ బోర్డు చేయాలని, కార్పొరేషన్ రద్దుచేయాలని తమద్వారా మనవి చేస్తున్నాను. ఈ కొత్త హైదరాబాద్ ట్విన్ సిటీస్ నాళ్లకు నీళ్లు అందడం లేదు. కొత్త లైన్లు వేయడంలేదు. ఒక్కరూపాయి కూడా కార్పొరేషన్లకు లేదు. కొత్త లైన్లు వేయడం కానీ రీమోడలింగ్ చేయడానికి హడ్కోకు కొన్ని కోట్ల రూపాయలు పంపారు. హడ్కోవారు శాంక్షన్ చేశారా? ఎప్పుడు పనులు ప్రారంభం చేస్తారు? వర్క్స్ ఎన్ని శాంక్షన్ అయినాయి? ఎప్పుడు శాంక్షన్ చేస్తారు? ఎప్పుడు ప్రారంభం అవుతుంది? క్వశ్చన్ సస్ రద్దు చేయాలని కోరుతున్నాను.

Sri M. Narasimha Reddy:- Sir, the M.C.H. was asked not to collect the Drainage Cess.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఈవేళ కూడా చేస్తున్నారు. 6 పర్సంట్ చేస్తున్నారు.

Sri M. Narasimha Reddy:- They will be asked not to collect it. The Sewerage Cess is 20%. We are getting only Rs. 17 lakhs. The expenditure is Rs. 560.40 lakhs. That is borne by the Government.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ముందు హడ్కో స్కీమ్ విషయం చెప్పండి. హడ్కో స్కీమ్‌కు లోన్ వస్తుందా? హడ్కో లోన్ యిస్తే పనులు చేస్తామంటున్నారు వాళ్లు. (కంట్రాక్టర్స్) లోన్ ఎప్పుడు యిస్తారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- హడ్కో నుండి కాదు. వరల్డ్ బ్యాంక్‌నుండి 67 కోట్ల రూపాయలు హడ్కో..... Rs. 67 crores are ear-marked to HUDCO for taking up repair works to sewerages. 16 schemes are in progress.

శ్రీ ఎం. ఏంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, ఇప్పుడు వాటర్ కంజంప్షన్ రేట్లు 10 రూపాయలు నుంచి, 30 రూపాయలకు పెంచారు. నగరానికి నీటి సరఫరా విషయంలో మునిసిపల్ శాఖమంత్రిగారు, సింగూరుప్రాజెక్టు జిల్లాలు ప్రధానంగా హైదరాబాద్ మంచినీటి కోసం తీసుకుంటాము అనే ప్రకటన చేస్తూ భారీ పరిశ్రమల శాఖామంత్రిగారు అవి ప్రధానంగా వ్యవసాయానికి ఉద్దేశించామనీ, తాత్కాలికంగా సరఫరా చేయడం జరుగుతుందనీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకూ మాత్రమే ఇవ్వడం జరుగతుందని చెప్పారు. ఏది నిజం? దయచేసి మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి – నేను సింగూరు పిళ్ళినప్పుడు వాటర్ లెవెల్ 518 25 మెయిన్‌టెయిన్ చేస్తానే కానీ నీరు ట్విన్ సిటీస్‌కు తీసుకు రాగలుతాము అని ఇరిగేషన్ ఇంజనీరు చెప్పడం జరిగింది. ఇరిగేషన్‌కు కావాలన్నా, లేకపోతే మనం వేసవికాలం వరకు 520 అప్పెన 20.4 మెయిన్‌టెయిన్ చేస్తేనే వేసవికాలానికి హైదరాబాద్‌కు సరఫరా చేయడానికి వీలవుతుంది. సెంట్రల్ వాటర్ కమీషన్ వారి ఆదేశాల మేరకు 518.25 ఉండాలి గత సంవత్సరం గేట్ కొలాప్స్ అయింది. ప్రెస్‌వాళ్ళు అడిగితే, ప్రస్తుతం ఈ సింగూరు నుండి ఇరిగేషన్‌కు యివ్వడానికి వీలు కాదు. పర్మినెంట్‌గా హైదరాబాద్ సిటీకి అరేంజ్ చేసిన తరువాత అప్పాజెక్టు ఇరిగేషన్‌కు పోతుంది.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న నెం. 34 (3995) వాయిదా వేయబడినది)

నాబార్డ్‌వారు ఋణాలనిమ్ముటకు నిరాకరించుట

35–

*4344– సర్వశ్రీ ఎన్. వంద్రబాబునాయుడు (కుప్పం), జి. ముద్దుకృష్ణము నాయుడు (పుత్తూరు), ఎన్. యతిరాజారావు (చెన్నూరు), ఎం. రఘుమారెడ్డి (నల్గొండ) – సహకార శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయముల తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని సహకార సంస్థలకు నాబార్డు ఇక ముందు ఋణాలనిమ్ముటకు నిరాకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణాలేమి; ఈ పరిస్థితిని ఎదుర్కొనటానికి తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యలేవి?

సహకార శాఖామాత్యులు (శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి):–

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు ఇక్కడ అలువంటిది ఏమీ లేదన్నారు. కానీ స్టేట్ గవర్నమెంట్‌వారు సబ్సిడీ ఇస్తున్నారు. 11 పర్సెంట్ మీద అయిదున్నర పర్సెంట్ యింటరెస్ట్ మీద రిబేట్ యిస్తున్నారు అది యిస్తే లోన్ యివ్వము అనిచెప్పిన మాట వాస్తవమేనా? అయితే, ఈ సంవత్సరం ప్రభుత్వం ఆరున్నర పర్సెంట్ రిబేట్ యిస్తుందా, లేదా? నాబార్డ్‌లోను ఈ సంవత్సరం ఎంత రిలీజ్ చేశారు?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి – స్పీకర్ సర్, ఈ ప్రశ్నలో నాబార్డ్ క్లైనాన్స్ అపివేసిందా అంటే లేదన్నాను. ఎందుకుంటే అయిదున్నర పర్సంట్ రిబేట్ అనేది – It is a continuous process. Till the Government takes a decision, it is an on-going programme i.e., the incentive on interest

rebate is concerned. కాబట్టి ప్రస్తుతం అయిదున్నర పర్సంట్ ఇన్సెంటివ్ రిబేట్ కొనసాగుతుంది. రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోవచ్చు. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ రిబేట్ ఇన్సెంటివ్ కంట్రిబ్యూషన్ 10 కోట్ల 95 లక్షల రూపాయలు ఎపెక్స్ బ్యాంకులో జమకట్టడం జరిగింది. ప్రిలిమినరీ కోపరేటివ్ నొట్లలో ఫక్షనింగ్ జరుగుతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఈ సంవత్సరం ఎంత లోన్ యిస్తున్నారు? ఎన్ని కోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తున్నారు?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– నాబార్డ్ రీఫైనాన్స్ అనేది మన రీపేమెంట్‌ను బట్టి వుంటుంది. 1990–91 ప్రకారం నాబార్డ్ నామ్స్ ప్రకారం మనం రీపే చేసిన తరువాత, the limit sanctioned is Rs. 341.25 crores.

శ్రీ యన్. యతిరాజారావు:– అధ్యక్షా, నాబార్డ్ నుండి రాష్ట్రానికి వచ్చేది ఎంత? అన్ని జిల్లా బ్యాంకులు నాబార్డ్ రీఫైనాన్సింగ్‌కు క్వాలిఫై అయినవా లేదా? అయిదున్నర శాతము రిబేటు అనేది తెలుగు దేశము ప్రభుత్వం హయాములో ప్రవేశపెట్టబడింది. దానిని, నాబార్డ్ వారు ఫైనాన్సియల్ డిసిప్లిన్ వుండదనే దృష్టితో కొద్ది రోజులు ఆపుజేయడం జరిగింది. దానిని తిరిగి ఏ విధంగా యిప్పుడు అమలుపరుస్తున్నారు? రైతులు కట్టేటి, అయిదున్నర పర్సంటు మినహాయింపు చేసుకొని కట్టాలా లేకపోతే కట్టిన తరువాత తిరిగి యిస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– నాబార్డ్ గ్రైడులైన్సు ప్రకారము రైతులు ఇంటరెస్ట్ పూర్తిగా కట్టి తరువాత తిరిగి రీయింబర్స్ చేయవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా ఏ కోఆపరేటివ్ యినిస్టీట్యూషన్సు అయితే లోన్స్ తీసుకుంటున్నాయో ఆ యినిస్టీట్యూషన్స్ ద్వారా ఆ రిబేటు సబ్సిడి డిస్ట్రిబ్యూట్ చేయడానికి వీలు లేదనేది నాబార్డ్ నిబంధనల ప్రకారం వుంది. మనకు వున్నటువంటి రాష్ట్ర కర్షక పరిషత్తు ద్వారా యీ యింబరెస్ట్ సబ్సిడిని రీయింబర్స్ చేయాలనుకున్నాము. ఇప్పుడున్నటువంటి సెటప్‌లో మనము వాటి ద్వారా రీయింబర్స్ చేయలేము కాబట్టి....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కర్షక పరిషత్తు లేదు, కేబినేట్‌లో డిసిషను తీసుకున్నారు గదా.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– ఇంటరెస్ట్ సబ్సిడి ఇచ్చే అవకాశం లేదు కాబట్టి....

శ్రీ యన్. యతిరాజారావు:– నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. రైతులు అయిదున్నర పర్సంటు మినహాయింపు చేసుకొని కట్టవచ్చా లేకపోతే దానిని రిఫండ్ చేయడానికి ఏమైనా మార్గం వుందా? మంత్రిగారు కర్షక పరిషత్తు అంటున్నారు. ఇంత వరకు కర్షక పరిషత్తు ద్వారా జరుగలేదు. ఇప్పుడు జరిగే అవకాశం లేదు. అయిదున్నర శాతం రైతులకు వచ్చే సౌకర్యం మీరు తిరిగి యిచ్చారా లేదా? ఇస్తే ఎంత మంది రైతులకు

యిచ్చారు? ఎంత మందికి రియంబర్స్ చేశారు? అన్ని జిల్లా బ్యాంకులు క్యాలిఫై అయినవా లేదా? మొత్తం రాష్ట్రానికి ఖరీఫ్, రబీ కలిపి నాబార్డ్ నుండి ఎంత లోన్ యిస్తున్నారనేది చెప్పాలి.

Sri V. Rambhupal Chowdary:- I will give replies to all the supplementaries raised by Yethirajarao. Let him have patience. నారు మొట్టమొదట అడిగింది - నాబార్డ్ రీఫైనాన్స్ క్రింద ఎన్ని డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్సు వున్నవనేది - Except Kurnool - It attracts section 11. కర్నూలు డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంకు తప్ప మిగతా అన్ని 21 డిస్ట్రిక్ట్ బ్యాంకులు నాబార్డ్ రీఫైనాన్సింగ్‌కు ఎలిజిబుల్‌గా వున్నవి. అంతేగాకుండా, అయిదున్నర శాతము రిబేటు డైరక్ట్‌గా ఫార్మర్సు మినహాయించుకొని కట్టడానికి వీలు లేదా యిప్పుడున్నటువంటి నాబార్డ్ నిబంధనల ప్రకారము. కాబట్టి ఆ అయిదున్నర శాతము రిబేటు ఫార్మర్సుకు రీయింబర్స్ చేయాలంటే We have evolved some system. ముందు ప్రభుత్వం కర్నక పరిషత్తు ద్వారా యివ్వాలనుకుంది, కాని కర్నక పరిషత్తు ఎఫెక్టివ్‌గా ఫంక్షను చేయడం లేదు గాబట్టి ఇప్పుడున్నటువంటి సెటప్‌లో డిస్ట్రిక్ ఎపెక్స్ బ్యాంక్స్ ద్వారా అయితేనేమి, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్సు ద్వారా అయితేనేమి, కోఆపరేటివ్ యినిస్టిట్యూషన్సు ద్వారా అయితేనేమి ఇవ్వాలుకున్నాము. అందుకు కూడ నాబార్డ్ అభ్యంతరం తెలిపింది. అభ్యంతరం తెలిపినా కొన్ని గంటలు మాత్రమే - ఈ యింటరెస్ట్ సబ్సిడిని మీరు ముందు కమిట్ అయినట్టుగా కర్నక పరిషత్తు ద్వారా యివ్వాలి, ఇవ్వలేని పక్షములో వేరే సోర్స్ ద్వారా యివ్వాలి గాని డైరక్ట్‌గా కోఆపరేటివ్ యినిస్టిట్యూషన్స్ ద్వారా యివ్వడానికి వీలు లేదని వారు చెప్పిన కారణంగా కొన్ని గంటలు - నిలుపుదల అయింది. మన సెక్రటరీగార్నెతే నేమి, యం.డి.గారు అయితేనేమి వెంటనే ప్రాంప్ట్ యాక్షను తీసుకొని వారితో మాట్లాడి మళ్ళీ రెసోల్వర్ కూడ చేయడం జరిగింది. 8.8.91 నాడు నాబార్డ్ వారు మేము నిలుపుదల చేస్తామని చెప్పడం జరిగింది. 9.8.91 నాడు రెసోల్వర్ కూడ చేయడం జరిగింది. It is a matter of few hours. జస్ట్ అఫిషియల్‌గా స్టాప్ చేయకున్నా, కమ్యూనికేషన్‌లో, ట్రాన్సాక్షనులో కొన్ని గంటలు కాలయాపన జరిగిన మాట వాస్తవము. కాని కంటిన్యూస్‌గా మనకు రీఫైనాన్స్ వస్తున్నది. అంతేగాకుండా, రైతులకు ఇవ్వవలసిన యింటరెస్ట్ - ఎవర్నెతే ఫుల్‌గా పే చేస్తారో, సబ్సిడి వారికి పే చేయడానికి గత 1989-90లో దాదాపు 10.95 కోట్ల ఎమౌంట్ ఆల్రెడీ ఎపెక్స్ బ్యాంకులో జమ చేయడం జిగింది. కాని నాబార్డ్ నుండి అభ్యంతరం వచ్చిన మూలంగా తాత్కాలిక నిలుపుదల చేస్తే, ప్రత్యామ్నాయ మార్గం కొరకు నాబార్డ్‌తో సంప్రదించి ఏ ఛానల్ ద్వారా వారికి అందించాలనేది ప్రభుత్వ యాక్టివ్ కన్సిడరేషనులో ఉంది. వీల్నెనంత తొందరగా ఏదో ఛానల్ ద్వారా వారికి సబ్సిడి పంచడానికి ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, పది కోట్లు యింటరెస్ట్ రాయితీ సెట్టు కోఆపరేటివ్ బ్యాంకులో ప్రభుత్వం జమ చేసిందని మంత్రిగారు చెప్పారు - సెట్టు గవర్నమెంటు యిచ్చేది గాబట్టి - అయితే పది కోట్లు చాలవు. అంతేగాకుండా యింతకు ముందు కర్నక పరిషత్తుద్వారా ఏదైతే యింటరెస్ట్ రిబేటు యిచ్చారో, ముందుగా వారు పే

చేసిన తరువాత బిల్డింగులు పెడితే మరుసటి సంవత్సరము రీయింబర్స్ చేశారు. దాని వల్ల రైతులకు ఒక పర్సంటు నష్టం వచ్చిన మాట వాస్తవమా? అదే విధంగా మీరు మళ్ళీ నెక్స్ట్ యియర్ కర్షక పరిషత్తు తీసుకోవాలన్నందున – లంచాలు అవి అన్ని వచ్చినందు వల్ల - యిప్పటి వరకు రైతులకు ఏమీ రాలేదు. ఇంతవరకు ఎక్కడా యీ యింటరెస్ట్ సబ్సిడై కార్యక్రమం సక్రమంగా జరుగలేదు. ఈ మాట వాస్తవమేనా? పోతే యీ సంవత్సరం నాబార్డ్ రీఫైనాన్స్ వచ్చిందని మంత్రిగారు చెప్పారు. అది రావలసినంత రాలేదు. గత 1989-90 సంవత్సరములో 650 కోట్ల రూపాయలు మొత్తం కోఆపరేటివ్ సెక్టార్‌లో ఫైనాన్స్ వుంటె యిప్పుడు 250 కోట్లకు తగ్గిపోయింది. యాజ్ ఆన్ టుడే మీరు కోఆపరేటివ్ యినిస్టిట్యూషన్స్ ద్వారా ఎంత లోన్ ఇచ్చారు రైతులకు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– 1991-92 నాబార్డ్ రీఫైనాన్స్ – రికార్డు స్థాయిలో యీ సంవత్సరం వుంది. ఫర్ ఖరీఫ్ సీజన్ – షార్ట్ టర్మ్ లోన్ 351.50 కోట్లు. షార్ట్ టర్మ్ లోన్ క్రింద ఖరీఫ్ లోన్స్ యివ్వడానికి నాబార్డ్ రీఫైనాన్స్ చేస్తుంది. This department is in a position to give to the farmers.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నాకు సమాధానం రాలేదు అధ్యక్షా. 1989-90లో 650 కోట్లు మనకు వస్తే యీ సంవత్సరము 360 కోట్లకు పడిపోయింది. ఈ విషయం వాస్తవమా?

Sri V. Rambhupal Chowdary:- It is a record loaning. ఈ సంవత్సరము రైతులకు యివ్వాలని ప్లాన్ చేసినంత గత సంవత్సరాలలో ఎప్పుడు చేయలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇంతకు ముందు 650 కోట్లు యిచ్చారు. ఇప్పుడు ఎంత యిచ్చారు? 86 నుండి చెప్పాలె బ్రేకప్.

Mr. Speaker:- Whatever breakup is there that will be given. He will submit.

Sri V. Rambhupal Chowdary:- For 1991-92 our loaning programme for short term kharif is 351.00 crores, for Rabi it is 100 crores and for long term loan it is 140 crores. This is what we are planning to give to the farmers.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము అడిగిన సప్లిమెంటరీలకు సమాధానం చెప్తే పోతే ఎట్లా? మొత్తం బ్రేకప్ యివ్వండి.

Sri V. Rambhupal Chowdary:- For 1988-89 Khariff as well as Rabi put together it is 359 crores, whereas this year for Kharif it is 351.50 crores.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు.– మంత్రిగారి వద్ద యిన ఇన్ఫర్మేషను కరక్ట్ కాదు. 1989-90లో మొత్తం 650 కోట్లు.

Mr. Speaker:– You give a notice. మీవద్దవున్న యిన్ఫర్మేషను నోటీసు యివ్వండి లేకపోతే డిమాండు మీద మాట్లాడవచ్చు

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – 1 పర్సంటు వడ్డీరేటును వ్యవసాయ రైతులకు యింటరెస్ట్ రిబేటు కర్షక పరిషత్తు ద్వారా ఎన్నో సార్లో మాటలు – ఈ సంవత్సరము వారు పే చేస్తే నెక్స్ట్ యియర్ మీరు రీయింబర్సుమెంటు ఇస్తారు – కర్షక పరిషత్తు ద్వారా – 1 పర్సంటు నష్టం వచ్చింది అది వాస్తవమా

శ్రీ వి రాంభూపాల్‌చౌదరి.– కర్షక పరిషత్తు ద్వారా అసలు మొత్తం ఎక్కడ వుంది? ఇంతవరకు ఎక్కడ యిస్తున్నారు? కోఆపరేటివ్ యిన్స్టిట్యూషన్స్ యిస్తున్నారు యింతవరకు – For that NABARD has objected.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – లాస్ట్ యియర్ దేని ద్వారా యిచ్చారు ఎక్కడ యిచ్చారు

Mr. Speaker:– Karshaka Parishad has no channel at all.

శ్రీ బి వెంకటేశ్వరరావు – అధ్యక్షా, నేను ఈ సబ్జెక్టుకు కన్నెక్టెడ్ అయి కొశ్చన్ వేరే సెపరేటు ప్రశ్న అంటే నేను అడగలేను సహకార సంఘాలు నాబార్డు నుంచి ప్రకారంగా రుణాలు చెల్లించినటువంటి వారికి అప్పులు ఇచ్చారా లేకపోతే లేదు అంటే లేదండని చెప్పి రెండింటికీ సమాధానం చెప్పారు నాబార్డు నిబంధనల మేరకు ఏ జిల్లాలలో రుణాలు చెల్లించినటువంటి రైతులకు ఈనాటికి ఖరీఫ్ రుణాలు ఇవ్వడంలో మాట వాస్తవమా ఉదాహరణకు చెబుతున్నాను ఖమ్మం జిల్లాలో 2 కోట్ల 70 లక్షల రూపాయలు జూన్ నెలలో నాబార్డు నిబంధనల ప్రకారం చెల్లించిన రైతులకు సహకార అప్పులు ఇవ్వలేదు హౌసు దృష్టికి ఒక విషయం తీసుకొని రావాలి ఎక్ వడ్డీ [illegible] జరిగి 6 కోట్ల రూపాయలు అదనంగా వేసుకున్నారు కంప్లయింటు చేశారు నాబార్డు విచారణ జరిపింది, అది వాస్తవం కనుక చెల్లించినటువంటి రైతులకు రుణాలు ఇవ్వడంలో ఏమి చర్యలు తీసుకుంటారు ఈ రకమైన తప్పుడు పద్ధతులు పాల్పడిన వారిపై ఏరకమైన చర్యలు తీసుకుంటారు

శ్రీ వి రాంభూపాల్ చౌదరి – అధ్యక్షా, గౌరవసభ్యులు పరిశీలించి సంతోషపడతారు ఎవరైతే రైతులు మొత్తం ఇంటెరస్టు చెల్లిస్తారో వారికి ఇంటెరస్టు సబ్సిడీ ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 1989-90వ సంవత్సరానికి 10 95 కోట్లు ఎవరు బ్యాంకులో జమ చేయడం జరిగింది ఎవరు బ్యాంకు ద్వారా డిస్ట్రిక్టు కోఆపరేటివ్ బ్యాంకులకు, అక్కడినుంచి ప్రయిమరీ కోఆపరేటివ్ అగ్రికల్చర్ బ్యాంకుకు, అక్కడినుంచి

ప్రయిమరీ కోఆపరేటివ్ అగ్రికల్చర్ బ్యాంక్కును, అక్కడినుంచి బెనిఫిషరీస్‌కు వెళతాయి. సభ్యులు చెప్పినట్లు నాబార్డు నిబంధనలు ప్రకారం ఆ ప్రోసెస్ జరుగుతున్నప్పుడు NABARD should ask the Government to stop that type of reimbursement. అట్లాగే చేస్తే రిప్లెనాన్ని స్టాప్ చేస్తామని నాబార్డు ఇనస్ట్రక్షన్ను ఇవ్వడం జరిగింది. నాబార్డు ఇనస్ట్రక్షన్ను వచ్చిన తరువాత అప్పుడు ప్రభుత్వం నాబార్డుకు ఏమీ తెలియజేసింది అంటే మేము రాష్ట్ర కర్షక పరిషత్‌ద్వారా ఈ అమౌంటు డిస్ట్రిబ్యూట్ చేస్తామని చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సభ్యులు అడిగిన ప్రశ్న అది కాదు. దయచేసి వినండి. వాస్తవంగా చెల్లించినవారికి డబ్బు తిరిగి ఇవ్వబడలేదు. అట్లాగ చెల్లించకుండా చెల్లించినట్లు బుక్‌లో వ్రాసి వారికి డబుల్ ఇవ్వడం జరిగింది. అటువంటివారు ఎక్కువ తీసుకున్నారు. అందులో వెయ్యి రూపాయలు ముదరా పెట్టి మిగిలిన వెయ్యి రూపాయలు వారు తీసుకున్నారు. నిజంగా చెల్లించినవారికి ఇవ్వలేదు ఖమ్మం జిల్లా బ్యాంకులో అని వారు చెబుతున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నాబార్డు నిబంధనల ప్రకారం జూన్‌లోగా చెల్లించినటువంటి రైతులకు అప్పులు రాలేదు. ఖమ్మం జిల్లాలో 2 కోట్ల 24 లక్షల రూపాయలు జూన్ నెలలో నాబార్డు నిబంధనల ప్రకారం చెల్లించిన రైతులకు ఇంతవరకు అప్పులు రాలేదు. మండలవారీగా నేను కంప్లయింటు కూడా ఇచ్చాను. నాబార్డు నిబంధనల ప్రకారం రుణాలు చెల్లించకుండా బుక్ ఎడ్జస్ట్‌మెంట్ను చేసి వెయ్యి రూపాయలు అప్పు రావలసి ఉంటే 2 వేల రూపాయలు తీసుకున్నారు. అటువంటివారికి రుణాలు ఇచ్చారు. ఈ కారణాలవల్ల నాబార్డు తిరస్కరించిందనే వార్తవచ్చింది. ఇది మీ నోటీసుకు వచ్చిందా? ఈ రకంగా రుణాలు చెల్లించినటువంటి వారికి తిరిగి రుణాలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– గౌరవసభ్యులు చెప్పిన విషయం వాస్తవమే. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో అటువంటి కంప్లయింట్ను రావడం, దానిపైన ఎంక్వయిరీ వేయడం జరిగింది ఆ ఎంక్వయిరీ ప్రోగ్రెస్‌లో ఉంది. ఎవరైతే రుణాలు చెల్లించారో, ఎవరైతే ఆ డబ్బుపాయాన్ని ఉపయోగించుకున్నారో ఆ రైతులకు లోన్ను ఇవ్వడం జరుగుతుంది, రిప్లెనాన్ను చేయడం జరుగుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఈ రకమైన తప్పుడు చర్యలకు పాల్పడిన అధికారుల మీద చర్య తీసుకుంటారా?

Sri V. Rambhupal Chowdary:- We will examine.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– అధ్యక్షా, మాకు హౌసులో ఎస్యూరెన్సు ఇమ్మని చెప్పండి. 5½% వడ్డీ ఇస్తారా, ఇవ్వరా? ఇప్పుడు నాబార్డు అభ్యంతరం చెప్పిందని అన్నారు. ఇప్పుడు కర్షకపరిషత్ ఎగ్జిస్టింగులో లేదు. మీరు ఇంతవరకు ఛానల్ గురించి ఆలోచించలేదు. ఇప్పుడు 5½% వడ్డీ మీరు ఇస్తారా, ఇవ్వరా? ఇస్తే ఏ పద్ధతి ప్రకారం ఇస్తారు అనేది స్పెసిఫిక్‌గా ఎస్యూరెన్సు ఇవ్వాలి. The Government has committed to give 5 1/2% rebate.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ బాబుగారు అన్నట్లు మొన్న ఆగస్టు 6వ తేదీన ఈ ఇస్యూ ఎర్నెస్ట్ అయింది. ఒకనెల లోపల అదే ఛానల్‌ను కూడా Government has committed to reimburse that 5% to the farmers. Our department is actually considering as to how it should be channelised. అనేది కూడా యాక్టివ్ కన్సిడరేషనులో ఉంది. సోకర్గా ఇదంతా ఆగస్టు 8వ తేదీన జరిగింది కనుక కొద్ది రోజులలో ఒక నిర్ణయం తీసుకొని ఫస్ట్ ఇంటెరెస్టు పే చేసిన రైతులకు 5% వడ్డీ రిబేటు గట్టిడే ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఎలాగుందంటే – కుండలోని నీరు కుండలోనే ఉండాలి, అందరి దాహం తీర్చాలి అన్నట్లు ఉంది. 1988-89లో డిపాజిట్ చేసాము 10 కోట్ల రూపాయలు 5% చొప్పున చేయడానికి అంటున్నారు. 1989-90లో మీరు 10 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసారు. 2 సంవత్సరాలు అయినా మార్గం ఏమిటో నిర్ణయించుకోలేక పోయామని అంటున్నారు. – నాబార్డు అధ్యక్షులు పెట్టిందని. The State Government is committed to pay the amount of 5%. మీరు 5% శాతం ఇస్తామని చెబుతున్నారు కానీ 1989-90 & 1991-92లో కొంతమంది రైతులకు ఇప్పుడు ఎడ్జస్టు చేస్తున్నారు. మేరు వెంటనే దానిని ఎడ్జస్టు చేయలేకపోవడంవల్ల చివరకు రైతులకు 4 శాతం కూడా బెనిఫిట్ రావడం లేదు. 1989-90లో కాదు, 1990-91, 1991-92 సంవత్సరాలది కూడా మీరు పే చాయాలి. వెంటనే 15 రోజులలోగా మొత్తం అంతా అకౌంటుఫర్ చేసి Are you prepared to adjust it to the loans from the agriculture department to the marginals? మీకు ఇంటెన్షను ఉంటే మీరు చేయవచ్చు. మీకు ఇంటెన్షను లేదు. తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వడ్డీ తగ్గించి కట్టుకుంది.

మిస్టర్ స్పీకర్:– ఈ ప్రభుత్వం కూడా చేయవచ్చు.

శ్రీ కె. విద్యాధరరావు:– రైతును ఆదుకోవాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు.

Mr. Speaker:– I have given ample time to this question.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అధ్యక్షా, గౌరవసభ్యులకు తెలుసు. ఇదే అసెంబ్లీ లో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను నాన్‌అఫీషియల్ రిజల్యూషను మూవ్ చేసాను – ఇంటెరెస్టు రిబేటుపైన. దానిపైన డిస్కషను జరిగినప్పుడు – వాయి అధికారంలో ఉన్నప్పుడు – They were reluctant even to extend the date. ఆ రోజు ఎంత [illegible] పట్టినా వారు ఒప్పుకోలేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:– Let him answer please. Why should you advise. That has been decided or not, is the question. మంత్రిగారికి సలహా దానం చెప్పనివ్వకుండా మీరు అట్లాగ నిల్చుంటే ఎట్లాగు?

Sri K. Vidyadhara Rao:- Sir, he is misleading the House. సబ్సిడీస్ మీరు ఇంతవరకు ఎందుకు పే చేయలేదు. అయిదున్నర పర్సంటు ఉంటే - కనీసము రెండు పర్సంటు కూడా మీరు ఎడ్జస్ట్ చేయలేదు.

Mr. Speaker:- That has been decided or not - is the question. వారిని చెప్పనివ్వండి. చెప్పనివ్వకుండా మీరు వాదావుడి పడితే ఎట్లాగు? అంతకంటే అన్సరు ఏమి ఉంటుంది.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- రైతులపట్ల చిత్తశుద్ధి ఉందనడానికి We made it an on-going project. యిది ఆన్ గోయింగ్ ప్రొసస్. ఇంటరెస్ట్ అనేది సిబేటు అనేది యిది కంటెన్యూయస్. ఫర్‌దర్ గవర్నమెంటు డెసిషను తీసుకునేవరకు రైతులు తీసుకునే అవకాశం ఉంటుంది. 10.3.90 తేదీన జమచేసినామని అన్నాము. 12 కోట్ల రూపాయలు ఈ సంవత్సరము బడ్జెట్‌లో పెట్టాము. The only problem is - we pleaded NABARD to allow us to distribute through Co-operative institutions for which the NABARD has rejected. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా డిపార్టుమెంటు ద్వారా ఎందుకు చేయకూడదనీ.... This suggestion is well taken. The Government will definitely take his suggestion and examine. If it is feasible, the Government will accept that suggestion also.

Mr. Speaker:- We have given much time. I cannot help. You cannot go on like that - because 9.30 is over. ఇక అన్సరు రాదండి. నేను రైతు బిడ్డనే.

శ్రీ కె. విద్యాధరరావు:- మూడు ఏండ్ల బట్టి ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. వారులోను కట్టివేస్తున్నారు. సబ్సిడీని వెల్ అన్నారు. మీరు చేస్తామన్నారు. ఏమిటి మీరు చేసేది? యిప్పటికైనా రైతు గురించి ఆలోచిస్తారా? లోను కడుతూ ఉంటే ఎడ్జస్ట్ చేసుకుంటూ పోతే ఎట్లాగు? యిప్పటికైనా ఈ ప్రభుత్వము ఆలోచిస్తుందా? మూడు సంవత్సరాలుగా మీరు ఏమి చేస్తున్నారు? ప్రస్తుత ప్రభుత్వానికి రైతులకు యివ్వాలనే ఆలోచన లేదు. అయిదున్నర శాతము యిస్తామన్నారు. మూడు ఏండ్ల నుంచి యివ్వలేదు. How much time does it take to come out? How much work has been done? Can you collect for this answer as to what benefits have been provided to the farmers. 1989-90 సంవత్సరానికి కట్టిన రుణాలమీద ఎంత వడ్డీ యివ్వవలసి వచ్చింది? ఎంత వడ్డీ యిచ్చారో చెప్పండి. వారికి మీరు కలగజేసిన బెనిఫిట్ ఏమిటో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- వారిని చెప్పనివ్వండి. అంత ఉద్రేకపడవలసిన అవసరంలేదు. మీరు మెల్లగా అడగండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మెత్తకుయివ్వండి. చాలా సౌమ్యంగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:– అడిగారు, అడిగారు, అడిగింది తెలిసింది. సొమ్ములు అంటే డబుల్ అవుతుంది. 9.30 గంటల తరువాత జరిగిన చర్చ వలన లాభం లేదు. You have asked it. He will answer.

శ్రీ కె. విద్యాధరరావు:– 1989–90 సంవత్సరములో సబ్సిడీ కట్ ఆఫ్ పీరియడులో కట్టినటువంటి రైతులకు మీరు యింతవరకు ఏమీ ఇచ్చారో మంత్రిగారు చెప్పాలి సబ్సిడి క్రింద ఎడ్జస్ట్ చేసినారా? బ్యాంకులలో డిపాజిట్ చేసినామని చెబుతున్నారు. మూడు ఏండ్ల నుంచి రైతులకు రిబేట్ యివ్వలేదు వారికి రైతులకు యివ్వాలనే ఆలోచన లేదు.

మిస్టర్ స్పీకర్:– డిమాండు మీద మాట్లాడుతారు కదా! I have given not less than 25 minutes. ఇంపార్టెంట్ అవ్వబట్టి యిచ్చినాను. అంతకన్నా సమాధానం ఏమిటి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నేను కూడా కట్టాను. నాకు పే చేయలేదు పెర్సెంటేజ్ పాయింటు ఎప్పుడు యిస్తారు నాకు....

మిస్టర్ స్పీకర్:– పెర్సెంటేజ్ కనుకనే యిచ్చాను అవకాశం నాది ఏది అంటే వస్తుంది మంత్రిగారు అన్నారు యిస్తున్నారు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– విద్యాధరరావుగారు మాట్లాడుతూ రైతులకు అసలు ఏమీ యివ్వలేదు, రిబేట్ యివ్వలేదు, వడ్డీ యివ్వలేదు అని అన్నారు. అది వాస్తవం కాదు యిచ్చే ప్రాసెస్‌లో నాబార్డు ప్రాసెస్‌కు అబ్జక్షను చెప్పింది.... The NABARD has objected for the procedure.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– యిచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. 10 కోట్ల రూపాయలు డిపాజిట్ చేశామని చెబుతున్నారు. ఏది నిజం..

మిస్టర్ స్పీకర్.– యిచ్చామని వారు చెబుతున్నారు. డిమాండు మీద మాట్లాడ వచ్చును. డిమాండు చేసేస్తున్నారు దీనిని. Now, do you want to start? Don't you want to speak on the demands?

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– బడ్జెట్ ప్రొవిజను ప్రకారం 31.3.1991 తేదీతో లాప్స్ అవతుందనే ఉద్దేశ్యముతో ఆ ఎమౌంట్‌ను సెంట్రల్ బ్యాంకులో డిపాజిట్ చేసినాము. డిపాజిట్ చేసిన ఎమౌంట్ గ్రాడ్యుయల్‌గా త్రూ నోస్టెటీస్, ప్రయమరీ నోస్టెటీస్ ద్వారా రైతులకు యివ్వడం జరుగుతుంది. యిచ్చే ప్రొసెస్‌లో నాబార్డు అబ్జక్టు చేసింది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– నాబార్డు అబ్జెక్షనువలన నలపే వేశామంటున్నారు యిప్పుడు ప్రొసెస్‌లో ఉందని చెబుతున్నారు ...

Mr. Speaker:- When it is answered, you say, you are not getting the answer.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– హౌసును మిస్‌లీడ్ చేస్తున్నారు మంత్రిగారు. మంత్రిగారు 10 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసినామని చెబుతున్నారు. ఒక ప్రక్క ప్రాసెస్‌లో ఉందని చెబుతున్నారు.... ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నప్పుడు అడగడంలో తప్పు ఏమిటి – అధ్యక్షా, తమరు నా రెస్పాక్టకు రావాలి.

మిస్టర్ స్పీకర్:– పిని పిని ఎన్నో సార్లు పిన్నాను. What can I do much more than that? Other questions are also pertinent and important.

Sri V. Rambhupal Chowdhary:- Sir, let him ask one by one and I can answer.

Mr. Speaker:- Why shoud I allow? I am going to give only for one supplementary and the rest I am postponing....

శ్రీ కె.కళావెంకటరావు (వుయ్యూరు):– మీరు రెప్తులు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– నెలలోపల రిబేట్ అంతా పే చేస్తారా? మూడు సంవత్సరాలలో ఎంత యివ్వాలో. యింతవరకు యివ్వకుండా ఉన్న కారణంగా మూడు సంవత్సరాల వడ్డీతో కలిపి. వడ్డీ కేలిక్యులేట్ చేసి ఎగ్రికల్చరు డిపార్టుమెంటు ద్వారా పే చేయిస్తారా?

Sri V. Rambhupal Chowdhary:- Sir, we are working out the modalities.

Mr. Speaker:- You have got Demand on the Co-operatives – you note it and you can reply them.... మీరు క్వశ్చన్ అంటే – డిమాండు – You can note all the points. యతిరాజారావుగారికి తెలిసినంత మీకు తెలియదు. వారికి ధాన్ను దొరికింది.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– ఒక మంత్ బెనిఫిట్ లోపల డిపార్టుమెంటు ద్వారానో లేక మీ అదర్ ఎఫెక్టివ్ అర్గనైజేషన్ ద్వారానో we have to take a decision in the matter. We have to examine and we have to take a decision in the matter. విద్యాధరరావుగారి సజెషను we have to examine all the things. రెప్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఫుల్ ఇంటరెస్ట్ పే చేస్తాము. అయిదున్నర శాతము వడ్డీ – మంత్ లోపల యివ్వడానికి ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకుని – పే చేస్తుంది.

శ్రీకాకుళం జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘములో నిధుల దుర్వినియోగము

36–

*3405– సర్వశ్రీ కె. యెర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), జి.ఎస్.ఎస్. శివాజి (నోంపేట):– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘము (ఎస్.సి. కార్పొరేషన్)లో 1986–87 సంవత్సరములో రూపాయలు ఒక కోటి యాభైలక్షల మేరకు లెక్కచూపని విషయము వాస్తవమేనా;

(ఆ) జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుల విజ్ఞప్తి మేరకు 1988–89 సంవత్సరములో నిషా విభాగము వారు విచారణ జరిపిన విషయము వాస్తవమేనా;

(ఇ) అయినచో, దుర్వినియోగానికి మరియు అవకతవకలకు భాద్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమి?

సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (శ్రీమతి యం. లక్ష్మిదేవి):–

(అ) లేదండీ.

(ఆ) అవునండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు. నిషాశాఖ సలహా ప్రకారం, 1984–85 నుంచి 1988–89 వరకుగల ఈ సంఘం అకౌంట్లను ఆడిటు చేయించడం జరిగింది. భారీ అవకతవకలు ఏవీ జరగలేదని ఏ.జి. నిర్ధిష్టంగా పేర్కొన్నారు.

శ్రీ కె. యెర్రన్నాయుడు:– మంత్రిగారు ఆన్సరు యిచ్చారు. భారీ అవకతవకలు ఏవీ జరగలేదని ఏ.జి. నిర్ధిష్టంగా పేర్కొన్నారని మంత్రిగారు జవాబులో చెప్పారు. అంటే చిన్న అవకతవకలు జరిగాయని అర్థము చేసుకోవాలా? ఒక కోటి యాభై లక్షల రూపాయలు రికార్డులలో నమోదు కాలేదనీ దుర్వినియోగం జరిపారని ప్రస్తుతముగా వచ్చినది. జిల్లా పరిషత్తు చైర్మను అరీజు యిచ్చారు. విజిలెన్సు పార్టీని శ్రీకాకుళం పంపించి ఎంక్వైరీ చేయించారు. అక్కడ ఏమీ లేకపోతే – ఆడిట్ పార్టీచే ఎంక్వైరీ చేయించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? నిర్దుష్టమైన సమాచారం సభకు తెలపాలి. రికార్డులలో నమోదు చేయకపోతే అది తప్పు క్రింద లెక్క కాదా? ఆ విధముగా అయితే ప్రతి డిపార్టుమెంటులో యీ విధంగానే చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ సొమ్ము ఆవిధముగా చాలా దుర్వినియోగం కావడానికి అవకాశం ఉంటుంది. దీనికి బాధ్యుడైన వారి మీద మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీమతి యం. లక్ష్మిదేవి:– 6.8.1988వ తేదీన 'ఈనాడు' పత్రికలో వచ్చింది 9.8.88వ తేదీన జిల్లా పరిషత్తు చైర్మను ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తూ రిప్రజెంటేషను

పంపించారు. వారు వీజిలెన్సు కమీషనరుకు రిపరు చేశారు. వారు ఎంక్వైరీ చేసి రికార్డులు సరిగా వ్రాయలేదు అని అన్నారు. ఎ.జి. డిపార్టుమెంటుకు రిపరు చేయవలసిందిగా వారు సూచనలు చేశారు. జిల్లాకలెక్టరు డిపార్టుమెంటల్ అధికారి చేత 6.9.89వ తేదీన ఎంక్వైరీ చేయించారు. నొస్నెటీని కోఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారా ఎంక్వైరీ చేయించడం జరిగింది. ఎంక్వైరీ చేశాక 31.12.89వ తేదీన ఏ.జి.కి రిపరు చేయడం జరిగింది. వారు డిశంబరు, 1990లో రిపోర్టు ఇచ్చారు. రిపోర్టులో మేజరు ఎలిగేషను ప్రూవ్ కాలేదు. అందుమీరట చర్యలు తీసుకోవడానికి అవకాశంలేదు.

శ్రీ కె. యెర్రన్నాయుడు:– వీజిలెన్సు డిపార్టుమెంటు వారు రికార్డులు సరిగా వ్రాయలేదు అనే విషయాన్ని మంత్రిగారు పరిగణనలోనికి తీసుకోవడం లేదా? వారు దానిని తప్పుగా భావించడం లేదని అంటున్నారా? దీని మీద ఇన్వెస్టిగేటివ్ మంత్రిగారు ఏమి తీసుకుంటున్నారు....

మార్కెటింగ్ యార్డులలో విధించిన బహువిధ సెస్సును రద్దు చేయుట

37–

*3089– శ్రీ వి. శివరామకృష్ణారావు (గద్వాల్):– మార్కెటింగు మరియు గిడ్డంగుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వ్యవసాయ ఉత్పత్తులపై మార్కెట్‌యార్డులలో విధించిన బహువిధ సెస్సును తొలగించవలసిందిగా ఆం.ప్ర. ధాన్య వర్తకుల సంఘమువారు ఆర్థిక శాఖమంత్రిగారికి 1990, ఆగస్టు నెలలో విజ్ఞప్తి చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆర్థిక శాఖమంత్రిగారు ఈ విషయంపై క్యాబినెట్ సంఘాన్ని ఏర్పాటు చేయునట్లు హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) సదరు పన్నుకు సంబందించిన అనేక కేసులు అపరిష్కృతంగా ఉన్న విషయం కూడా వాస్తవమేనా; అయినచో, అందుకు సంబంధించిన సొమ్ము యెంత?

మార్కెటింగ్, గిడ్డంగుల శాఖమంత్రి (శ్రీ కె. రామిరెడ్డి):–

(అ) లేదండీ. అయితే, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి 1991, జనవరి మాసంలో ఆంధ్రప్రదేశ్ ధాన్యం, పిత్తనాల వర్తకుల సంఘం నుండి ఈ విషయం పై కొన్ని విజ్ఞప్తులు అందాయి. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు.– నా ప్రశ్న ఏమంటే, ఆర్థిక మంత్రిగారు [illegible] ఈ విషయంపై కాబినెట్ సంఘాన్ని ఏర్పాటుచేయుటకు హామీ యిచ్చినప్పటికీ [illegible] అంటే 'నో' అన్నారు. సభా సమక్షములో యిచ్చిన హామీకి 'నో' అంటే, [illegible] చూపించవలసిన అవసరము వుంటుంది. I request you to come to my rescue.

Mr. Speaker:– If you put the question, I will come to your rescue.

Dr. V. Sivaramakrishna Rao:– Sir, the then Finance Minister has given an assurance on the floor of this House to form a Cabinet Sub-Committee. But now the Hon'ble Minister says, that it is not there. How is it Sir? Whether it is a fact or not? Secondly Sir, when I asked the Question whether it is also a fact that so many number of cases pertaining to collection of cess are pending – and the amount involved therein అంటే 'నో' అన్నారు. ఉత్పన్నము కాదని అన్నారు. కనీసము సబ్-కమిటీని అయినా ఎపుడు వేస్తారు? వేయకపోతే, మీరు చెప్పిన సమాచారము తప్పు. కాబట్టి ఈ సభను తప్పుతోవ పట్టిస్తున్నారు. సింగిల్ పాయింట్‌లో సెస్‌ను వసూలు చేయమని అవేదన. అది ఇంప్లిమెంటేషన్‌లో జరగలేదు.

శ్రీ కె. రామ్‌రెడ్డి:– మొత్తం ఫయిల్ డిటెయిల్డ్‌గా మూడడం జరిగింది on single point cess – మల్టిపుల్ పాయింట్ సెస్ అనేది ఉదయింపదు. I will read out the Act Sir. The act clearly says [Rule 74 (1)], that "the fee leviable under Section I of sub-section 12 – on the notified agricultural produce, live-stock, and produce of live-stock coming to a Marketing Committee within the State shall not be collected by another Marketing Committee. When such notified agriculture produce etc., are brought into the notified market area of another marketing committee for the purpose of processing, pressing-packing-storage-export and on sales effected into the course of commerce – i.e., transacted between the licensed traders and consumers, subject to production of such evidence. This is an important one here Sir. That is – as may be prescribed in the byelaws about the payment of market fees from where it was brought – provided that the fee shall be levied on the notified agricultural produce, live-stock, or produce of live-stock, when such agriculture produce or live-stock, produce of live-stock are stocked or auctioned or in other manner prescribed in the

bye-laws in the Market either directly or through the Commission Agents - eventhough purchased already in the same market area or some other market area place, within the State".... బెనిలాస్‌లో క్లియర్‌గా వుంది. మార్కెట్ ఫీజు పేమెంట్ ఒకసారి చేసినట్లు ఎవిడెన్స్ ప్రొడ్యూస్ చేస్తే, సెకండ్ టైం వసూలు చేయడం వుండదు. There is no question of collecting for the second time, which is clearly mentioned in the bye-laws. ఒక బ్రోడ్ నుండి యింకో బ్రోడ్‌లో అమ్ముతున్నప్పుడు, ఆ బ్రోడ్ దగ్గర మార్కెట్ ఫీజు వసూలు చేస్తున్నారు. ఫస్ట్ బ్రోడర్ నుండి – though we have collected for the first time, for the second time, he need not collect from the second trader, when he is showing in the receipt - and when they have collected on behalf of the Marketing Committee, we have to collect that amount. That is why.... యూనిఫార్మిటీ అనేది లేనేలేదు. ఒకసారి వసూలు చేసిన తరువాత, రెండవసారి వసూలు చేయకూడదని వుంది. మూడవ పాయింట్ ఏమిటంటే – the same product if it is brought to the market again and auctioned - or tendered by way of other agents.... - because the services were rendered. టెండర్ ఒకవేళ చేసినప్పుడు, the Marketing Committee is rendering services in auction, rather in selling that commodity.

ఉపాధ్యాయుడు – విద్యార్థి నిష్పత్తి

38–

*3294– శ్రీ సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):– సెంకడరీ విద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ప్రాథమిక, సెకండరీ పాఠశాలలలో ఉపాధ్యాయుడు – విద్యార్థి నిష్పత్తిని నిర్ణయించారా?

(ఆ) ఆ నిష్పత్తిని ప్రస్తుతం పాటిస్తున్నారా;

(ఇ) లేనిచో, ఆ నిష్పత్తిని పాటించటానికి తీసుకున్న చర్యలేమి?

ప్రాథమిక విద్యాశాఖమంత్రి (శ్రీ వి.వి. రంగారావు):–

(అ) ఎలిమెంటరీ, సెకండరీ పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయుడు – విద్యార్థుల దామాషాను ఒక ఉపాధ్యాయునికి 40 నుండి 50 మంది విద్యార్థులుగా నిర్ణయించడం జరిగింది.

(ఆ) లేదండీ.

(ఇ) ఉపాధ్యాయుడు - విద్యార్థుల దామాషాను అమలుపరచేందుకు ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరుగుతున్నది:

(1) ప్రతి సంవత్సరం విద్యార్థులను చేర్చుకోవడానికి సంబంధించి లక్ష్యాలను నిర్ణయించి ఆశించిన ఫలితాలను సాధించడానికి వీలుగా వాటిని అయా పాఠశాలలకు అందజేయడం జరుగుతున్నది.

(2) ఏకోపాధ్యాయ పాఠశాల పని భారాన్ని తగ్గించే ఉద్దేశంతో ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద మరో అధ్యాపకుని నియమించి ఏకోపాధ్యాయ పాఠశాలలను బహోపాధ్యాయ పాఠశాలలుగా మార్చడం జరుగుతున్నది.

(3) యాజమాన్యాలను ప్రోత్సహించడానికి వీలుగా అన్‌ఎయిడెడ్ పోస్టులను ఎయిడెడ్ పోస్టులుగా మార్చడం జరుగుతున్నది.

(4) ప్రస్తుత డిమాండును తీర్చడానికిగాను క్రొత్త పాఠశాలలను ప్రారంభించ వలసిందిగా ప్రైవేటు యాజమాన్యాలను, స్థానిక సంస్థలను ప్రోత్సహించడం జరుగుతున్నది.

Mr. Speaker:- (Indicating to the Edn. Minister), you start from the beginning. Please let it go through the mike..

Sri P.V. Ranga Rao:- Sir, the Speakers seldom speak....

శ్రీ సి.వి. శేషారెడ్డి:- ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలు ఏవిధంగా పనిచేస్తున్నాయో మీకు తెలుసు. మంత్రిగారు సమాధానము ఇస్తూ, 1:40 నిష్పత్తిలో ఉపాధ్యాయు విద్యార్థులువ్వారని అన్నారు.

(అ) ప్రశ్నలో అటువంటి నిష్పత్తిని కూడా పాటించడం లేదని సెలవిచ్చారు. పగడ్బందీగా 1.40 నిష్పత్తిలో అయినా, ఉపాధ్యాయ విద్యార్థుల నియామకములను పాటిస్తుందా? నిష్పత్తిని తగ్గించి, ఉపాధ్యాయులను పెంచే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందా?

శ్రీ పి.వి. రంగారావు:- ఆపరేషన్ బ్లాక్ బోర్డు క్రింద ఫేజ్-1 క్రింద నంబర్ ఆఫ్ టీచర్స్ గురించి అగ్రిమెంటు ఎక్కువగా జరిగింది. ఉపాధ్యాయులను ఇదో ఎంతో ఎక్కువగా నియమించడం జరిగింది. ఫేజ్-1 క్రింద ఆంధ్రప్రదేశ్‌లోవున్న 20 శాతం మండలాలను పూర్తి చేయడం జరిగింది. 1827 మంది టీచర్లను పోస్టు చెయడం జరిగింది ఫేజ్-2 క్రింద 30 శాతం మండలాలను పూర్తి చేయడం జరిగింది 3945 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. ఫేజ్-3 క్రింద 10 శాతం మండలాలను పూర్తి చేయడం జరిగింది వీటిల్లో 3512 మంది టీచర్లను పోస్టు చేయడం జరిగింది మొత్తం 11,282 మంది ఉపాధ్యాయులను ఓ.బి.బి. స్కీము క్రింద వారిని పోస్టు చేయడం జరిగింది. 1994 కు అమలు చేసే ప్రయత్నము చేస్తున్నాము.

గోదావరి, నాగార్జున ఎరువుల కర్మాగారాలలో స్థానికులకు ఉద్యోగాలు

39–

*1704–(ఏ)– సర్వశ్రీ కె. కళావెంకటరావు, యం. వి. కృష్ణారావు (ఇబ్రాహింపురం), సిహెచ్. రామచంద్రరాజు (తాళ్లరేవు), సిహెచ్. సోమసుందరరెడ్డి (కొత్తపేట), పి. సుబాష్ చంద్రబోస్ (రామచంద్రాపురం), ఎ. బుల్లెబ్బాయి (సంపర):– భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ కింది విషయములు తెలిపెదరా:

(అ) కాకినాడ కడ్డాల గోదాము మరియు నాగార్జున ఎరువుల కర్మాగారాలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించిన విషయము నాస్తవమేనా;

(ఆ) అయినచో స్థానిక అభ్యర్థులను ఉద్యోగాలను కల్పించడానికి తీసుకొన్న చర్యలేమి;

(ఇ) పరు కర్మాగారాలలోఇంతవరకు ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య ఎంత మరియు వారిలో స్థానికుల సంఖ్య ఎంత (శ్రేణివారి వివరాలతో)? –

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):–

(అ) స్థానికులకు ఉద్యోగాలు కల్పించని విషయం నిజమేనా అని అడిగారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించే విషయంలో ప్రభుత్వము ఆదేశాలు, ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తూనే పోతున్నది. కనుక అది కాదండి.

(ఆ) ప్రశ్నలో ఎమి చర్యలు తీసుకొన్నారు స్థానికులకు ఉద్యోగాలు కల్పించే విషయంలో అని అడిగారు. దీనికి ట్రైం టు ట్రైం ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తూ పోతున్నాము. అఫ్కోర్సెస్ ఇన్‌స్ట్రక్షన్స్. స్థానికులు అంటే డిస్ట్రిక్ట్ వాళ్లనే తీసుకోవలెనని కంపెనీలకు, వారి యాజమాన్యాలకు చెబుతూనే వున్నాము.

(ఇ) ఎవరణ రూపములో ఒక స్టేట్‌మెంటును ఇచ్చాము. ఏ కాటగిరీలో ఎంత మంది ఈస్ట్ గోదావరి, ఎంత మంది ఈస్ట్–వెస్ట్ గోదావరి వాళ్లు కలిసి వున్నారు? ఎంతమంది ఆంధ్రప్రదేశ్‌లో వున్నారు? ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంతవరకు 85 టు 90 శాతం లోకల్ అనవచ్చు. ఈస్ట్ గోదావరికి సంబంధించినంతవరకు 25–35 శాతం వరకు వుంది. దీని విషయంలో ఒక ఇబ్బంది ఉంది. నేను తరువాత చెపుతాను సప్లిమెంటరీస్‌లో.

STATEMENT PLACED ON THE TABLE OF HOUSE VIDE CLAUSE A TO C OF L.A.Q.No. 1704 (STARRED)

GODAVARI FERTILISERS AND CHEMICALS LTD.

Category	Total Number of employees working in Kakinada	Number of employees belonging to East Godavari District
(A) Officers	102	26 (25%)
(B) Staff/Workmen		
i) Skilled	43	10 (23%)
ii) Semi Skilled	138	62 (45%)
iii) Unskilled	144	95 (66%)
	325	167 (51%)

NAGARJUNA FERTILISERS AND CHEMICALS LIMITED

	Eployees from Andhra Pradesh	Employees from other States
Management Staff	186 (72.09%)	70 (27.13%)
Non-Management Staff	309 (94.20%)	19 (5.79%)
Total :	495 (84.76%)	89 (15.23%)

DETAILS OF EMPLOYEES FROM EAST GODAVARI AND WEST GODAVARI DISTRICTS

	E.G./W.G. Districts	Andhra Pradesh (other Dist-ricts)	Other States	Total
Management Staff				
Project: GETs	7	18	5	30
Management	42	17	34	93
Corporate: Management	19	83	31	133
TOTAL	68	118	70	256
PERCENTAGE	26.50%	46%	27.30	..
Non-Management Staff				
Project: Trainees	67	53	1	121
Staff	60	44	2	106
Corporate: Staff	33	52	16	101
TOTAL	160	149	19	328
PERCENTAGE	48.78%	45.42%	5.79%	..
GRAND TOTAL	228	267	89	584
Percentage	39%	45.70%	15.20%	..

ఈ సభ తెలుసుకోవలసిన ఒక చాలా ముఖ్యమైన విషయం ఉన్నది. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఎక్ట్ను హైకోర్టు స్ట్రక్ డౌన్ చేసిన తరువాత లోకల్ అనే పదానికి ఏమీ అర్థం లేకుండా ఉన్నది. అధికారములో ఉన్న ప్రభుత్వం ఏదయినా అన్‌స్కిల్డ్ జాబ్స్, సెమిస్కిల్డ్ జాబ్స్ ఆ ప్రాంతములో నివసించే వారికి ఇవ్వాలనే ఉద్దేశముతో ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, నాకు జ్ఞాపకం ఉన్నది గతములో ఉన్నవి కూడా జిల్లా వారు ఇంకా అన్‌స్కిల్డ్ అయితే ఆ ఫ్యాక్టరీ చుట్టుప్రక్కలగల గ్రామాలలో ఉండే ప్రజలు, సెమిస్కిల్డ్ అయితే చుట్టుప్రక్కల ప్రదేశములో ఉండేవారికి, సెమిస్కిల్డ్ ఇటువంటివి జిల్లాలో, చాలా అదనమైన క్వాలిఫైడ్ టెక్నీషియన్స్ అవసరం ఉన్నప్పుడు అడ్వర్టైజ్‌మెంట్స్ ద్వారా దానికి ఒకటి మార్గం. ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలకు వ్యాస్తారు – వారిని లోకల్ అనవలసి వస్తుంది. ఎంప్లాయిమెంట్‌లో రిజిస్ట్రేషన్ అప్పుడు ఏమీ నిబంధన లేదు కాని నేటివ్ ఎడ్రస్, లోకల్ ఎడ్రస్ అడుగుతారు కనుక అట్లా కొంత స్క్రీనింగ్ అయి ఏ ఉద్యోగం ఉన్నా ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలకు నోటిఫై చేస్తే ఎక్కువ సంఖ్యలో వస్తారు. పోతే పత్రికా ప్రకటన ద్వారా ఎవరైతే రిక్రూట్ చేస్తారో, ఎక్స్‌పీరియన్స్, క్వాలిఫికేషన్స్ కాడ వచ్చి రాష్ట్ర స్థాయిలో చేసినట్లయితే మన దగ్గర ఎవైలబుల్‌గా ఉన్నట్లయితే వారికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఇవి అన్నీ ఒక అడ్మినిస్ట్రేటివ్ ఇనస్ట్రక్షన్స్‌గా, అండర్‌స్టాండింగ్‌గా ఒక కన్వెన్షన్ డెలప్ చేయగలుగుతాము. లోకల్ అని డెఫినిషన్ ఇచ్చి ఎవరిని తీసుకోవాలని ఉత్తరువులు ఇచ్చేటందుకు చట్టం ఏదయితే స్ట్రక్‌డౌన్ అయిందో, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ లేక మరొక చట్టం స్ట్రక్ డౌన్ అయిన దానిని దృష్టిలో పెట్టుకొని చట్టము చేసే వీలులేదు కాని కన్వెన్షన్ ఇది డెవలప్ అయింది. ఉదాహరణకు మెదక్ జిల్లాలో ఏ ఉద్యోగం వచ్చినా ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీ వారికి, డైరక్ట్‌గా పేపర్స్ ద్వారా తీసుకున్నప్పుడు కూడా అక్కడ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, అక్కడి స్థానిక నాయకులు లోకల్ అంటే చిన్న పదవులు, అంటే స్వీపర్స్ చుట్టుప్రక్కల తాలూకాల వారికి, ఎక్కువకి ఎక్కువ క్వాలిఫైడ్ అవసరం ఉంటే రాష్ట్రములో వారికి అనే ఉద్దేశముతో పని ఆ విధంగా జరుగుతున్నది. ఇక్కడ కాకినాడలో కూడా ఇదే విధంగా చేయబడుతుంది. ఇప్పుడు ఉన్న స్టాటిస్టిక్స్‌ని బట్టి చూస్తే జిల్లా వారీగా చేస్తే కొంచెము తక్కువ ఉండవచ్చు కాని రాష్ట్ర స్థాయిలో కనుక చూసినట్లయితే ఇది కొంత పర్సెంటేజీఉంది. గోదావరి ఫెర్టిలైజర్స్‌లో వొర్కిడక్షన్‌కి వచ్చింది. నాగార్జున ఫెర్టిలైజర్స్ ఇంకా వొర్కిడక్షన్‌కి రాలేదు. మూడు, నాలుగు మాసాలలో వొర్కిడక్షన్‌కి వస్తుంది. వొర్కిడక్షన్‌కి వచ్చినప్పుడు మాత్రము రిక్రూట్‌మెంట్ జాగ్రత్తగా మనము కొద్దిగా ఈ కన్వెన్షన్ మెయిన్‌టెయిన్ చేసినట్లయితే చాలా మంది లోకల్స్‌కి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

శ్రీ కళావెంకటరావు.– మంత్రిగారు చాలా లెంగ్తీగా చెప్పారు. చాలా వివరాలు చెప్పారు. స్థానికులు అంటే అక్కడ ఉండే గ్రామాలు, లేదూ ప్రక్కన ఉండే జిల్లాలలో కాకుండా – మేము ప్రశ్న వేసేటప్పుడు మనరాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకోమని చెప్పి మంత్రిగారికి చెప్పాలని అనుకున్నాము. అది కూడా వారు చెప్పారు. కాబట్టి ఇందులో మనకు జరిగిన అన్యాయం మేము భావించేది ఏమిటంటే ఇప్పుడు నాగార్జున ఫెర్టిలైజర్స్‌లో మేనేజ్‌మెంట్ శిఖ్ఖిందికె సంబంధించి, అంటే ఫస్ట్ కేటగిరీకి సంబంధించి 27 13 శాతం మాత్రమే వారు ఇతర రాష్ట్రాలకు ఇచ్చారు. అదే విధంగా ఇక్కడ గోదావరి ఫెర్టిలైజర్స్‌లో కూడా 26 శాతం పైచిలుకు పెద్ద ఉద్యోగాలు బయటకు పోయాయి. చిన్న ఉద్యోగాలకు

సంబంధించి అక్కడ స్థానికంగా ఉండే జిల్లాలకు కాని రాష్ట్రానికి సంబంధించిన వారుగాని 95 శాతం ఇచ్చామన్నారు. కాని మన రాష్ట్రములో కూడా అనేక యూనివర్శిటీలు ఉన్నాయి. ఎక్కువగా చదివినటువంటి వారు ఉన్నారు. పై రాష్ట్రాలకు కూడా వెళ్ళి డొనేషన్స్ పే చేసి చదువుకున్న వారు మన రాష్ట్రములో ఎక్కువగా అనెంప్లాయిడ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. కాబట్టి ఉన్నతమైన ఉద్యోగాలలో కూడా 80, 90 శాతం వరకు కూడా తీసుకునే అవకాశం ఉంది. మంత్రిగారిని అడుగుతున్నాను – ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీల ద్వారా వారిని తీసుకోవాలి అన్నది వారు వ్రాస్తున్నారా లేదా అన్నది మరొకసారి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఎక్కువ పెర్సంటేజీ, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీల ద్వారా తీసుకోవాలా, లేదా అనేది అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– క్వాలిఫైడ్‌గా ఉండే వారికి, అవసరం ఉన్న అర్హతలు ఉన్నవారు రాష్ట్ర స్థాయిలోని యూనివర్శిటీల నుంచి పాస్ అయిన వారికి ప్రాముఖ్యత ఇవ్వవలెను అని ఒక కన్వెన్షన్ డెవలప్ చేసి ఆదేశాలు ఇవ్వబడతాయి. ప్రమోషన్స్ మాత్రము కాదు. ఒక సాఫిస్టికేటెడ్ మెషీన్ నడిపే అర్హత రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి వారికి ఉంటే తప్పకుండా ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. దీనికి సంబంధించి మేము ఇండస్ట్రియలిస్ట్స్‌ని, మేనేజ్‌మెంట్‌ను పెర్స్యుయేడ్ చేస్తాము... రెండు ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలకు నోటిఫై చేయడం చాలా అవసరం. 25 కంటె ఎక్కువ కార్మికులు పనిచేసే ప్రతి ఫ్యాక్టరీ నోటిఫై చేస్తే, వారు పంపని సమయములో పత్రికలలోకూడా వేస్తారు. ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలకు కంపల్సరీగా నోటిఫై చేయాలి, అది లా కూడా ఉంది. కాని ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలలో అటువంటి క్వాలిఫికేషన్స్ వారు లేనట్లయితే వారు పేపర్స్‌లో వేసి తీసుకుంటారు. గవర్నమెంట్ ఉద్దేశం ఏమిటంటే చట్టము పాస్ చేయకున్నా ఒక కన్వెన్షన్‌గా ఒక అడ్మినిస్ట్రేటివ్ అండర్‌స్టాండింగ్‌గా మేనేజ్‌మెంట్‌తో చేసి అన్‌స్కిల్డ్, సెమిస్కిల్డ్ మాత్రం అంతా లోకల్స్ ఉండాలి, స్కిల్డ్ కూడా ఎవ్వెలబుల్‌గా ఉన్నట్లయితే వారికి ప్రాముఖ్యత ఉండాలని నేను గౌరవసభ్యునితో ఏకీభవిస్తున్నాను. దానికి సంబంధించి నేను, లేబర్ మినిష్టర్‌గారు అందరం ఒక మార్గం చూసి, తరువాత ఇది కోర్టుకు పోయినా నిలిచేటట్లు ఏర్పాటు చేస్తామని వాగ్దానము చేస్తున్నాను.

ఆప్‌కో విధించే ధరల నిర్ణయము

40–

*4086– సర్వశ్రీ పి. సుభాష్ చంద్రబోసు, ఎ బుల్లి అబ్బాయి, సిహెచ్. సోమ సుందరరెడ్డి, టి. రామారెడ్డి (అనపర్తి):– జౌళి, చేనేత పరిశ్రమల శాఖమంత్రి చయవేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆప్కోవారు, వారి సభ్యులైన ప్రాథమిక చేనేతవారల సహకారసంఘాల నుండి బట్టను కొనుగోలుచేయు సందర్భంలో సాధారణ మరియు ఉడుపులు (లివర్) రకపు బట్టలకు ధరను నిర్ణయించుటలో పాటించుమన్న ప్రమాణాలేమి;

(ఆ) 1990, ఆగస్టు నుండి డిశంబరు కాలంలో తూర్పు గోదావరి జిల్లాలోని సంఘాలనుండి 61"ల వెడల్పుగల డ్రిల్ బట్టను కొనుగోలు చేసినప్పుడు ఆప్కో వారు సదరు ప్రమాణాలను పాటించారా;

ఇ) లేనిచో, అందుకు కారణాలేమి?

శ్రీ, చేనేత పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ జి. ప్రసాదరావు) –

(అ) (ఆ) (ఇ) సమాధానం సభాసమక్షంలో ఉంచడమయింది.

నెం 4086 ప్రశ్నలో అ, ఆ, ఇ అంశాలకు సమాధానం

(అ) పడుగు నూలు ధరలు, పేకనూలు అద్దకం ఛార్జీలు, తయారు ఛార్జీలు ఒకొక్క రకానికి చెందిన బట్ట ఉత్పత్తి ధరను నిర్ణయించడానికి ప్రాథమిక సంఘాలు ఖర్చు చేసిన వాస్తవ కూలీలను దృష్టిలోవుంచుకొని సాధారణ రకాలకు చెందిన బట్టల కొనుగోలు ధరను నిర్ణయిస్తారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ (అప్కో) స్థాపన సేకరించేటప్పుడు పై ధరల మీద 10 శాతం లాభాన్ని ప్రాథమిక సంఘానికి అనుమతిస్తుంది

కూలీలు పడుగు, పేక నూలు ధర అద్దకం ఛార్జీలు, రసాయనాల ఛార్జీల, మరి ఇతర ఖర్చులను దృష్టిలో వుంచుకుని అన్ని రకాలను చెందిన బట్టల కొనుగోలు ధరను నిర్ణయిస్తారు అప్కో చెల్లించే కొనుగోలు ధరలో సంఘానికి అనుమతించే 10 శాతం లాభం కూడా చేరివుంది

(ఆ) లేదండీ

(ఇ) వినియోగశాఖలు అందించే ఇండెంట్ల ఆధారంగా అప్కో బట్టలకు సంబంధించి ప్రాథమిక సంఘాలకు ఉత్పత్తి కార్యక్రమాలు జారీచేస్తుంది. ప్రస్తుత కేసులో 61"ల రెక్టిడ్ వెడల్పు గల డ్రిల్లు బట్టకు సంబంధించిన లాంటి ఇండెంట్లను వేటినీ కూడా అందచేయలేదు. అందువల్ల 30"లు గల సింగిల్ వెడల్పు గల డ్రిల్లు బట్ట ఉత్పత్తి చేయడానికి తప్ప 1990-91లో రాష్ట్రంలోని ఏ ప్రాథమిక సంఘానికి గాని ఉత్పత్తి కార్యక్రమాన్ని అప్పగించలేదు

61"ల సింగిల్ వెడల్పు డ్రిల్లు బట్టను ఉత్పత్తి చేయడానికి మాత్రమే 1990-91లో ఉత్పత్తి కార్యక్రమాన్ని జారీచేయడం జరిగింది. అయినప్పటికి, ప్రాథమిక సంఘాలు, సంబంధిత ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులు చేసుకున్న విజ్ఞాపనలను దృష్టిలో వుంచుకుని ప్రాథమిక సంఘాల భారాన్ని తొలగించే ఉద్దేశంతో మీటరు రు. 23.15ల ఉత్పత్తి రేటుతో కాకుండా మీటరు రు 22.15ల రేటుతో తూర్పుగోదావరి జిల్లా సంఘాల ద్వారా 1990 ఆగస్టు నెల నుండి డిశంబరు నెల వరకు 60,000 మీటర్ల మేరకు 61"ల వెడల్పు గల డ్రిల్లు బట్టను కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకొనడం జరిగింది.

అంతేకాకుండా అప్కో నేత కార్మికుల, ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాల యొక్క పదులను తొలగించడానికిగాను ఆర్థికంగా తమకు లోటు ఏర్పడినప్పటికి లెక్కించనకుండా పై ధరతో తూర్పుగోదావరి జిల్లాలో 1991 ఫిబ్రవరిలో 35,000 మీటర్ల మేరకు 61"ల డ్రిల్లు బట్టను సేకరించాలని ఉత్తరువు చేసింది.

శ్రీ పి. సుబాష్‌చంద్రబోస్:– 1990 ఆగస్టు నుంచి డిశంబరు వరకు అసలు డ్రిల్ బట్టను లివరీ వెర్షెటీగా కొన్నారా, లేక జనరల్ వెర్షెటీగా కొన్నారా? లివర్డీ వెర్షెటీగా కొంటే కమిషనర్ ఆఫ్ హేండ్‌లూమ్స్ ఫిక్స్ చేసిన రేటు ప్రకారం రు. 23.15 పైసలకు కాకుండా రు. 22.15 పైసలు ఇవ్వడానికి గల కారణాలు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– ఫ్లోర్ లీడర్‌ను పిలిచేది ఏమైనా ఉండినదా ఈ సబ్జెక్టు మీద.

శ్రీ పి. సుబాష్‌చంద్రబోస్:– హేండ్‌లూమ్స్ కమీషనర్ ఫిక్స్ చేసిన రు. 23.15 పైసలు కాకుండా రు. 22.25 పైసలు కొనడం వల్ల మా జిల్లాలో చేనేత సహకార సంఘాలవారు సుమారు లక్ష రూపాయలు నష్టపోయారు. అందుచేత వారికి ఒక రూపాయి డిఫరెన్స్ తిరిగి ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆడి. ప్రసాదరావు:– అసలు ఈ కొనుగోలు కూడా చేనేత పారిశ్రామికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. ఆర్డర్ లేకుండా తయారుచేసి ఈ వస్త్రాన్ని కొనుగోలు చేయడములో ఒక 5 శాతం. తగ్గించుకొనడానికి నెగోషియేషన్స్ జరిగాయి. మరి గౌరవసభ్యులు కొంతమంది విజ్ఞప్తి మేరకు ఆప్కో సంస్థ కొని నష్టపోయినప్పటికి, అవసరమైన స్థాకులు ఉన్నప్పటికి ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి అవసరమైన ఆర్డర్ లేనప్పటికి ఈ సంఘాల సభ్యులను ఆదుకోవాలనే ఉద్దేశముతోనే కొనుగోలు చేయడం జరిగింది. ఇందులో ఒక రూపాయి తగ్గించినట్టువంటిది ఒప్పందము మేరకే జరిగింది తప్ప వయిటేల్ చేసి అన్యాయం చేయలేదు.

10.00 ఉ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరు మా రెస్పాన్సుకు రావాలి.

Mr. Speaker:- The Minister is not answering.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రమాదకరమైన పరిస్థితి ఉంది, మీరు ఇమీడియట్‌గా ఇంటర్వీన్ అయి రూలింగ్ ఇవ్వాలి. మాకు ఆక్సిజన్ లభించక సఫొకేటింగ్‌గా ఉంది. మాకు ఎయిర్‌కండిషన్ అవసరంలేదు, చెడుగాలి అయినా ఫరవాలేదు, కాని గాలి కావాలి. పాపం, ఆక్సిజన్‌మీద వున్న మంత్రుల సంగతేమిటి? మంత్రులు ప్రభుత్వానికి చాలా అవసరం, అందువల్ల మీరు వెంటనే అందుకు చర్య తీసుకోవాలి. It pertains to you. You have to give a ruling.

మిస్టర్ స్పీకర్:– మీకు కూడా సప్లయిచేయిస్తాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):– లివరీ రకాల విషయం, చేనేత వస్త్రాల విషయం గత్తంలోకూడా మీ దృష్టికి తేవడం జరిగింది. ఆరోజున మేము జి.ఓ.నెం.168 ని రద్దు చేస్తారా లేదా, నూలు, రంగులు, రసాయనాల ధరలు విపరీతంగా పెరిగాయి అంటే ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తూ అన్ని పార్టీల నాయకులను పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికి ఇది పది రోజులైంది, సమావేశం ఎప్పుడు ఏర్పాటుచేస్తారు? అసెంబ్లీ సమావేశాలు పది రోజులే ఉన్నాయి, సమావేశాలు అయిపోతే మమ్మల్ని పట్టించుకొనేవారు వుండరు.

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి):- ఫోర్ లీడర్స్‌ను పిలుస్తామన్నారు, వారితో ఎప్పుడు సమావేశం ఏర్పాటుచేస్తారు? What is the action that has been taken?

శ్రీ డి. ప్రసాదరావు:- వారి విజ్ఞప్తిమేరకు ఒక ఆలోచన ఉంది, అందులోని సాధ్యాసాధ్యాలను పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 168 జి.ఓ.ను ఎన్ని రోజులలో రద్దుచేస్తారు.

Mr. Speaker:- He will take soon. Soon means very urgent.

స్వల్పవధి ప్రశ్న

Acquiring of Land for Construction of building for the Office of the Divisional Forest Office at Yeerabalem, Nellore District.

100-B 5443(I)- Sarvasri P. Penchalaiah and D. Kiran Kumar:- Will the Minister for Forests be pleased to state:

(a) Whether the Government have intiated the proposal to acquire the private land at Yerrabalem Village, Sullurpet Mandalam, Nellore District for construction of building for the Office of the Divisional Forest Officer, Wild Life Management, Sullurpet, Nellore District; and

(b) Whether it is a fact that there are already some buildings and vacant Government land at the disposal of Bird Sanctuary under Wild Life Management; if so, the reasons for acquiring the private land?

Minister for Forest, (Sri M. Chandrasekhar):-

(a) Yes, Sir.

(b) Yes, Sir. The buildings are however meant for accomodating the protection staff and the check posts.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):- అభయారణ్యం మేనేజ్‌మెంట్ క్రింద వున్న భవనాలు ప్రభుత్వ భూమిలో వున్న విషయం వాస్తవమేనా అని నేను అడిగితే 'అవునండీ'

అని మంత్రిగారు సమాధానమిచ్చారు. నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట ప్రాంతంలో వెల్డ్ లెఫ్ మేనేజ్‌మెంట్ క్రింద పక్షుల రక్షిత కేంద్రం ఉంది. దాని దగ్గర దొరవారి సత్రం దగ్గర సిబ్బంది క్వార్టర్స్, గెస్ హౌస్ నిర్మాణం చేశారు. అలాగే పులికాటు సరస్సు దగ్గరగల అతకానితిప్ప దగ్గర ఆడిటోరియం, మ్యూజియం కూడా ఏర్పాటుచేయడం జరిగింది. కాని ఈ భవనాలుకాని, ఆడిటోరియంగాని, మ్యూజియంగాని ఎప్పుడూ తాళంవేసే ఉంటాయి. ఈ భవన సముదాయాల్లో కొంత ప్రభుత్వం భూమి ఉంది. ఈ ప్రభుత్వ భూమిని సద్వినియోగపరచకుండా మళ్ళీ కొత్తగా ఎక్కడో ప్రభుత్వ భూమిని సేకరించడమంటే ప్రభుత్వ డబ్బును దుబారా చేయడమే, ప్రస్తుతం వున్న ఆర్థిక దుస్థితిలో డబ్బు దుబారా చేయకుండా నివారిస్తారా?

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇక పక్షుల కేంద్రం వున్న నేలపట్టులో నీటిసఫరాకొరకు గొట్టపు బావుల త్రవ్వకం పథకం మంజూరు చేసి ఎప్పటికి పూర్తిచేస్తారు?

శ్రీ యం. చంద్రశేఖర్:– సూళ్ళూరుపేట మండలంలో ఒక బర్డ్స్ సాంక్చురీ, నేలపట్టు వెల్డ్ లెఫ్ సాంక్చురీ ఉన్నాయి. సూళ్ళూరుపేటలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ హెడ్‌క్వార్టర్స్ ఉంది. అయితేవారు అనేది ఏమిటంటే ఇప్పటికే అక్కడ సాంక్చురీలో ప్రభుత్వ భూమి ఉంది, క్వార్టర్స్ ఉన్నాయి, కొత్తగా వేరే చోట భూమి కొనడం ఎందుకు అంటున్నారు. అయితే సాంక్చురీలో వున్న క్వార్టర్స్ ఫారెస్ట్ గార్డ్స్, ప్రొటక్షన్ ఫోర్స్ కొరకు కట్టించినవి; ఆఫీస్ బిల్డింగ్ కొరకు కాదు. సూళ్ళూరుపేటకు ఒకవైపు 12 కిలోమీటర్ల దూరంలో ఒక సాంక్చురీ వుంటే ఇంకోవైపు 15 కిలోమీటర్ల దూరంలో మరొకటి ఉంది, అంటే సూళ్ళూరుపేట ఈ సాంక్చురీలకు మధ్యలో వుంటుంది కాబట్టి అక్కడే రేంజ్ ఆఫీసర్ ఆఫీసు వుంటే అజమాయిషీ చేయడానికి బాగుంటుంది, అడ్మినిస్ట్రేటివ్ పాయింట్ ఆఫ్ వ్యూతో ఆలోచిస్తే ఇది బాగావుంటుంది వారు చెప్పినట్టు ఒక చోట ఆఫీసుపెడితే అది మరో సాంక్చురీకి దూరంగా వుంటుంది రెండు సాంక్చురీల మధ్య ఆఫీసు వుంటే బాగుంటుందన్న ఉద్దేశంతో, సూళ్ళూరుపేటలో వుంటే బాగుంటుందన్న ఉద్దేశంతో అక్కడ 1.31 ఎకరాల భూమిని ఎక్వయిర్ చేయడం జరుగుతోంది, స్పెషల్ తహసిల్దార్ దీనిని చేస్తున్నారు ఇదివరకే 80 పర్సెంట్ డబ్బు పేమెంట్ చేశాము, అక్కడ కన్‌స్ట్రక్షన్ కొరకుకూడా డబ్బు ముందే కేటాయించాం. అక్కడ ఆఫీసు వుండడం అడ్మినిస్ట్రేటివ్ పాయింట్ ఆఫ్ వ్యూతో చూస్తే మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. పెంచలయ్య:– మంత్రిగారు సరైన అవగాహనలేకుండా చెప్పారు ఆ పక్షుల కేంద్రం నా నియోజకవర్గంలో ఉంది. నేను అనేకమార్లు ఆ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది సూళ్ళూరుపేట సమీపంలో అతకానితిప్ప దగ్గర ఆడిటోరియం, మ్యూజియం నిర్మాణం చేశారు, ఇంకాఅక్కడ రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది, ఇది చాలా దగ్గరగా వుంటుంది ఎప్పుడూ ఆ ఆడిటోరియం లాక్ చేసివుంటుంది, క్వార్టర్స్ లక్‌చేసి వుంటాయి సిబ్బంది సూళ్ళూరుపేటలో మకాం చేస్తుంటారు. ఆడిటోరియంనుగాని, మ్యూజియంనుగాని లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేశారు, అవి సద్వినియోగం కావాలంటే, రక్షణ

వుండాలంటే అక్కడే ఆఫీసు భవనాలుకూడా నిర్మిస్తే బాగుంటుంది, ప్రజలకు కూడా ఉపయోగ కరంగా వుంటుందని నా సలహా, దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ యం. చంద్రశేఖర్:– ఆ బిల్డింగ్స్ వున్న సొంక్చరీ దగ్గర ఎస్వీరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ అని పెట్టాము. దానికీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసుకూ సంబంధంలేదు. బిల్డింగ్స్ ఎడ్యుకేషన్ సెంటర్ కొరకు వున్నాయి కాబట్టి అక్కడ ఆఫీసు కట్టలేము, అందువల్ల వేరే చోట స్థలం తీసుకొన్నాం.

శ్రీ పి. పెంచలయ్య:– ఆ బిల్డింగ్ ఎప్పుడూ మూతపడే వుంటుంది, దానిని సద్వినియోగం చేయాలి.

శ్రీ యం. చంద్రశేఖర్:– పని నడవడంలేదంటే అది వేరే విషయంకాని ఆ బిల్డింగ్స్ కట్టిన పర్పస్ మాత్రం ఎన్విరోన్‌మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్‌కొరకు. అదీ పనిచేయడంలేదంటే అవసరం వున్నప్పుడు పనిచేసేట్టు మాస్తాం కాని దానిని ఆఫీసుగా మార్చే వీలులేదు.

శ్రీ పి పెంచలయ్య:– మంత్రిగారు అవగాహనలేకుండా మాట్లాడుతున్నారు, సూళ్ళూరుపేటకు ఎక్కువ దూరంలో వుండదు, సమీపంలోనే వుంటుంది.

10 శ్రీ డి. కిరణ్‌కుమారు (అచ్చంపేట).– పక్షి అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు సరే, ఈ పక్షి అభివృద్ధి కేంద్రానికి ఏమైనా పథకాలు ఈ ప్రభుత్వం సిద్ధం చేసిందా? వేస్తే, దానికి నిధులు ఎన్ని సమకూర్చారు? ఏ విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారో మంత్రిగారు దయచేసి చెప్పాలి

శ్రీ యం. చంద్రశేఖర్:– పక్షుల కొరకు కేటాయించే ప్రశ్న లేదు ఇక్కడ ఆఫీసు గురించి ప్రశ్న. అసలు అక్కడ ఎందుకు మార్చారు అనే మాట. అడ్మినిస్ట్రేషనుకు, శాంక్చ్యురీకి దీనికి సంబంధం లేదు.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

B.C. HOSTEL IN AVANIGADDA CONSTITUENCY

111-

3318-Q- Sri S. Satyanarayana Rao:- Will the Minister for Backward Classes Welfare be pleased to state:

(a) whether there is any proposal to construct a new B.C. Hostel in Avanigadda Constitutency;

(b) whether a site was also sanctioned for the same in Mopidi ward; and

(c) if so, time by which the construction will be started?

A-(a) Yes, Sir.

(b) Alienation of land is under consideration.

(c) Soon after land is alienated, construction will be started.

PUCCA HOUSES TO CHALLA YANADIES OF NELLORE DISTRICT

112-

4836-Q- Sri Nallapareddi Sreenivasul Reddi:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether the District Collector, Nellore has received representations from the M.L.A., Kovur, Nellore District in 1991 for construction of pucca houses to the Challa Yanadies (S.Ts.) in the following places in Nellore district;

(1) Parlapalli
(2) Damagunta
(3) Tatiyakuladinne; and

(b) when will pucca houses be constructed to the Challa Yanadies in the above cyclone prone places of Nellore district?

A-(a) Yes, Sir.

(b) The constrcution of these houses will be taken up according to the priority list proposed by the M.L.A., Kovur from out of the allocated houses being given to him in the ensuing years.

CONSTRUCTION OF PUCCA HOUSES IN CYCLONE PRONE VILLAGES

113-

4837-Q- Sri Nallapareddi Sreenivasul Reddi:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether the District Collector, Nellore has received representations from the M.L.A., Kovur, Nellore district in 1991 for construction of pucca houses in the following cyclone prone villages of district for Backward Classes and other poor people:-

(1) Vegur (2) Pallepalem of Vegur (3) Najarethupuram (Home) of Kodavalur (4) Near Railway gate of Kodavalur (5) Grandhallapalem of Bhadrachalam (6) Prashanthagiri in Ramachandrapuram Panchayat (7) Ponnapudi (8) Thummagunda (9) Peyyalapalem (10) Bodduvaripalem (11) Sangam (12) Kota (13) Pallepalem of Utukur (14) Uchaguntapalem; and

(b) when will Pucca Houses be constructed to the Backward Classes and other poor people in the above villages of Nellore district?

A-(a) Yes, Sir.

(b) The construction of the non-sanctioned colonies will be taken up in a phased manner according to the No. of houses

allocated to Nellore district and also as proposed by the M.L.A., from out of his quota being given to him under Zilla Abhivruddi Sameeksha Mandali on the basis of allocations made in future years.

ABOLITION OF ENGINEERING CELL OF INFORMATION DEPARTMENT

114-

4622-Q- Sarvasri Ch. Jayaram Babu and K. Ramachandra Rao:- Will the Minister for Information be pleased to state:

(a) whether it is a fact that Government has taken a decision to abolish the Engineering Cell of Information and Public Relations Department, if so, the alternative arrangements made for the existing staff;

(b) whether it is also a fact that all the Radio Engineers working in Information and Public Relations Department are trained in maintenance of T.Vs., V.C.Rs., V.C.Ps., Video Cameras, Editing Equipment, Projectors and Public Address System etc.; and

(c) whether any retrenchments or reversions are expected due to this abolition?

A-(a) No, Sir.

(b) It is a fact that most of the Radio Engineers working in Information and Public Relations Department have been trained (i.e., nearly 90% of the Engineers) in maintenance of T.Vs., V.C.Rs., V.C.Ps., P.A System and Projectors. 20% have been trained in Video Camera, Editing etc., The rest of the staff are also being sent for training in a phased manner; and

(c) Does not arise.

UPGRADATION OF GUNTUR MUNICIPALITY INTO CORPORATION

115-

2420-Q- Sarvasri A. Rambabu, K.V. Narsi Reddy and Ch. Jayarambabu:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether there is any proposal to upgrade the Guntur Municipality into a Corporation; and

(b) if so, the time by which it will be upgraded as a Corporation?

A-(a) & (b) Yes, Sir. But, Keeping in view the financial position, it would take some more time to upgrade it into a Municipal Corporation.

PERMANENT POSTS FOR THE CLERKS OF GRAMPANCHAYATS

116-

1460-Q- Sri Ch. Ramachandra Rao:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that Clerks and Bill Collectors are working in some of the Gram Panchayats since 10 to 15 years on part-time basis;

(b) the number of such persons working in the State; and

(c) whether there is any proposal to absorb them as full time clerks?

A-(a) and (b) Yes, Sir.

The District-wise breakup is as follows:-

Khammam	66
Medak	422
Nizamabad	310
Ranga Reddy	60
Srikakulam	23
Visakhapatnam	95
Chittoor	10
Nellore	3
Anantapur	5
Karimnagar	322
Prakasam	3
Warangal	1047
Kurnool	19
West Godavari	173
Krishna	110
Mahabubnagar	362
Vizianagaram	9
Nalgonda	632
East Godavari	367
Adilabad	
Cuddapah	
Guntur	
Total:	4038

(c) Conversion of part-time posts into full time posts is considered, if the post is in existence for a minimum period of (5) years continuously, subject to the condition that the post is within the staffing pattern prescribed. The Gram Panchayat concerned has to pass a resolution for such conversion, the expenditure after such conversion does not exceed 30% of the average income of the Gram Panchayat and expenditure on the said posts shall be met by Gram Panchayat

from its own funds. Absorption of the working incumbent in the full time post will be considered by the District Selection Committee as per rules of recruitment governing the post and also as per staffing pattern. At present there is ban for creation/conversion/up-gradation of posts in Gram Panchayats. After lifting of the above ban by Finance Department action will be taken for conversion/up-gradation and creation of the posts in Gram Panchayats.

IRREGULAR PAYMENT OF SALARIES TO GRAMPANCHAYAT STAFF

117-

2295-Q- Sarvasri Ch. Vidyasagar Rao, R. Ravindranatha Reddy, T. Rajeswara Rao, B. Bal Reddy and V. Jaipal:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the Bill Collector, Clerk-cum-Bill Collectors working in Gram Panchayats in Karimnagar District are receiving salaries only once in three months i.e., after the grant is received and credited in the respective Gram Panchayat Accounts; and

(b) whether there is any proposal to ensure payment of salaries of Gram Panchayat staff in Karimnagar District every month regularly?

A-(a) Salaries are being paid regularly to the Bill Collectors and Clerk-cum-Bill Collectors in Karimnagar District. However, in some of the Gram Panchayats where there are no balances, they are not in a position to make payment of the salaries in time until the grant-in-aid towards salaries is adjusted to the Gram Panchayats.

(b) Necessary instructions were issued to the Sarpanches of Karimnagar District to pay the salaries to the staff from the funds of Gram Panchayats pending adjustment of grant-in-aid released by the Government.

RENEWAL OF "FOOD FOR WORK" PROGRAMME

118-

3302-Q- Sri T. Purushothama Rao:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the State Government propose to renew "Food for Work" scheme for Agricultural Labourers in the State; and

(b) if so, the time by which the scheme will be implemented?

A-(a) No such proposal is under contemplation.

(b) Does not arise.

GRAMPANCHAYAT OFFICE BUILDINGS IN NELLORE DISTRICT

119-

4953-Q- Sri Nallapareddi Sreenivasul Reddi:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any proposal to construct gram panchayat office buildings in each one of the following places in Nellore District;

1. Damagunta of Kodavalur Mandal.

2. Muthyalapadu of Chillakur Mandal; and

(b) if so, their estimates cost and the time by which they will be started and completed?

A-(a) Yes, Sir.

(b) Damagunta Gram Panchayat of Kodavalur Mandal has resolved to construct the office building from the J.R.Y. funds to be released for 1991-92 at an estimated cost of Rs. 60,000/- by Engineering Department. During 1991-92 an amount of Rs. 36,000/- under the J.R.Y. funds is expected and the balance amount will be met from the gram panchayat funds.

With regard to the construction of Muthyalapadu Gram Panchayat office building, during the year 1987-88 with an estimated cost of Rs. 75,000/- the work was entrusted to a contractor under N.R.E.P. grant. The Building was constructed upto roof level and the work so far done was check measured for Rs. 43,000/- on 7.2.1990. Later the contractor left the village without completing the work and the contract was cancelled. A fresh estimates for the remaining work was got prepared for Rs. 32,000/- and the work will be completed during the current year with J.R.Y. funds.

CREST GATES ON DINDI PROJECT

120-

1792-Q- Sri M. Raghuma Reddy:- Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether there is any proposal with the Government to construct crest gates on Dindi Project in Nalgonda District; and

(b) if so, the time by which it will be completed?

A-(a) Yes Sir. There is a proposal to raise the FRD of Dindi Project by 3 feet by constructing crest (vertical lift) gates.

(b) The estimate for the work for Raising FRD of Dindi Project by 3'-0" for an amount of Rs. 227.35 lakhs based on the SSR of 1990-91 has been sanctioned in G.O.Ms.No.338,

Irrigation & C.A.D. Department dated 12.8.1991. The work will be taken up shortly.

MISAPPROPRIATION BY THE MANAGER CO-OPERATIVE CENTRAL BANK

121-

3213-Q- Sri N. Chandrababu Naidu:- Will the Minister for Co-operation be pleased to state:

whether it is a fact that the Manager, Co-operative Central Bank, Nalakondapalli has misappopriated Rs. 3.00 lakhs of Bank funds; and

(b) if so, the action taken against him?

A-(a) No, Sir.

(b) Does not arise.

OCCUPATION OF LAND IN NELLORE DISTRICT

122-

1496-Q- Sri P. Panchalaiah:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the land assigned to the Girijans and Harijans at Alimili Village, Balayapalli Mandal, Nellore District have ben occupied by the Ryots of that village; and

(b) whether it is also a fact that the Ryots of that Village are enjoying the said lands raising Lime Gardens and if so, the action taken so far to evict the un-authorised persons and restore the lands to the original assignees?

A-(a) and (b) Yes, Sir. The Mandal Revenue Officer, Balayapalli has initiated action to evict the un-authorised persons and to restore the lands to the original-assignees.

ILLEGAL OCCUPATION OF LAND IN MAHABOOBNAGAR TOWN

123-

3174-(T)-Q- Sri B. Janardhan:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that land measuring 850 Sq. yards adjacent to Sy.No. 1031 in Mahaboobnagar town has been illegally occupied by private persons; and

(b) if so, the names of the encroachers and the action taken so far to evict them.

A-(a) No, Sir.

(b) Does not arise.

HOUSE SITES TO THE PENSIONERS OF CENTRAL GOVERNMENT

124-

4198-Q- Sri Nallapareddi Sreenivasul Reddy: Will the Minister for Revenue be pleased to state:

(a) whether the District Collector, Nellore has referred in his letter Rc.B2/5278/87, dated 4.9.1990 addressed to the Secretary to Government, Revenue Department, Hyderabad A.P., that the request of the All India Posts and Telegraphs and other Central Government Pensioners Association for the Branch for provision of House sites to the members of the said association will be considered as and when the Govt. assignment of land to the people whom are landless poor and ban on assignment of abandoned Tank Bed lands are lifted; and

(b) when will the ban on assignment of abandoned tank bed lands be lifted and when will house sites be provided to the above persons for reasonable market value or free of cost?

A-(a) Yes, Sir.

(b) Government is not contemplating to lift the ban on assignment of Abandoned Tank Bed lands for House sites.

UPGRADATION OF CERTAIN HOSPITALS IN NELLORE DISTRICT

125-

3829-Q- Sri Nallapareddi Sreenivasul Reddy:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether there are proposals to upgrade the hospitals at Nellore, Gudur, Kavali, Naydupet, Sullurpet, Venkatagiri, Rapur, Buchireddipalem, Indukurpeta, Atmakur, Kovvur, Vidavalur, Vakadu, Kota, Vinjamur, Udayagiri and other places in Nellore district and also to establish Maternity Hospitals at Gudur, Kavali and other places in Nellore District;

(b) if so, the details of the proposals; and

(c) the time by which the said proposals will be materialised?

A-(a) A proposal for Development of Secondary Level Hospitals Project which includes the places indicated in the question is under consideration of the Government of India.

(b) The proposals of up-gradation are: (1) District Hospital, Nellore from 230-250 beds, (2) Community Hospital, Gudur from 30-100 beds, (3) Community Hospital, Kavali from 50-100 beds, (4) R.S. Maternity Hospital, Nellore from 90-100 beds, (5) Taluk Hospital, Rapur from 20-30 beds, (6) Taluk Hospital, Atmakur from 11-60 beds, (7) Taluk Hospital,

Udayagiri from 12-30 beds, (8) Taluk Hospital, Sullurpet from 10-50 beds, (9) Taluk Hospital, Kovur from 10-50 beds, (10) Taluk Hospital Vakadu from 10-30 beds, (11) Taluk Hospital, Venkatagiri from 22-40 beds, (12) Taluk Hospital, Venkatagiri from 17-30 beds, (13) Government Hospital, Vidavalur from 12-30 beds, (14) Government Hospital, Kota from 20-80 beds.

Establishment of New Hospitals:

(1) Community Hospital, Vinjamur 30 beds, (2) Community Hospital, Indukurpet 30 beds, (3) Community Hospital, Naidupet 30 beds, (4) Community Hospital, Buchireddipalem 30 beds, (5) M.C.H. Hospital at Gudur 30 beds, (6) M.C.H. Hospital at Kavali 30 beds.

(c) As soon as the Development of Secondary Level Hospitals Project is cleared by the Government of India.

BAD CLIMATE ALLOWANCE TO STATE GOVERNMENT EMPLOYEES

126-
3214-Q- Sri D. Narasaiah:- Will the Minister for Finance be pleased to state:

(a) whether there is any proposal to sanction Bad Climate Allowance to the State Government Employees working in Townships of Adilabad, Mancherial, Asifabad, Bellampalli of Adilabad District; and

(b) if so, the stage at which the matter stands?

A-(a) and (b) The High Power Committee on Special Allowances which was constituted in G.O.Ms.No.1224, Finance and Planning (FW-TA) Department, dated 15.5.1990, has given its recommendations. A Cabinet Sub-Committee is examining the recommendations of the High Power Committee.

CANCELLATION OF ALLOWANCE TO THE EMPLOYEES OF AGENCY AREAS

127-
3504-Q- Sri Ch. Ramachandra Rao:- Will the Minister for Finance be pleased to state:

(a) whether payment of Special Allowances to the Employees working in Agency Areas have been cancelled; and

(b) whether any Committee has been appointed to examine the matter; if so, the findings of the said Committee?

A-(a) No, Sir.

(b) Yes, Sir. The High Power Committee on Special Allowances which was constituted in G.O.Ms.No. 1224, Fin. & Plg. (FW-TA)

Department, dated 15.5.1990 has given its recommendations. A Cabinet Sub-Committee is examining the recommendations of the High Power Committee.

SUPPLY OF ESSENTIAL COMMODITIES AT FREE OF COST IN RIOT AREAS

128-

3730-Q- Sarvasri Ch. Ramachandra Rao, P.V. Krishna Rao and P. Ashok Gajapathi Raju:- Will the Minister for Civil Supplies be pleased to state:

the quantity of essential commodities supplied free of cost to the residents of the riot torn areas of the Hyderabad City?

A- A quantity of 11.039.67 quintals of rice was supplied free of cost to the green card-holders of the riot torn areas of Hyderabad City.

POLYTECHNIC COLLEGE AT YADAGIRIGUTTA

129-

2077-Q- Sarvasri M. Narasimhulu, K. Yerrannaidu and G.S.S. Sivaji:- Will the Minister for Technical Education be pleased to state:

(a) whether the Government have taken a decision to establish a Polytechnic College at Yadagirigutta in Nalgonda District; and

(b) if so, when it will be opened?

A-(a) During October, 1988 it was proposed to establish a Polytechnic College at Yadagirigutta in Nalgonda District by meeting the initial non-recurring expenditure from the Yadagirigutta temple funds but subsequently it was dropped as the Endowments, Act does not provide to spend temple funds on establishment of a Polytechnic College.

(b) Does not arise.

TRAINING BY SETWIN UNDER SELF-EMPLOYMENT SCHEME

130-

3539-Q- Sri P. Indra Reddy:- Will the Minister for Sericulture and Self Employment be pleased to state:

(a) the category-wise details in which the SETWIN is imparting training; and

(b) whether there is any proposal to give financial assistance to the candidates to whom training has been given by the SETWIN in Self Employment Scheme?

A- a) There were courses in which SITAIN has imparted training in the year 1990-91. Wherein 1,250 candidates have been trained in 43 different trades and courses under 5 training centres. The category-wise details of trades are given below.

Trades and Units: 2) Electric Motor Winding 3 Radiator (4 Welding 5, Electric Domestic Appliances 6, Leather Garments 7) Auto-Electrician (8) Brick Suspension 9) Plumbing (10 Carpentry , Fuel Injection Pump 12 Fitter Spalling 13, Type Writing (Engish and Telugu, (14 Shorthand 15, Diesel Mechanic 16) Cutting and Tailoring (1 Certificate Courses in Computer Training- 18) Certificate Course in Commercial Practice (19) D.C.A. Diploma in Computer course (20) D.C.A. Course in Business Management (21, Computer Hardware (22) Short Hand Typing Private Training 23, Diploma in P.G.D.C.A.

b) Yes Sir. SITAIN is extending financial assistance in the form of loan money to the qualified trainees under normal rules and procedures.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I have received a notice regarding an adjournment motion tabled by me and by my party Members with regard to discussion on famine conditions prevailing in Anantapur District. గత అనంతపూర్ జిల్లాలో యీనాడు రైతులందరు కూడా రెండు పంటలు వరుసగా వైఫల్యం వీళ్ళవాళ్ళం అయిపోయాయి ఆకలి బాధకు తాళలేక పెళ్ళిళ్ళందరు కన్న పిల్లలను అమ్ముకుని, కర్ణాటక వేరే రాష్ట్రానికి వలసలు పోతున్నారు మన రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారం ప్రభుత్వపరంగా అక్కడ మంత్రులు ఉన్నారు కాబట్టి వాళ్ళతో చర్చలు జరిపి ఆదుకోవాలి యీ ప్రాంతంలో కరువుకాటకాలు అక్కడ ఉన్నాయి కాబట్టి వారు వేరే రాష్ట్రానికి పోతున్నారు కుటుంబాలను తీసుకుపోతున్నారు ఎడ్లబండ్లను తీసుకునిపోతున్నారు ఇక్కడ ఉన్న పశువులను కసాయివారికి అమ్ముతున్నారు అనంతపూర్ జిల్లాకు ఎందువల్ల సంవత్సరాల చరిత్రవుంది అలాంటి చరిత్రగల ప్రాంతం ఎడారిగా మారుతున్నది మీరు ఇదివరకు చెప్పారు ఉపగ్రహం తీసిన ఫోటోలు చాలా స్పష్టంగా ఉన్నాయి అధికారులు కూడా ధృవీకరిస్తున్నారు అనంతపూర్ భవిష్యత్తులో, కొద్దికాలంలోనే మొత్తం ఒక ఎడారిగా మారిపోతున్నది అనంతపూర్, రాయదుర్గము కళ్యాణదుర్గము, గుత్తి ఉరవకొండ, ఆత్మకూర్, అనంతపూర్ రూరల్ మండలాలు అన్నిటిలో కరువు కొనసాగడం వేస్తున్నది 70-80 శాతం అక్కడ ఉన్న ప్రాంతం కేవలం నర్సాపూర్ నుంచి తాడిపత్రివరకు\బ్రతకడం కష్టంగా ఉంది వేరే రాష్ట్రానికి పోవడానికి ఎంతమంది ప్రయత్నం ఉండదు వెంకటరాయుడు మాట్లాడుతూ ఆ ప్రాంతం మొత్తం తిరిగి వారి యొక్క బాధలన్నీ మంత్రిగారు శ్రీ వెంకటరెడ్డి గారికి వివరించారు వేలాదిమంది వలసపోయినవారిని తెలిపారు వేవుడే రక్షించాలి మేము ఎన్ని చెప్పినా ఈ సమస్య అనంతపూర్‌లో సమస్య మొత్తం ఆంధ్రరాష్ట్రానికే

సంబంధించినటువంటి సమస్య. మన రైతాంగాం తిండికి లేక తల్లకొనడం చాలా దారుణమైన విషయం. పెంటనే, ముఖ్యమంత్రిగారు, మీరతా అంశాలను [illegible], చర్చజరగాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్‌గారు కన్‌సిడరేషన్‌కి, మీ నోటీసును డిస్పోజ్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయాం నాట్ ఛాలెంజింగ్ ది రూలింగ్.. .

Mr. Deputy Speaker:- In view of the Hon. Speaker's decision, you can give notice of 304 for admission or the Government may come forward with a statement in the meanwhile.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సమస్య ఎట్లా ఉన్నదంటే, రైతులు యీ ప్రభుత్వం, రెవిన్యూ డిపార్టుమెంటుగాని, మిగతా మంత్రులు వారికి బాసటగా నిలువలేదని, ఏ రాజకీయ పార్టీ ఆలోచించడంలేదని రాష్ట్రాన్ని వదిలి పోరుగు రాష్ట్రాలకి పోతున్నారు. ఇట్ యీజ్ ఎన్ ఇన్‌సల్ట్.... దీన్ని రిజెక్టు చేయకుడదు - ఇంతకు మించి ప్రధాన సమస్య ఉండదు. ఇట్ యీజ్ ఎ వెరీ ఇంపార్టెంటు ఇష్యూ.

Mr. Deputy Speaker:- Your Notice under rule 304 is admitted. Several Members have given notices with regard to famine conditions in Anantapur District.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ ఇష్యూ డైల్యూట్ కావద్దు. Let all the Members participate in the discussion. I have no objection. But let the discussion be taken up immediately. ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను ఇమ్మిడియేట్‌గా చర్చ చేయండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 ఎడ్మిటీ అయింది.... డిస్కస్ చేస్తాము .. ఎడ్జర్నమెంటు మోషన్ యీజ్ డిస్‌ఎలౌడ్....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్ర శాసనసభపరంగా మీరు రైతులకు ఇక్కడ ఒక ఎస్యూరెన్సు ఇవ్వండి. అనంతపూర్ జిల్లాకు చెందిన రైతులు కరువుకాటకాల వల్ల బయటకు భయంతో ఇతర రాష్ట్రాలకు పోతున్నారు. బయటకు పోవద్దని మీరు అయినా చెప్పండి? ముఖ్యమంత్రి అయినా చెప్పాలి. ఇజ్ యీజ్ ఏన్ ఎస్యూరెన్సు టు దెమ్. చాలా ఆలస్యం కావచ్చు. దయచేసి మంత్రిగారికి కూడా ఎస్యూరెన్సు ఇవ్వాలని చెప్పండి. ఆరోగ్యశాఖ మంత్రిగారు వారు అయినా చెప్పండి? Let them give an assurance.

Mr. Deputy Speaker:- You have stressed the importance of the matter. It was brought to the notice of the Government.

Sri Ch. Vidyasagara Rao:- Let them give an assurance. The Government has to interfere. ఒక జిల్లా ఎడారిగా మారుతున్నది. జిల్లా రైతులందరు, బండ్లు కట్టుకుని, వేరే రాష్ట్రానికి పోతున్నారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది జీరో అవర్ మెన్షన్ కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇట్ యీజ్ ఎన్ ఎడ్జర్నమెంటు మోషన్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మోషన్ యీజ్ ఆల్రెడి డిస్ఎలౌడ్....

Sri Ch. Vidyasagar Rao:- There is a valid ground for me. మొత్తం అనంతపూర్ జిల్లాకు సంబంధించినది. రైతులకు సంబంధించిన విషయం. వారు రాష్ట్రాన్ని వదిలి వెళ్తున్నారు. వారి పశువులను కసాయివారికి అమ్ముతున్నారు. 70 నుంచి 80 శాతం మొత్తం వర్షం మీద ఆధారపడిన రైతాంగం పిత్తనాలను కోల్పోయి, దాదాపు 340 కోట్ల నష్టం వచ్చింది. మంత్రిగారితో సమాధానం ఇప్పించండి ఎస్యూరెన్స్ ఇప్పించండి. రైతులు పోనవసరంలేదని చెప్పండి....

(ఇంటరప్షన్స్)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సిన్ననే పార్లమెంటు మెంబర్లు, శాసనసభ్యులు వచ్చి కలిసారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):- అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలో తీవ్ర క్షామ పరిస్థితి ఉన్నది. మేము నోటీసు ఇచ్చాము ఇంతవరకు ఎడ్మిట్ కాలేదు.... చాలా తీవ్రంగా ఉంది. గవర్నమెంటు ఆర్డర్ ఇచ్చే పరిస్థితి చూడండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎడ్మిట్ చేశాము - వోస్టింగు కూడా ఇస్తాము.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సిన్న పార్లమెంట్ సభ్యులూ, శాసన సభ్యులూ నన్నూ, ముఖ్యమంత్రిగారిని కలిసారు. 7వ తేదీన సమావేశం పెట్టి అనంతపురం జిల్లా కరువు పరిస్థితుల గురించి చర్చిస్తాము. దాని తరువాత తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సమాధానం కాదు మంత్రిగారి నుంచి రావలసింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు కానీ ఎల్లుండి కానీ చూద్దాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రైతులకు మంత్రిగారికి ఒక హోమ్ ఇవ్వమనండి. ఆ క్రెడిట్ వారికి రానివ్వండి. రు. 300 కోట్ల వరకూ భారం పడింది. విత్తనాలు, మందులు పోయాయి. రూరల్ ఇన్‌డెట్ రిలీఫ్ యాక్ట్ లేదు. రు. 10 వేలలోపు రుణాల మాఫీ లేదు. సబ్సిడీలు లేవు. మందులు లేవు. ప్రభుత్వపరంగా రైతులను ఆదుకుంటామని చెప్పమనండి. అట్లా అయితేనే పనులు అవుతాయి. రైతులు పని లేక వలస పోతున్నారు. బార్డర్ దాటి పోతున్నారు. పంటలు పోతున్నాయి. 304 సిబంధన క్రింద డిస్కషన్ అంటే తరువాత చూద్దాము. ముందు రైతులకు హోమ్ ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ విషయం శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు కదా? డిస్కషన్ ముందు పెట్టుకుని, ఇప్పటికిప్పుడు హోమ్ అంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రైతులు తరలిపోతుంటే ఎట్లా? రైతాంగం వలస పోయే అవసరం లేదు. ఆదుకుంటాము అని మంత్రిగారిని చెప్పమనండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– వారికి ఎంత ఆందోళన ఉందో మాకుకూడా అంత కంటే ఎక్కువ ఆందోళన ఉంది. తప్పకుండా వారిని ఆదుకుంటాము.

శ్రీ ఎ. వీరప్ప:– 304 నోటీసు రేపు చర్చకు వస్తుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చూస్తాను. ప్రయారిటీ ఇస్తాము.

శ్రీ వి. వందర్‌రావు (కోదాడ):– నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద పొలాలకు నీరు అందక కొన్ని వేల ఎకరాలకు నాట్లు పడలేదు. ముఖ్యంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద జూలై నెలలో పాలేరుకు నీరు వదలాలి. ఆగస్టులో ఖమ్మం, కృష్ణా జిల్లాలకు నీరు వచ్చేది. ఈ సంవత్సరం ఆగస్టులోనే పాలేరుకు ఇవతల, అవతల ఒకేసారి నీరు ఇవ్వడం వల్ల చివరి పొలాలు నీరు లేక నాట్లు పడలేదు. సుమారు 40 వేల ఎకరాలకు నాట్లు పడలేదు. నీరు లేక ఇబ్బందులు పడి, రైతులు ఆందోళన సందర్భంగా లారీఛార్జ్‌కి కూడా గురిఅయినారు. ఎక్కువ ధరలకు ఎరువులు కొని తెచ్చి వేసినా, పొలాలు ఎండి పోయాయి కొన్న కోట్ల రూపాయల నష్టం వస్తుంది. ముత్యాల మేజర్‌కు 18 వందల క్యూసెక్కుల నీరు ప్రతి సంవత్సరమూ వదిలేవారు. కానీ ఈ సంవత్సరం 13 వందల క్యూసెక్కుల వదలడం వల్ల 50 వేల ఎకరాల వరకూ ఈ సంవత్సరం సేద్యం కాలేదు. వర్షాలు కూడా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. తగాదాలకు కారణమయింది. అధికారుల నిర్లక్ష్యవైఖరివల్ల సరిగ్గా కాలువకు నీరు రాక ఇబ్బంది అవుతోంది. చివరి పొలాలకు నీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ఇది చాలా సీరియస్. నెల అయింది నీరు లేదు. నాట్లు లేవు. పండినవి కూడా ఎండిపోయాయి. ఖమ్మం, కృష్ణా, నల్గొండ జిల్లాలో ఇదే పరిస్థితి ఉంది. ముత్యాల మేజర్‌కి 18 వందల క్యూసెక్కుల నీటికి బదులు 13 వందల క్యూసెక్కుల నీరు ఇస్తున్నారు. వెంటనే 18 వందల క్యూసెక్కుల నీరు వదలాలి. మెయిన్ కెనాల్‌కు 12 వేలు ఇవ్వాలి కానీ 10 వేలు మాత్రమే ఇస్తున్నారు లాలువలు తెగిపోతాయనే భయంతో ఇట్లా చేశారు. వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:– సాగర్ ప్రాజెక్టుకి కేటిటో ఏర్పడిందని పత్రికలలో వస్తున్నది. లెఫ్ట్ కెనాల్‌కే కాక రైట్ కెనాల్‌కు కూడా బ్రేచ్ ఏర్పడింది. రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం పట్టించుకోలేదు. 304 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసు చర్చకు వచ్చేట్లు చూడండి. చర్చించుకోవచ్చు. శుక్రవారంనాడు వచ్చేలా చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అట్లాగే.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టు ముంపుకు గురైన రైతులకు రు. 28 లక్షలు చెల్లించాలి. 2, 3 సంవత్సరాలుగా పెండింగు ఉంది. గవర్నమెంట్ దివాలా తీసిందో ఏమో? ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్వార్టర్స్ సీల్ చేశారు. వేలం వేయడానికి సెషన్స్ జడ్జి డేట్ నిర్ణయం చేశారు. రు. 28 లక్షలు చెల్లించాలి. వెంటనే ప్రభుత్వం అందుకు పూనుకుంటుందా? క్వార్టర్స్, పరికరాలు వేలం అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసిందా? అట్లాగే సి.ఎల్.ఆర్. రిపోర్టు సభలో పెడతామన్నారు. ఇంతవరకూ పెట్టలేదు. ఎప్పుడు పెడతారు? మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య:– వారు చెప్పిన విషయాన్ని వెంటనే నేను కనుక్కుంటాను. ఆ రు. 28 లక్షలూ రిలేజ్ చెయ్యడానికి కావలసిన ప్రయత్నం చేస్తాను. ప్రభుత్వం దివాలా తీసిందనే అన్న మాట మంచిది కాదు. వారు కూడా ప్రభుత్వంలో భాగస్వాములే. అటువంటిది ఉంటే సర్దుబాటు చేద్దాము. డబ్బు రిలీజ్ చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– నేను కూడా అసెంబ్లీలో ఉన్నాను. బాధ్యత ఉంది కనుకనే చెబుతున్నాను. ప్రభుత్వం దివాలా తీయకుండా ముందే పంపాలి. బాధ్యతాయుతంగా చెబుతున్నాను. సి.ఎల్.ఆర్.రిపోర్టు గురించి వారు చెప్పలేదు. ఎప్పుడు పెడతారు? వెంటనే డబ్బు రిలీజ్ చేసే ఏర్పాటు చెయ్యాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అలర్ట్.

శ్రీ కె. విద్యాధరరావు:– దయచేసి వినండి. మిస్‌ఎప్రాప్రియేషన్ ఎలిగేషన్స్, ల్యాండ్ ఎక్విజిషన్ -- సింగూరు ప్రాజెక్టుకి సంబంధించి ఎంక్వయిరీకి ఆదేశించారు. రిపోర్టు వచ్చింది. దానిని పరిశీలించి సభలో పెడతామన్నారు. 8 నెలలు అయింది. ఇంకా ఎప్పుడు పెడతారు? మంత్రిగారు చాలా సీనియర్. వేరు గతంలో అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దివాలా తీసింది ప్రభుత్వం అన్నారు. ఇప్పుడేమో ఆ మాట అనరాదు అంటున్నారు. ఆనాడు వేరే అన్నారు.

శ్రీ కె. రోశయ్య:– వారు మరచిపోయారోమో? నేను అప్పుడు శాసన సభ్యుడిని కాదు. బయట ఉన్నాను. బౌరుడిగా చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:– తెడా ఏమిటో అర్థం కావడం లేదు. సి.ఎల్.ఆర్. రిపోర్టు ఎప్పుడు పెడతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది జీరో అవర్‌లో భాగం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:– అదేమిటి అధ్యక్షా భాగం కాదంటారు. రిపోర్టు వచ్చింది, పడటామని అప్పుడు ఎందుకు హామీ ఇచ్చారు? 8 మాసాలయినా కానీ ఎందుకు ఇంకా పెట్టలేదు? కాదు అధ్యక్షా, ఎట్లాహోనివ్వాలి సర్? ఇప్పుడు కేవలం వాళ్ళ సమస్యల మీద ఈ 10.30 కుంభకోణంలో ఇన్వాల్వ్ అయ్యారని క్లియర్‌గా ఇండిక్టు చేసారు. సంబంధం లేదని చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది వదిలేయండి. Let us leave it. It is not the forum.

శ్రీ కె. విద్యాధరరావు:– రిపోర్టు ఎప్పుడు పెడతారో చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రిపోర్టు పెట్టడానికి వేరే సమయం ఉంది. రిపోర్టు పెట్టే సమమయం ఇదా అండి.

శ్రీ కె. విద్యాధరరావు:– రిపోర్టు పెడతామని మీరు అస్యూరెన్సు హౌసులో ఇచ్చారు. ఆ అస్యూరెన్సు అమలు జరగలేదు. చెప్పకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమయం సందర్భం ఉంటుంది. ఇప్పుడు కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:– మళ్ళీ రేపు జీరో అవర్‌లో లేవి గందరగోళం చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో వీరభద్రెడ్డిగారు అడిగిన దానికి రిప్లయి ఇచ్చారు. జీరో అవర్‌లో అడిగే వాటికన్నిటికి రిప్లయిస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు:– రేపు జీరో అవర్‌లో మళ్ళీ గొడవ చేస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:– విద్యాశాఖమంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి సంబంధం ఉంది. సాలరీ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ గవర్నమెంటు డిగ్రీ కాలేజీ అధ్యాపకులతోబాటు ఎయిడెడ్ కాలేజీ సర్వీసెస్‌కు అప్లయి చేస్తామన్నారు. అన్‌ఎయిడెడ్ కాలేజీలకు కూడా ఇంతవరకూ అప్లయి చేయలేదు. అనేక మంది డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సెక్రటేరియట్ వద్ద ధర్నా చేస్తున్నారు. 1991 ఫిబ్రవరిలో డిగ్రీ కాలేజీ ఫంక్షన్‌లో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రివైజ్డ్ పేస్కేల్స్ వారికి అప్లయి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అంగీకరించదని చెప్పారు. కానీ డిగ్రీ కాలేజీ, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు రివైజ్డ్ పెన్షన్ స్కేల్స్ అప్లయి చేయడం లేదు. ప్రభుత్వం అంగీకరించిందని సి.ఎం.గారు చెప్పాక కూడా అమలు జరపలేదు 1986 సంవత్సరంలో గవర్నమెంటు ఉద్యోగులు స్క్రయిక్ చేస్తే స్క్రయిక్ పీరియడ్‌ని స్పెషల్ లీవ్ క్రింద పరిగణించి సాలరీస్ ఇచ్చారు. కానీ కాలేజీ లెక్చరర్లకు యూనివర్సిటీ లెక్చరర్లకు ఇవ్వలేదు. స్పెషల్ లీవ్ ఎన్.జి.ఓ.లతో బాటు డిగ్రీకళాశాల, విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులకు అప్లయి చేయాలి. అదే విధంగా సాలరీ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అన్నది ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎయిడెడ్, అనెయిడెడ్ సర్వీసెస్‌ను ఇన్‌క్లూడ్ చేసి అమలు పరచాలనీ, రివైజ్డ్ పేస్కేల్స్, పెన్షన్స్ ఎన్.జి.ఓ.లతో బాటు యూనివర్సిటీ, డిగ్రీ కళాశాల లెక్చరర్లకు కూడా అమలు పరచాలనీ మా తరపున నేను మూవ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు లేరు

కాబట్టి విద్యాశాఖమంత్రిగారు ఉన్నారు కనుక ఖచ్చితంగా కొన్ని జీ.ఓలు ప్రభుత్వం అంగీకరించింది కనుక వాటిని అమలుపరుస్తామని చెప్పాలి. కొన్నివేల మంది సెక్రటేరియట్ ముందు ధర్నా చేస్తున్నారు. కనీసం నాయకులను పిలిపించి మాట్లాడండి. మీటింగు పెట్టి ప్రభుత్వం నుంచి సమస్యను పరిష్కారం చేయమని ఇచ్చిన జీ.ఓ.లను అమలు చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– ఆ జీ.ఓ.లు పంపించండి. పరిశీలిస్తాను. వారు చెప్పిన సమస్య ఏమిటో నాకు అర్థం కాలేదు. జీ.ఓ. నెంబర్లు తెలియడం లేదు. ఆ పేపర్లు పంపించండి.

శ్రీ డి. రాజగోపాల్:– జీ.ఓ.లు ఏమిటో తెలియదు. సమస్య ఏమిటో తెలియడం లేదు అంటున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయమని అంటున్నాము. మీరు ఆ విధంగా హామీ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్సిడర్ చేస్తాము అంటున్నారు కదా.

శ్రీ డి. శివరామరాజు:– వారిని పిలిచి మాట్లాడవచ్చు కదా. వాళ్లు ఆ విషయం చెప్పవచ్చు కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చనవర్ కాదు. ఇది జీరో అవర్. యు కాంట్ కంపెల్.

శ్రీ డి. శివరామరాజు:– వారిని పిలిచి మాట్లాడితే సరిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్ పర్పస్ గవర్నమెంటు దృష్టికి సమస్యను తేవడమే. న్యాయం అయినదయితే యాక్ట్ చేసి మంచనిపించుకుంటారు. లేకపోతే చెడనిపించుకుంటారు.

శ్రీ డి. శివరామరాజు:– దృష్టికి ఎందుకు తెస్తాము? పరిష్కరించడానికనే ప్రభుత్వ దృష్టికి తెస్తాము. లెక్చరర్లతో మాట్లాడితే విషయం తెలుస్తుంది. సమస్య పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది.

డాక్టర్ పి.వి. రంగారావు:– కనీసం ఆ జీ.ఓ.లు ఏమిటో, సమస్య ఏమిటో ఆ పేపర్లన్ని పంపించండి. దయచేసి జీ.ఓ. నెంబర్లు ఏమిటో అనయినా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ డి. శివరామరాజు:– ఇది చాలా బాగుంది. ఆ జీ.ఓ.లు మేము పట్టుకువచ్చి ఇవ్వడం ఏమిటి?

(అంతరాయం)

డాక్టర్ పి.వి రంగారావు:– జీ.ఓ. నెంబర్లు

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీ.ఓ.లు అన్నవి డిమాండ్సులో ఒక భాగం మాత్రమే. There are so many demands. They are on the agitation. They want you to consider that aspect. G.O. is part of several demands.

డాక్టర్ పి.వి. రంగారావు:- సమస్యను పరిశీలించి తగు చర్య తీసుకుంటాం. ఇప్పుడే కదా ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- మన దేశాన్ని ఆంగ్లేయులు పరిపాలించిన రోజులలో బానిసత్వాన్ని తొలగించేందుకు ఆనాడు ఎంతోమంది మహానుభావులు పోరాటాలు జరిపారు. ఎంతోమంది త్యాగధనులు దేశానికి బలి దానం అయ్యారు. అసాడు దేశానికి స్వతంత్రం తేసుకురావడానికి 'స్వరాజ్యమే నా జన్మ హక్కని' భావించి బాలగంగాధరతిలక్ జాతిని సంఘటితం చేయడానికి గణేశ్ ఉత్సవాలు ఆనాడు ప్రారంభించడం జరిగింది. దేశ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జాతీయ భావంతో జాతి సంఘటితం కావడానికి మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి మనం గణేశ్ ఉత్సవాలు జరుపుకుంటున్నాము. గణేశ్ ఉత్సవాలను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యాన జరుపుకుంటుంటే భాగ్యనగర ప్రజలకు దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. ఇక్కడున్నటువంటి యువకులనూ, ప్రజలనూ, ప్రతి బస్తీలోని వారినీ, వీధులలోనూ పోలీసు కమీషనర్ ఎం.వి. భాస్కరరావుగారు వాళ్ల టాస్క్ ఫోర్స్‌తో వందల మందిని అరెస్టు చేసి వారిని చిత్రహింసలు పెడుతున్నారు. వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ఈ విధంగా చేస్తున్నారని ముఖ్యమంత్రిగారికి, హోం మంత్రిగారికీ విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. ఈరోజు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. జంటనగరాల పౌరులు గణేశ్ ఉత్సవాలను జరుపుకోవడానికి చందాలు వసూలు చేసే విషయంలో ఆర్గనైజర్సునుకానీ, ఇతరులు కానీ ఎవరినీ వేధించకుండా, కొట్టకుండా ఉంటామని ఈ సభద్వారా హామీ ఇవ్వాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. అది జాతి వ్యతిరేకత కాదు. ఇది విదేశీ డబ్బులతో జరిగేది కాదు. స్వయం శక్తితో మనం సంపాదించుకున్న డబ్బుతో ఎంతో భక్తి శ్రద్ధలతో జాతీయ భావాలతో జరుపుకొనేది. దేశాన్ని రక్షించుకోవడానికి మహానుభావులు మహాత్మగాంధీగారు ఏ విధంగా రామరాజ్యం కావాలని కలలు కన్నారో అదే విధంగా ఆనాడు స్వరాజ్యమే నా జన్మ హక్కని భావించి బాలగంగాధరతిలక్‌గారు చెప్పిన బాటలో గణేశ్ ఉత్సవాలు జరుపుకుంటున్నాము. ఈ ప్రభుత్వం పోలీసు కమీషనర్ తన టాస్క్ ఫోర్సుతో, పోలీసు దౌర్జన్యాలతో ఎంతో మంది అమాయకులను అరెస్టు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఎవరినీ అరెస్టు చేయమని హోంమంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- You have sufficiently stressed the matter. Hon'ble Home Minister may please note it.

శ్రీ బి బాల్‌రెడ్డి:- హామీ ఇవ్వమనండి. ప్రతి రోజూ ఇదే జరుగుతోంది వందలాది మందిని కొడుతున్నారు. ఇంత అన్యాయం జరుగుతుంది. మీసా చేయడానికి, నాసా చేయడానికి పోలీసు రాజ్యం ఏలుతోందా? ఆనాడు బ్రిటీష్ వాళ్ల మాదిరి ఈవేళ పోలీసు రాజ్యం ఏలుతోందా, వారికి తొత్తులుగా మారారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీటి. మీకేమో అరెస్టు చేయమూ అన్న హామీ కావాలి. వాళ్లకేమో అరెస్టు చేస్తామా అన్న హామీ కావాలి. మీపక్కన ఉన్నాయనకు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- సమాధానం కావాలి వాస్తవం మీకు తెలియజెప్పడానికి మాకు అవకాశం యివ్వాలి. సమాధానం ఇప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు రిప్లై ఇవ్వడం కాదు. మీరు ఏదయినా ఉంటే చెప్పండి.

(Interruptions)

Please resume your seats.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- రిప్లయి ఇచ్చినా బాధ లేదు. చిన్న సబ్మిషన్ గణేశ్ ఉత్సవాలకు చందాలు వసూలు చేసుకోమనండి. మాకేమీ అభ్యంతరం లేదు. కానీ జబర్దస్తీగా వసూలు చేసారు ఎవరయినా ఇవ్వని వాళ్ళుంటే వాళ్ల దుకాణాలు కాలుస్తున్నారు. దానిని గురించి చెబుతున్నాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఇగ అబద్ధం సర్

మహ్మద్ అమానుల్లాఖాన్.- అబద్ధం ఉంటే భయం ఎందుకు? ఎందుకండీ భయం?

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఎవరి మీదా కూడా దౌర్జన్యం చేయలేదు.

Sri Md. Amanullah Khan:- Without caste and creed anybody will give voluntarily. ముస్లింలు కూడా వాలంటరీగా ఇస్తే మాకేమీ అభ్యంతరం లేదు. కానీ జబర్దస్తీగా వసూలు చేసి ఇవ్వని వారి దుకాణాలు కాల్చి డప్పులు కొట్టి, చొక్కాలు పట్టి డబ్బు వసూలు చేస్తున్నారు. ఎవరయినా కుషీగా చందాలు ఇస్తే మాకేమీ అభ్యంతరం లేదు. ఈ గణేశ్ ఉత్సవాలను ఆపాలని మాకు లేదు. కొంతమంది అన్‌సోషల్ ఎలిమెంట్స్ ఉన్నారు. వాళ్లు బదనామ్ చేస్తున్నారు ఈ గణేశ్ ఉత్సవకమిటీని దాని గురించి మేము చెబుతున్నాము.

శ్రీ బి. రాజేశ్వరరావు.- అన్‌సోషల్ ఎలిమెంట్స్ అన్నది లేదు.

(అంతరాయం)

Sri Ch. Vidyasagara Rao:- My suggestion sir....

(Interruptions)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ – విథౌట్ క్యాస్ట్ అండ్ క్రీడ్ జబర్దస్తీగా తిరిగి వసూలు చేసే వారిని అరెస్టు చేయాలని అంటున్నాము. ఇంకేమీ లేదు

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- అమానుల్లాఖాన్‌గారు అన్నట్లు ఎవరినో అన్యాయం చేస్తే అరెస్ట్ చేయాలన్నదానితో మాకు సంబంధం లేదు [illegible] లేవనెత్తినారు. కొన్ని హిందూ దుకాణాలు కాలిపోయినాయనే దానికి రిపోర్టు ఇవ్వడం వున్నది. ఎలక్ట్రిసిటీ షార్ట్ సర్క్యూట్‌వలన కాలిపోయాయి కానీ గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లు కానీ, ఎవరు కానీ దీనికి బాధ్యులు కారని పోలీసు విచారణలో వున్నది కాబట్టి ఈనాడు గణేష్ ఉత్సవ సమితి - ఇప్పుడు బాల్‌రెడ్డిగారు అన్నట్లు వారందరి దగ్గరనుండి వసూలు చేయడం లేదు. స్వయాన కష్టపడి ఈ ఉత్సవాన్ని బ్రహ్మాండంగా చేస్తున్నారు. ఎవరు వసూలు చేస్తున్నారో అది వేరే విషయం. కానీ భాస్కరరావుగారు - Bhasker Rao deserves to be suspended. He has arrested many people. Bhaskar Rao is taking advantage of the Majlis. పోలీసు వాళ్లకు మజ్లీస్ పార్టు సలహా ఇవ్వవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- బలవంతంగా వసూలు చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ సిపాచ్ విద్యాసాగరరావు:- కమీషనర్ ఎంతో మందిని అరెస్ట్ చేసినారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- బలవంతముగా ఉత్సవ సమితి వేరిట వసూలు చేసే వాళ్లను తప్పకుండా అరెస్ట్ చేయాలి.

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈ శాసన సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు ఎలా తయారయిందంటే దురదృష్టం ఒకరిని ఒకరు నిందించుకుంటూ మాట్లాడే పద్ధతి సరైనది కాదు. వారు మాట్లాడేది వారిని మాట్లాడనివ్వండి. ఎవరు మాట్లాడెది వారు మాట్లాడుతారు ఒకరు మాట్లాడిన తరువాత మరొకరిని మాట్లాడనివ్వండి. దయచెసి ఆ రకమైన వర్స్ జరిగేటట్లు చూడమని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారు చెప్పినది అందరికి సమర్థనీయమైన విషయమే. రెండవది వారు రెయిజ్ చేస్తున్న గణేష్ ఉత్సవం ఇస్యూ చాలా సెన్సిటివ్ ఇస్యూ మనం ఎమోషనల్‌గా దీనిని గురించి చర్చిస్తే బయట అనవసరముగా కాంప్లికేషన్స్ క్రియేట్ చేసుకున్న వాళ్లం అవుతాము ఎయచేసి ఇంతటితో వదిలి వేయండి.

శ్రీ సిపాచ్ విద్యాసాగరరావు.- అమానుల్లాఖాన్‌గారిని నేను ఏమి అనడం లేదు వారు కూడా గణేష్ ఉత్సవ విషయాలను అసెంబ్లీలో మెన్షన్ చేసినారు. Taking advantage of this mention in the Assembly, Bhaskar Rao, Commissioner is taking advantage. So, it cannot be tolerated. కమీషనర్‌గారు ఈ విధంగా వున్నారు ఆ పద్ధతి మంచిది కాదని మేము చెప్పడమైనది. హోమ్ మంత్రి గారి

ఇవ్వాలి సమాధానం చెప్పాలి Commissioner is commiting mischief. He has arrested all our workers. గణేష్ ఉత్సవ సమితిలో ఎవరు మెంబర్లు అయితే వారి దగ్గర నుంచి చందాలు వసూలు చేస్తున్నారు. అమానుల్లాఖాన్‌గారు విగ్రహ ప్రతిష్టాపనను వ్యతిరేకిస్తున్నారు Commissioner has arrested a number of people

Mr. Deputy Speaker:- There is no further discussion. It will not go on record.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ – బలవంతాన వసూలు చయ్యడం సహించము.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Amanullakhan has sufficiently clarified. He said that there are anti-social elements who are using force. They are not at all against the function.

శ్రీ బి బాలీరెడ్డి – హోమ్ మినిష్టర్‌గారితో సమాధానం ఇప్పించాలి పోలీసు కమీషనర్ చేసే దురాక్రమణ గణేష్ ఉత్సవ సమితి వారిని కించపరుస్తున్నది

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– కమీషనర్ మంచిగా పని బేశారు

(అంతరాయం)

శ్రీ పి రామచంద్రారెడ్డి.– అధ్యక్షా, ఈ ఇరు వర్గాలు కూడా ఈ హౌస్‌లో ఈ విధంగా జీరో అవర్‌లో విచ్చలవిడిగా ఎవరికి వారు మాట్లాడుతూవుంటే హోమ్ మినిష్టర్‌గారు 144వ సెక్షన్ పెట్టవలసిన అవసరం ఏర్పడుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– నేను ఎప్రిషియేట్ చేస్తున్నారు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఉభయులను దృష్టిలో పెట్టుకుని హోమ్ మినిష్టర్‌గారు ఒక మాట చెబితే బాగుంటుంది

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.– జబర్దస్తీగా వసూలు చేయడం మేము సహించము.

డాక్టర్ ఎం వి మైసూరారెడ్డి – విఘ్నేశ్వరుడు ఒక కమిటీకే కాదు, అందరికీ దేవుడే గణేష్ ఉత్సవ కమిటీ వాళ్లు ఉత్సవాన్ని జరుపుకోడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు కానీ కొందరు ఈ ఉత్సవాల పేరిట బలవంతంగా వసూలు చేసేది మాత్రం నిరోధిస్తున్నాము కానీ వారంతటవాళ్ళు స్వచ్ఛందంగా చందాలు ఇచ్చి ఉత్సవాలు జరుపుకోడానికి మాత్రం ఎవరు వ్యతిరేకం కాదు తరువాత ప్రభుత్వం ఎవరి సలహాపైన పని

చేయడం లేదు. ఏ కమీషనర్‌ను అయితే తిట్టినారో, ఆ కమీషనర్‌ను గౌరవిస్తూ వున్నాము. అంటే తమరే అర్థం చేసుకోవాలి. ఇది ఎంత పక్షపాతమో ఆలోచించాలి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- బలవంతంగా అరెస్ట్ చేస్తున్నారు. గణేష్ ఉత్సవాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- హోమ్ మినిష్టర్‌గారు గతంలో కమీషనర్‌గానుండి తిట్టినా ఇప్పుడు మేము అప్రిషియేట్ చేస్తున్నాము రామచంద్రారెడ్డిగారు ఇన్సిడెంట్స్ మట్‌లెస్‌ను కౌంటర్ చేయడానికి ఉపయోగించవద్దు. కమీషనర్ భాస్కరరావుగారు అనవసరంగా ఎంత మంది మీద కేసులు పెట్టినదీ పేర్లతో సహా చెప్పమనండి. Let them be punished. We are also for that.

(Interruptions)

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అరెస్ట్ చేయవద్దని చెప్పాలి.

(Interruptions)

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- రామచంద్రారెడ్డిగారు ప్రోవోక్ చేస్తున్నారు. మా పార్టీ మత కలహాలు చేసేదని మమ్ములను కిడదీసి హౌస్‌ను సర్వనాశనం....

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:-ఎవ్వరిని రామచంద్రారెడ్డిగారు ప్రోవోక్ చేయలేదు

(అంతరాయం)

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, క్వాలిఫైడ్ టీచర్స్ ఆరు నెలల నుంచి సెక్రటేరియట్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంలో దాదాపు అన్ని పొలిటికల్ పార్టీలు జీరో అవర్‌లో ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ ప్రభుత్వం మాత్రం చాలా నిర్దాక్షిణ్యంగా వున్నది. ఈ సమస్యను పరిష్కారం చేయడానికి ముందుకు రావడం లేదు. ఇప్పుడు మంత్రిగారు సభలోనే వున్నారు. వారు భావించి ఈ సమస్యను పరిష్కారం చేస్తే బాగుంటుంది. ఒక వేళ ఆ విధంగా లేనట్లయితే రేపు అయినా మంత్రిగారిని, ఫ్లోర్ లీడర్స్‌ను, టీచర్స్ రిప్రజెంటేటివ్స్‌ను పిలిచి ఒక మీటింగ్ పెట్టి ఈ సమస్యను పరిష్కారం చేస్తే మంచిది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గతంలో ఈ సమస్యను జీరో అవర్‌లో రైజ్ చేయడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మంత్రిగారు వున్నారు. వారు అంగీకరిస్తే చాలా సౌమ్యంగా వుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– తమరి ఛేంబర్‌లోకి పిలిపించి మట్లాడితే సమస్య పరిష్కారం అవుతుంది

శ్రీ సి. నర్సిరెడ్డి.– ఇక్కడ మంత్రిగారు వున్నారు వారు పరిష్కారం చేస్తే ఇబ్బంది లేదు. నిజంగా సమస్య ఉంటే అందరం కూర్చొని పరిష్కారం చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనిని ఒక మేజర్ సమస్యగా సభ్యులు భావిస్తున్నారు కాబట్టి ఈ సమస్య సాల్వ్ చేయడానికి మంత్రిగారు స్టెప్స్ తీసుకుంటారా?

ప్రాథమిక విద్యాశాఖమంత్రి (శ్రీ పి.వి. రంగారావు).– ఈ సమస్య టీచర్ ఆర్గనైజేషన్లకు, అర్బన్‌లైన నిరుద్యోగులతో చర్చించడం జరిగింది వారి నాయకులతో దాదాపు నాలుగున్నర గంటలపాటు చర్చించాము. తరువాత వారు 15 రోజుల లోపల పరిష్కరించడానికి ప్రయత్నం చేయండి అనిచెప్పి అంగీకారానికి వచ్చి బయటకు వెళ్ళారు. 15 రోజులు సమయం ఉన్నది కదా అని పంచాయత్ రాజ్ టీచర్స్ సమస్యమీద ఎక్కువ కేంద్రీకరింపజేసి రేపు టీచర్సడే సందర్భంగా మూడున్నర లక్షల మంది పంచాయతీరాజ్ టీచర్స్ చాలా విజయవంతంగా అందరి సహకారంతో వారి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. 15 రోజులు టైమ్ యిచ్చారు. తరువాత ఏమి జరిగిందో తెలియదు. మళ్ళీ స్ట్రైక్ చేయడానికి పూనుకున్నారు. స్ట్రైక్ చేయడం వాళ్ళ హక్కు. చేయవచ్చు. ఈ సమస్యను సిదానంగా పరిష్కరించి నిర్ణయానికి రావలసి ఉంది. తొందరపాటు నిర్ణయం చేసే సమస్య కాదు. వారు మాకు 15 రోజులు టైమ్ యిచ్చారు. వారే అంగీకరించి మరల హంగర్ స్ట్రైక్ చేస్తే చేయగలిగింది ఏమీ లేదు. ప్రభుత్వం చాలా సానుభూతితో ఈ సమస్య పరిష్కారం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి – సమస్య పరిష్కారం కాలేదు. గత ఆరు నెలల నుండీ నిరాహార దీక్ష చేస్తున్నారు సమస్య పరిష్కారం కోసం మాకు అందరికీ అర్థం అయ్యేలాగా ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి, వాళ్ళ లీడర్స్‌ను పిలిచి విషయం కనుక్కొని, చేయగలుగుతామా, లేదా అని మీటింగ్ చేయడంలో పొరబాటు ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ఇప్పుడు వారు లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ యిచ్చారు కదా. సమస్యలు జీరో అవర్‌లో పరిష్కారం కావు.

శ్రీ సి. నర్సిరెడ్డి – 6 నెలల నుండీ నిరాహారదీక్ష చేస్తున్నారు

Sri K. Vidyadhara Rao:- The Hon'ble Speaker has given a direction to the Hon'ble Minister, to discuss with the floor leaders, even after a span of seven days, he did not and thus he, (The Hon'ble Minister), has violated it. మంత్రిగారు ఇంతవరకు అంగీకరించలేదు దయచేసి మినిష్టరుగారు, వారి ఛాంబరులో మీటింగు పెట్టాలని స్పీకర్‌గారు ఆదేశాలు యిచ్చినా అమలుజరపలేదు. దయచేసి ఫ్లోర్ లీడర్స్‌తో మీ ఛాంబర్‌లో మీటింగు జరిగేట్లు చూడండి

Mr. Deputy Speaker:- I hope the Hon'ble Minister will find a solution to discuss either with the Floor Leaders or with others concerned and do the needful....

శ్రీ పి.వి. రంగారావు:- ముందే నేను చెప్పినవిధంగా వారు నన్ను 15 రోజుల సమయం అడిగారు. స్పీకర్‌గారు ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడమన్నారు. లేకపోతే నా ఛాంబరు లోకి పిలిచి మాట్లాడమన్నారు. వారితో మాట్లాడేముందు చర్చల్లో టీచర్‌పోస్టులకు అర్హులైన నిరుద్యోగులతో చర్చలు జరిపి ఒక కొలిక్కి వస్తే, ఆ చర్చల సారాంశం తీసుకు వెళ్ళి ప్రతిపక్ష నాయకులతో మాట్లాడితే గౌరవంగా వుంటుంది తప్ప మధ్యలో మాట్లాడితే బాగుండదు అనే ఉద్దేశ్యంతో, మీమీద వున్న గౌరవంతో, వారిమీద వున్న గౌరవంతో చర్చలు మొదలుపెట్టలేదు. తప్పకుండా వారి అభిప్రాయం తీసుకుంటాను. రాజ్యాంగ పరమయిన, న్యాపరమయిన, చట్టపరమయిన సమస్య లేకుండా వారి అభిప్రాయాలను గౌరవించి, ఈ సమస్యకు వీలైనంత తొందరగా పరిష్కారమార్గాన్నిఆలోచిస్తాను. Our officers are examining.

శ్రీ సి. నర్శిరెడ్డి:- ఈ సమావేశాలు ముగిసే లోపల వారు చెప్పినపని చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపల చేస్తారా?

శ్రీ సి. నర్శిరెడ్డి:- ఆయన చేయను అని తల వూపుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను చెప్పలేదు అంటున్నారు. జీరో అవర్‌లో ఈరకంగా చేయడం మంచిది కాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మీ అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. నేను మనవి చేసేది ఏమిటంటే ఇది ఆరువేల మంది క్వాలిఫైడ్ టీచర్స్‌కు సంబంధించిన సమస్య. గతంలో ఇటువంటి సమస్య వచ్చినప్పుడు అప్పటి గౌరవనీయ స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డిగారు తమ ఛాంబర్‌లో టీచర్స్‌ను, మంత్రిగారిని సమావేశం చేస్తే, చర్చ జరిగిన తరువాత సమస్య కొంత పరిష్కారం అయింది. నా మనవి ఏమిటంటే వారు చర్చించి దీనికి 'వే ఔట్' చూడాలని కోరుతున్నాను. వాళ్ళను, మమ్ములను కూర్చోబెడితే సమస్యను చర్చించిన తరువాత అందరికీ ఒక అవగాహన ఏర్పడడానికి అవకాశం ఉంటుంది. వారు పార్టీలకు సంబంధించిన వారు కాదు. అన్ని రకాల రాజకీయ అభిప్రాయం కలిగిన వారు వారిలో వున్నారు. మంత్రివర్యులు ఆలోచించి ఈ సమస్య పరిష్కారానికి పూనుకోవాలని కోరుతున్నాను. 304 నిబంధన క్రింద కూడా యిచ్చాము. వాళ్ళు ఆరు వేలమంది. ఇంత మందికి సంబంధించిన సమస్య కాబట్టి మంత్రిగారు సానుభూతితో పరిశీలన చేయాలని కోరుతున్నాను. మీరు డైరెక్షన్ యిచ్చయినా పూనుకోవాలి. మంత్రిగారు సర్వేన సమాధానం యివ్వాలని నా విజ్ఞప్తి, ఇది రాజకీయ లబ్ధికోసం మేము చేస్తున్న విషయం కాదు. అనేకకోట్ల రాజకీయ లబ్ధి పొందితే అది ప్రభుత్వానికే దక్కుతుంది. మంత్రిగారు స్పందించి, సానుభూతితో పరిశీలించి వారి ఉద్యోగాల విషయంలో ఆలోచించి సాధ్యమయినంత తొందరగా సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు చొరవ తీసుకోవాలి. ఎప్పటినుండో జరుగుతున్న సమస్య. ఇదివరకు అన్ని పార్టీల నాయకులు, పార్టీ పరంగా కాదు. మొత్తం అందరికీ నోటీసు యిచ్చాము. మీరు చూస్తున్నారు, ఎన్నిసార్లు స్పీకర్‌గారు ఎస్యూరెన్స్ యిచ్చారు మీ అందరితో మంత్రిగారు చర్చిస్తారని. చాలా రోజుల నుండీ జరుగుతున్నది. అసెంబ్లీ అయినవారు నానా బాధలు పడ్డారు. మంత్రిగారు చెప్పారు. 4 గంటల పాటు చర్చించామని. చర్చించి అలసిపోయినారు కాబట్టి మంత్రిగారితో పని కాదు. మన మంత్రిగారికి సహాయం చేయాలంటే దయచేసి మీరు చొరవ తీసుకొని మంత్రిగారికి డైరెక్షన్ యివ్వండి. ఈరోజు సాయంత్రం అన్ని పార్టీలకు చెందిన నాయకులతో చర్చిస్తే పరిష్కారం చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లోగడ యిచ్చిన డైరక్షన్ వుంది ప్రభుత్వం మీటింగు కన్వీన్ చేయాలని.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు యిచ్చిన డైరక్షనుకు విలువ లేకుండా మంత్రిగారు పోస్ట్ పోన్ చేశారు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు పోస్ట్ పోన్ చేశారు. ఏదోదాట వేశారు, మీరు ఆ విధంగా డిమాండు చేస్తారు, మేము యీ విధంగా దాటవేస్తాం అనే పద్ధతిలో మంత్రులు వుంటే అది మంచి పద్ధతి కాదు. విద్యా మంత్రిగారు మూడుసార్లు అదే రిపీట్ చేస్తున్నారు. కాని విషయం చెప్పడం లేదు. మంత్రిగారు కనికరించడం లేదు. మంత్రిగారిని మీ ఛాంబరులోకి రమ్మనండి, అన్ని పార్టీల నాయకులతో చర్చలు చేయ మనండి ఒకసారి మీ యెన్‌హెరింట్ పవర్సును ఎక్సర్‌సైజ్ చేసి. Please kindly I request the Hon'ble Speaker to give direction to the Minister to convene a meeting in his Chambers.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒకసారి స్పీకరుగారు మొదట అలాంటి డైరక్షను గాని సూచన గాని యిచ్చారు. నేను వుండగా రెండవసారి యీ యిస్యూ వచ్చింది. ప్రభుత్వం కూడ ప్రాసెస్‌లో వున్నాము, ప్రిలిమినరీగా ముందు వారితో డిస్కస్ చేసి ఒక షేప్ వచ్చిన తరువాత అపోజిషను లీడర్సుతో మీటింగు కన్వీన్ చేస్తామని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- పుణ్య కాలం కాస్త అయిపోతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు యీ సమస్యను పరిష్కారం చేయరు. ప్రతి రోజు జీరో అవర్ వేస్ట్ అయిపోతున్నది. దయచేసి మంత్రిగారిని మీవద్దకు పిలిపించి సమస్యను పరిష్కారం చేయుమనండి. మా టైమంతా వేస్ట్ అయిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లోగడ స్పీకరుగారు యిచ్చిన దానికి భిన్నంగా నేను ఇవ్వడం బాగుండదు. Let us hope that the Hon'ble Minister will seriously take it.

శ్రీ సి. సర్కారెడ్డి.- ఆయనను చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక వదిలి వేయండి. వారితో ప్రిలిమినరీ డిస్కషన్స్ తరువాత ఫోర్ లీడర్సును పిలిచి పూర్తి చేస్తామంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారు యిప్పటికి 15 రోజుల నుండి చర్చిస్తున్నాం అని చెబుతున్నారు. మాకు వచ్చిన యిన్వర్మేషన్ రూఢీగా – ఒక పర్యాయం వారు వెళ్లినా, వారితో మాట్లాడ లేదు. కనీసం రేపు, ఎల్లుండి అయినా శుక్రవారంలోపు మీ ఛాంబరులో మీటింగు కన్వీన్ చేస్తారా? ఆదేశాలు యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మళ్లీ మా ఛాంబరులో అంటే ఎట్లా? బాగుండదు లోగడ దానికి భిన్నంగా....

శ్రీ కె. విద్యాధరరావు:– 72 గంటల ట్రిముందు, లేకపోతే యీ రోజు మీటింగు అరేంజ్ చేయండి, మీ ఛాంబర్‌లో – You are the Deputy Speaker. You can give the direction.

శ్రీ పి.వి. రంగారావు:– అధ్యక్షా, అసలు ఉపాధ్యాయ వృత్తికి అర్హులైన నిరుద్యోగులు స్వయముగా 15 రోజుల ట్రిమే యిస్తే ప్రతి మూడు రోజులకొకసారి యిక్కడ చెబితే ఏమి చేయడం?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మంత్రిగారు మిస్లీడ్ చేస్తున్నారు. He is not correct. It is not correct.

శ్రీ పి.వి. రంగారావు:– నా వద్ద నాలుగున్నర గంటలు, అభ్యర్థుల మధ్యన మా మధ్యన, విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరక్టరు దగ్గర – నాలుగున్నర గంటలపాటు – చర్చ జరిగింది. ఆ చర్చలలో రాజ్యంగపరమైనటువంటి సమస్య, చాలా సున్నితమైనటువంటి సమస్య.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఫోర్ లీడర్సుతో మీటింగు ఏర్పాటు చేస్తే బాగుంటుంది అట్లా కన్వీన్ చేయడములో వుండే యబ్బంది ఏమిటి?

శ్రీ పి.వి. రంగారావు:– ఇది చాలా సున్నితమైనటువంటి సమస్య. సిన్న మూడున్నర లక్షల మందికి వుపయోగపడే సమస్యను పరిష్కారం చేయడం జరిగింది. పరిష్కార మార్గం కనుగొనడములో ప్రభుత్వం వెనుదీయడం లేదు. కాని రాజ్యంగపరమైనటువంటి, చట్టపర మైనటువంటి అన్ని అంశాలను అన్ని దృక్కోణాల నుండి ఆలోచించి పరిష్కారం చేయాలి వారు అంగీకరించి 15 రోజుల ట్రిము మాకు యిచ్చారు. ప్రతి మూడు రోజులకొకసారి వారు అందోళన చేయడం కూడ న్యాయమైనటువంటు పద్ధతి కాదు. మధ్యన వారికి అవసరమైతే మాతో చర్చలు జరుపునండి. చర్చలు ఒక రూపం దాల్చిన తరువాత గౌరవనీయ ప్రతిపక్ష నాయకులను పిలిచి మాట్లాడితే బాగుంటుంది గాని ప్రతి రెండు

రోజులకు ఒకసారి చర్చలో మధ్యలో పిలువడం, వారికి గౌరవప్రదం కాదు, మాకు గౌరవప్రదం కాదు అని విన్నపిస్తున్నాను. చర్చలు ఒక రూపం దాల్చనీయండి అప్పుడు త్వకుండా మీ అభిప్రాయాలను గమనించి వాటికి పరిష్కార మార్గం కనుక్కుందాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.– 15 రోజుల టైము తీసుకున్నామని మినిస్టరుగారు చెప్పారు, మరోవైపు ప్రతి రోజు వారు ఆందోళన చేస్తున్నారు, నేను చర్చలు జరుపుతున్నాను అన్నారు. కాని ఒక రోజు మాత్రము పిలిపించారు. ఎవరితో ఈయన మాట్లాడలేదు. దయచేసి, నేను మంత్రిగారిని కోరేది – మీరు ఆలోచించుకోండి, ఈ క్రెడిట్ మాకు అవసరం లేదు, మీరే తీసుకోండి సమస్యను పరిష్కారం చేయండి. ఎందుకు కాలయాపన చేస్తున్నారనీ అడుగుతున్నాను. ఈరోజే పిలువండి అపోజిషన్ లేడర్సును. అసలు చర్చలు ఎవరితో చేశారు? క్వాలిఫైడ్ టీచర్సుతో చేసారా, అపోజిషన్ పార్టీలవారితో చేసారా చెప్పండి.

శ్రీ సి నర్శిరెడ్డి:– మీటింగు పిలువవలసిన అవసరం లేదంటున్నారు వారు. ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– అవసరం లేదు అనడం లేదు.

శ్రీ సి. నర్శిరెడ్డి – దాని కొరకు వారికి యిష్టం లేకపోతే రెండు రోజుల్లోనో, మూడు రోజుల్లోనో సమస్యను పరిష్కారం చేసి యీ హౌస్‌లో స్టేటుమెంటు చేస్తామని చెప్పమనండి. వారం రోజుల్లో చేస్తామని చెప్పమనండి. మమ్ములను పిలువాలి, మీతో కూర్చోవాలని కాదు ఏమైనా యిబ్బంది వుంటే కనుగొని మ్యూచ్వల్ డిస్కషన్సు ద్వారా పరిష్కారంకావడానికి వీలుంటుందనే అభిప్రాయం గాని యితరత్రా కానే కాదు. అది గాకుండా వారే పరిష్కారం చేస్తామంటే చేయమనండి వారం రోజుల్లో యీ సభలో స్టేటుమెంటు చేస్తారా పరిష్కారం చేసామని – అట్లా చేయండి, మాకు అభ్యంతరం లేదు. వెరీ సింపుల్. సమస్య పరిష్కారం కావాలి, పరిష్కారం చేసి వారం రోజుల్లో స్టేటుమెంటు యిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ఇది టీరో అవర్, చాలా కాలము నుండి వస్తున్న యిష్యూ

శ్రీ సి. నర్శిరెడ్డి – వారు ఆరు నెలలుగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు అన్ని పొలిటికల్ పార్టీలవారు కాంగ్రెస్ పార్టీతో సహా, అడుగుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – కోర్స్ ఆఫ్ యాక్షను మినిష్టరుగారు చెప్పారు. అక్కడ వదిలివేయండి

శ్రీ సి. నిర్శిరెడ్డి – సమస్య పరిష్కారం కావాలనే వుద్దేశము వుందా లేదా? ఉంటే రెండు మార్గాలు వున్నాయి వారిని పరిష్కారం చేసి యీ సభకు చెప్పమనండి, వారం రోజుల్లో ఏమి పరిష్కారం చేశారో – లేకపోతే ఏదైనా యిబ్బంది వుంటే అందరిని పిలువండి, కూర్చోబెట్టండి, మనం డిస్కస్ చేద్దాం, పరిష్కారం చేసే ప్రయత్నం చెద్దాము అని చెబుతున్నాను. ఈ రెండింటికి అంగీకరించకుంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ రెండు ప్రయత్నాలు చేస్తామంటున్నారు.

శ్రీ సి. నర్శిరెడ్డి:- చెప్పమనండి. వారం రోజుల్లో చెబుతారా లేకపోతే సమావేశాన్ని పిలుస్తారా, ఏదో ఒక మాట చెప్పమనండి. ఎక్కడా ఏమీ చెప్పడం లేదు. ఊరికే కూర్చున్నారు. మేరు అర్థం చేసుకున్నప్పటికీ వారు ఏదో భావించుకుని ఏమీ చెప్పకపోతే ఎట్లా? వారి బాధ్యత. ప్రజలకు సంబంధించిన సమస్యలు. ప్రభుత్వం స్పందించకుండా బెల్లం కొట్టిన రాయిలాగా కూర్చుంటే ఎట్లా? చేస్తాము, లేదు, అని ఏదో విషయం చెప్పాలి గదా.

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, ఈ సమస్య దాదాపు ఆరు సంవత్సరాల నుండి నలుగుతున్నది. ఇవాళ కొత్తగా ఉత్పన్నం అయిన సమస్య కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆరు సంవత్సరాలు అనేది కరక్ట్ కాదు. అధ్యక్షా, మీరు చెప్పండి.

శ్రీ పి.వి. రంగారావు:- గౌరవసభ్యులకు నేను చాలా స్పష్టంగా వివరించాను. 11.10 ఇందులో రాజ్యాంగపరమైన, చట్టపరమైన, న్యాయపరమైన చిక్కుముడులనుంచి ఆలోచించాలని చెప్పాను. 6 సంవత్సరాల టైము ఇచ్చినవారు నాకు కొంచెము టైము అయినా ఇవ్వకుండా ఎలాగ? నిన్న ఒక పెద్ద ఉపాధ్యాయ వర్గానికి - 3 1/2 లక్షల మందికిపైన - పరిష్కారం చేయడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Please resume your seats.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు ఆదేశాలు ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము సజెస్టు చేస్తున్నాము. ఇందులో రాజ్యంగ బద్ధమైనది, విదేశాంగ విధానం ఏమీ లేదు. మన ఎంప్లాయీస్‌కు సంబంధించి నటువంటి విషయం మనం పరిష్కారం చేసుకోవాలి. మంత్రిగారు చెప్పారు. 10 రోజుల నుండి వింటున్నాము. మీరు 2 సార్లు డైరక్షను ఇచ్చారు. అయినా వారితో మాట్లాడుతున్నాము, వారితో కుదిరిన తరువాత మాతో కుదుర్చుకోండని అంటున్నారు ఏమిటి కుదిరేది? వారితో మాట్లాడతాము అంటున్నారు. మా అందరి సమక్షంలో మాట్లాడండి. అధ్యక్షా, మీ సమక్షంలో మాట్లాడమని అంటున్నాము. అధ్యక్షా, మీ ఛాంబరులో మేము సజెస్టు చేస్తున్నాము. మినిస్టరుగారు సోర్పివ్‌గా అంగీకరించాలని మా విజ్ఞప్తి. ఊపేక కాకపోతే రేపు పెట్టండి - మీ ఛాంబరులో పెట్టుటకు అంగీకరించమనండి. మీ సమక్షంలో చర్చించడంలో తప్పు ఏమిటి? మాతో చర్చిస్తే ఏమైనా వారికి అగౌరవమా? మేము సలహా ఇస్తాము, మేము సహాయం చేస్తాము అని చెబుతున్నాము. What is wrong in it. ఇందులో కానిస్టిట్యూషనల్‌గా ఏమీ లేదు, ఫారిన్ పాలసీ ఏమీ లేదు. Let him come out with facts.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, చెయిర్‌నుంచి తామే ఆదేశాలు ఇవ్వండి.

Mr. Deputy Speaker:- Already the Hon'ble Speaker has given a direction. మళ్ళీ దానికి భిన్నంగా ఇంకొక కోర్సు ఆఫ్ యాక్షను కంటే Now, my view is, before the end of the session he has to convene a meeting of the Opposition Leaders and it has to be intimated to the House. Government should act on that direction as early as possible.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ హౌస్‌ను ఇంకొక 15, 20 రోజులు నడుస్తుంది. 27వ తేదీవరకు హోగ్యాం చేసాము. ఈ లోపల సలహాసంప్రదింపులు ఉంటే మంచిది కదా. ఒక వారం రోజుల లోపల ఫైనల్ డెసిషను తీసుకుంటారా? అది అయినా చెయిర్‌నుంచి డైరక్షను ఇవ్వండి. ఒక వారం రోజులు టైం పెట్టండి లేకపోతే విలువ లేకుండా అయిపోతుంది. అది అయినా అంగీకరించమనండి. Let him come out. He is not coming out.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారూ - ఏమైనా ఫలానా టైం లోపల ఈ డిస్కషను చేయగలుగుతామని చెప్పగలుగుతారా?

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, ఉపాధ్యాయ వృత్తికి అర్హులైన నిరుద్యోగులు వచ్చి నాతో చర్చించినప్పుడు 15 రోజులు టైం ఇచ్చారు. ఆ 15 రోజులు పూర్తి అయిన తరువాత....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆ 15 రోజులలో 10 రోజులు అయిపోయింది. ఇంక 5 రోజులు మాత్రమే ఉంది. Sir, he is diverting the attention of the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారూ - ఆ 15 రోజుల లోపల పరిష్కారం చేస్తే సంతోషమే.

పి.వి. రంగారావు:- ఈ నెలాఖరులోగా వారితో చర్చలు పూర్తి అవుతాయని చెప్పగలుగుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అప్పటికి అసెంబ్లీ అయిపోతుంది. అవి డిలేయింగు టాక్టిక్స్ We do not allow. మీ చెయిర్ డైరక్షన్ అదేనండి, స్పిరిట్ అదేనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్‌గారూ ఈ మంత్ ఎండింగు అంటే ఈ మంత్ ఎండింగు అయ్యేటప్పటికి అసెంబ్లీ ఉండకపోవచ్చు. 27 వరకు ఇప్పుడు మనం హోగ్యాం సెటిల్ చేసుకున్నాము కాబట్టి. ఎందుచేత Before the end of the session, you please convene a meeting.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్ష స్థానం నుంచి స్పీకరుగారు ఎనౌన్స్ చేసారు. వారు ఎస్యూరెన్స్ నిలబెట్టుకోలేదనుకోండి, అడగడానికి మాకు హక్కు ఉండాలి కదా. అందుకని 27 వరకు వాయిదా ఉంటుంది కనుక 20వ తేదీ లోపల చేయమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ సెషనులో చేసి....

శ్రీ పి. నాగేశ్వరరావు:- చేయమనండి. మాకు క్లారిఫికేషన్ ఉండాలి కదా. If he does not comply with the direction from the Chair, we should have the right to ask.

Mr. Deputy Speaker:- My view is, before the end of the session, he has to convene a meeting of the Opposition Leaders and the result has to be intimated to the House.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అట్లాగే పెట్టండి.

Mr. Deputy Speaker:- The Minister may kindly note it and see that it is done.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ డైరక్షను అదే కదండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవును.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రైట్.

شری ابراہیم بن عبداللہ سقطی:۔ جناب ڈپٹی اسپیکر صاحب۔ اقلیتی مالیاتی کارپوریشن کا آفس خیریت آباد میں واقع ہے۔ اقلیتوں کے فائدہ کے لئے یہ قائم کیا گیا تھا۔ مائناریٹیز جہاں پر زیادہ تعداد میں رہتے ہیں یہ آفس وہاں پر رکھنا چاہیئے۔ تاکہ اقلیتوں کو سہولت ہو۔ خیریت آباد میں رہنے کی وجہ سے کرایہ میں کافی پیسہ خرچ ہو رہا ہے۔ دو تین دن پہلے اخبار میں آیا کہ یہ آفس خیریت آباد سے اٹھا کر سکندرآباد منتقل کیا جارہا ہے۔ میں منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ اگر آفس کو منتقل کرنا ہے تو اس آفس کو اولڈ سٹی میں منتقل کیا جائے تاکہ مائناریٹیز کے لئے سہولت ہو۔ اولڈ سٹی میں گورنمنٹ کی زمین کئی جگہ خالی پڑی ہوئی ہے۔ جیسے پرانی حویلی وغیرہ میں اس دفتر کو لاسکتے ہیں۔ اس سے سارے مائناریٹیز کو فائدہ پہنچ سکتا ہے۔

Mr. Deputy Speaker:- You have already narrated the facts. It is zero hour.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారి సబ్జక్టు. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున నేను చెబుతాను. మొదట ఆ మైనారిటీస్

కార్పొరేషను లకడీకపూల్‌లో ఉండేది. అది ఎందుకు మార్చారో తెలుసుకుంటాము. వారి కన్వీనియంటు పేస్‌లో అది ఉండే ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, న్యాయ శాఖామాత్యులు ఇప్పుడే బెటకు వెళ్ళుతున్నారు, వారిని తొందరగా రమ్మని చెప్పండి. పెద్దలు శ్రీ పి. రామచంద్రారెడ్డిగారు, మిగిలిన సీనియర్ మంత్రులు దీనిని నోట్ చేసుకొండి. ఇది సీరియస్ విషయం. మనకు ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ అనేది ఒకటి 1976లో ఏర్పడింది. అది ఎస్‌థోర్సి బుల్‌గా లేనటువంటి పరిస్థితులలో 1985 ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యాక్టు సెక్షను 4(2) ద్వారా 1.11.1989న మళ్ళీ దానినే ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌గా ఏర్పాటు చేసారు. అయితే దురదృష్టం ఏమిటంటే - దానికి కావలసినటువంటి ఆఫీసర్సు - జడ్జీలు కాని వైస్-చైర్మన్ కాని - ఇటువంటివారు ఎవరూ లేరు. పైగా 7.2.1991వ తేదీన చైర్మన్ కూడా రిటైర్ అయినారు. అప్పటినుంచి ఇప్పటివరకు దానికి ఛైర్మన్ లేరు. వైస్-చైర్మన్ లేరు, మిగిలిన సభ్యులు కూడా ఎవరూ లేరు. అందరికీ గ్లేరింగ్‌గా కనిపించేది ఏమిటంటే - 1.11.1989వ తేదీ నాటికి 26,788 కేసులు పెండింగులో ఉంటే 31.7.1991 నాటికి 1,32,812 కేసులు పేరుకొనిపోయాయి. ఇంత పెద్ద వర్కు లోడ్ అక్కడ పెరిగింది. పైగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ అనేటి స్టాక్చర్‌తో ఉనికానమ్మనది. కాని దానిలో చైర్మన్ లేడు, వైస్-చైర్మన్ లేడు, మిగిలినటువంటి సభ్యులు లేరు. ఇదీ ఈ పీడుగా ఎందుకు పరుగుతూ వచ్చిందంటే పెన్నారెడ్డిగారు ముఖ్యంత్రిగా ఉండగా ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను రద్దు చేస్తామనే ప్రకటించారు. ఇప్పుడు శ్రీ జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత దానిని కంటిన్యూ చేస్తామని అన్నారు అయితే వారి హయాములో రద్దు చేస్తామని అన్నారు, దానే కన్‌ఫర్మేషన్ పొందుకోలేదు. దానినే కంటిన్యూ చేస్తామని శ్రీ జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండి చెప్పిన తరువాత కూడా దానిని గురించి ఏమీ పట్టించుకోవడం లేదు. శ్రీ. జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చి 8 మాసాలు దాటుతున్నాయి. దానిని గురించి పట్టించుకోవడం లేదు. దీనికి నిరసనగా అడ్వకేట్సు అందరూ ఈ నెల 9వ తేదీనుంచి రిలే నిరాహారదీక్షలకు పూనుకొంటున్నారు, ఇది చాలా దురదృష్టకరం. అడ్వకేట్సు ఒక సమస్య మీద తమకు అన్యాయం జరిగిందని, ఫేవర్ చేయడం లేదని కాదు. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు కావలసిన చైర్మన్, వైస్-చైర్మన్, ఇతర సభ్యులను నియమించండి అని కోరుతున్నారు. ఈసమస్య గురించి ఎన్నోసార్లు మెమోరాండాలు ఇచ్చారు. ఇప్పుడు మీద్వారా ఒక మెమోరాండమును ముఖ్యమంత్రిగారికి ఇస్తున్నారు. ఈ విషయం పెద్దలు న్యాయశాఖా మాత్యులకు ముందుగా నేను ఇంటిమేట్‌చేసాను హౌసులో ఉండండని. వారు ఉంటామని అన్నారు. ఇప్పుడు వారు బెటకు వెళ్ళారు. పెద్దలు శ్రీ రామచంద్రారెడ్డిగారు చాలా అనుభవజ్ఞులు. వారు దీనిమీద గట్టి హామీ ఇస్తే బాగుంటుందని నేను మీద్వారా వారిని రిక్వెస్టు చేస్తున్నాను. రేపు 9వ తేదీన జరుగబోయే నిరాహారదీక్షలు జరుగకుండా వారికి సంతృప్తికరమైన పరిష్కారం చేయాలని, చైర్మన్, వైస్-చైర్మన్, మిగిలిన సభ్యులను నియమించి పరిష్కరించాలని కోరుతున్నాను. ఈ మెమోరాండమును తమకు పంపిస్తున్నాను అధ్యక్షా, దానిని ముఖ్యమంత్రిగారికి ఇవ్వండి.

(మెమోరాండమును ఉపసభాపతికి అందజేయడమైనది).

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తాను. 11.20 అతి తొందరలో నిర్ణయం తీసుకుని చెబుతాను. ఉ.

Smt. Christine Lazarus (Nominated):- Yesterday, my name was taken in this House by Hon. Member Smt. P. Prathiba Bharathi who mentioned that in the news papers I raked up the controversy regarding the Kamareddy rape case. The statement is utterly false, objectionable and baseless. As a sitting Member, it is my normal duty to visit the site and ascertain the facts. I am extremely shocked, that my visit, which was purely one of consideration was converted into defamation. As a Member of this August House, I need to protect myself and I need your protection from such damaging statements.

కె. ప్రతిభా భారతి (ఎన్నెర్స్):- యిది పేపర్స్‌లలో వచ్చింది అది పేపరు స్టేట్‌మెంటు.

Mr. Deputy Speaker:- She has got a right to deny the allegations made against her. సభ్యులు పేరు ప్రస్తావించినప్పుడు ఆ సభ్యులకు అవకాశమివ్వాలి

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- వారు చెప్పిన దాంట్లో నా పేరు, వారి మిత్రుల పేర్లు ఉన్నాయి. మాదగ్గర 22 సంఘాల అధ్యక్షులు వచ్చిన మాట నిజమే. మెదక్ బ్యాంచ్ వారు వచ్చి కలిసిన మాట నిజమే. ఎట్లాగు అరెస్ట్ చేసినారు - ఒక అండర్‌వేరు తప్ప తతిమ్మా బట్టలు అన్నె విప్పి బజారులో అతనిని తిప్పినారని చెప్పినారు వానికి ఏ చట్టము అనుమతి ఇవ్వదు. Law takes its own course. కోర్టులు నిర్ణయం చేస్తాయి. ముఖ్యమంత్రిగారికి చెప్పారు. మేము ఏమీ చేయలేము అని చెప్పాము దానె విషయంలో మూడ్రాము అని చెప్పాము. వాళ్ళు అట్లాగు అడగనూ లేదు. మేము చెప్పనూ లేదు. పేపర్లలో రాంగ్ రిపోర్టు వచ్చింది. నిజం. ఎక్యూజ్డ్‌ను నగ్నంగా బజారులో తిప్పితె ఏ సివిల్ లిబర్టీస్ను ఒప్పుకోదు అది మంచిది కాదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఎ.పి. స్టీల్ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారి హయాములో ప్రారంభించబడింది. వెనుకబడిన ప్రాంతము అయిన పాల్వంచలో ఆ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 1500 మంది కార్మికులు పని చేస్తున్నారు. శ్రీ వెంగళరావుగారు పాల్వంచ వెనుకబడిన ప్రాంతమని వారు ఎంతో శ్రద్ధ తీసుకుని ఈ ఫ్యాక్టరీని స్థాపించడం జరిగింది. బలహీన వర్గాలగ్రామాల అభివృద్ధి గురించి ఆ ప్రాంతములో ఈ ఫ్యాక్టరీ అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రములో ప్రభుత్వరంగ సంస్థ ద్వారా నడిచే ఏకైక సంస్థ ఏ.పి స్టీల్ ఫ్యాక్టరీ.

అందులో కార్మికుల పని చేస్తున్నారు. ఉత్పత్తి అవుతున్నది. అయితే ఈ మధ్యన ఈ ఫ్యాక్టరీని ప్రయివేటు వారికి అమ్ముతారనే వార్త వచ్చింది. దీనివలన చాలా ఆందోళన పడుతున్నారు. ఎందుకంటే రాష్ట్రములో ఏక్నెక ప్రభుత్వ రంగంగా నడుస్తున్నది. వెంగళరావుగారు దీనిని ఏర్పాటు చేసినప్పుడు రీరోలింగు మిల్లు కూడా పెడతామని చెప్పారు. ల్నెసెన్సు కూడా యిచ్చారు. అయితే ల్నెసెన్సు యిప్పటివరకు రెన్యూ అవుతూనే ఉంది. రీ రోలింగు మిల్లు పెట్టకపోవడం వలన నష్టాలు వస్తున్నాయి. స్పాంజ్ ఫ్యాక్టరీ వలన రామెటీరియల్ స్క్రాప్ వస్తుంది. ఎంతో బ్రహ్మాండముగా నడుస్తున్నది. తమిళనాడు రాష్ట్రము కూడా ఎన్నో రాయితీలు యిచ్చినవి. ఎలక్ట్రిసిటీ విషయంలో కూడా రాయితీలు యిచ్చారు. కిన్నెరసాని ప్రాజెక్టు కూడా యిస్తున్నారు. రీరోలింగు మిల్లు పెడితే నష్టాలు వచ్చే ప్రమాదం లేదు. విజయవాడలో పొషి మెషినరీ కోటి రూపాయలతో పెట్టడం జరిగింది. లక్షా యాభైవేల టన్నులు ఈ రాష్ట్రానికి అవసరం అవుతున్నది. మంత్రిగారికి, జలగం ప్రసాదరావుగారికి రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. వారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. జనార్ధన్‌రెడ్డిగారు పాల్వంచ వచ్చినప్పుడు వారికి రిప్రజెంటేషను యివ్వడం జరిగింది వారు తప్పకుండా చూస్తానని చెప్పడం జరిగింది. ఎందుకు నష్టము వస్తుందో చెబుతాను ముఖ్యమంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే – ఈ ఫ్యాక్టరీని అమ్మకుండా అయిదు కోట్ల రూపాయలు మంజూరు చేసి – పోవే ఇంజనీరింగు మెషినరీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, మిత్రులు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎ.పి.స్టీల్ యూనిట్ ప్రారంభించబడింది. అర్థమయ్యేమిటంటే నేను ఎ.పి.ఐ.డి.సి. చైర్మనుగా ఉండడము తటస్థించి నేనే ఫౌండేషన్ వేయడం జరిగించి వారితో రికార్డు టైములో ఇనాగరేషను చేయించినాను. దురదృష్టమేమిటంటే ఎన్ని మల్టీబుల్ ఇంజెక్షన్సు యిచ్చినా అది ప్రాణం లేచే పరిస్థితి లేదు. రామెటీరియల్ వేస్ట్ స్టీల్ అవసరం ఉంటుంది. యిది చాలా దూరము నుంచి తేవలసి ఉంటుంది. మద్రాసు నుంచి గాని, ఢిల్లీ నుంచి గాని తీసుకుని రావలసి ఉంటుంది సియరెన్స్ ప్లేస్‌లో లేదు ట్రాన్సుపోర్టు ఖర్చు చాలా అవుతుంది. స్పాంజ్ ఐరన్ ల్నెసెన్సుకు సంబంధించి అప్పుడు సెంట్రల్ గవర్నమెంటుకు అప్లయిచేసినారు. స్పాంజ్ ఐరన్ రా మెటీరియల్ అనుకుని ఈ ఫ్యాక్టరీ అక్కడ పెట్టినారు. ఈ రా మెటీరియల్ వేస్ట్ మీద ఆధారపడి ఉంటుంది. పరిస్థితి అట్లాగ చేసి – తరువాత స్పాంజ్ ఐరన్‌ను రామెటీరియల్ తీసుకోవాలని – స్పాంజ్ ఐరన్‌ను గవర్నమెంటు ఆఫ్ ఇండియా తీసుకున్నది. యిప్పుడు అది బంగారం అయిపోయింది. యిప్పుడు వారు ఆ యూనిట్‌ను ఇచ్చే పరిస్థితిలో లేరు. ఈ ఎపి.స్టీల్. ఫ్యాక్టరీని ప్రయివేటు వారికి అమ్ముతామని అనలేదు. ఎవర్నైనా షేర్సు విషయంలో గిట్టుబాటు ధర యిస్తామని అంటే దానిని పాల్డీగా నడుపుతామంటే – అయినా నేను కవ తేదీన కొత్తగా ఇండస్ట్రియల్ పాలసీ చెప్పి చేస్తాను. యిప్పుడు చెప్పను. యిప్పుడు చెప్పడం భావ్యం కాదు. ఈ ప్రభుత్వ ఉద్దేశ్యము ఏ ఇండస్ట్రిని కాని పబ్లిక్ సెక్టారుది ప్రయివేటు సెక్టారుకు అమ్ముకోవాలని లేదు. ప్రభుత్వ ఉద్దేశ్యము ఏ ఒక్క కార్మికుడు రిట్రెంచ్ కాకూడదని. ఎవరి సహాయమైనా తీసుకుని, ప్రయివేటు వారిద్దైనా సరే, ప్రయివేటు వారు వచ్చి మా దాంట్లో కలుస్తామంటే వారు వచ్చి జాయింటు

వెంచరులో కలుస్తామంటే మాకు అభ్యంతరం లేదు. వేరే వారు తీసుకుని ఒక కార్మికుని కూడా తీసివేయకుండా ఫ్యాక్టరీ నడుపుతామంటే మాకు అభ్యంతరం లేదు. ఈ ఫ్యాక్టరీని కార్మికులను దృష్టిలో పెట్టుకుని నష్టాలు వచ్చినా నడుపుతున్నాము. వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తాము. మిత్రులు వెంకటేశ్వరరావుగారు చాలాసార్లు దీని విషయంలో రిప్రజెంటేషన్ను యిచ్చినారు. నాకు యిచ్చినారు. నేను ఒక మంత్రిగా కాదు, ఈ ఫ్యాక్టరీకి నేను శంఖుస్థాపన చేసినాను. ఆ ఫ్యాక్టరి కోసము కాకూడదనే పట్టుదల, ఆ ఫ్యాక్టరీ పట్ల అభిమానం నాకు ఉన్నాయి. వెంకటేశ్వరరావుగారి సిచ్యుయేషన్ అయి ఉండవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము యిటువంటి సిక్ యూనిట్స్ విషయంలో చాలా ప్రయత్నాలు చేస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వము కార్మికుడు రోడ్డు మీద పడకుండా చూడాలనేది అభిమతం. తప్పకుండా చూస్తాము. ఎంత సహాయం కావాలో అంత సహాయం చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను దీని మీద నోటీసు యిచ్చి ఉన్నాను. I dit not expect. జీరో అవర్‌లో ప్లెనలైజ్ చేసి తీసుకోవడానికి లాభము లేదు. I know the feelings of the Hon. Minister. వెంగళరావుగారి పిరియడులో పెట్టినటువంటి పరిశ్రమయిది. యిది యిదివరలో అమ్ముకోవాలని చూసినప్పుడు అమ్మకుండా ఆపుచేసినాము - Through the resolution of the House అప్పుడు అప్పర్ హౌస్ ఉండేది. It has been made sick. I can prove beyond doubt. రెండున్నర కోట్ల రూపాయలు వారికి యివ్వాలి. మంత్రిగారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే 5వ తేదీన పాలసీ డిక్లేరు చేస్తే చేయవచ్చు. నేను బడ్జెట్‌మీద మాట్లాడినప్పుడు కూడా చెప్పాను. I am not rigid. We are flexible. ప్లాన్ చేసి కన్‌వీన్సు చేశాము. It is a viable factory. స్పాండ్ ఐరన్ ఉంది. దీనిని తీసుకోవాలంటే Let us take a decision. దీనిని జీరో అవర్‌లో మెన్షన్ చేయవద్దు. Already there is a decision. A resolution was passed in the Upper House not to sell it away. Sir, it is only one industry run by the Government. 11.30 ఉ.

(Interruptions)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- చాలా సీనియర్ ఆఫీసర్సు, ఎక్స్ ఫయినాన్షియల్ కార్పొరేషన్ ఎం.డి.గా వున్న గోయల్ గారిని వేశాము. వారిని అక్కడకు వెళ్లి వేటినన్నింటిని డీటెయిల్డ్‌గా పరిశీలన చేసి రిపోర్టు ఇమ్మని అడిగాము. వారునాకు రిపోర్టు ఇచ్చారు. దీన్ని రివ్యూ చేయడానికి కొంత డబ్బు అవసరంగా వుంది. మేము ఆ డబ్బు కొరకు ప్రయత్నము చేస్తున్నాము. ఆ డబ్బు కొరత పూర్తి చేసి, ఆ డబ్బును గనుక ఇన్వెస్ట్ చేసినట్లయితే మరల పాల్ట్ అవుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆ సిక్ యూనిట్స్ననన్నింటిని ప్రచురించాలి.

Mr. Deputy Speaker:- Let him complete....

(Interruptions)

వెంకటేశ్వరరావుగారు', మీరు ఆ 304 నోటీసు మీద వివరంగా చర్చించుకోవచ్చు.

Sri P. Ramachandra Reddy:- I am to inform to my friend that as soon as I assumed charge as Minister for Industries, I am losing my health for the sake of sick Industries. I am very much interested in reviving the sick industries and I will see that these 15 sick industries are revived. My difficulty is of little finances and my officers are going and trying to get the things done. In regard to Khammam District also, we will consult our Hon. Member, Sri P. Nageswara Rao. We will consult our Hon. Member Sri P. Nageswara Rao. We will consult and we will do the required thing.

శ్రీ ఎం. ఓంకార్:- నేను స్పీకరుగారి పర్మిషన్ కూడా తీసుకున్నాను 15 గురు గ్రామసేవకులు పదిహేను డిమాండ్సుపెట్టారు. సెలసరి వేతనము పెరగాలని, బట్టలు, స్నేకిలు ఇలాంటివి కావాలని, వైద్య ఆరోగ్య సౌకర్యాలు కలుగజేయాలని ఇండ్ల స్థలాలు కేటాయించాలని, పెన్షన్ విషయం గురించి చెప్పారు. ఇవి చాలా న్యాయమైన కోరికలండి. దయచేసి, వారిచ్చిన రిప్రజెంటేషన్‌ని మీ ద్వారా సమర్పిస్తున్నాను. వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ కాపీని ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ కోళ్ల అప్పలనాయుడు (ఉత్తరపల్లి):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో -

(ఇంటరప్షన్)

ఉత్తరాంధ్రలో తీవ్రమైన కరువు ఏర్పడిందని చెప్పడానికి విచారిస్తున్నాను. ముఖ్యంగా విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలలో కేవలం వర్షాధారంమీద ఆధారపడిన పంట భూములవి. 45 లక్షల ఎకరాలలో చూడ్డులు లేకుండా, రైతుకూలీలకు పనిలేకుండా చాలా దీనావస్థలో ఉన్నవారి విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. గత సంవత్సరాలలో తుఫాను, వరదలతో నష్టపోయిన రైతాంగము ఈ సంవత్సరం కూడా పంటలు వేయకపోవడంవల్ల చాలా దీనాతిదీనంగా వారు అవస్థలుపడటాన్ని గురించి మీ దృష్టికి తెస్తున్నాను. తక్షణమే చర్యలు ప్రకటించి, అక్కడ స్థానికంగా ఉన్న రైతుకూలీలకు ఇతర మత్స్యులవారికి, గ్రామ ప్రజానీకానికి ఉపాధికల్పించే ఏర్పాటుచేసి, తక్షణమే ఆ జిల్లాలకు కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఈ పిటిషన్ చాళులుచేస్తున్నాను.

(పిటిషన్‌ను ఉపసభాపతికి అందజేశారు)

డా. ఎస్. వేణుగోపాలచారి (నేర్మల్):- అధ్యక్షా, ఈ పిటిషన్ ఏ.పి. కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌వారు యిచ్చిన పిటిషన్‌ని మీ ద్వారా రిఫర్

చేస్తున్నాను. దీని ప్రకారం, గత ప్రభుత్వ హయాములో సుందరేశన్ కమిషన్ క్యా ఎహ్మావల్ కూడా అయింది. అయినప్పటికీ ఇపుడు సింగిల్ విండోస్‌ని వెయివ్‌చేసే ఉద్దేశముతో ఈ ప్రభుత్వము వారు శాస్త్రి కమిటీనివేసి, సుందరేశన్ కమిటీని తొక్కిపెట్టాలని చేస్తున్నారు. ఇది ఎంప్లాయిస్‌కు తృప్తికరంగా లేదు గనుక ఎంప్లాయీస్ యిచ్చిన పిటిషన్‌ని పిటిషన్ కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాను. వాళ్ల డిమాండ్సు ఏమంటే సుందరేశన్ కమిటీ గత ప్రభుత్వానికిచ్చిన రిపోర్టులోని రెకమెండేషన్స్‌ని ఇంప్లిమెంట్ చేయాలని డిమాండు చేస్తున్నారు.

(పిటిషన్ కాపీని ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- ఈ రోజు ఉదయం పేపర్లో చాలా ముఖ్యమైన విషయం వచ్చింది. ప్రభుత్వము వెంటనే దాని విషయంలో కదలకపోతే, ముషిరాబాదు జైలు నరకకూపంగా తయారైపోతుంది. రేపో, ఎల్లుండో ప్రమాదకరమైన పరిస్థితులు చర్చడబోతున్నాయి. ముషిరాబాదు జైలు 'రగులుతున్న కుంపటి' అనే విషయం ఈ రోజు పేపర్లో వచ్చింది. గత కొద్ది రోజులుగా అక్కడ కొద్ది మంది ఖైదీలు అమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారు జబ్బుతో బాధపడుతున్నారు. వారిని ఆసుపత్రికి పంపడంలేదు. ఘర్షణలు వచ్చాయి. కొట్టుకున్నారు. అక్కడ పరిస్థితి గందరగోళంగా ఉంది. రెండవది ఖైదీలు వచ్చిపోయే పరిస్థితిలో ఉన్నారు. చచ్చిపోయే ఇద్దరు ఖైదీలను కూడా ఆసుపత్రికి పంపడంలేదు. ప్రభుత్వము వెంటనే యాక్ట్ చేయకపోతే, రేపో, ఎల్లుండో తీవ్రమైన పరిస్థితులు గురించి ఈ అసెంబ్లీలో వినబోతున్నాము. అటువంటి పరిస్థితి రానీయకుండా, వెంటనే ప్రభుత్వము కలుగజేసుకోవలసిందిగా కోరుతూ ఈ పేపరును తమరికి పంపిస్తున్నాను.

(పేపరు ఉపసభాపతికి అందజేశారు)

Mr. Deputy Speaker:- Hon. Member may take note of the Petition presentation Rules. You must send a petition. No speech.

శ్రీ డి. చినమల్లయ్య:- ఇది అటవీశాఖ మంత్రిగారికి సంబంధించినది. ఎన్. డి. ముఖర్జీగారు ఐ. ఎం. ఎస్. కన్‌సర్వేటరుగారు తన క్రింది అధికారులచేత అనేకమైన అఘాయిత్యాలు చేయించి మొత్తం వరంగల్లులో ఉన్న అడవిని నాశనముచేశారు. లక్షల రూపాయల కుంభకోణముంది. దానికి సంబంధించిన పిటిషన్ ఉంది తమరికి పంపిస్తున్నాను. తగిన చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ కాపీని ఉపసభాపతికి అందజేశారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం):- అధ్యక్షా, నేను మీ ద్వారా, ఒక అభినందన తీర్మానాన్ని ప్రవేశపెట్టించాలని....

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- కూర్చోండి. నేను పర్మిట్‌చేయడంలేదు. ఏదయినా తీర్మానం ఉంటే నోటీసు పంపండి. నేను చూస్తాను నెక్స్ట్ 304. ముద్దుకృష్ణమ నాయుడుగారు.

రూలు - 304 క్రింద ప్రశ్నోత్యము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఆక్టోపోలిస్ గ్యాన్మెట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు.- అధ్యక్షా, ఈ రోజు నేదురుమల్లి రామకుమార రెడ్డికి సంబంధించిన ఆక్టో పాలిష్ గ్యాన్మెట్ ఇండస్ట్రీ లిమిటెడ్‌కు సంబంధించిన లీజును గురించి ఈ సభలో 304 గురించి చర్చిస్తున్నాము. ఈ గ్యాన్మెట్స్ విషయంలో బ్లాక్ గాలెక్సీ గ్యాన్మెట్ అనే ఒక వెర్మిటీ వుంది. ఈబ్లాక్ గాలెక్సీ వెర్మిటీ గ్యాన్మెట్‌లో నల్లరాతిలో బాగారపు ధారలున్నాయి. ఇవి ప్రపంచములోమూడు ప్రాంతాలలో ఉన్నాయి. అక్కడ ఇంత వాల్యుయబుల్ వెర్మిటీ ఆఫ్ గ్యాన్మెట్ లభ్యమవుతున్నది. ప్రపంచములో మూడో మూడు ప్రాంతాలున్నాయి ఇటువంటివి. ఈబ్లాక్ గాలెక్సీ గ్యాన్మెట్స్ అనేది ఆంధ్రప్రదేశ్‌లో వున్నది. అది బ్లాక్ గెలాక్సీ గ్యాన్మెట్ మన ఆంధ్రప్రదేశ్‌లో, అదే విధంగా బ్లూ పెరల్ వెర్మిటీ వచ్చి స్వీడన్‌లో, అజుల్ బాహియా వచ్చి బ్రెజిల్‌లో దొరుకుతుంది. ఇది కూడా మన ఆంధ్ర ప్రదేశ్‌లో, ఈ గ్యాన్మెట్ రాజుపాలెం లక్ష్మీపురం అని చీమకుర్తి మండలములో ఇది లభ్యమవుతుంది. ఇది దాదాపు ప్రకాశం జిల్లాలో 150 ఎకరాలు ఎక్స్‌టెంట్‌లో కూడా ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇండస్ట్రీస్ మినిష్టర్‌గారు చెపుతారా, ఎవరు - ఇండస్ట్రీస్ మినిష్టర్‌గారా, మైనింగ్ మినిష్టర్‌గారా, రామచంద్రారెడ్డిగారు....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించినది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- సీతారామ్‌గారు వినండి.

(Interruptions)

The Hon'ble Chief Minister has written a letter to the Hon. Speaker that the Industries Minister will reply....

(Interruptions)

For two reasons, it was entrusted to me. This file was ear-marked to me and it is I who passed orders. This subject pertains to land reforms. The Chief Minister has that portifolio. For answering that subject in the Assembly, Sri D.L. Ravindra Reddy was entrusted. But, because I disposed off the file, the permission from the Speaker is sought.

Sri K. Vidyadhara Rao:- This issue, the issuance of the G.O. pertains to Revenue Department. Hon. Minister who was also the Speaker of the Assembly once knows it very well. This subject is with Sri D.L. Ravindra Reddy, the Revenue Minister. He was in this House till this minute.

(Interruptions)

Sri P. Ramachandra Reddy:- The subject is with the Chief Minister. It is entrusted to the Revenue Minister. During the Assembly Session, the subject of land reforms was entrusted to Sri D.L. Ravindra Reddy. Because, I disposed off this file, I am now....

Sri K. Vidyadhara Rao:- Sir, this subject pertains to Revenue Department. This lease is given by the Revenue Department. Once the lease is given by the Revenue Department, the Revenue Minister who is very much in the House has to answer and the Minister for Industries is nothing to do with it. Under what capacity was the file ear-marked to him when there is Revenue Minister on 27.8.1991? The G.O. was issued by the Revenue Department and how the Industries Minister will be asked to look into it?

(Interruptions)

Is the Hon. Chief Minister has no confidence on the Revenue Minister and that the file was ear-marked to Industries Minister?

(Interruptions)

Mr. Deputy Speaker:- You are more interested in the subject. Not on the formalities.

Sri P. Ramachandra Reddy:- I just want to correct my friend. I bring the attention of the House to the Bulletin dated 16th August, 1991. It was circulated in the House. The subject of land reforms was entrusted to the Revenue Minister. The Congress Government, who believed the land reforms very seriously entrusted the subject to the Chief Minister at the state level and the Prime Minister at the Central Government level. This Bulleting says that the subject of Land Reforms was entrusted to the Revenue Minister. Why should you go on technicalities? We want to put before you and the public all the facts. I will answer all your questions. If you do not want to hear, the answers, it is left to you. I will put all the facts here. In addition to that, it is the Chief Minister's propriety to allot any subject to any Minister to answer because his family member is an applicant here. Do not go by formalities. You are shirking from the responsibilities....

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- The Hon. Minister said not to go into the technicalities. I would like to question the very same Minister. Why was he answering when the Revenue Minister is in the House? Is he incapable, inefficient or the Chief Minister has no confidence that he cannot answer and why Sri P. Ramachandra Reddy has to answer? The Revenue Minister is verymuch in the Chouse and it is he who should answer. We are not going into technicalities.... It is you....

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము. ఆక్సోపాలిష్ గ్రానైట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

The Deputy Speaker:- When the subject is with the Chief Minister, it is his prerogative to assign to any Minister and the Chief Minister has given a letter to the Hon. Speaker and he permitted it also. The assignment is accepted. It is assigned to Industries Minister.

Sri K. Vidyadhara Rao.- Sir, if I was in the place of the Revenue Minister, I would have tendered my resignation. If I would have been in the position of Sri D.L. Ravindra Reddy, I would have been tendered resignation.

Mr. Deputy Speaker.- Don't speak about the resignation of Sri D.L. Ravindra Reddy. You speak about....

(Interruptions)

Sri P. Ramachandra Reddy:- You do not provoke. I want to tell to my learned friend Sri Vidyadhara Rao that it is the prerogative of the Chief Minister to allot any subject to any Minister. When there was no Revenue Minister, the Chief Minister was the Revenue Minister. As soon as one of the applicants, the file was car-marked to me and I have passed the orders. I dealt with the case with best and integrity. If you want to question me. Sri D.L. Ravindar Reddy need not resign. Every fact I will put before you. You take your own decision according to my conscience, I have passed orders.

(Interruptions)

ఈ దేశములో ప్రజాతంత్రము ఉన్నన్నిరోజులు ఒకనాడు మేడు ఇక్క ము, ఒకసారి వారు అక్కడ ఉంటారు ఈ విషయములో అన్న ప్రజల కుండుకు కాన నేలో నిజంగా కుంభకోణం ఉన్నదా, లేదా అనేది మేరు ధయచేసి అల్లరి చేయకు నిశ్శబ్దముగా విషయాలు అన్నీ మీరు వెళ్ళండి, ప్రభుత్వం తరపునుండి మేము చెప్పుకుంటాము. తరువాత వాళ్ళు ఉన్నారు అధ్యక్ష, ప్రజలు ఉన్నారు నిర్ణయం చేసేది. ఇట్లా ఎప్పుడో కాని ఏనాడో ఒకనాడు అధికారంలోకి వస్తాము అని ఇక్కడ కూర్చున్న సభ్యులు అనుకోవాలి. కనుక ఏది చేసినా రేపు భవిష్యత్తు కొరకు ఎగ్జాంపుల్‌గా ఉండాలి కాని మేము ఇక్కడ కూర్చున్నాము కనుక మమ్మలను ఇరుకులో వేసి మీరు అక్కడ ఉన్నారు, రేపు మళ్ళా తప్పించుకోవాలంటే చాలా కష్టమవుతుంది.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – ఈ బ్లాక్ గెలాక్సీ గ్రానైట్, రేర్ వెరైటీ. ప్రపంచములోనే రేర్ వెరైటీ. ఇది రాజుపాలెం లక్ష్మీపురం అనే గ్రామం చేమకుర్తి మండలములో ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. ఇటువంటి రేర్ వెరైటీ వచ్చి ప్రపంచములో కూడా 3 ప్రాంతాలలో – ఒకటి, బ్రూనై దారుల్ స్వీడన్‌లో, రెండు, బాహియా అని చెప్పి బ్రెజిల్‌లో, మూడు, బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ఇండియాలో ఉంది ఇక్కడ ఈ చేమకుర్తి మండలములో రాజుపాలెం లక్ష్మీపురంలో దాదాపు 150 ఎకరాలలో ఇటువంటి బ్లాక్ గెలాక్సీ వెరైటీ అనేది

ఉంది. ఈ బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ అంటే నల్లరాతి మీద బంగారు ఛాయలో ఉండే గ్రానైట్. ఇది ప్రపంచములో అతి విలువైనటువంటి మెటీరియల్‌గా ఇప్పుడు మార్కెట్లో గుర్తింపు పొందింది. దీనికి ఒక క్యూబిక్ మీటర్‌కు అమెరికాలో 1400 డాలర్స్ వెల్లిస్తున్నారు. అంటే ఇండియన్ రూపీస్‌లో రు.35 వేలు పెర్ రా, నాట్ ఫినిష్డ్‌కి రు.35 వేలు ఈవేళ మార్కెట్‌లో ఉంది ఈరోజులలో ఇక్కడ క్యూబిక్ మీటర్. అదేవిధంగా ఇక్కడ 150 ఎకరాలలో బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ఉంది. ఇందులో హోగెపాబెట్ట్ అర్మర్ బుక్ ఏరియాలో 86 ఎకరాలు ఉంది కేటిల్‌బ్యాడ్ ఫారమ్ అక్కడనే ఉంది. అక్కడ ఒక -5 ఎకరాలలో ఉంది. అదేవిధంగా ప్రైవేట్ 11.50 ల్యాండ్‌లో 20 ఎకరాలు ఉంది, అంతేకాకుండా ఇంకో 20 ఎకరాలు టి.కె.డి. పట్టాయు ఇ. యిచ్చిన ల్యాండ్‌కూడా ఉంది. '973 ల్యాండ్ రిఫామ్స్ అక్ట్రపకారం ఎక్సెస్ ల్యాండ్ కింద కూడా పెంకటసుబ్బిహాణ్యం అనేతను సరెండర్‌చేసిన ల్యాండ్ 86 ఎకరాలు ఉంది. ఎక్కడెం- నోనే అతి విలువైన రాయి అందులో ఉంది కాబట్టి మైనింగ్ డిపార్ట్‌మెంట్ అతని దాన్ని ఎంది మండి ఆ ల్యాండ్‌ను లీజ్‌కు ఇవ్వవలసిందిగా అప్లికేషన్స్ పెట్టుకొన్నారు. అయితే ప్రైవేట్ పర్సెంట్ ఎక్స్‌పోర్ట్ ఇవ్వస్క్రిప్షనగాని, ఇవేవిధంగా ఇండజినస్ ఇండస్ట్రీనా, మాన్యుఫా- పుండి ఇంకో రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యే ఇండస్ట్రీస్‌గాని, ఎక్కడా ఎ- మైనింగ్ కార్పొరేషన్ కూడా ఆ ల్యాండ్ లీజ్‌కోసం అప్లయిచేయడం జరుగుతుంది. 1989 అక్టోబరునుంచి దాదాపు వంద అప్లికేషన్లను పెండింగులో ఉన్నాయి. అందులో నాలుగు ఇండస్ట్రీస్‌కు గ్రానైట్ ల్యాండ్స్‌ను లీజుకు ఇవ్వడం జరిగింది. అవి ఎవరికి మొదటిది రీగా ఇండస్ట్రియల్ కార్పొరేషన్, మానే మేనేజింగ్ పార్ట్‌నర్ కె అమరేందర్‌రెడ్డి, ఆయనకు ఇండస్ట్రీకూడా లేదు. అయిన అప్లికేషన్ పెట్టుకొన్నారు కానీ ఆయనకు ఫ్యాక్టరీకూడా రాలేదు. అదేవిధంగా ఉపేంద్రా గ్రానైట్స్, వినయకుమార్‌రెడ్డి గారి ఆధ్వర్యంలోనే ఉన్నాయి. అతను నెల్లూరు జిల్లాలోని కోట ప్రాంతానికి, అంటే సి.ఎం.గారి ప్రాంతమనుంచి ఎచ్చిన వ్యక్తి. ఈ ఇండస్ట్రీ అనేది ఎప్పుడూ ఎగ్జిస్టెన్స్‌లోలేదు. అసలు మైనింగ్ డివిజనల్ ఆఫీస్ కోసం వీళ్ళు అప్లయికూడా చేయలేదు. ఇక మూడవది పల్లవా గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది, దీని ఓనర్ కె. సుబ్బారెడ్డి, ఇతను కూడా నెల్లూరు జిల్లాలోని కోటకు చెందినవాడు He is related to the Chief Minister. వీరికికూడా అంధ్రప్రదేశ్‌లో ఎలాంటి ఇండస్ట్రీలేదు. కాని అప్లయిమాత్రంచేశారు. అలాగే నాలుగవది ఆక్వా పాలిష్ గ్రానైట్ లిమిటెడ్. దీనికి మేనేజింగ్ పార్ట్‌నర్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, ఇతను ముఖ్యమంత్రి గారి కుమారుడు, ఇందులో ఇంకో కొడుకుగానీ, కోడలుగానీ భాగస్వాములుగా ఉన్నారు ఇదే ఆక్వాపాలిష్ ఇండస్ట్రీకి ఎస్.ఎఫ్.సి వారు ఫిబ్రవరి 20వ తేదీన 4 కోట్ల 87 లక్షల రూపాయల లోన్ ఇచ్చారన్న విషయం అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది. ఈ విషయం తరువాత చెపుతాను. దాదాపు వంద మంది మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్లికేషన్స్ పెట్టారు. మామూలుగా రూల్స్ ప్రకారంచూస్తే రూల్ నెం. 12 ప్రకారంగా ఎవరైనా మైన్స్ లీజ్‌కోసం అప్లయిచేయదలచుకొంటే జిల్లాలో ఉండే అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌కు అప్లయిచేసుకోవాలి. అయన ల్యాండ్‌యొక్క క్లాసిఫికేషన్ గురించి తెలుసుకొనేందుకై సంబంధిత ఎం ఆర్.ఓ. కు వ్యాస్తారు, అది ప్రైవేట్ ల్యాండ్, పోరంబోకు ల్యాండు లేక హోగెపాబెట్ట్ అర్మర్ బుక్ ఏరియానా తెలియచేయాలని యం.ఆర్.ఓ.కు వ్యాస్తే యం.ఆర్ ఓ. ఇది

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: ఆక్టోపాలిష్ గ్రానైట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

పొరంబోకు ల్యాండ్, ఇందులో ఆర్డర్ బుక్ ఏరియాలేదని రెకమెండ్‌చేస్తే అప్పుడు అసిస్టెంట్ డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌కు వ్రాస్తారు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సంబంధిత డిప్యూటీ డైరెక్టరుకు వ్రాస్తారు. ప్రతి నాలుగు జిల్లాలకు ఒక డిప్యూటీ డైరెక్టరు ఉంటారు, అతను లైసెన్సింగ్ అథారిటీ మైనింగ్ ఆక్టుప్రకారంగా Deputy Director of Mines is the competent authority for giving these licenses. ఇంకెవరికీ అధికారంలేదు. కాని ఈ కేసులు నాలుగు సభ దృష్టికి తెస్తున్నాను ఈ నాలుగు కంపెనీలతో అసలు ఒక కంపెనే అప్లయేచేయలేదు, మూడు కంపెనీల వారు అప్లయిచేశారు. అవి రీబా ఇండస్ట్రియల్ కార్పొరేషన్, వీరు 8-1-1990న అప్లయిచేశారు, సీరియల్ నెంబర్ 28 ఇక పల్లవా గ్రానైట్ ఇండస్ట్రీస్ 13-5-91న అప్లయిచేశారు, వీరి సీరియల్ నెంబర్ 40. ఇక సీరియల్ నెం 41లో ఆక్టోపాలిష్ గ్రానైట్స్ 13-5-91న అప్లయిచేశారు. వీరికంటేముందు స్వాతి గ్రానైట్స్‌కు చెందిన యం. హనుమంతరావు అనే అతను 27 9-89లో అప్లయిచేశారు ఈవిధంగా వంద మంది అప్లయిచేశారు, ఆ లిస్టు నా దగ్గర ఉంది అలాగే ఏ.పి మైనింగ్ కార్పొరేషన్‌కూడా 27 6-91న లీజ్‌కోసం అప్లయిచేసింది లీజ్‌కు ఇవ్వవలసిన భూమి ప్రభుత్వ భూమి అయినప్పటికీ రూల్స్ ప్రకారం మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అర్జైజిపితే వారు లీజ్‌కు ఇస్తారు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు ఏమీ సంబంధంలేదు ఇంతకు ముందు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో పి రామారావు అనే అతనికి 25 ఎకరాలలో ఆల్‌రెడీ 15 1/2 ఎకరాలు ఇచ్చామన్నారు. ఆరోజున కూడా రామారావుకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌కు అప్లయిచేసుకొంటే అయన యం ఆర్ పి క వ్రాస్తే అది ప్రొపొజిటెడ్ ఆర్డర్ బుక్ ఏరియా కలక్టరుకు తెలియచేశారు. ఆ కలక్టరుగారు ఏమన్నారంటే ఇది ల్యాండ్ సీలింగ్‌క్రింద ఎక్సెస్ ల్యాండ్‌గా డిక్లేర్ చేయబడింది కాబట్టి కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూకు వ్రాయాలన్నారు, ఆ విధంగా వా , అదేవిధంగా ప్రభుత్వానికి కూడా వ్రాశారు ఇది ప్రొపొజిటెడ్ ఆర్డర్ బుక్ కాబట్టి దీనిని మైనింగ్‌కు ఇవ్వవచ్చా లేదా, ఈ ల్యాండ్ అంతా రాకేగా వుంది కాబట్టి. వసాయం చేసుకోనేందుకు కూడా వీలుపడదు, మైనింగ్‌కు ఇచ్చేందుకు వీలు అవుతుంది అని 26-10 88న గవర్నమెంట్‌కు లెటర్ వ్రాశారు Collector, Prakasam letter No. 5183/88 dated 26.10.88.

అదేవిధంగా ల్యాండ్ రెవిన్యూ కమీషనర్ 12-12-88న వ్రాశారు. ఆ తరువాత మళ్ళీ కలక్టరు 27-4-89న ఒక లెటర్, కమీషనర్ 12 5 89న ఒక లెటర్ గవర్నమెంటుకు వ్రాయడం జరిగింది. 27-8 91న ఈ నాలుగు ఫర్మ్స్‌కు లీజ్‌కు ఇవ్వడం జరిగింది అంతకుముందు కూడా రామారావుగారికి లీజ్ ఇచ్చినప్పుడు రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఇవ్వలేదు. That 25 acres of land was allotted to Mining department for leasing out to private persons. అంతేకాని ప్రత్యేకంగా రామారావుగారికి ఇవ్వాలని మేముకూడా అందులో మెన్షన్ చేయలేదు. ఆ రోజున ఆ గ్రానైట్ వీలువ తెలియదు, అప్పుడువున్న మైనింగ్ రూల్స్ ప్రకారం ఫస్ట్‌కం ఫస్ట్ సర్వ్‌డ్ బేసిస్‌మీద ఎవరు మొదట అప్లయిచేస్తారో వారికి ఇవ్వవలసివుంటుంది కాబట్టి రూల్స్ ప్రకారం అతనికి ఇవ్వడం

జరిగింది, 15 ఎకరాల భూమిని ఇచ్చారు. అయితే క్వారీ ఓపెన్‌చేసిన తరువాత, మార్కెటింగ్ చేసిన తరువాత అది ప్రపంచంలోనే అతి పెలువైన గ్రానైట్ అని తేలింది....

(అంతరాయం)

Mr. Deputy Speaker:- No comments. Let us get clear facts. Let us proceed smoothly.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:- అక్కడ 150 ఎకరాలలో పి.ఓ బి ఏరియా 80 ఎకరాలు ఉంది. అందులో 1.14 మిలియన్ క్యూబిక్ మీటర్స్ ఉంది దాని పెలువ రూపాయ 3,555 కోట్లు రూపాయలు. రఫ్ ఎస్టిమేట్‌వేసినా అంత పెలువ వుంటుంది అదే విధంగా కేటిల్ ఫీల్డ్ 45 ఎకరాలు వుంటే అందులో .06 మిలియన్ క్యూబిక్ మీటర్స్ గ్రానైట్ ఉంది, దానిపెలువ 1,072 కోట్లు ఇక ప్రైవేట్ పర్సన్స్ దగ్గర 20 ఎకరాలు ఉంటే అందులో 0 26 మిలియన్ క్యూబిక్ మీటర్స్ ఉంది, దాని పెలువ 811 కోట్లు దీని ఎస్టిమేట్ ఏవిధంగా వేశామంటె మినిమం 12 పర్సెంట్ రికవరీ వేశాము. మామూలుగా అయితే 30 పర్సెంట్ రికవరీ వస్తుంది. ఇక 30 మీటర్లు దాకానే గని తవ్వితే ఇంత మెటీరియల్ వస్తుందని అంచనావేశాం ఇప్పుడు తమిళనాడులో సేలం వద్దగల పొన్నమ్మ గనిలో 40 మీటర్లదాకా మైనింగ్‌చేస్తున్నారు. అమెరికాలోని వెరామౌంట్ అనే రాష్ట్రంలో వంద మీటర్లలోతువరకు కూడా గనిని తవ్వారు. మనం 30 మీటర్లు లోతువరకు గని తవ్వుతారని అంచనావేసుకొన్నా 12 పర్సెంట్ రికవరీవస్తుంది. ఈ రామెటీరియల్‌కే అమిరికాలో ఒక క్యూబిక్ మీటర్‌కు 1,400 డాలర్లు ఉంది, అంటే మన కరెన్సీ ప్రకారం 36 వేల రూపాయలు వుంటుంది. అలాంటి మెటీరియల్ 150 ఎకరాలలో ఉంది అంటే అతి తక్కువ అంచనా వేసినప్పటికే దాని పెలువ 6,240 కోట్ల రూపాయలు. అంటే అన్ని కోట్ల రూపాయల పెలువైన ప్రభుత్వ ఆస్థి అక్కడ ఉంది. ఆనాడు ఆక్సోపాలిష్ ఇండస్ట్రీస్‌వారు శ్రీకాకుళంలో వుండే మైన్స్‌కొరకు అప్లయిచేసుకొన్నారని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు లెటర్‌వ్రాస్తే ఆ లెటరీను బేస్‌చేసుకొని ఏ.పి.స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు రూల్స్‌కు విరుద్ధంగా 4 కోట్ల 87 లక్షల రూపాయల లోన్ ఇవ్వడం జరిగింది.

Sri P. Ramachandra Reddy:- That is not relevant. That is a different subject. If notice 304 pertains to that I have no objection. This 304 is entirely different. Don't deviate.

Sri K. Vidyadhara Rao:- I request the Chair to give a ruling. He does not want to go into the technicalities. 12 00 మ

శ్రీ జి ముగ్గుకృష్ణమాచార్యులు – ఇక్కడ రేజుయొక్క స్టాండింగులో ఉన్న అట్టిదానిని నేను తెలియచేస్తున్నాను రబ్బా ఇండస్ట్రియల్ కార్పొరేషన్ వారు 12 4 91న తమ్ము వారు అదేవిధంగా ఇంకా శ్రీ గాస్కెట్స్ వారు 22 4 91న అప్లయి చేశారు ఆక్సోపాలిష్ గాస్కెట్ వారు 23 4 91న అప్లయిచేశారు అది చెన్నైకెక్కువగా గవర్నమెంటుకు అంటే కొన్ని ఎకరాలు మాన్యుస్క్రిప్టుకు కాదు ఈ ప్లేసు సి ఎం గారి దృష్టిలోకి పుట్టింది ఇక్కడ చెన్నై శ్రీ మెట్రోపాలిటన్ ఏరియా – ఇంపోర్టెంటుగాను, కమీషనర్ ఆఫ్ ల్యాండు రెవెన్యూ గాని యువరాంచి రెకమండేషన్ రాలేదు పూర్తిగా రెవెన్యూ మినిస్ట్రీకి కోర్ ఆఫ్ రెవెన్యూ మినిస్ట్రీకి పోలేదు పరికి సంబంధించినంతవరకూ ముఖ్యమంత్రిగారి దగ్గరకు యీ ప్లేసు జనరల్ అప్రూవల్ తరువాత మీ ముందుకొస్తుంది నీని మీద నిర్ణయం తీసుకొంటాని, కటుంబ సభ్యులు ఉన్నారు ఉన్నారనేదాని ఒక సీనియర్ మోస్ట్ పీపుల్, డాక్టర్ డిస్క్రీట్ పీపుల్ అంటారు Rule 7 Part I, section I is without prejudice to the provisions of Rule 7 the Minister in charge of a department shall be primarily responsible for the disposal of the business appertaining to the department". ఇక్కడ రెవెన్యూ డిపార్టుమెంటు వారు జీవో ఇష్యూ చేశారు మెయిన్ డిపార్టుమెంటు వారు లేదు ఇవ్వలేదు ఇక్కడ మెయిన్ డిపార్టుమెంటుకు సంబంధించిన రెవెన్యూ మినిష్టరు పట్టించుకోలేదు స్టేట్ ఎఫ్, నాకు పనులు ఉన్నాయి ఆ ఫంక్షన్ సెక్రటోసీనియర్‌మినిస్టరు కోసం ఏ రామచంద్రన్ రెడ్డిగారిక సర్దుబాటుచేశారు ఇంకొక రూల్ ఆఫ్ బిజినెస్ 26 ప్రకారం సంబంధిత డిపార్టుమెంటుకు పోకుండా మినిస్టర్ కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సుకురావాలి ఈరోజు అది కోట్టాది రూపాయలు ఆ ఆఫీసు కొన్ని కోట్ల వేసుకోవచ్చు ఆ ల్యాండు యొక్క విలువ ఎకరాకు 10 లక్షలు మొత్తం కింద చెండు 3 కోట్ల వరకయింపుకొనే స్థితిలో ఇదే రూలు ప్రకారం గవర్నమెంటు కూడా ఆర్డరు చేయాలంటే కౌన్సిల్ see Rule 28, section 2: When the subject of a case concerns more than one department no order shall be issued or shall be laid before the council until it has been considered by all the departments concerned unless the case is of the extreme urgency. Proposals involving the alienation either temporary or permanent or of sale, grant of lease of Government property exceeding Rs. 2,00,000 in value, expect that such alienation, sale or grant or lease of Government property is in accordance with the rules or with a general scheme already approved by council. అది కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ వస్తే తప్ప, ఇక ఇండివిడ్యుయల్ మినిష్టర్ తీసుకోవడం వీలు పడదు కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ ఎప్రూవల్‌తో చేయాలని ఉంది ఎ-వి· బిజినెస్ రూల్సులో క్లియర్‌గా ఉన్నా యీ మూడు రూల్సును కూడా సర్‌పాస్‌చేసి, ఫైపాసుచేశారు అది, నిజంగా రెవిన్యూడిపార్టుమెంటువారు జీవో ఇవ్వాచేశారు అడిపార్టుమెంటుకు సంబంధం లేదు రెవిన్యూ కమీషనరతో ఎప్పుడూ కలక్టరు వ్రాసిన

రిపోర్టు 1983లో ఎవరో రామారావు ఇచ్చిన రిపోర్టును బేస్ చేసుకుని, ఇప్పుడు అప్లయి చేసిన వారికి, కలక్టరు రిపోర్టు లేకుండా, రెవిన్యూ కమీషనరు రిపోర్టు లేకుండానే ముఖ్యమంత్రిగారు అప్లికేషన్ ఇవ్వడం, ఇవ్వడమే కాదు, ఇండస్ట్రీస్ మినిష్టర్ దాన్ని ఎలాట్‌చేయడం జరిగింది. ఇలా ఎలాట్‌మెంటు జరిగింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో యీ విధంగా మైనింగు లీజ్ రెవిన్యూ డిపార్టుమెంటు ఇచ్చిన అనవాయితీ ఏమీ లేదు. లాండు ఉంటె, మైనింగు డిపార్టుమెంటుకు హాండ్ ఓవర్ చేసిన తరువాత, వారు యివ్వాలి. కాని, రెవిన్యూ డిపార్టుమెంటులో స్ప్లిట్ అవె ఇవ్వడానికి హక్కు లేదు. 100 అప్లికేషన్స్ ఉంటె, ఫస్టు కమ్ ఫస్టు సర్వ్‌డ్ అనికాకుండా, సర్‌పాసు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు అక్కడ అయితే వేలుపడదు, రాదు ప్రియారిటీలో, కాబట్టి, ఈ విధంగా దొడ్డిదారితో, బ్యాక్ డోర్ మెథడ్ ద్వారా కుటుంబ సభ్యులున్న నాలుగు కంపెనీలు, ముఖ్యమంత్రిగారి బంధువులు, నామే పెట్లలో 50 ఎకరాలు, దాదాపు మూడు వేల కోట్ల విలువైన ఈ ఆస్థిని కాజేయాలని ముఖ్యమంత్రిగారు పన్నిన కుట్రయని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – 304లో గంటల తరబడి చెప్పితే ఎలా....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఇది మూడు వేలకోట్ల రూపాయలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్థి. దీనికి సమయం కేటాయించాలి. లేకుంటె, అన్‌ఫార్చ్యునేట్ అవుతుంది. యీ మూడు వేల కోట్లు ప్రభుత్వానికి వస్తే, యీరోజు ఎన్నో మంచి పనులు చేసుకోవచ్చునని ప్రజలు భావిస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది రిలవెంటా చెప్పండి?....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ప్రభుత్వ ఇండస్ట్రీస్ సెక్రటరీ, ఇండస్ట్రీస్ కమీషనర్, ఎ.పి.ఐ.డి.సి. నామిని, ఎస్.ఎఫ్.సి. నామిని, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ ఉండాలి. ఇక మొదట గ్యాన్మెట్ ఇండస్ట్రీకి ఇచ్చేటప్పుడు సెంట్ పర్సెంటు ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ ఇండస్ట్రీ, ఎగ్జిస్టింగు ఇండస్ట్రీస్‌కు ఫస్టు ప్రియారిటీ ఇవ్వాలని అన్నారు డొమెస్టిక్ ఇండస్ట్రీ ఆల్‌రెడీ ఎగ్జిస్టింగులో ఉంటే, సెకండు ప్రిఫరెన్సు ఇవ్వాలి. ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ ఆల్‌రెడీ పెడుతూ ఉంటె, ఆ ఇండస్ట్రీకి, సగం కంప్లీట్ అయిన దానికి, రెండు మూడు నెలలు అయినదానికి, థర్డ్ ప్రిఫరెన్సు ఇవ్వాలి. రెండు మూడు నెలల్లో అయ్యే డొమెస్టిక్ ఇండస్ట్రీస్‌కు 4వ ప్రిఫరెన్సు యివ్వాలన్నారు. ఎ.పి. మైనింగు సంస్థ ప్రియారిటీ ఇవ్వాలి అన్నారు. ఎ.పి. మైనింగు లీజు కావాలంటె, తప్పకుండా వారికి యివ్వాలి అన్నారు కాబట్టి, యిన్ని రూల్సును సర్‌పాస్ చేసి రెవిన్యూ డిపార్టుమెంటు చూడా దొడ్డిదారిన యీ విధంగా ముఖ్యమంత్రిగారి యొక్క కుమారులకు వారి బంధువులకు ఆయన బెనామీ పేర్లతో ఉండే సంస్థలకు గ్యాన్మెట్ లీజ్‌ను ఎలాట్ చేయడంజరిగింది. ఇదె సభలో మనం ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం తొటి శాసనసభ్యులు 150 కోట్ల

దాకా ముఖ్యమంత్రిగారు కాజేశారని అన్నారు – అయ్యా, స్వామీ, యీ రాష్ట్రం చాలదు, మీటార్గెట్ రీచ్ కావాలంటె, ప్రధానమంత్రి, అమెరికా అధ్యక్షులో అయితే తప్ప మీ టార్గెట్ రీచ్ కాదు. ఇక్కడ, కడకు గ్రానైట్, మూడు వేల కోట్ల రూపాయలు కూడా మొత్తం కూడా స్వాహా చేస్తే – ఈ జీవోను క్యాన్సిల్ చేయాలని మా మొదటి డిమాండు. రెండవ డిమాండ్. దీనిని ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ ద్వారా మైనింగ్ చేసి, వచ్చే ఆదాయాన్ని రాష్ట్రప్రజలందరికి పంచాలి. అట్లా కాకపోతే గ్లోబల్ టెండర్స్ పిలవండి. ఓపెన్ ఆక్షన్ పెట్టండి. వందలాది కోట్లకు కొనే గ్రానైట్ ఇండిస్ట్రీలవారు రెడీగా ఉన్నారు. ఆ విధంగా చేస్తారా? చిత్తశుద్ధి ఉంటే, నిజాయితీ ఉంటే, వారి యొక్క ముఖ్యమంత్రిగారి కొడుకుకు సహాయం చేయాలనే ఉద్దేశం లేకపోతే ఈ విధంగా చెయ్యండి. చిత్తశుద్ధితో చేస్తామని మంత్రి రామచంద్రారెడ్డిగారు అన్నారు. ఆ ఫైలు వచ్చినప్పుడు, నిజంగా చిత్తశుద్ధి ఉంటే, మంత్రిపదవి కోసం *** పడకుండా ఉంటే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– నో. ఇది ఎక్స్‌పంజ్ చెస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– నాకు హక్కుంది. నేను చెప్పగలను.

(Interruptions)

(All the Opposition Members from T.D.P. were on their legs).

(BELL).

Mr. Deputy Speaker:- Please resume your seats. Let us be dignified.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:– ముఖ్యమంత్రిగారి ఫెవర్ పొందాలని చెప్పి, సీనియర్ లెడర్ అయిన రామచంద్రారెడ్డిగారు ఇటువంటి అక్రమాలకూ, అన్యాయాలకూ పాల్పడడం అంటే ఇది చాలా దురదృష్టకరం ఇది మైనింగ్ మినిష్టర్‌గారికి సంబంధం లేకుండా, రెవిన్యూ మినిష్టర్‌గారికి సంబంధం లేకుండా, తమ డిపార్ట్‌మెంట్ కాకపోయినా, రూల్స్‌కి విరుద్ధంగా ఉన్నా కూడా, 'నేను మైనింగ్ లీజ్ గ్రాంట్ చెశాను, నా ఇదేమీ లేదు' అని చెబితే, వారి చిత్తశుద్ధిని శంకించవలసి ఉంటుంది. ఏదో వారు పెద్దమనిషి, ఏదో చిత్తశుద్ధి గలవారు అనుకున్నాం కానీ వారి చిత్తశుద్ధిని శంకించవలసిఉంది కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రిగారి కుమారుడికి ఇచ్చేశారు వారి చిత్తశుద్ధి మీద ప్రజలకు అనుమానం వస్తోంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– మీ డిమాండ ఎమిటో చెప్పండి

*** Expunged as ordered by the Chair.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అవినీతిలో గిన్నీస్ బుక్‌లోకి ముఖ్యమంత్రిగారి పేరు ఎక్కించాలి. ఇటువంటి పని ఎవరూ చేయ్యలేదు.

(ఇంటరప్షన్స్)

గిన్నీస్ బుక్‌లోకి ఎక్కించాలి. ఇటువంటి పని ఏ ముఖ్యమంత్రీకూడా చేసి ఉండరు. రూల్స్‌కి విరుద్ధంగా మైనింగ్ వారు ఇవ్వవలసిన లీజుని, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఇచ్చిందంటే, ఇది ప్రపంచంలో, భారతదేశంలోనే ఎవరూ ఇటువంటి పని చేసి ఉండరు. కనుక గిన్నీస్ బుక్‌లోకి ఎక్కించాలి. అసెంబ్లీ సెషన్ పీరియడ్‌లో చేశారు. 27.8.91న జీ.ఓ. వచ్చింది. అసెంబ్లీలో చర్చిస్తారనే భయం కూడా లేకుండా చేశారు. కనుక అసెంబ్లీలో రెజల్యూషన్ పాస్ చేసి, ఇంతకంటే ఎవరూ ఘనుడు లేరని, పంపాలి. ఇది చాలా అన్యాయం, అక్రమం. పూర్తిగా ప్రజల సొమ్ముని దోచుకోవడం అవుతుంది. వెంటనే ఈ జీ.ఓ.ను క్యాన్సిల్ చెయ్యాలి. ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలంలో, లక్ష్మీపురం గ్రామంలో రాజుపాలెంలో శ్రీ వెంకటి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి భూసంస్కరణల చట్టం క్రింద మిగులు భూమిని సర్వే నెం. 56/5గా, 86 ఎకరాలు సరెండర్ చేశారు. ఈ భూమిని అప్పుడున్న జిల్లా కలెక్టరు సేద్యానికి పనికిరాదని, దీనిలో రాతిబండలున్నాయనీ, గనులకి ఉపయోగపడుతుందని గవర్నమెంటుకు వ్రాశారు. పర్యవసానంగా ప్రభుత్వం, అందరూ కలసి ఆలోచించి, దీనిని గనులకు ఉపయోగించాలని రికమెండ్ చేశారు. ఫలితంగా పి. రామారావుగారు అప్లయి చేశారు. 25 ఎకరాలు తమకు ఇవ్వాలని అడిగారు. ఆ రకంగా అప్లయి చేస్తే, ఆ గనుల శాఖ డరెక్టరుగారు రెవెన్యూకి, కలెక్టరుకీ పంపారు. వివిధ పద్ధతులలో రికమెండేషన్స్ తీసుకున్నారు. 25 ఎకరాల భూమి రెవిన్యూ శాఖద్వారా వారికి లీజుకు లభించింది. ఆ తరువాత గనులను త్వవ్వడం మొదలుపెట్టారు. అవి చాలా విలువైనవని తెలిసింది. ఎక్కడా లేని విధంగా, మన రాష్ట్రంలో ఇంత విలువైన రాతి లభించింది. గ్లారిసీ గ్యానేట్ చాలా తేలిక. విలువైనది. కనుకనే రామారావు 25 ఎకరాలు లీజుకు తీసుకున్నారు. కానీ వారు నైపుణ్యం గల వ్యక్తికి దానిని సబ్ లీజుకు ఇచ్చారు. సబ్‌లీజుకు తీసుకున్నది నటరాజన్. వారు ఆ గనులను పరిశీలించారు. విలువైన రాతి వచ్చింది. దాని మీదనే గౌరవ సభ్యులు అంచనా వేస్తున్నారు. నటరాజన్ దానిని త్వవ్వుకుంటూ, విదేశాలకు ఎగుమతి చేసుకోవడంవల్ల దాని అంచనా విలువ కట్టడం జరిగింది. ఇది మన ఆదాయం మన సోర్స్. దీనిని ఎట్లా చక్కగా ఉపయోగించుకోవాలి, ఎట్లా మనకు ఆదాయం వస్తుంది అనేది పరిశీలించాలి. ఇది మనందిరి ప్రాపర్టీ. జాతీయ సంపద. రాష్ట్ర సంపద. కాబట్టి ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉండరాదు. దీనిని అందరం సమగ్రంగా ఆలోచించే విషయం. విలువైనది, రామారావుగారు నటరాజన్‌కు ఇస్తే వారు దీనిని ఉపయోగించి, బాగా సంపాదించుకుంటున్నారు. వాస్తవానికి రామారావుగారు తీసుకున్నారు కనుక స్వయంగా చేసుకోవలసిన బాధ్యత వారికి ఉంది. కానీ వేరే వారికి సబ్‌లీజుకు ఇచ్చారు. ఈ పద్ధతి సరికాదు. చట్టప్రకారం వ్యతిరేకం. వెంటనే గవర్నమెంటుకు

చిత్తశుద్ధి ఉంటే వారి లీజ్‌ను రద్దు చేయ్యాలి. 15, 20 ఎకరాలు పోగా, ఇంకా 60 ఎకరాలకు పైగా ఉంటుంది. అది కూడా ముఖ్యమంత్రిగారి కొడుకుకు కానీ మట్టాలకు కానీ ఇవ్వడంలో తప్పని అవను. వారు గనుల వ్యవహారం చెయ్యరాదని అనను. కానీ ఒక పద్ధతి ప్రకారం స్వీకరించాలి. ఇందులో ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయిఉన్నారు. కాబట్టి వారి ప్రతిష్ఠకు, వారి గౌరవానికే సంబంధించినది. అది చాలా కీలకమైనది. ముఖ్యమంత్రిగారిపై వ్యక్తిగతంగా ఆరోపణలు మోపడం నా ఉద్దేశం కాదు. కాకపోతే ముందుగా గనుల శాఖకు అప్లయి చెయ్యాలి. ఆ తరువాత వారు రెవిన్యూకు పంపాలి. వారి ద్వారా లీజుకు తీసుకునే పద్ధతి ఉంది. కానీ అట్లా కాకుండా, రెవిన్యూ వారే చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. మొన్నటివరకూ వారివద్దనే రెవిన్యూ శాఖ ఉంది కనుక, అపార్థం వచ్చే అవకాశం ఉంటుంది. రెవిన్యూ ద్వారా తీసుకునే పద్ధతి సరి కాదు. ముందు గనుల శాఖకు అప్లయి చెయ్యాలి. వారు రికమెండ్ చెయ్యాలి. ఆ విధంగా చేసిన తరువాత, వారు పరిశీలించవలసి ఉంటుంది. వారి కొడుకు కానీ, మట్టాలుకానీ లీజుకు తీసుకున్నారు. దాని విషయంలో ముఖ్యమంత్రిగారి పర్సనల్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటుంది కనుక ఒక మంత్రిగారికి పంపి, ఒప్పందం తీసుకోవడం సరికాదు. ఇది చాలా ముఖ్యమైనది. క్యాబినెట్‌లో పెట్టి, డిస్కస్ చేయవలసి ఉంది. దీని విలువ గుర్తించి లెక్క వేస్తే, 150 ఎకరాలకు రు. 6,240 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. 60 ఎకరాలకు తీసుకున్నారు. దానికి సుమారుగా లెక్క వేస్తే 268.83 కోట్లు ఉంటుంది. మనం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చెయ్యాలి. లీజుకు తీసుకున్నవారు ఎవరయినా సరే, సి.ఎం.గారి కొడుకు కానీ మట్టాలు కానీ – వారు ఇంత ఆదాయం వస్తుంది. కనుక, దానిని చెల్లిస్తే వారికి లీజుకు ఇవ్వవచ్చును. ఇంత విలువగలది క్యాబినెట్‌లో పెట్టకుండా వ్యక్తిగతంగా ఒక మంత్రికి పంపించి, మంత్రిగారు అంగీకారం తెలపడం ఇది సరైన పద్ధతి కాదు. ఇది చాలా ముఖ్యమైనది. వారు ఎందుకు ప్రాకులాడవలసిన అవసరం వున్నది. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది వారు వెంటనే విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం వున్నది. వారి పేరు లేదు కాబట్టి అయ్యా నా పేరు లేదు గదా నేను ఎలా విత్‌డ్రా చేసుకోవాలని అనవచ్చు. నేను వారికి ప్రత్యేకంగా మనవి చేసేది ఎందుకంటే – మన రాష్ట్ర వ్యవహారం, మన ముఖ్యమంత్రిగారి ప్రతిష్ఠ, గౌరవం ఏమి పోయినా మన రాష్ట్ర ప్రజల గౌరవం పోతుందనేది గమనించాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే ఇన్ని కోట్ల ఆదాయాన్ని ముఖ్యమంత్రిగారు జేబులో నింపుకుంటున్నారనే అప్రతిష్ఠపాలు అయ్యే అవకాశం వుంటుంది. వారు అప్రతిష్ఠపాలు అయితే మన రాష్ట్రం కూడా అప్రతిష్ఠపాలు అవుతుంది. కాబట్టి నేను ప్రత్యేకంగా వారిని కోరేది వారు వెంటనే ఈ లీజును కాన్సిల్ చేసుకోవలసిన అవసరం వున్నది. వారు నైతికంగా విత్‌డ్రా చేసుకోవాలి. అలాగే రామారావుగారికి ఇచ్చిన లీజును కూడా రద్దు చేయవలసిన అవసరం వున్నది. ఇది మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు యివ్వండి. దాని ద్వారా మనకు రూ. 6000 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం వున్నది. కాబట్టి మన రాష్ట్ర శ్రేయస్సు గురించి బ్రహ్మాండంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం వున్నది. కాబట్టి దీనిని దృష్టిలో వుంచుకోవాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. రెండవది నేను 1962వ సంవత్సరంలో అసెంబ్లీలో శాసన సభ్యుడిగా వున్నాను.

అప్పుడు ఈ ముఖ్యమంత్రిగారు లేకపోవచ్చు. కానీ అప్పుడు ముఖ్యమంత్రులుగా సంజీవ రెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు వున్న సమయంలో గురుమూర్తిగారు కూడా వున్నారు. ఆ సమయంలో సంజీవరెడ్డినగర్‌లో వేళ్ళ పేర్ల మీద భవనాలు తీసుకుంటే అది చర్చకు వస్తే వాళ్ళందరు కూడా నైతికంగా బాధ్యత వహించి అసలు క్విట్‌క్లెయిమ్ చేయకనే మొత్తం ఆ భవనాలను వెకేట్ చేశారు. కాబట్టి ఇవాళ వీరు కూడా అదే దారిలో నడవాలని కోరుతున్నాను. మన రాష్ట్రాన్ని ఒక మార్గదర్శకంగా మారించేందుకు దీనిని వెంటనే విత్‌డ్రా చేసుకుంటారని ఆశిస్తూ ఈ అవకాశం కల్పించినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన విషయంగా మనం తీసుకోవలసిన అవసరం వున్నది. ఎందుకంటే ఇవాళ దేశం చాలా గడ్డు పరిస్థితులలో వున్నది. ఎందుకంటే రు 70 కోట్ల కొరకు 20 టన్నుల బంగారాన్ని ఇదివరకే ఆ ప్రభుత్వం ఇతర దేశాలకు అమ్మి వేసింది ఈ ప్రభుత్వం మరొక 10 టన్నుల బంగారాన్ని కుదువపెట్టింది. ప్రపంచ బ్యాంకు, నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంకు అప్పు యివ్వకుంటే ఏ పని చేయలేని స్థితిలో వుంటాము. అసలు ఫారిన్ ఎక్స్చేంజ్ అనేది పెద్ద సమస్యగా వున్నది. ఇలాంటి పరిస్థితులలో ఏ, ఏ వనరులనుంచి విదేశీ మారక ద్రవ్యం రాబట్టడానికి అవకాశం వున్నదో పరిశీలించే దానికి బదులుగా ఈ ప్రభుత్వం ఆదరాబాదరగా ఎందుకు ఈ పని చేయవలసి వచ్చిందో? ఇక్కడ రెండు విషయాలను గమనంలోకి తీసుకోవలసి వున్నది ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రిగారు కానీ ఇది మామూలు లేజు, ఏమీ పెద్దది కాదు, ఇందులో ఏమి వుందని వారు చెప్పవచ్చు ఇక్కడ నియమనిబంధనలు తప్పినారనేది స్పష్టంగా కనబడుతున్నది ఎందుకని అంటే గనుల శాఖ వారు లేజుకు యివ్వాలి. అది గాకుండా మరో శాఖవారు ఇచ్చారు అలా ఎందుకు జరిగింది? తగినంత పబ్లిసిటీ ఇచ్చి – ప్రపంచ టెండర్స్ పిలిచి దానిలో గనుక ఎవరు లేకపోతే ఆ తరువాత భారతదేశ వ్యాప్తంగా పత్రికలు – ఫలానా రకమైన గ్యాన్మెట్ రాయి ఇక్కడ వున్నది, ఎవరయినా తీసుకోదలచుకుంటే టెండర్లలో పాల్గొనవచ్చని పిలిస్తే అప్పటికి ఎవరు రాకపోతే మేము ప్రయారిటీ ఇచ్చామనో, లేకపోతే అధికంగా వున్నందువలన ప్రయారిటీ ఇచ్చినాము అంటే ముఖ్యమంత్రిగారి కొడుకు అయినా తప్పు లేదు. కానీ ఎలా వచ్చిందంటే ఆ డిపార్ట్‌మెంట్ గాకుండా మరో డిపార్ట్‌మెంట్ నియమనిబంధనలు పాటించకుండా ఇస్తున్నది దానిలో సత్యాసత్యాలు మనకు తెలియవలసిన అవసరం వున్నది ఇప్పటికయినా ముఖ్యమంత్రిగారు వారి కుమారుడిచేత దానిని వదిలి పెట్టించాలి అదే విధంగా తిరిగి భారత దేశ వ్యాప్తంగా టెండర్లు పిలిచి అందులో ఎవరు రాకపోతే వీరు గనుక ప్రథమంగా హోదరు అయితే తప్పకుండా యివ్వవచ్చు. అప్పుడు ఏ గొడవ రాదు. మనరె పరీక్షకు పిలిచిన పద్ధతిలో వస్తే మంచిదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే జి ఓ.లు చూస్తే అదే విధంగా వున్నాయి అప్పుడు ఆ కాలంలో కూడా ఇచ్చినారు 25 ఎకరాలు అన్నది ఒక ఉదాహరణ తీసుకొని చెబుతున్నారు ముద్దుకృష్ణమనాయుడు చెప్పినందుకు కొంత మంది సభ్యులతో చలనం కలిగింది ఆ కాలంలో ఆయన సబ్ లీజ్‌కు ఇచ్చారు. సబ్ లీజ్‌కు యివ్వడం అనేది వాస్తవంగా తప్పే ఆ సబ్ లీజ్‌లో ఇది మంచి రాయి అని తేలింది. మరి ప్రభుత్వం దానిని పరిగణలోకి తీసుకోవాలా,

లేదా? ఈ సమస్యలన్నీ వున్నాయి గనుక రాష్ట్రప్రజలకు అనుమానం కలగడానికి ఆస్కారం కలుగుతున్నది. ఈ అనుమానాన్ని నివృత్తి చేయడానికి ముఖ్యమంత్రిగారు స్వచ్ఛందంగా ఒక మాట చెబితే ఈ అనుమానాలన్నీ పోతాయని నేను అభిప్రాయపడుతున్నాను. దానితోపాటుగా గౌరవనీయ మంత్రి రామచంద్రారెడ్డిగారు ఏమీ జరగలేదని చెబుతున్నారు. అయ్యా, జరగ లేదని చెప్పి జనాన్ని నమ్మించడానికి కూడా ప్రయత్నం కావాలి. దాని కొరకు వారు న్యాయం చేసినామనుకుంటే సరిపోదు. ఇతరులు కూడా గుర్తించే విధంగా వుండాలనేది కూడా పరిగణించి దానికి కావలసిన అడ్వటైజ్‌మెంట్ యివ్వాలి. ఆ విధంగా పద్ధతి ప్రకారం చేసినట్లయితే ఈ సమస్య రాదు. అది సీలింగ్ భూమి. ఇది భూ సంస్కరణలకు సంబంధించి నది కాబట్టి ముఖ్యమంత్రిగారి తరఫున రెవిన్యూ మంత్రిగారు సమాధానం చెబుతారను కున్నాము. అలా గాకుండా రామచంద్రారెడ్డిగారు ప్రత్యేకించి చెప్పడంలో అర్థం లేదు. అసలు ఇదంతా కూడా అనుమానించడానికి ఆస్కారం కలిగిస్తున్నది. కనుక ఈ అనుమానం నివృత్తి కొరకు తప్పనిసరిగా ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. దానిని వదిలిపెడితే మంచిది. ఇంతకు క్రితము రామచంద్రారెడ్డిగారు ప్రతిపక్షంలో వుండగా అప్పటి ముఖ్యమంత్రిగారి అల్లుడు సరెన్‌రాజన్‌మీద ఆ రోజున ఆరోపణలు వస్తే హౌస్ కమిటీని వేయడం జరిగించి ఆ హౌస్ కమిటీలో రామచంద్రారెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు సభ్యులుగా వున్నారు. నేను ఆ కమిటీకి అధ్యక్షులుగా వున్నాను. అప్పుడు మేము ఏమీ దాచుకోలేదు. ఆ నాడు ఆ విషయాలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి దానిలో వున్న మంచి చెడ్డలన్నింటిని కూడా నివేదిక ద్వారా సభ ముందు పెట్టడం జరిగింది. అందుకని ఇలాంటి ఇష్యూస్‌ను మచ్చ లేకుండా చేసుకోవడం వారికి క్షేమం, రాష్ట్ర ప్రజలకు క్షేమం. అన్ని విధాల ఈ ప్రభుత్వానికి కూడా ఏ విధమైన అపకీర్తి లేకుండా చేసుకోవలసిన బాధ్యత పాలకులపై వుంటుందని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

10 శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట).– అధ్యక్షా, ఈ విషయంలో అత్యంత దురదృష్టవంతుడు ఎవరంటే పాపం చేమకుర్తి మండలంలో లక్ష్మీపురం గ్రామస్థుడు వెంకట సుబ్రమణ్యం చాలా అన్‌ఫార్చ్యునేట్ పర్సన్. ఆయన కూడా సర్‌ప్లస్ ల్యాండ్‌ను డిక్లేర్ చేయకపోతే ఈ రోజు ఈ గొడవ వచ్చి ఉండేది కాదు పాపం అప్పుడు ఆయనకు గుర్తు ఉండి ఉండదు – రాళ్లూ, బండలూ, గుట్టలే అనుకుని సర్‌ప్లస్ ల్యాండ్‌క్రింద డిక్లేర్ చేసారు. ఆయన చేసిన దానిని పట్టుకుని ఇంత రాద్ధాంతం ఇంత గొడవ జరుగుతోంది మళ్లీ అతను హైకోర్టుకు పోయి నా భూమి నాకు ఇవ్వమంటే అసలు ఈ సమస్య పరిష్కారం అవుతుందేమో అనిపిస్తోంది ఏ ప్రభుత్వం అయినా కూడా ఉండే అవకాశాలను దుర్వినియోగం చేస్తున్నదనిపిస్తున్నది గతంలో 1989 లో ఇచ్చిన గవర్నమెంటు ఆర్డరు కూడా రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారానే ఇచ్చినట్లు పెద్దలు రామచంద్రారెడ్డిగారు ఇచ్చిన నోటులో చెప్పారు ఇప్పుడు కూడా మళ్లీ రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారానే జి.ఓ. ఇచ్చింది. మైనింగు డిపార్టుమెంటు ద్వారా ఇవ్వవలసిన జి.ఓ.ను లేక పర్మిషన్‌ను ఎందుకు ఇట్లా దాట వేస్తున్నారు? వేరే డిపార్టుమెంటుల ద్వారా ఎందుకు ఇప్పించుకుంటున్నారు? వారికి అధికారం ఉంటే ఈ రకంగా అధికార దుర్వినియోగం జరుపుతున్నారు. ఈ రాష్ట్రంలో

ఒకవ్వెపు లోటు బడ్జెటు ఉంది. ఆ లోటును పూరించడానికి ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇవ్వలేదూ, రాజకీయ ఉపన్యాసం చేస్తున్నారూ, రాజకీయంగా మాట్లాడుతున్నారూ అని ప్రతిపక్ష పార్టీలవారు మాట్లాడుతుంటే మమ్మల్ను దుమ్మెత్తి పోస్తున్నారు. కానే వాల్లు చేసే అధికార దుర్వినియోగం గురించి మాట్లాడితే దానికి జవాబు ఉండదు. ప్రతి డిపార్టు మెంటులో అధికార దుర్వినియం జరుగుతోంది. వాళ్లు ఎప్పుడు అప్లయి చేసారంటే – అసలు ఫస్టు కమ్ ఫస్టు సర్వ్ అన్న పద్ధతి ఉంది మైనింగు డిపార్టుమెంటులో. కానే వీళ్లు అప్లయిచేసింది ఉపేంద్ర గ్యాన్నెట్ను 27.4.91న, ఆక్టో పాలిష్ అండ్ గ్యాన్నెట్ను వాళ్లు 13.5.91న, పల్లవి గ్యాన్నెట్ను వాళ్లు 13.5.91న చేసారు. ఇందులో చిన్న డిఫెరెన్సు ఉంది. తమరితో మనవి చేస్తాను. ప్రభుత్వానికి నిజం చెప్పాలని. రీటా కార్పొరేషన్ వాళ్లు మాత్రం 8.1.1991న మొదట అప్లయి చేశారు. ఇది ఒక లేడీ ఎంటర్‌ప్రెన్యూర్ వారి పేరు మిసెస్ కవిత. ఆమె 8.1.1991న డెప్యూటీ డైరెక్టరు, మైన్స్‌కు, గుంటూరుకు అప్లయి చేసుకున్నారు. అవిడ రెవిన్యూ డిపార్టుమెంటుకు పోలేదు. కలక్టరు దగ్గరకు పోలేదు ఎం.ఆర్.ఓ దగ్గరకు పోలేదు. వారు రెవిన్యూ డిపార్టుమెంటుకు రిఫర్ చేశారు. ఎందుకో గానీ ఆ ఫైలు తొక్కి పెట్టారు. ఆ ఫైలు రెవిన్యూ డిపార్టుమెంటులో కొంత కాలం తొక్కిపెట్టారు. తరువాత మళ్లీ ఈ ముగ్గురూ అప్లయి చేసిన తరువాత ఇది ముందుకు వచ్చింది. ఈలోపు కొంత ప్రయత్నం ఏమయినా చేశారేమో తెలియదు. మామూలుగా ఏ ఫైలు కూడా ఏడాది అయినా కూడా కదిలే పరిస్థితి లేదు. రెడ్ టేపిజం ఉన్నదని సాక్షాత్తూ, ముఖ్యమంత్రిగారే నెల్లూరులో మాట్లాడారు. ఇరిగేషన్ డిపార్టు మెంటు, ఇతర డిపార్టుమెంటులలో, సెక్రటేరియట్‌లో రెడ్ టేపిజం ఉందనీ ఏ ఫైలూ కదలడం లేదనీ సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారే అన్నారు. ఈ రెడ్ టేపిజం అన్నది అంచెలంచెలుగా జూనియర్ అసిస్టెంటు, సీనియర్ అసిస్టెంటు, సూపరింటెండెంట్, సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ వరకూ వెళ్లి మళ్లీ ఫైలు సంతకం కొరకు మళ్లీ ఈ అంచెలన్నీ తిరిగి రావాలి. ఇవన్నీ ఎట్లా తిరిగిందీ? ఏది ఏమయినా 27.8.91న జీ.ఓ. వచ్చేసింది. కేవలం రెండు మూడు నెలలలోనే, ఎక్కువ లేదు. దీనిని ఏమి అనాలి. బ్లాక్ టేపిజమా, బ్లూ టేపిజమా ఏమనాలో మాకు అర్థం కావడం లేదు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారు రెడ్ టేపిజాన్ని మార్చి బ్లూ టేపిజం చేసారా? ఒక వ్యక్తి మీదనో, ముఖ్యమంత్రిగారినో, మేము ఆరోపణలు చేయాలనే ఉద్దేశం కాదు. గతంలో కూడా చర్చ జరిగినప్పుడు ఎవరయినా కూడా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కానీ, డిపార్టుమెంటులో కానీ అప్లికేషన్స్ పెట్టుకోవచ్చు. వాళ్లకా అధికారం ఉంది. లైసెన్సు పొందవచ్చు. ముఖ్యమంత్రి కొడుకు కానీ, మంత్రి కొడుకు కానీ, ఎం.ఎల్.ఏ. బంధువు కానీ అయినంత మాత్రాన వాళ్లకా అధికారం లేదు అనడానికి లేదని అన్నారు. అది వాస్తవమే. కానే కొందరి ఫైలున్ను చాలా స్పీడుగా మూవ్ అయ్యి, కొందరి ఫైల్సు అసలేమీ లేకుండా ఉండిపోతున్నాయి. ముఖ్యమైన విషయం ఏమంటే మైనింగు దానిలో గ్యాన్నెటు కంపెనీకి లైసెన్సు ఇచ్చేప్పుడు హండ్రెడ్ పర్సంట్ ఎక్స్‌పోర్టు లైసెన్సు ఉన్నదా, లేదా అని గమనిస్తారు. యూనిట్సు ఉన్నాయా, లేదా అని కూడా గమనిస్తారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. రామారావు అన్న వ్యక్తి లీజుకు తీసుకుని మళ్లీ సబ్ లీజ్‌కు ఇచ్చుకున్నాడు. అతను లీజుకు తీసుకున్నది సంవత్సరానికి

రు. 600 లు. ప్రభుత్వం యొక్క ల్యాండు లీజుకి తీసుకుని మళ్లీ అతను సబ్ లీజుకు ఇచ్చుకుని బిజినెస్ చేసుకుంటున్నాడు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వచ్చిన తరువాత కూడా మళ్లీ రు. 600 లకూ, రు 900 లకూ లీజుకి ఇవ్వడం కోసం ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంది? గత ప్రభుత్వం చేసిన తప్పులే ఈ ప్రభుత్వం మళ్లీ అదే రకంగా, వేలెత్తి చూపించికూడా అదే తప్పు చేయాలన్న ఆలోచన చేసింది. ప్రభుత్వంలో ఉన్న వాళ్లూ, మిగిలిన ప్రతిపక్ష పార్టీలు కానీ

(బెల్)

అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాము. దానిని డిజలో చేసారు. దానిలో కొన్ని విషయాలు చెప్పాలి

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పరిమితి ఉండాలి.

శ్రీ టి. రాజేశ్వరరావు:– నేను ఏదీ కూడా రిపీట్ చేయడం లేదు. 100 పర్సెంటు ఎక్స్‌పోర్టు లెసెన్సు ఉండాలన్న నిబంధనలను పక్కకు పెట్టి కనీసం మైనింగు డిపార్టుమెంటుకు తెలియచేయకుండా రెవిన్యూ డిపార్టుమెంటు ఏ రకంగా ఇస్తున్నదీ? గ్రానైట్ ఉందన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. రెవిన్యూ డిపార్టుమెంటు గ్రేజింగు కొరకో, బలహీన వర్గాల ఇండ్ల కొరకో లేకపోతే ఇంకోదానికో కాదు. గ్రానైటు లీజింగు కొరకు. గతంలో ఒక అప్లికేషను కవితారెడ్డి, లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ఎంకరేజ్ చేయాలని చెబుతూనే ఆవిడ పెట్టిన అప్లికేషన్‌ను బైపాస్ చేసారు. ప్రక్కకు పెట్టారు. ఆవిడ అప్లికేషను ప్రక్కకు పెట్టారు కాబట్టి మళ్లీ కోర్టుకు పోతుందేమోనని భయపడి, ఆవిడకు ఇవ్వకపోతే బాగుండదని, మిగిలిన 3 అప్లికేషన్స్‌తోబాటు ప్రాసెస్ చేసారు. ఆ లేడీ రివ్యూ పిటిషన్ పెట్టుకున్నారు అయినా కూడా లాభం లేకుండా పోయింది. ఈ ముగ్గురికీ ఇవ్వాలని నిర్ణయం చేసుకున్న తరువాత అప్పుడు మాత్రం ఈ అప్లికేషన్ కన్సిడర్ చేసి నలుగురికి ఒక్కొక్కరికీ 15 ఎకరాల చొప్పున పంచారు. సీనియారిటీ లేదు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ అన్న రూలు ప్రక్కకు పెట్టారు. ఈరకంగా ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నది. ఏదయినా వెబితే ప్రజలు కన్నెర్ర చేసారూ, ప్రతిపక్షాలు కన్నెర్ర చేస్తున్నారూ అని ఈ ప్రభుత్వం భావించడం పొరపాటు. రూల్సు ప్రక్కకు పెట్టే విధానం మంచి పద్ధతి కాదు. కోట్లాది రూపాయల విలువగల గ్రానైటు, చాలా విలువైన గ్రానైటు అని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దీనిని తెలుగులో పాలముంతల గ్రానైటు అంటారట. ఈ గ్రానైటును నటరాజన్ మద్రాసులో ఉండే ఆయన ఎక్స్‌పోర్ట్ చేసారు. మన రాష్ట్రంలోనే విలువైన గ్రానైటును వేరే రాష్ట్రాల వారికి లీజుకు ఇస్తున్నారు. వేరే రాష్ట్రాలలో యూనిట్సు ఉన్న వాళ్లు మన రాష్ట్రంలో లీజుకుంటారు .ఆ విధానం మంచిది కాదని పలుమార్లు ఈ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఇప్పటికి అదే విధానం కొనసాగుతోంది. అదే వేరే రాష్ట్రాల వారు మన రాష్ట్రంలోని వారికి లీజుకు ఇవ్వడం లేదు. ఈ పద్ధతి మన రాష్ట్రంలోనే ఉంది. ఈ విధంగా వేరే రాష్ట్రాల వారితో ఎందుకు లాలూచీ పడుతున్నారు? గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయం మీద సైక్లోజికి పోకుండా ఇచ్చిన జి.ఓ.ను ఉపసంహరించుకోవాలని

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ వివరాలతో కూడిన పత్రం ఎవరెవరికైతే 304లో గౌరవసభ్యుల పేరున ఉన్నాయో వారికి యిచ్చివుంటారు. నేను ఒకసారి చదువుతాను. క్వశ్చన్ అడిగిన వారికి 304 సమాధాన పత్రం యిస్తారు. ఇంటరెస్ట్ వున్న వాళ్లు కౌంటర్‌లో అడిగి తీసుకోండి.

ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, లక్ష్మీపురం గ్రామంలోని రాజుపాలెంలో సర్వే నెం. 55/5 కి చెందిన 86 ఎకరాల 50 సెంట్ల భూమిని, 1973, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల, (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి) చట్టంలోని నిబంధనల క్రింద శ్రీ గూడ వెంకట సుబ్రహ్మణ్యం నుండి 20.6.1982 తేదీన ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పై చట్టంలోని 14(1) సెక్షను ప్రకారం ప్రభుత్వ అధీనంలో వున్న మిగులు భూమిని ఇళ్ల స్థలాలు లేదా వ్యవసాయ ప్రయోజనాల కోసం కేటాయించాలి. కాని, పై చట్టంలోని 14(6)(1) సెక్షను ప్రకారం, ఆ సెక్షనులో ఏమి వున్నప్పటికీ, దానితో నిమిత్తం లేకుండా, ప్రభుత్వం అధీనంలో వున్న ఏ భూమిన్నైనా గాని ప్రభుత్వం తాము నిర్దేశించిన కార్యాలకు తాము నిర్ణయించే షరతులకు లోబడి కౌలుకు యివ్వవచ్చును.

రాజుపాలెం, లక్ష్మీపురం గ్రామంలో సర్వే నెం. 55/5 లో స్వాధీనం చేసుకున్న మొత్తం భూమి వ్యవసాయానికి పనికిరాదని, పైగా అందులో రాతిబండలు విస్తారంగా వున్నాయని ప్రకాశం జిల్లా, కలెక్టరు తెలియచేసారు. పై సర్వే నెం.లో 25 ఎకరాల భూమిని గనుల త్రవ్వకాల కోసం తనకు కౌలుకు కేటాయించాలని కోరుతూ, శ్రీ పి. రామారావు అనే అతను దరఖాస్తు చేసుకొనగా, సదరు భూమిని గనుల త్రవ్వకాల కోసం ప్రయివేటు వ్యక్తులను కౌలుకిచ్చేందుకు గాను, పై చట్టంలోని 14(6)(1) సెక్షను క్రింద అనుమతి యివ్వాలని ప్రకాశం జిల్లా కలెక్టరు ప్రభుత్వాన్ని కోరారు. కలెక్టరు పంపిన ప్రతిపాదనలను పురస్కరించుకొని, గనుల త్రవ్వకాల కోసం పై సర్వే నెం.లోని 25 ఎకరాల భూమిని కౌలుకివ్వవచ్చునని భూ సంస్కరణలు – పట్టణ భూ గరిష్ట పరిమితి కమీషనరు సిఫారసు చేశారు.

ఆ ప్రకారంగా గనుల త్రవ్వకంకొరకు రాజుపాలెం లక్ష్మీపురం గ్రామంలోని సర్వే నెం. 55/5లోని 25 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు, కౌలుకు ఇస్తూ 1.3.1991 తేదీ రెవిన్యూ శాఖ జి.ఓ.ఆర్.టి.నెం. 261లో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. కౌలు కాలం అయిదు సంవత్సరాలుగాను, సంవత్సరం ఒక్కింటికి ఎకరానికి రు 600 లు అద్దె చెల్లించాలని 3.6.1989 తేదీ రెవిన్యూ శాఖ జి.ఓ.ఆర్.టి.నెం.876లో ప్రభుత్వం ఉత్తరువు చేసింది. పై ఉత్తరువుల ప్రకారం 15.54 ఎకరాల భూమిని క్వారీకౌలుకు శ్రీ పి. రామారావు పేరున మంజూరుచేయడం జరిగింది. ఇంకా 9.46 ఎకరాల జిన్స్ట్రర్ణంగల భూమిని కోరుతూ అయన హైకోర్టుకు వెళ్ళారు. ఈ విషయం కోర్టులో పెండింగులో వుంది.

కోరుతున్నాను. మళ్లీ అప్లయి చేసిన లేడీ ఎంటర్ప్రెన్యూర్కూ దీనికి సంబంధం లేదు అన్యాయంగా ఆవిడను ఇందులో ఇరికించారు. వాళ్లు కూడా వివాదంలోకి వచ్చారు కాబట్టి అసలు ఈ మొత్తం జీ.ఓ.ను కాన్సిల్ చేయవలసిన అవసరం ఉంది.

(బెల్)

ఈ అవకతవకలన్ని బయటకు రావాలంటే దీని పైన ఒక హౌసు కమిటీ వేయాలి హౌసు కమిటీ వేయకపోతే వివరాలు బయటకు రావు. జీ.ఓ. క్యాన్సిల్ చేసి ఇమీడియట్గా హౌసు కమిటీ వేస్తే తప్ప నిజాలు బయటకు వచ్చే అవకాశం లేదు. ముఖ్యమంత్రిగారు ప్రిస్టేజీకి పోకుండా తప్పకుండా జీ.ఓ.ను ఉపసంహరించుకుని హౌసు కమిటీ వేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని, బాయ్కాట్ చేయడం, ఆందోళన చేయడం, గొడవ చేయడం అన్న పరిస్థితులను తీసుకురావద్దని సి.ఎం.గారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ఈ నోటీసు లేట్గా యిచ్చారు. ఎవరి వైపునుండి వచ్చినా, కాంగ్రెస్వారి తరఫునుండి కూడా లేట్గా యిచ్చిన వారున్నారు. ఇవన్నీ చూస్తే చాలా లేట్ అవుతుంది. వాళ్లందరినీ ఎలా చేస్తే చాలా టైమ్ అవుతుంది

శ్రీ ఎం. ఓంకార్:– నా పేరు యాడ్ చేస్తామని స్పీకర్గారు చెప్పారు. నేను వారికి విన్నవించుకున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– వారు చెప్పారా. సరే కానివ్వండి బ్రీఫ్గా చెప్పండి

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, వివరాలన్నీ గౌరవనీయ సభ్యులు చెప్పారు. కొన్ని ముఖ్యమయిన విషయాలు వున్నాయి.

శ్రీ కె విద్యాధరరావు – మేము ఎవర్నైతే నోటీసులు యిచ్చామో, మీ రూల్స్ ప్రకారం వచ్చిన వాటిని మీరు ఫాలోకండి. మేమిచ్చిన 304 క్రింద కావాలని డిల్యూట్ చెయ్యడానికి వేరేవారు యిచ్చేదానికి అవకాశం ఉంది. కావాలంటే రెండూ ఎలా చేయండి కానీ సెపరేట్గా పెట్టి డిస్కస్ చేయండి. మాకు అభ్యంతరం లేదు. They will try to dilute the issue.

Mr. Deputy Speaker:- They are belated notices.

శ్రీ కె విద్యాధరరావు:– టైమ్ ప్రకారం యిస్తే అభ్యంతరం లేదు డిస్కషన్కు ఎలా చేయండి టైమ్ ప్రకారం లేకపోతే ఎలా చేయకుండి అది సెపరేట్ 304 క్రింద తీసుకోండి డిల్యూట్ చేసే సంప్రదాయం మంచిది కాదు. కాబట్టి సెపరేట్ 304 క్రింద ఎలా చేయండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పార్టీకొరకు కానివ్వండి. క్లుప్తంగా ముగించండి. [illegible] చేయండి.

1.3.1989 తేదీ రెవిన్యూ శాఖ జి.ఓ.ఆర్.టి.నెం.261 లో కౌలుకు ఉత్తరువుచేసిన 25 ఎకరాల భూమిని మినహాయించినప్పటికి ఇంకా 61.50 ఎకరాల భూమి మిగిలివుంటుంది. పై సర్వే నెం.లోని భూమికి కౌలు మంజూరుకొరకు ఈ క్రింది సంస్థల నుండి ప్రభుత్వ రెవిన్యూశాఖకు నాలుగు దరఖాస్తులు అందాయి.

1. మెసర్సు రేటా ఇండస్ట్రియల్ కార్పొరేషను లిమిటెడ్.
2. మెసర్సు ఉపేంద్ర గ్యాస్నెట్సు.
3. మెసర్సు ఆక్సోఫాలిష్ గ్యాస్నెట్సు లిమిటెడ్.
4. మెసర్సు పల్లవ గ్యాస్నెటు ఇండస్ట్రిస్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్.

ప్రకాశం కలుక్టరు, భూ సంస్కరణలు, పట్టణ భూ గరిష్ట పరిమితుల కమీషనరు లోగడ పంపిన నివేదికలను దృష్టిలో ఉంచుకొని, పరిశ్రమలు వాణిజ్యశాఖలో సంప్రదించి పై దరఖాస్తులను ప్రాసెస్చేయడం జరిగింది 10 ఏళ్ల కాలంపాటు మైనింగు ప్రయోజనాల కోసం పై 4 సంస్థలలో ఒక్కొక్కదానికి 15.00 ఎకరాల విస్తీర్ణం చొప్పున కౌలుకివ్వడ మయింది. అందుకు సంబంధించిన ఉత్తరువులు 27.8.1991 తేదీ రెవిన్యూశాఖ ఆర్ టి నెం. 1290 జి.ఓ.లో ప్రభుత్వం జారీచేసింది. ఈ భూమికి చెల్లించే కౌలు అద్దె మొదటి 5 సంవత్సరాలకు ఏడాదికి ఎకరాకు రు. 600 లె వంతున చెల్లించాలి. మిగిలిన 5 ఏళ్ల కాలానికి ఏడాదికి ఎకరాకు రు. 800 లె వంతున చెల్లించాలి.

పైన పేర్కొన్న ఉత్తరువులు నియమాళి ప్రకారంగా ఉన్నాయి. ప్రభుత్వం ముందు, రెవిన్యూశాఖలో ఉన్నటి 4 దరఖాస్తులన్నింటినీ సమానంగానే పరిగణించడం జరిగింది. ఆ మేరకు ఒక్కొక్క సంస్థకు 15.00 ఎకరాల విస్తీర్ణాన్ని కేటాయించడమయింది.

అధ్యక్షా, ఈ ల్యాండ్ రిఫార్మ్స్ చట్టం క్రింద సర్ప్లస్ ల్యాండ్ ఉన్నది నలుగురు గౌరవసభ్యులు ఎంఫసైజ్ చేశారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ ఎందుకు డీల్ చేస్తున్నదీ? మైనింగ్ డిపార్ట్మెంట్ డీల్ చేయడంలేదనే పాయింట్ రెయిజ్ చేశారు. ల్యాండ్ రిఫార్మ్స్ క్రింద సెకండ్ కోటాలో యిచ్చినదాని ప్రకారం 14(6)(1) సెక్షను పూర్తిగా తీసుకుంటే (గవర్నమెంట్ అదర్ దాన్ ఐ ఎస్టాన్మెంట్ కండిషన్) వ్యవసాయానికి గానీ, ఇండస్ట్రీకు గానీ క్లాష్ ఉన్నదె. దానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ పర్మిషన్ అవసరం ఉంటుంది. రెవిన్యూ డిపార్ట్మెంట్ క్లియరెన్స్ యిచ్చింది పర్మిట్ యిచ్చే అధికారం రెవిన్యూ డిపార్ట్మెంట్కు లేదు. అందువలన ఈ ఆర్డర్ను పర్మిట్గా పరిగణించవద్దని సభ్యులను కోరుతున్నాను. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద ప్రభుత్వం తలచుకుంటే ఇతరపనులకు స్థలం యిచ్చే అధికారం రెవిన్యూ డిపార్ట్మెంటుకు ఉంది. మైనింగ్ డిపార్ట్మెంట్ వారు అవసరం అయితే ల్యాండ్ లీజ్ మీద తీసుకోవచ్చు ఆదశలో కండిషన్ ఫుల్ఫిల్ చేయకపోతే ఎవరికి ప్రయారిటీ యివ్వాలనేది మైనింగ్ డిపార్ట్మెంట్ రూల్స్ ప్రకారం ఆపివేయవచ్చు. వాళ్ల రూల్స్ ప్రకారం వారికి స్వేచ్ఛ ఉంది రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రత్యేకంగా 4 దరఖాస్తులు చేసింది

అంటే అది పద్ధతి. రూల్స్. రెవిన్యూ యాక్ట్‌క్రింద, ల్యాండ్ రిఫార్మ్స్ యాక్ట్‌క్రింద అవసరం అయిన విధంగా చేశారు. ఇది మొదటిసారి కాదు. రామారావుగారికి ఇచ్చినప్పటికీ, ఒకే మనిషికి 4, 5 బిల్లుల్లో యిచ్చింది. ఉదాహరణకు రామారావుగారికి 3.7.1989 నాడు రెండు ఎకరాల 50 సెంట్లు, అదేరోజు ఇంకో ఆర్డర్ ద్వారా రెండు ఎకరాల 50 సెంట్లు యిచ్చారు. ఒకేరోజు రెండు ఆర్డర్లద్వారా స్క్రిప్ట్ చేయడం, యివ్వడం జరిగింది. దీనిని ఎవరూ కంట్రిబ్యూషన్ మోటివ్ చేయడంలేదు. రికార్డుల ప్రకారం మీముందు పెడతానన్నాను. 2 ఎకరాల 40 సెంట్లు 4.1.1991 నాడు యిచ్చారు.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– గౌరవనీయ మంత్రి రామచంద్రారెడ్డిగారు కూడ దీనిని ఒక సీక్రెట్‌గా దాచి చెప్పడం మంచిది కాదు. వారు నోటు యిచ్చారు. ఆ నోటులో ఆ వివరాలు యిస్తే రెవిన్యూ డిపార్ట్‌మెంటా, మైనింగ్ డిపార్ట్‌మెంటా మాకు స్పష్టం అయ్యేది. సభలో ఒక అసంపూర్ణమైనటువంటి సమాచారం అందజేశారు. అది కూడ అంద చేయాలి.

Sri P. Ramachandra Reddy:- I will correct myself. On interruption somebody asked. By mistake I said it is Revenue Department.

(Interruptions)

Mr. Speaker:- Shall I ask him to give no reply at all?

శ్రీ యం. రఘుమారెడ్డి:– అధ్యక్షా....

Mr. Speaker:- Let him reply first. మీరే మాట్లాడితే, రిప్లయి వద్దా? Why the reply should not be completed then? మీరు తరువాత అడగండి. Why should he sit?

శ్రీ యం. రఘుమారెడ్డి:– ఒక ఐడియా వచ్చింది.

మిస్టర్ స్పీకర్:– మీకు మధ్యమధ్యలో ఐడియాలు వస్తే ఎట్లా? ఐడియా వస్తే వ్రాసుకోండి. Let him give the reply. యీ అలవాటు మంచిది కాదని చెబుతున్నాను. You take your seat.

Sri P. Ramachandra Reddy:- There are two alternatives for Mr. Raghuma Reddy. If he has any apprehension of forgetting let him keep trust with Chandrababu Naidu. He will remind him.

Mr. Speaker:- Mr. Raghuma Reddy,. I said I will give supplementary. If you interrupt like this I will not give you that opportunity. It is not the way.

Sri M. Raghuma Reddy:- Sir,....

Mr. Speaker:- Why should you need it now? You will get the supplementary.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- రఘుమారెడ్డిగారు, నన్ను చెప్పనీయండి. Please let us save the time.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఒక క్లారిఫికేషను. ఇంపార్టెంటు క్లారిఫికేషను.

Mr. Speaker:- Which is not important? Tell me first? Every Member is important.

Sri P. Ramachandra Reddy:- Mr. Raghuma Reddy, I also appeal to you to co-operate.

శ్రీ యం. రఘుమారెడ్డి:- రామారావు అప్లికేషను చేశారన్నారు. వారు ఎవరికి అప్లయి చేశారు? ఫస్టు అప్లికేషను ఎవరికి అప్లయి చేశారు? ఎవరి ద్వారా వచ్చింది? ఫస్టు వారు రెవిన్యూ ద్వారా అప్లయి చేశారా? అప్పుడు ఎన్ని అప్లికేషన్సు వచ్చినవి? రామారావుది ఫస్టు అప్లికేషనా? వేరే వున్నవా అనే విషయం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- అది తరువాత అడుగవచ్చు గదా.

Sri P. Ramachandra Reddy:- Yes. I followed his point. During my reply I will tell you.

Sri M. Raghuma Reddy:- How many number of applications are there?

Sri P. Ramachandra Reddy:- I will definitely answer. By mistake - on interruption I read out those bits. యీ బిట్స్ ఏవైతే చదివానో అది మ్సనింగ్ డిపార్టుమెంటు వారు యిచ్చారు - నాట్ రెవిన్యూ డిపార్టుమెంటు. రఘుమారెడ్డిగారు అడిగింది ఏమంటే....

(ఇంటరప్షన్స్)

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: అక్కోపాలిష్ గ్యాస్నెట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కొలుకు కేటాయించుటను గూర్చి.

Mr. Speaker:- Mr. Vidyadhar, again you are getting up. Let him reply.

Sri P. Ramachandra Reddy:- This is not the way.

Sri K. Vidyadhara Rao:- I know what is the way.

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, let him reply first. You can ask afterwards. Shall he not reply? Therefore, I said not to interrupt. I will give you chance. నేను మీకు మాట్లాడడానికి ఛాన్సు యిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడు రఘుమారెడ్డిగారు అడిగింది, అప్పుడు స్కిప్ అయినారు వారు....

Sri P. Ramachandra Reddy:- I am answering it. I am not supposed to give everything on that. If everything is given in that I need not answer supplementaries. Either of that you choose.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారు....

మిస్టర్ స్పీకర్:- ఏమి లాభం? అయన రిప్లయి ఎట్లా యిస్తారు? As a deputy Leader you must have patience.

Sri K. Vidyadhara Rao:- In the reply given to us it is stated that the Revenue Department has given on lease to Rama Rao.

Mr. Speaker:- Let him say. Why do you think that it is correct?

శ్రీ కె. విద్యాధరరావు:- మాకు జవాబు యిచ్చిన తరువాత, మాకు వాస్తవాలు తెలుసుగాబట్టి మేము క్లాస్ ఎగ్జామిన్ చేయగలము. He is misleading the House. Is it because he is a senior Member he is misleading the House?

Mr. Speaker:- That is not correct. Let him give the reply first.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయ విద్యాధరరావుగారు మా నుండి నేర్చుకునేది ఏమీ లేకపోవచ్చు గాని మేము మాత్రము వారి నుండి చాలా నేర్చుకోదలచుకున్నాము. ఈ సభలో ప్రతి గౌరవ సభ్యుడికి అడిగే అధికారం వుంది. చెప్పే బాధ్యత నాకు వుంది. అట్లా డెమొక్రటిక్ కన్విక్షన్స్‌లో నమ్మకం వున్న వారిలో నేను ఒకడిని గాబట్టి మీకు విన్నవించుకుంటున్నాను. మీరు ఏడ్చినా అడగండి. రఘుమారెడ్డిగారు అడిగారు – రామారావు అనే అతని విషయం – ఇంకా కొంత బ్యాగ్రౌండ్ చెబుతాను. ప్రభుత్వపరంగా కలక్టరుగారు మైనింగ్ డైరక్టరుగారు, యీ భూమి వ్యవసాయానికి పనికిరాదు, రాళ్లు రప్పలు వున్నవని – దీనిని ప్రొహిబిటరీ బుక్‌లో వ్రాస్తారు – దాని ప్రకారము వారు నిర్ణయము తీసుకున్నారు. మైనింగ్ డైరక్టర్ ఏమి వ్రాశారంటే, దీనిలో మైనింగ్ వుంది, దీనిని లీజ్ పైన యివ్వవచ్చునని ప్రభుత్వానికి వ్రాశారు. కలక్టరుగారు కూడ వ్రాశారు. వానిని పురస్కరించుకొని ప్రభుత్వం 25 ఎకరాల వరకు దీనిని లీజు పైన యివ్వవచ్చునని – యిటువంటి క్లియరెన్స్ యిచ్చింది – ఇప్పుడు యిచ్చినటువంటి క్లియరెన్సు అప్పుడు యిచ్చింది. రామారావు దరఖాస్తును కలక్టరు ఫార్వర్డు చేశారు – అందరు కూడ డైరక్టరుకు యిచ్చారు, కలక్టరుకు యిచ్చారు, ప్రభుత్వానికి యిచ్చారు, రామారావు గారికి యివ్వండి అని గవర్నమెంటు డైరక్టివ్‌లో లేదు. 25 ఎకరాలు ఏడ్చితే యిచ్చారో లీజుకొరకు యివ్వడానికి ప్రభుత్వంగా యిన్ ప్రిన్సిపుల్ ఎగ్రీ అయివోయినట్లు – మొదటిసారిగా సర్‌ప్లస్ ల్యాండ్, ల్యాండ్ రిఫార్మ్స్ క్రింద ఇచ్చేది చాలా జాగ్రత్తగా యితర పనులకు యివ్వాలి – కల్టివేబుల్ ల్యాండు అంటే యిచ్చే వీలు లేదు ఎవరికి – కల్టివేషను కాదని కలక్టరు రిపోర్టు, డైరక్టరు, మైన్స్, రిపోర్టు కూడ వుంది గనుక యిది లీజు పైన యివ్వవచ్చునని వారు వ్రాస్తే ప్రభుత్వం అంగీకరించి 25 ఎకరాలు లీజుపైన యివ్వడానికి వ్రాసింది. ఎవరికి యివ్వాలనేది గవర్నమెంటు డైరక్షను యివ్వదు. కలక్టరుగారు రామారావు అప్లికేషనును రికమండు చేస్తే డైరక్టరుగారు యీయనకు యీ లీజుపైన యివ్వాలన్నారు, ఏరియా, అవి అన్ని వారిని ఫిక్స్ చేసుకోమన్నారు. 25 ఎకరాలకు క్లియరెన్సు యిచ్చినా రామారావుగారికి 15 ఎకరాల 54 సెంట్లు లీజుపైన ఇచ్చారు. తక్కిన 9 ఎకరాల 46 సెంట్ల కొరకు ఆయన హైకోర్టుకు పోయి, నేను కృషి చేసి యిది లీజు పైన ప్రయత్నం చేసి తెచ్చుకున్నాను. యిది నాకు యివ్వాలని కోర్టులో కేసు పెట్టారు. ఆ 9 ఎకరాల 46 సెంట్లకు నేను ఆర్డరు వేసేటప్పుడు, దానిని అట్లాగే వుంచాను, మళ్లీ కోర్టు ఆర్డరు అయ్యేవరకు దీనిని ఏమీ ముట్టవద్దు అన్నాను. రెండవది, 600 రూపాయలకే లీజు ఎకరం ఒక్కంటికి అని దీనిలో నిర్ణయం అయివుంది. రెండు ప్రిన్సిపుల్స్ ఏవైతే డిసైడ్ అయి వున్నవో – 600 రూపాయలకే ఎకరం ఒక్కంటికి లీజు అనేది, సర్‌ప్లస్ ల్యాండు, ల్యాండు రిఫార్మ్స్ క్రింద వచ్చిన దానిని లీజుపైన యివ్వడానికి, మైనింగ్ కొరకు యివ్వడానికి అనే రెండు ప్రిన్సిపుల్స్ – ఆనాడు ఏ ప్రభుత్వం వుండెనో, నేను చెప్పను, నాకు అలవాటు లేదు, 3.7.89 నాడు ఏ ప్రభుత్వం వుండెనో ఆ ప్రభుత్వం ప్రభుత్వపరంగా యీ గణపతి ప్రార్థన చేశారు యిది లీజుపైన యివ్వడానికి. ఆ రోజు ప్రతిపక్షములో వున్నవారు దీనిని ఒక ఇస్యూగా చేసి యీ అసెంబ్లీలో రేజ్ చేయలేదు. వారికి తెలియకుండా ఏమీ వుండక పోవచ్చు. జి.ఓ.ల కాపీలు అన్నీ అందరికీ వస్తాయి.

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: అక్రోపాలిష్ గ్రానైట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

నెంబర్ 2, వారుకూడ న్యాయపరంగానే యిచ్చారు, చిత్తశుద్ధితో యిచ్చారు, దానిలో మూల ఫ్లేడ్స్ ఏమీ లేవని అంటాను. 3.7.1989 నాడు యిచ్చింది కూడ చిత్తశుద్ధితో యిచ్చారు, యిన్నోసెంట్‌గానే యిచ్చారు, మంచి పని కొరకు యిచ్చారు అంటాను. ఇప్పుడు కూడ యిచ్చింది అదే పని కొరకు, అదే మంచి పని కొరకు యిచ్చిందని అంటాను. మాకూ మీకు అదే బేధం, యింకేమి లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చాలా వండర్‌ఫుల్ ఐడియా.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– సరే పోనీయండి, పోతే యిక్కడ మనం చూడవలసింది రామారావుగారికి యిచ్చింది – గవర్నమెంటుకు అధికారం వుందాలేదా అనేది చూడవలసింది – సెక్షను 14(6)(1) క్రింద అధికారం వుంది. నథింగ్ యూజ్ యిల్డ్‌గల్. రెండవది, లీజు ఎమౌంటు పిక్స్ చేశారో 600 రూపాయలు, అది అప్పుడున్న ప్రభుత్వదృష్టిలో రీజనబుల్‌గానే వుండెను గనుక అది ఫిక్స్ చేశారు అంటాను. ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం లేదు 9.1.1990 నాడు – ఈయనకు రెండు ఎకరాల 40 సెంట్లు ఒకటి, 4 ఎకరాల 25 సెంట్లు ఒకటి, 5 ఎకరాలు ఒకటి – 4.1.1990 – రెండు ఆర్డర్సు ద్వారా రెండు పీస్‌లు యిచ్చారు – 19.7.1990. ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు లేరు అప్పుడు ముఖ్యమంత్రిగా – కాని కాంగ్రెస్ ప్రభుత్వం వుంది. ఉన్నప్పటికే అదే రామారావుకు యిచ్చాము.

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- Sir, he is intentionally and deliberately misleading the House. I ask a direct question. మీరు నాకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, నేను ఈ ప్లేలు మీకు ఇస్తాను. నేను అనే ప్రతి పదంలో, నేను అనే ప్రతీ లేదీలో ఏమైనా మార్పు ఉంటే నేను మంత్రి పదవికే కాదు, శాసనసభకు కూడా రాజీనామా పెట్టి ఈ డోర్‌నుంచి వెళ్లిపోతాను.

(ఇంటరప్షన్స్)

అయ్యా, నేను 35 సంవత్సరాలు లాయరుగా ప్రాక్టీసు చేసాను. నన్ను ఏ జడ్జి కూడా 'మిస్‌లీడ్ చేసాను' అని అనలేదు. అది నా క్యారెక్టర్ సర్టిఫికేట్. నన్ను శాసనసభ్యునిగా మీరందరూ గౌరవిస్తారు. నేను అబద్ధం చెప్పడానికి సిలబడ లేదు, వాస్తవాలు చెబుతాను. మీకు కొన్ని నచ్చకపోవచ్చు, కొన్ని నచ్చవచ్చు – రెండింటినే కూడా ఒకటే స్పిరిట్‌తో భరించండి.

(ఇంటరప్షన్స్)

నాకు ప్రతిపక్షాలు అంటే చాలా గౌరవం. మీపైన నాకు చాలా ప్రేమ. ఈ హౌసులో ప్రతి సభ్యుడు మాట్లాడిని ప్రతి వాక్యాన్ని నేను వ్రాసి పెట్టుకున్నాను సాక్ష్యం కావాలంటే ఇక్కడ కాగితం ఉంది. నేను ప్రతివారికి సమాధానం చెబుతాను. కాని బ్యాక్‌గ్రౌండ్ చెప్పనీయండి మధ్యలో ఇంటర్వప్షను ఉంటే – నేను వృద్ధుడుని అయినా నాకు ఇంకా జ్ఞాపకశక్తి ఉందను కోండి ఇట్లాగ ఇంటర్వప్షన్ అయితే చాలా విషయాలు మరచిపోతాము ఈ విషయాలు మీకు తెలియవలసి ఉంది, ప్రజలకు తెలియవలసి ఉంది. మేము పతివ్రతలం అని సర్టిఫికేట్ ఇమ్మని అనడం లేదు కాని మా కేసు చెప్పనీయండి. విద్యాధరరావు ఇంజనీరు కాని లాయరు కంటే ఎక్కువ. మా కమిటీలలో చూసాను. ఎప్పటికి నివు లాయరు అయితే బాగుండేది, ఇంజనీరు ఎందుకు అయినారని అనేవాడిని. కాని ఈ మధ్యలో సహనం లేకుండా మధ్యమధ్యన లేచి మెక్కు లేకుండా మాట్లాడడం నేర్చుకున్నారు. నాకు ఇంకొక అదృష్టం ంది. కొన్ని రోజులు మేమిద్దరం ఆ వెపున ఉండేవారం. నేను లీడరు, ఆయన డెప్యూటీ లీడరు నేను ఆయనకు కొన్ని బ్రీయిసింగ్సు ఇచ్చాను, నేను ఆయననుంచి కొన్ని నేర్చు కున్నాను. ఆయననుంచి నేర్చుకున్నవి నేను క్యారీ చేస్తున్నాను కానీ ఆయన నానుంచి నేర్చుకున్నవి క్యారీ చేయడం లేదు. కనుక నాకున్నబువంటి సన్నిహితంవల్ల స్వేచ్ఛవల్ల ఇది డ్రైవర్సు బేసాను. Let us go back to the subject. మా గరవ్నమెంటు వచ్చిన తరువాత 4.1.1990 నాడు రామారావుకు మొదటకన్నా ఎక్కువ భూమి ఇచ్చినా కాని ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. ఆ బ్రీముకు తెలుగుదేశం వారంతా అపోజిషనులో కూర్చొని ఉన్నారు మేము ఇక్కడకు వచ్చి కూర్చున్నాము. రామారావుకు ఇచ్చామని చెప్పాను – ఎన్.టి. రామారావు కాదు సుమా. మేము ప్రతిపక్ష నాయకుడంటే చాలా గౌరవం ఇస్తాము. అట్లాగ డ్రైవర్సు చేయకండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా,....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Everybody laughs if you interfere with it. Nobody will look into it.

శ్రీ పి రామచంద్రారెడ్డి:– ఏమీ లాభం? మీరు దయచేసి కూర్చోండి. అబ్జర్వ్యేషన్స్ కాదు. శ్రీ ఎన్.టి. రామారావుగారు అనడం నాట్ ఎట్ ఆల్ గుడ్.

మిస్టర్ స్పీకర్ – అపోజిషను లీడర్సు, మిగిలిన వారు ఉన్నారు, వారిని అడగ నీయండి

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– శ్రీ ఎన్ టి. రామారావుగారి పేరు అనేది రికార్డు నుండి వస్తే తీసివేయండి. దానితో ఏమీ సంబంధం లేదు అది గౌరవం కూడా కాదు ప్రతిపక్ష నాయకుడి పేరు ఇందులో అనడం తీసివేయమని నా దిక్కునుంచి చెబుతున్నాను 1989న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తే కాంగ్రెస్ పార్టీవారు ప్రతిపక్షంలో ఉండి కాని ఇతర

ప్రతిపక్షాలు కాని ఒక సిటిజన్ కాని – ఎవరూ ఏమీ అభ్యంతరం చెప్పలేదు. దాని వివరణ అప్పుడు ప్రజలకు తెలిసే ఉంటుంది మెన్ కోసం అయన దరఖాస్తు పెట్టుకున్నాడు. ఆ రోజున ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. ప్రివియస్ గవర్నమెంటులో ఇచ్చారు కనుక అయన ప్రివియస్ గవర్నమెంటు సన్నిహితుడు, బంధువు అని మేము అనలేదు. సంబంధాలు కలపాలని అనుకుంటే కలపవచ్చు, మేము అనలేదు. అయనకు మేము మళ్ళీ ఇచ్చాము. ఈవేళ మీరు ఎందుకు తీస్తున్నారంటే ఈ లెస్సీలలో ముఖ్యమంత్రి కొడుకు కూడా వన్ ఆఫ్ ది క్వైకెంటు కనుక. అందువల్ల ఈ రోజున మీరు లేవదీసారు. అప్పుడు మీరు ఏట్లాగ సొఫిస్టికేట్‌గా, స్మెలెంటుగా ఉన్నారో ఇప్పుడు కూడా అట్లాగే సోఫిస్టికేట్‌గా, స్మెలెంటుగా ఉండడం మంచిది అది మీ ధర్మం.

(ఇంటరప్షన్స్)

విండి అప్పుడు ఏమి ప్రొసీజరు ఎడాప్టు చేశారో ఇప్పుడు కూడా అదే ప్రొసీజరు ఎడాప్టు చేశాము ఏమీ భిన్నంగా ప్రొసీజరు ఎడాప్టు చేయలేదు. అప్పుడు కూడా లాండు రిఫారమ్సు క్వైరెన్సు ఇచ్చారు. This can be used for lease. అని. ఇప్పుడు కూడా లాండు రిఫారమ్సు క్రింద లీజ్‌కు ఇచ్చాము. ఇది ఫైనల్ కాదు. మైనింగ్ డిపార్టుమెంటు వారు లైసెన్సు, పర్మిట్ ఇవ్వాలి. దానికి అవసరం ఉన్న ఫీజు కట్టాలి. నేను ఎన్నడు మైనింగు కాంట్రాక్టరును కాను. నాకు రేట్లు తెలియదు కాని ఎకరానికి 500 రూపాయలు మాత్రం కట్టవలసి వస్తుంది, ఇంకా ఏదో డబ్బు ఉంటుంది. అది కట్టవలసి వస్తుంది. రెండు సార్లు ఇటువంటి సందర్భాలలో మీరు అల్లరి చేయనప్పుడు ఈనాడు అల్లరి చేయడానికి కారణం ఏమిటంటే – ముఖ్యమంత్రి కొడుకు కూడా ఒక దరఖాస్తుదారుడు కనుక. తమకందరికీ నేను చెబుతున్నాను ఈ శాసనసభలో ప్రమాణం చేసాము. ఈ ఫైలు చదివే టప్పుకు నేను ఒక ఆఫీసరు సహాయం కాని ముఖ్యమంత్రితో కన్సల్టు చేయడం కాని జరుగలేదని నేను ప్రమాణంగా చెబుతున్నాను. నేను ఎన్నడూ ప్రమాణంగా ఉపన్యాసం ఇవ్వేవాడిని కాను కాని నేను ఇప్పుడు ఈ విషయంగా ప్రమాణంగా చెబుతున్నాను నేను ఫైలు చదివాను

(ఇంటరప్షన్స్)

ఇందులో నాలుగు దరఖాస్తులు కనిపించాయి. వారు ఎవరో నాకు తెలియదు నలుగురికీ సమానంగా ఇవ్వాలని వ్యాసాను. మొన్నటి జనవరిలో రామారావు గారికి 600 రూపాయలకు ఇచ్చారు, ఇప్పుడు లీజు పెంచితే వీరు కోర్టుకు పోగలరు కనుక వారికి ఇచ్చినట్లు ఈ 5 సంవత్సరాలు 600 రూపాయల లీజుకే ఇవ్వండి, ఆ తరువాత 5 సంవత్సరాలు మాత్రం 900 రూపాయలకు ఇవ్వమని నా అంతట నేను వ్యాసాను. అది నాకు స్ట్రాయిక్ అయింది ఇంకొక జాగ్రత్త పడ్డాను. గౌరవనీయులైన సభ్యులలో శ్రీ రాజేశ్వర రావుగారో ఏవరో చెప్పారు. సర్‌ప్లస్ లాండు క్రింద భూమి యజమాని కోర్టుకు పోతే దానిని రిటర్ను చేయవలసి వస్తుంది కదా, కంపెన్‌సేషన్ ఇవ్వవలసి వస్తుంది కదా ని చెప్పారు రిటర్ను

అయినా చేయవలసి వస్తుంది లేకపోతే ఎమెండెడ్ లా ప్రకారం కంపెన్సేషను అయినా ఇవ్వవలసి వస్తుంది. నేను లాయరును కనుక, లాండు రిఫారమ్సు తెలుసు కనుక ఈ జి.ఓ.లో ఆ జాగ్రత్త కూడా పడ్డాను.

(ఇంటరప్షన్స్)

ఆ జి.ఓ.లో ఒక సెంటెన్స్ ఉంది. నేను న్యూ క్లాజ్ యాడ్ చేసిందేమిటంటే – 'Shall pay the compensation payable undedr the law, as determined by the District Collector, in case, at a later date, if the land is declared surplus by a court of law'. This is my caution – extra precaution. ఇది నేను పెట్టాను. ఇది రామారావు ఆర్డరులో లేదండి. రేపు రామారావుకు ఇచ్చిన లాండు పైన కోర్టుకు పోయివారు గెలిస్తే ప్రభుత్వం కంపెన్సేషన్ ఇవ్వవలసి వస్తుంది. అందుచేత నేను ఈ క్లాజ్ యాడ్ చేసాను. నేను ఇంకొక క్లాజ్ కూడా యాడ్ చేసాను. నేను ఒకరిమీద నేరం పెట్టడం లేదు. మీకు తెలుసునని అనుకోను. మ్యాప్ ఒకసారి చూస్తే తెలుస్తుంది. ఇది మొత్తం లాండు 55/5. ఆ రామారావుకు ఇచ్చిన ఒక ఎకరం అక్కడ ఇచ్చారు, రెండు ఎకరాలు ఇక్కడ ఇచ్చారు, నాలుగు ఎకరాలు మరొక చోట ఇచ్చారు. 5 ఎకరాలు ఇంకొకచోట ఇచ్చారు. ఈ మూడు పాకెట్సులో ఇవ్వడంవల్ల మధ్యలో ఏదైతే భూమి ఉందో దానిలో ఆయన లెసెన్సు లేకుండా, పర్మిట్ లేకుండా ఎక్స్కవేట్ చేసుకునే అవకాసం ఉంది. ఆవిధంగా మ్యాప్‌లో ఉంది. రిపోర్టు కూడా అదేవిధంగా ఉంది. నేను ఏమి అన్నానంటే – ఇదంతా కంటిన్యూయిటీలో ఇవ్వాలి కాని మధ్యమధ్యలో గవర్నమెంటు భూమి పెట్టుకొని ఇస్తే ఆ గవర్నమెంటు భూమి కానిదానిలో లీజు, పర్మిషను లేకున్నా అది వాడుకుంటారని చెప్పాను. The two precautions struck my mind and I have done that. లాండు రిఫారమ్సు చట్టము క్రింద యివ్వవచ్చును. సెక్షను చదివి వినిపించడం జరిగింది. 10
రెండవది – గతములో రామారావుగారు ఏదైతే పెట్టినారో – గతములో తెలుగుదేశం ప్రభుత్వం అధికారములోనికి వచ్చిన తరువాత ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవనీయులైన చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ ప్రభుత్వము జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి కాక ముందు పెట్టిన లీజు ప్రకారం పెట్టి – తక్కిన నా అంతట నేను 900 రూపాయలు అని నిర్ణయము చేసినాను. అక్కడ అన్నీ రాళ్లు రప్పలు – నాకు కూడా అనుభవము లేదు. యింత కొట్లాట రాళ్లు కోసమా అని నేను బాధపడినాను. నేను యింత వరకు కన్‌సిన్స్ కాలేదు. ఆఫీసర్సుతో చర్చించాను....

(ఇంటరప్షన్స్)

వారితో ఎవరో ఒకరు మాట్లాడితే నేను విని వారికి సమాధానం చెప్పగలుగుతాను – కాని యిందులో తప్పు ఏదైనా ఉంటే విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధముగా ఉన్నాను. అట్లాగ కేకలు వేయడం ధర్మము కాదు. పది మంది ఒకేసారి లేవడం ధర్మము కాదు.
(ట్రెజరీ బెంచెస్ వైపునుండి 'గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడవకున్నట్లుగా ఉంది' అని ఒక గౌరవ సభ్యులు అన్నారు).

విషయము: – ఆక్టోపాలిష్ గ్యాన్నెట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎవరండి – అదే ఏదో మీరేనండి. మేము కాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– గౌరవనీయులైన వంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ–

శ్రీ కె. విద్యాధరరావు:– వారు అసలు మాట్లాడలేదు. అస్సమానము వారి పేరు ప్రస్తావనకు తెస్తారేమిటి?....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తరువాత లేస్తూ ఉంటారు కాబట్టి వారి పేరు చెప్పారు మంత్రిగారు —

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడుతూ దాని రేటు ఫీటుకు యింకా ఎక్కువ ఉంటుందని చెప్పారు. నా యిల్లు షాబాదు సోన్నుతో కట్టుకున్నా నాకు తెలియదు. నేను ఎప్పుడూ మెన్నున్న దొలికి పోలేదు. అందులో వారిని డిస్ప్యూట్ చేయడం లేదు. ఎక్సెప్ట్ చేయడం లేదు. మెన్సింగు కార్పొరేషను యివ్వవలసి ఉండె. వారు ఆ మెన్సింగు కార్పొరేషనును ఆ భూమిని గురించి అడగలేదు. అది గవర్నమెంటు లాండు. ప్రయివేటు మెన్సింగు లాండు కాదు. అది ఎగ్రికల్చరు లాండుగా రెంతు స్వాధీనములో చలామణి అవుతున్నది. నేను పబ్లిక్ సెక్టారుకు చెందిన మనిషిని. నేను కమ్యూనిష్టును కాను. పబ్లిక్ సెక్టారు పట్ల నూటికి నూరు పాళ్ళు విశ్వాసం ఉన్న వ్యక్తిని. కార్పొరేషనుకు యిచ్చేది వాల్లకు యివ్వాలి. దరఖాస్తులు యివ్వలేదు అని అన్నారు. కంటిచూపు నజరు తక్కువ అయి నేను కంటి అద్దాలు వాడుతున్నాను – అయినా కళ్ళ అద్దాలు లేకుండా చదువుతున్నాను. నలుగురి అప్లికేషన్లు మీద సీల్స్ ఉన్నాయి. డేట్స్ ఉన్నాయి. వారు సెక్రటరీ టు గవర్నమెంటు లాండు రిఫారమ్స్‌కు ఎడ్రస్ చేసినారు. రీటా ఇండస్ట్రీస్ 12-4-91న తేదీలో ఉంది. దాని మీద కవితారెడ్డి సైను చేశారు. యిది ఎవరో ముఖ్య మంత్రుల బంధువులో – రెడ్లలలో వర్గాలు ఉంటాయి. యిప్పుడే నాకు తెలిసినది. సభలో గౌరవనీయులైన శాసనసభ్యులుగా ఉన్నావారు తెలంగాణాకు సంబంధించిన అంతకంటె ఎక్కువ చెప్పను. అంతకంటె ఎక్కువ చెప్పను. ఉపేంద్ర గ్యాన్నెట్సు అప్లికేషను పెట్టుకోలేదు అన్నారు. వారు సెక్రటరీ టు రెవిన్యూ అనీ పెట్టుకున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– వారు చెబుతున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– తిండికి లేకపోయినా – యిటువంటి ఉపన్యాసాలు చెప్పను. అబద్దాలు చెప్పి బ్రతకను. ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నానని అంటారు సభ్యులు. మీద బాధ్యతగల పార్టీ. చేతికిమాటికి లేస్తే చిల్లర అవుతారు.... నాకు అవకాశం యిచ్చారు. మిస్‌లీడ్ చేయవలసిన అవసరం లేదు....

శ్రీ కె. విద్యాధరరావు:– రామారావుగారికి ముందుగా 1988 సంవత్సరములో ఫస్ట్ ఎప్లికేషను క్రింద మెన్సింగ్ డిపార్టుమెంటు పర్మిషను యిచ్చిందా లేదా? రెవిన్యూ డిపార్టు

మెంటు కాదు. మ్నెనింగు డిపార్ట్మెంటు Let the Minister categorically say....

(Interruptions)

Mr. Speaker:- Let him reply.

Sri K. Vidyadhara Rao:- No Sir. He has to explain....

Mr. Speaker:- Let him complete. Then, you can ask any clarifications.

(Interruptions)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఎంతో మంది సభ్యులు మాట్లాడినారు. వారి అందరికి రిప్లయిచెబుతాను. క్లారిఫికేషన్సు ఈ సభలో ఎవరు అడిగినా చెబుతాను. డిస్ప్యూట్ చేయడం లేదు. యిద్దరికి సంబంధించి ఎప్లికేషన్సు – ఉపేంద్ర గ్రానేట్స్ సెక్రటరీ టు రెవిన్యూ ఎడ్రస్ చశారు. దాని మీద కె. ప్రతాపరెడ్డి స్నెను చేసారు. ఒరిజనల్ లెటరు పాడ్ ఉంది. సిగ్నేచరు ఉంది. టెప్డ్ మాటరు ఉంది. ఆక్టోపాలిష్ గ్యాన్నెట్స్‌కు సంబంధించి, ముఖ్యమంత్రిగారి కొడుకు అని అన్నారే – అయన కూడా యిచ్చినారు. రమా – కాంకుమారీ రెడ్డిగారు యిచ్చినారు. పల్లవి గ్యాన్నెట్స్ వారు కూడా యిచ్చారు. వారికి కూడా లెటర్ పాడ్ ఉంది. ఈ నాలుగు దరఖాస్తులు కూడా సెక్రటరీ టు రెవిన్యూ అని ఎడ్రస్ చేశారు. They have not come from the Collector. ఈ అధికారం ఈ గవర్నమెంటుకు వుంది. కలెక్టరు రికమెండేషను చేయనక్కరలేదు. సర్ప్లస్ లాండు క్రింద వచ్చింది. గవర్నమెంటు డైరెక్టుగా డీల్ చేస్తున్నది. యిది గవర్నమెంటులో అప్పయి చేసి ఉంటారు. దాంట్లో ఏమీ తప్పు లేదు. రికమెండేషను అక్కరలేదు. యిదివరకే ఫైల్ ఉంది. 84 యకరాలు సర్ప్లస్ లాండు మ్నెనింగు కెపాసిటీ క్రింద ఉన్నదని మా దగ్గర ఫైల్ ఉంది. రామారావుగారి కాలములో అందులో 25 ఎకరాల వరకు యిచ్చినారు. అందుకని నా రిపోర్టులో ఏమన్నాను అంటే – యింతకు పూర్వము కలెక్టరుగారు ఈ భూమి విషయంలో యిచ్చినరిపోర్టు మ్నెనింగు డైరక్టరు ఈ భూమి విషయంలో యిచ్చిన సలహాను పాటించి అది వారికి లీజుచ్చిన యిస్తున్నామని వ్రాసినాము. మరల రిపోర్టు తక్కరలేదు. అందులో ఇర్రెగ్యులారిటీస్ లేవు. ఇల్లీగాలిటీస్ లేవు. చంద్రబాబునాయుడుగారు – సారీ ముద్దుకృష్ణమ నాయుడుగారు మాట్లాడుతూ....

(ఇంటరప్షన్)

షడ్లిక్ లెఫ్‌లో కొద్దిగా మెత్తగా ఉన్నవారువెనుక పడతారు. కొద్దిగా ఎగ్రిసివ్‌గా ఉన్నవారు ముందుకు వెళ్లుతారు. కాని చేటికి మాటికి – ముద్దుకృష్ణమనాయుడుగారు పరిచయము ఉన్నా, చంద్రబాబునాయుడుగారు అని వస్తూంది. నేను కేటగారికల్‌గా చెప్పదలచుకున్నాను.

విదశలోను మైనింగ్ డిపార్ట్‌మెంటుకు ఏమీ సంబంధము లేదు. లాండు రిఫార్మ్స్‌కు సంబంధించి రెవిన్యూ డిపార్ట్‌మెంటు క్లియరెన్స్ యివ్వాలి. దాని లీజుపై 14(1)6 సెక్షను క్రింద రెవిన్యూ డిపార్ట్‌మెంటు క్లియరెన్సు యివ్వాలి. అది యిప్పుడు యిచ్చినదికాదు. అది పర్మిట్ కాదు. లైసెన్సు కాదు. అది తీసుకునివోయి త్వవ్వకాలు మొదలు పెడితే ప్రాసిక్యూట్ చేస్తారు. మైనింగు రూల్సు ప్రకారం పిరియడు ఫిక్స్ చేసుకుని అవసరాన్ని బట్టి డబ్బు వసూలు చేసి కడితేనే అప్పుడు కార్యక్రమాలు ప్రారంభించ గలుగుతారు. లేకుంటే లేదు. I categorically say that the Revenue Department deals if the land is surplus land and if it is Government land or mining land, it need not come to Revenue Department. రూల్ 10 అప్లీడ్ రూల్స్ చదివి వినిపించాను. నేను చాలా రోజులకు మంత్రి అయినాను. ముఖ్యమంత్రిగారికి ఎందుకో జ్ఞాపకం నేను జ్ఞాపకం వచ్చాను. నేను మంత్రినయ్యాక చీఫ్ సక్రటరీని అడిగాను. బిజినెస్‌కు సంబంధించి ఏమైనా రూల్సు ఉన్నాయో అని అడిగితే ఏదో బుక్ యిచ్చినారు, మేము చదువుకుని ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవడానికి వీలు ఉంటుందని చెప్పాను. తరువాత క్రొత్తగా మంత్రులు వచ్చారు. వారితో చెప్పాను. నెత్తికో బుక్ యివ్వండి అని చెప్పడం జరిగింది. మాకు సప్లయి చేయ్యబోతున్నారు. సర్క్యులేషన్‌లో ఉంది. ఎందుకు చదవమన్నామంటే ఏమైనా తెలియకుండా ఉంటే తెలుసుకోవడానికి తప్పు చేయకుండా సరిదిద్దుకోవడానికి వీలు ఉంటుదని నేను చెప్పాను. విద్యాసాగరరావుగారు పోర్ట్ ఎఫిలియేషను లేకుండా చూసినట్లయితే రూలు ఇంటర్‌ప్రిటేషను డిస్‌ప్యూట్ అక్కర లేదు. ముద్దుకృష్ణమనాయుడుగారు చెప్పినది కరెక్టు కాదు. ప్రొఫెసరు అనుకుంటాను. లాయరు ప్రమేయం ఇందులో అవసరం లేదు అనుకుంటాను. రూలు, 10, 2, 22 కంట్రావెన్షను జరగలేదు. ఇంటర్‌ప్రిటేషను కరెక్టు కాదు. నాకు తెలిసినంతవరకు ఈ ఫైల్ ప్రకారం చూసినట్లయితే యిది బినామీ కాదు, మైన్స్‌కు యివ్వలేదు. 'లీజు క్లియరెన్సు యిచ్చినారు. లాండు రిఫార్మ్స్ క్రింద అప్లికేషను. మైనింగు డిపార్ట్‌మెంటు బినామీ అయితే యివ్వరు. అవకతవకలుంటే యివ్వరు. డాక్యుమెంటు లేనిదే యివ్వరు. ముఖ్యమంత్రిగారి కొడుకుకు యిచ్చినారని అన్నారు. – క్లియరెన్సు లేకపోతే స్వంతంగా మైనింగు డిపార్ట్‌మెంటుకు యిచ్చే అధికారం లేదు. లాండు రిఫార్మ్స్ క్రింద సర్టిఫికేట్ ఉంటే యిచ్చినారు. యింక ఏమీ చెప్పదలచుకోలేదు. అవసరాని కంటె ఎక్కువ చెప్పినారు.

(ఇంటరప్షన్స్)

జి.ఓ. విత్‌డ్రా చేయమని కోరినారు సభ్యులు. రాఘవరెడ్డిగారు చాలా పెద్దమనుషులు. నాకు, రాజశేఖరరెడ్డికి యిటువంటిదే సెన్సిటివ్ ఇష్యూ వస్తే రాఘవరెడ్డిగారు ఆ కమిటీకి ఛైర్మను. ఆ కమిటీలో సర్వే చేసే సౌభాగ్యం కలిగింది. రాజశేఖర్‌రెడ్డిగారికి కంపెనీ లా కొత్త. నాకు కంపెనీ లా తెలుసు. అందులో బి.జె.పి. సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు. నిష్పక్షపాతంగా మాసి యూనానిమస్‌గా –రిపోర్టు యిచ్చినారు. ఉద్దేశ్యము ఏమిటంటే యన్.టి. రామారావుగారి అల్లుడుగా వారికి యిచ్చినారని నేరము ఉంటే ఒప్పుకోలేదండి అధ్యక్షా — అది కాంగ్రెసు వారి కల్చరు

(ఇంటరప్షన్స్)

విషయము: ఆక్టోపాలిష్ గ్యాన్మెట్ కంపెనీకి ప్రభుత్వ
భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు యిటు ప్రక్క ఉండగా ఏమి మాట్లాడినారు. సమరసింహారెడ్డిగారు కూడా మాట్లాడుతూ ఉండేవారు. మరచిపోయినామని అనుకోకండి. రికార్డులో ఉంది చూడండి.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– ఈ హౌస్‌లో అప్పుడున్న ముఖ్యమంత్రిగారిపైన ఎప్పుడయితే ఆబ్జెక్షన్, ఒక ఇండస్ట్రియలిస్ట్‌కు క్లెసెన్స్ ఇచ్చే విషయంలో రెయిజ్ చేసినప్పుడు, రాజశేఖర్ కూడా ఒక ప్రశ్న వేశారు. అదే రాజశేఖర్ హౌస్ కమిటీలో వుంటూ, కరెక్ట్ చేసుకున్నారు.....

(ఇంటరప్షన్స్)

చంద్రబాబునాయుడుగారూ 'మీరు నేను చెప్పేది వినడం లేదు. అల్లుడు నరేన్ రాజన్ – రాజశేఖరరెడ్డిగారు – ఇపుడు చంద్రబాబునాయుడుగారు కూర్చున్న సీటులోనే కూర్చొని రామారావుగారిని, సలహా అడిగారు. వారు చాలా ఉద్యోగానికి వచ్చి, రాఘవరెడ్డిగారిని ప్రిసయిడ్ చేయమనండని చాలా ఉద్యోగముతో కమిటీని వేశారు. అప్పుడు కాంగ్రెసు బెంచి నుండి నేను లేచి, అయ్యా', మీ అల్లుడికి క్లెసెన్స్ ఇవ్వడం తప్పు కాదు, ఉద్యోగానికి వచ్చి, ఎందుకు హౌస్ కమిటీని వేసుకొంటారు అని చెప్పి వచ్చినాము కాంగ్రెసు సభ్యుడిగా ఆయన ఉద్యోగములో తన రికార్డు క్లీన్ అని కమిటీని వేశారు. ఏ రాజశేఖర్ అయితే ఈ హౌస్‌లో అడిగారో, ఆ కమిటీలో చిత్తశుద్ధితో ఆయన ప్రమేయం ఏమాత్రం లేదని కమిటీ రిపోర్టు ఇచ్చాము. ఇవన్నీ జీవితములో జ్ఞాపకముగా వుంచుకొనే విషయాలు. మేము ఇద్దరం వున్నాము దానిలో. ముద్దుకృష్ణమనాయుడుగారు ఏదయితే కేసు మేకవుట్ చేయడానికి ప్రయత్నము చేశారో, ఇది ఇల్లీగల్ కాదు, ఇంప్రాప్రయిటీ కాదు, ఏ పక్ష పాతమూ చూపించలేదు. అధ్యక్షా, తమరు నాకు 20 సంవత్సరాల నుండి పరిచయం. ఈ హౌస్‌లో వున్న వితల్‌రెడ్డిగారు, రాఘవరెడ్డిగారు, నర్సిరెడ్డిగారు అంతకంటే ముందు నుంచి నాకు తెలుసు.

(ఇంటరప్షన్స్)

బంధుత్వమని గాని, ముఖ్యమంత్రిగారి కొడుకని గాని మేము ఏ మాత్రము కన్సిడర్ చేయలేదు. మేము ఇన్ని రోజులుండి, తుది.....

(ఇంటరప్షన్స్)

–యింకొకటి చెబుతాను. మా తల్లిదండ్రులు నా పేరు ఆర్.ఎస్.తో – నాది, రోశయ్య గారిది, సమరసింహారెడ్డిగారిది ఆర్.ఎస్.తో పెట్టారు. ఈ శాసనసభకు వచ్చి, ఇక్కడ అక్షరాలను ఇట్టి పేర్లు పెడతారని తెలియదు. మాకు వెనక బెంచేనే దొరికేది. ఈ రోజు ఇక్కడ ఎందుకు వచ్చానంటే, ముఖ్యమంత్రిగారు నన్ను మినిస్టరుగా నామినేట్ చేశారు గనుక వచ్చాను. ఇన్ని రోజులు మంత్రిని ఎందుకు కాలేదని అంటే, నాకే ముఖ్యమంత్రి తోనూ పడిరాలేదు; కొన్ని ఇష్యూస్ మీద వ్యక్తిగతంగా.....

(ఇంటరప్షన్స్)

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఆక్టోపాలిష్ గ్యానెట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

అంటే నేను ముఖ్యమంత్రి కొడుకని నేను ఆర్డరు వేస్తానండీ? ఇది న్యాయమా అనడం?

(ఇంటరప్షన్స్)

బాధ కలగదా అండీ అంటే?

(ఇంటరప్షన్స్)

వితల్‌రెడ్డిగారు చెప్పారు. వారు సీనియర్ మెంబరు. భారతదేశములో గొప్ప కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు ఒక సలహా ఇచ్చారు. కొన్ని సందర్భములలో ఇటువంటి ట్రిక్‌లిష్ ఇష్యూస్ వచ్చినప్పుడు, ఉద్రేకముతోగాని, లేక ఎందుకులే ఇది అని, నాకు అవసరంలేదని ఇట్లాంటి సిదర్శనాలు ఈ హౌస్‌లో వున్నాయి. వితల్‌రెడ్డిగారు ఒక సలహా ఇచ్చారు; ముఖ్యమంత్రిగారు దీన్ని విత్‌డ్రా చేసుకొమ్మని. అది వాళ్ల ఇష్టము. ప్రభుత్వము మాత్రము వాళ్లను విత్‌డ్రా చేసుకొమ్మనదు. లేక పెట్టినవన్నీ ఒప్పుకొనడానికి సిద్ధంగా లేము. అది వాళ్ల గుడ్‌విల్‌పైన వదిలేయండి. వాళ్ల స్వేచ్ఛపైన వదలివేయండి. వాళ్లు విత్‌డ్రా చేసుకుంటే అది. ఎంఫాటికల్‌గా చేస్తున్నాను. అంటే ఇందులో ఏమీ పక్షపాతం చూపించలేదు రూల్సుకు భిన్నంగా లేదు. కనుక వితల్‌రెడ్డిగారు చెప్పింది.....

(ఇంటరప్షన్స్)

రాఘవరెడ్డిగారు పెద్దలు బహుశా హౌస్‌లో లేరు వారిప్పుడు. వారు చెప్పింది కూడా నేను నోటు చేసుకొన్నాను. ఇది అడ్వర్‌టైజ్‌మెంట్ చేసి, టెండరు కాల్‌ఫార్ చేయాలని ఇవి చాలా చిన్న పీసెస్. వారిచ్చిన సలహాను తప్పకుండా, రెవిన్యూ డిపార్టుమెంటు ఇవ్వదు కాబట్టి, మైనింగ్ డిపార్టుమెంటుకు తప్పకుండా వారి విషెస్ కన్వే చేస్తాను. రూల్సు క్లోజ్ చేశారని అన్నారు. అదేమీ కాదు. వారు చక్కగా నరేన్ రాజన్ కేసు కూడా చెల్లదనేది చెప్పారు. నేను సంతోషపడ్డాను. ఒక మిత్రపక్షమే గానీ, ఒక నిజాయితీ అనే ఎగ్జాంపుల్ చెప్పారు. అందులో కాంగ్రెసు వారు ఎట్లా ప్రవర్తించారో ఈ రోజు తెలుగుదేశం సభ్యులు కూడా అట్లాగే ప్రవర్తించాలని కోరుతున్నాను. మొట్టమొదట రాజేశ్వరరావుగారు చాలా చక్కగా చెప్పారు. ఇది ప్రజంప్షన్ ఇంక్యూడింగ్ టాప్ పొలిటీరియన్ సిద్ధాంతాలకు సరెండర్ చేయమని అన్నప్పుడు నా భూమినే చేస్తాము. చాలామంది సరెండర్ చేసిన వాళ్లమున్నాము ఇక్కడ. పనికిమాలినదని నేను అనను కానీ, వెట్, డ్రయి వుందనుకోండి, డ్రయి సరెండర్ చేస్తాము. రాజేశ్వరరావుగారు జుడీషియల్‌గా పనికిమాలిన భూమినే సరెండర్ చేసివుంటారు లేక లాభదాయం లేదని చెప్పి సరెండర్ చేసి వుంటారు.....

(ఇంటరప్షన్స్)

ఈ రాళ్లను ఈ రోజు ఇంత పెద్దగా చర్చిస్తున్నామని వారన్నారు. కారణం ఏమిటంటే ఇది ఇంత పెద్ద విలువయిన రాయని ఇప్పుడు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి కొడుకునకు నేను

ఇవ్వకుంటే ఈ హౌస్‌లో ఇంత ముఖ్యమైన రాయని బయటపడేది కాదు. అదే రామారావు గారికి 60 ఎకరాలు ఇచ్చి వుంటే బయటకు రాకపోయేది.

శ్రీ కె. విద్యాధరరావు:– ఏమి చెప్పారండీ లాజిక్‌గా.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మేము ముఖ్యమంత్రిగారి కొడుక్కు తప్ప ఇంకెవరికిచ్చినా ఇంత లేకపోయేది. నేను చెప్పిన దానిలో లాజిక్ వుందో లేదో మీలో ఎవరయినా లా తెలిసిన సభ్యులు చెప్పమనండి. నేను తప్పకుండా పిత్‌డ్రా చేసుకొంటాను. ఇక్కడ "కొడుకు" అయినందువల్ల అభ్యంతరమనేది తేటతెల్లంగా కనిపిస్తున్నది. అబ్జక్షన్ చేయవద్దని చెప్పడం లేదు. పదవిలో వున్నప్పుడు కొన్ని శాక్రిఫయిసెస్ చేయవలసి వుంటుంది. రాజేశ్వర రావుగారు చెప్పినట్లుగా ఈ ఎక్స్‌పోర్ట్ మెన్స్ వున్నవారికి, మెసినింగ్ డిపార్ట్‌మెంటువారు తప్పకుండా చూస్తుంది. కండిషన్స్ ఏవైతే వివరించారో వాటిని రెవిన్యూ డిపార్ట్‌మెంటు కాదు. సర్‌ప్లస్ ల్యాండు మెసినింగ్‌కు ఇవ్వవచ్చా లేదా అని దానిమీద క్లియర్ చేశారు. కాంగ్రెసు ప్రభుత్వము డిసెంబరు 1989లో వచ్చింది. కొత్త మంత్రులు 5-8-1991న వచ్చారు. ఏ రోజునయితే ఆర్డరు వేశానో అది 8-7-1991న ముఖ్యమంత్రిగారు ఎండార్స్ చేశారు. 'This file may be dealt with by the Industries Minister.' అప్పుడు ఆయన రెవిన్యూ మినిస్టరు అండ్ ల్యాండు రిఫార్మ్స్ మినిస్టరుగా వున్నారు. నేను 10-7-1991న ఆర్డరు వేశాను. ఆ రోజు కూడా కొత్త మంత్రులు కాలేదు. 5-8-1991న వచ్చారు. కొత్త మంత్రులు వచ్చిన తరువాత రెవిన్యూ మినిస్టరు వేరేవారయినారు. ల్యాండు రిఫార్మ్స్ కూడా ఇపుడు ముఖ్యమంత్రిగారే చూస్తున్నారు. ల్యాండు రిఫార్మ్స్‌నుబట్టి అన్‌టచ్‌బిలిటీ క్రింద ఏవైనా అఫెన్సెస్ వస్తాయేమోనని ముఖ్యమంత్రిగారి వద్దనే వుండాలని చాలా ఏండ్ల నుండి ఈ సాంప్రదాయాన్ని పాటిస్తూ వచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వములో కూడా ఇదే పాటించారు. ఎందుకంటే సెంట్రల్ గవర్నమెంటు యొక్క కోరిక; లా అండ్ ఆర్డర్ రామారావుగారి దగ్గర వుండేది. అన్‌టచ్‌బిలిటీ యాక్ట్ క్రింద కేసు వస్తే, ల్యాండ్ రిఫార్మ్స్ వారితో వుండేవి. మోటివ్స్ ఏవయితే ఎట్రిబ్యూట్ చేశారో అవి వాస్తవము కాదని మరొకసారి చెబుతున్నాను. నేను ఎవరి ఇన్‌ఫ్లూయన్స్‌వల్ల గానీ, ఎవరయినా చెబితేగానీ, నేను ఆర్డరు వేయలేదు. నాముందు వచ్చేవారు మీకు తెలుసు. నా ముందు వచ్చి ఎవరయినా రిప్రజెంట్ చేసుకొనడానికి వస్తే, వారు మొదలే నిర్ణయం చేసుకొంటారు; ఆయన వినరని. ఇందులో కూడా ముఖ్యమంత్రిగారు నాకు చెప్పివుంటే, నేను ఫయిల్ రిటర్న్ చేస్తూ, ఈ ఫైలు మరొకరికి పంపమని వ్రాసి వుండే వాడిని. అంత ధైర్యము నాకుంది. అందువల్లనే ఇన్నిరోజులు నేను మంత్రిని కాలేదు.

(నవ్వులు)

అసెంబ్లీలో అడిగే అధికారము మీకుంది ఇపుడు చాలా చక్కగా అసెంబ్లీ రూల్స్ క్రింద 304 క్రింద ముఖ్యమంత్రిగార్ మీద అడిగారు. ఆయనను ఇన్వాల్వ్ చేశారనే బాధ మాకు వుండవచ్చు. కానీ మీ హక్కును పోగొట్టుకోమని అనడం లేదు. కాకపోతే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పినప్పుడు మీ వర్షనే చెప్పడం, మా వర్షన్ రాకపోవడం, మేము డిఫెన్స్‌లో

పడిపోవడం – నేరం చేసినా అక్యూజుడు కూడా··· మీరు మొదలే ప్రెస్సులో చెప్పి, అసెంబ్లీలో అల్లరి చేసి, ఇవన్నీ పేపర్లో వచ్చి·····

(ఇంటరప్షన్స్)

మాధవరెడ్డిగారి నియోజకవర్గములో రాళ్లు, గుండ్లు ఎక్కువగా వున్నాయి· వాటి విలువ మీకేమి తెలుసు· ఆ రాళ్లను, గుండ్లను పుణ్యానికి తీసుకుపొమ్మన్నా తీసుకొని పోము మేము· ఈరోజు దాని విలువ పెరిగి ఇంకెవరికో ఇస్తే నాకు అభ్యంతరం లేదు కాని మాధవ రెడ్డి కొడుక్కి ఇస్తే అభ్యంతరం అంటే ఇదెక్కడి సమంజసం? కనుక దీనిలో ఎట్ ది ఇన్సెన్స్ ఆఫ్ ముఖ్యమంత్రి ఏమీ చేయబడలేదు· ఆయన ఇన్ఫ్లూయన్స్ వల్ల ఈ ఆర్డర్ వేయలేదు· ఇంత ప్రాముఖ్యత కలిగినదని నేను ఆర్డర్ వేసిన నాడు నాకు కూడా తెలియదు· ఇది మొత్తం దేశం యొక్క అటెన్షన్ డ్రా చేసింది ఇంత విలువ కలిగిందని మాకు ఇప్పుడే తెలిసింది· ఏడ రాయిరప్పల లీజ్ ఉన్నా ప్రభుత్వం పద్ధతి ప్రకారం మాకు ఎంత ఈజీ ఉందో చెప్పండి· ఇదివరకు ఒక ఎగ్జాంపుల్ ఇచ్చినది ఉన్నది· ఎమౌంట్ లీజ్ ఫిక్స్ అయి ఉన్నది· ఒక వ్యక్తికి ఇచ్చారు, నాకు ఎంత ఈజీ అయిందో ఫ్లెల్ డిస్క్లోజ్ చేయడములో· కనుక గౌరవ సభ్యులతో హంబుల్‌గా చెప్పేది ఏమిటంటే ఇటువంటి ఇష్యూస్ మీకు ఉంటే వ్రాయండి, మాకు చెప్పండి, మేము అబద్ధం చెప్పము, మీకు రికార్డ్స్ అన్నీ, ఈ ఫ్లెల్ మీరు చూసుకోవచ్చు, ఇందులో ఏమీ దాపరికం లేదు· కనుక దీనిమీద ఇంతకంటే ఎక్కువ ఎమ్ఫసిస్ చేసి·····

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please resume your seats.

(Interruptions)

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఒక వేవ్ వస్తుంది·

Mr. Speaker:- Please maintain silence.

(Interruptions)

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఈవేళ పబ్లిక్ లీడర్ ఇమేజ్ ప్రజలలో తగ్గిపోతూ ఉంది· దానికి వేరే కారణాలు ఉండవచ్చు· కాని ముఖ్యమైన కారణం ఒకరిది ఒకరు కెరెక్టర్ ఎసాసినేషన్ చేసుకొని నిరాధారమైన నేరాలు పెట్టుకొని ప్రజల దృష్టిలో మనము పడిపోతున్నాము· దీనిని పెంచుకోవాలని కోరుతూ, నాకు అనుమతి ఇచ్చినందుకు, తమకు ఏపికతో విన్నందుకు వారికి ధన్యవాదాలు·

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

Mr. Speaker:- You have taken much time. The Hon'ble Minister said 'I am going to reply.' Why do you bother about it.

Sri K. Vidyadhara Rao:- Before I seek my clarification, I have a suspicion when the Chief Whip came to you.... Before the Hon'ble Minister clarified all the doubts of the signatories, if you close, we will have to go ahead in the afternoon when the House reassembles.

(Interruptions)

Mr. Speaker:- I am here to say. If you want to say, I will keep quiet. Nobody can direct me.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడు బిజినెస్ పొప్పయిటీ ప్రకారం .... Chief Minister was the Minister for Revenue as well as Land Reforms. He diverted the matter to the Minister for Industries. క్లియర్ కట్‌గా ఈరోజున బిజినెస్ రూల్స్ అండ్ సెక్రటేరియట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ చట్టప్రకారం సెకండ్ షెడ్యూల్ – 14 రూల్‌లో ఉంది. Proposals involving alienation, either temporary or permanent or of a sale, grant of lease of Govt.....

Mr. Speaker:- Let the Hon'ble Minister hear the question that is put.

శ్రీ కె. విద్యాధరరావు:- కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ముందు తీసుకురావాలని స్పష్టముగా ఉంటే కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ముందుకి తీసుకురాకుండా ఆదేశాలు ఇచ్చి జి.వో. ఆ రకంగా ఇష్యూ చేసారని, దానికి సమాధానం చెప్పాలని అడుగుతున్నాను తరువాత దీనికి ఇంత విలువ ఉంది, ప్రాముఖ్యత ఉంది అని మాకు తెలియదని అంటున్నారు గ్యాన్నెట్ ఇండస్ట్రీకి ఎంత విలువ, ఎంతో ప్రాముఖ్యం కలదని చెప్పి గత ప్రభుత్వమే కాకుండా, భారతదేశపు ఖనిజాల శాఖ, ఎన్.ఎమ్.డి.సి. వారే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ లాండ్ ఏరియాతే ఉందో, గ్యాన్నెట్ లీజ్‌కి ఇవ్వాలని అనుకున్నారో దానికి ప్రత్యేక మైన రూల్స్ నిర్ణయించాలని, ప్రత్యేకమైన ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేసిన మాట వాస్తవమేనా? కమిటీ ఆ రూల్స్ నిర్ణయించిందా? ఆ రూల్స్ మీరు ఉల్లంఘించారా, లేదా ఆ రూల్స్ ప్రకారమే ఈ లీజ్ ఇచ్చారా? రెండు, పి. రామారావు – ఎవరికైతే 4 లీజులు ఇచ్చారో, ఇది అంతా ఒక స్థావరం అది అక్కడ ఒకటి, ఇక్కడ ఒకటి అని చెప్పారు మంత్రి గారు. అది ఇచ్చారని, అది మైన్స్ డిపార్ట్‌మెంట్ 4 లీజుల క్రింద ఇచ్చిన మాట వాస్తవమేనా? ఫస్ట్ అప్లికేషన్ పి. రామారావు మైన్స్ డిపార్ట్‌మెంట్‌కి పెట్టుకొంటే, అప్పటికి

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: అక్కోపాలిష్ గ్రానైట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

ఎవరు ఈ చీమకుర్తి మండలములో రాజుపాలెం లక్ష్మీపురం విలేజ్‌కి ఎవరూ అప్లికేషన్స్ పెట్టని మాట కూడా వాస్తవమేనా? For the first time in Chimakurthy Mandal of Rajupalem Lakshmipuram Village, there was one application of one Sri V. Ramarao with the Mines Department. Whether the mines department referred it to the Collector, Prakasam or the local revenue authority? Was it not hershed and scrutinised by the Collector only on the reference of the Mines Department?

(Interruptions)

What is it?

(Interruptions)

అదేవిధంగా ఈనాడు ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీ ...

మిస్టర్ స్పీకర్:– నేను మాట్లాడినది మీరు వినలేదు. తొందరగా అడగకపోతే టైమ్ అవుతుంది మీరు తీసుకోండని చెప్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు.– అయన అవాస్తవాలు పలుకుతూ ఈ హౌస్‌ను-He has misled the House.

మిస్టర్ స్పీకర్:– మీరు అడుగుతున్నారు, తొందరగా చేయండి, లేకుంటే తిప్పలు, తొందరగా అడిగితే బాగుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– సీనియర్ మినిస్టర్‌గారు, అనుభవం కలిగినవారు హౌస్‌ను నమ్మించగలుగుతారు అని, తప్పుదారినీ తీసుకువెడతారని వారికి కల్పించారు I want to categorically state.

మిస్టర్ స్పీకర్:– అది అడగండి – క్వశ్చన్ లేకుండా లెక్చర్.....

Sri K. Vidyadhara Rao:- Whether Ramarao has applied to the Mines Department for the first time in the history of Andhra Pradesh for a lease in Chimakurthy Mandal for this? ఈ గెలాక్సీ గ్రానైట్ అనేది రామారావు ద్వారా, ఎంటర్‌ప్రయిజింగ్ అండ్ ఎంటర్‌ప్రయిజింగ్ నటరాజన్ ద్వారా గుర్తింపు పొందిందన్న మాట వాస్తవమేనా? ఈ గెలాక్సీ గ్రానైట్ నటరాజన్ ద్వారా, రామారావు ద్వారా గుర్తింపు వచ్చాక అనేకమంది మైన్స్ డిపార్ట్‌మెంట్‌కి దాదాపు 100 మంది దరఖాస్తులు పెట్టిన మాట వాస్తవమేనా? మైన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉండే రూల్స్ ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్డ్. అయితే ఇందుకు మీరు – ఈ 4 అప్లికెంట్స్ ఎవరయితే

ఉన్నారో అందులో ముగ్గురు మాత్రమే మైన్స్ డిపార్ట్‌మెంట్‌కి అప్లయి చేసిన మాట వాస్తవమేనా? ఒక వ్యక్తి అప్లయి కూడా చేయలేదు. మీరు ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీసి గ్రానైట్ వాల్యూను గుర్తించి, లేజ్ ఈ విధంగా ఇవ్వాలని చెప్పి ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ అన్ని నిర్ణయాలు తీసుకుంది. ఆ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ఆ నిర్ణయాలు గుర్తించకుండా, పాటించకుండా షార్ట్ సర్క్యూట్ చేసి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా మీరు లేజ్ ఇచ్చిన మాట వాస్తవమేనా? Not through the Mines Department..... అయితే మీరు జి.వో.లో స్పెసిఫిక్‌గా చెప్పారు. This is for the purpose of mining. అయ్యా, రామారావుకి – మీరు చెప్పారే గత ప్రభుత్వం ఇచ్చిందని. గత ప్రభుత్వం ఇచ్చింది 1989లో. అనాడు గెలాక్సీ గ్రానైట్ అనే పదార్థం లేదు. దానికి విలువ లేదు. దానికి అప్పుడు కూడా, గ్రానైట్ విలువలేని దానికి కూడా ముక్కలు ముక్కలుగా 2.75 ఎకరాలు, 1.50 ఎకరంగా 4 లేజులు ఇచ్చారు మైనింగ్ డిపార్ట్‌మెంట్. ఈనాడు ఈ గ్రానైట్ ఇంటర్‌నేషనల్ మార్కెట్లో అగ్గిస్థానములో ఉంటే 15 ఎకరాల కాడికి ఎన్‌బ్లాక్ ఇవ్వాలని ఎందుకు ఉత్తరువు ఇచ్చారు? రూల్స్ అన్నీ వయలేట్ చేసి కేవలం ముఖ్యమంత్రి కొడుకన్న ఉద్దేశముతో, పక్షపాత వైఖరితో మీరు ఇచ్చిన మాట వాస్తవం కాదా? మీరు ఆనాడు విలువ తెలియదన్నారు, ఈనాడు విలువ తెలిసింది మీకు – రెండు లక్షల విలువ దాటితే It has to go back to the Council of Ministers (Cabinet). Are you prepared to withdraw your G.O.?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను అష్టావధానిని కాను. విద్యాధరరావుగారు చాలా ప్రశ్నలు అడిగారు To the extent I know for 304 notice...మొట్టమొదట మాట్లాడిన మెంబర్స్ నోటీసు ఇచ్చిన వారు మాట్లాడతారు, నాకు తెలుసునో, తెలియదో అన్న మాట మీద – తరువాత మంత్రిగారి ఆన్సర్ అయిన తరువాత షార్ట్‌గా ఇది అవుతుందా కాదా అని సప్లిమెంటరీస్ ఉంటాయి. కాని నేను మాట్లాడినంతసేపు టైమ్ ఇవ్వాలి అంటే ఇవ్వకూడదని తెలిసి మిమ్మలను మాట్లాడమంటున్నాను. ఇంతకు ముందు వచ్చింది. మాకు తెలుసును, మీకు రైట్ లేదంటున్నారు అంటే అటువంటిది కాదని ఇప్పుడు సమాధానం చెపుతున్నాను. ప్రథమంలో కొన్ని ఇష్యూస్ రెయిజ్ అయినప్పుడు ఇదివరకు ఎవరికి అవకాశం ఇవ్వలేదో వారికి క్లారిఫికేషన్స్ అడిగేందుకు అవకాశం ఇస్తామన్నారు. ముద్దుకృష్ణమ నాయుడుగారు మాట్లాడారు, వారికి సమాధానం ఇస్తాను. నేను అష్టావధానిని కాను, ఇన్ని ప్రశ్నలు ఒకేసారి అడిగితే నేను సమాధానం చెప్పలేను, కాని ప్రయత్నం చేస్తాను. ఇది మైనింగ్ డిపార్ట్‌మెంట్ డీల్ చేసే సబ్జక్ట్ కాదు. 1.40 మ

శ్రీ కె. విద్యాధరరావు.– అష్టావధాని కాకపోతే సమాధానం చెప్పడానికి ఎందుకు రెస్పాన్సిబిలిటీ తీసుకొన్నారు?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను కూడా విద్యాధరరావుగారిని 20 ప్రశ్నలు ఒకేసారి అడిగితే వారుకూడా అందులో కొన్నింటికే సమాధానాలు చెప్పగలరు తప్ప అన్నింటికీ చెప్ప లేరు. ఒకదాని తరువాత ఒకటి అడిగే సాంప్రదాయం పెట్టుకొంటే బాగుంటుంది; మీ పర్పస్

సర్వ్ అవుతుంది. ఇకపోతే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కుగాని, రెవెన్యూ సెక్రెటరీకిగాని, రెవెన్యూ మినిస్టరుకుగాని అడ్రస్ చేసినవి నాలుగే దరఖాస్తులు ఉన్నాయి, అంతకు మించి ఐదవది లేదు. మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఏమి ఉన్నాయో నేను ఇప్పుడు చెప్పలేను. మా ఆర్డర్ ఫైనల్‌కాదని ఇప్పుడే చెప్పాను. కాంపిటెంట్ అథారిటీ చూస్తుంది. అవసరమైతే మళ్ళీ గవర్నమెంటుకు వస్తుంది. ఇప్పుడే ఇది ఫైనల్ కాదు. Procedure will follow. It is a clearance from the land reforms. మిస్‌లీడ్ అనే సమస్య లేదని చెపుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– మీకు పద్ధతి తెలియదు.

మిస్టర్ స్పీకర్:– పద్ధతి బాగా తెలుసు నాకు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– రామారావుగారి దరఖాస్తు నాకు ఇప్పుడు ఇచ్చిన ఫైలులో లేదు.

Mr. Speaker:- (Looking at Vidyadhara Rao); I am going to give you time.

Sri K. Vidyadhara Rao:- What is this Sir.

(Interruptions)

(అధికార, ప్రతిపక్షములకు చెందిన గౌ. సభ్యులు, ఒక్కుమ్మడిగా లేచి నిలబడ్డారు)

Mr. Speaker:- Vidyadhara Rao will speak now.

(Interruptions)

విద్యాధరరావుగారూ, నేను చెప్పేది వినండి, మాట్లాడవలసిన అపోజిషన్ లీడర్స్ ఇంకా ఉన్నారు, మీరే చాలా టైం తీసుకొంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారు సమాధానమిస్తూ, పి. రామారావు అనే వ్యక్తికి రెవెన్యూ డిపార్ట్‌మెంటే లీడ్‌కు ఇచ్చింది కాబట్టి దానిని ప్రిసిడెంట్‌గా తీసుకొని చేశామన్నారు. You have got up to answer the question. Did Ramarao apply to the Mines Department for the first time in the annals of history of Andhra Pradesh? పి. రామారావు అనే వ్యక్తి మొట్టమొదటిసారిగా తప్లికేషన్ పెట్టిన మాట వాస్తవమేనా? భీమకుర్తి మండలంలో రాజుపాలెం లక్ష్మీపురం చగ్గర మైనింగ్ చేసేందుకు అప్లికేషన్ పెట్టుకొన్నారు. ఆనాడు ఆ గుట్టలకు విలువ లేదంటున్నారు, కాని అందులో బంగారం వుందని గుర్తించే అతను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్లికేషన్ పెట్టుకొంటే దానిని రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు రెఫర్‌చేసిన మాట వాస్తవమేనా? ఆ రెఫరెన్స్ మీద కలక్టరుగారు స్క్రూటినైజ్‌చేసి అనుమతి ఇచ్చాక నాలుగు మైనింగ్

లీజెస్ మైనింగ్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన మాట వాస్తవమేనా? Whereas these four applicants instead of coming through the department.....

(Interruptions)

ఆ బ్లాక్ గ్రెనైట్ అన్న సోపన్‌కు ఇంటర్నేషనల్ మార్కెట్ వుంది కాబట్టి – ముఖ్యమంత్రి గారి కొడుకు ఇందులో ఇన్‌వాల్వ్ అయి వున్నారు కాబట్టి – ముఖ్యమంత్రిగారి పలుకుబడితో మైన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా కాకుండా షార్ట్‌కట్‌గా డైరెక్ట్‌గా అప్లికేషన్ పెట్టుకొంటే మైన్స్ డిపార్ట్‌మెంట్‌లో వంద అప్లికేషన్స్ పెండింగులో వున్నా ఫస్ట్ – కం ఫస్ట్ సర్వ్‌డ్ అన్న రూల్‌ను వయిలేట్‌చేసి వారికి డైరెక్ట్‌గా లీజ్‌కు ఇచ్చిన మాట వాస్తవమేనా? అది అతి పిలువైన గ్రానైట్ కాబట్టి మీరు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని నియమిస్తే ఆ ఎక్స్‌పర్ట్ కమిటీ గ్రానైట్ ఇండస్ట్రీస్‌కు ఆ ల్యాండ్‌ను ఎలా లీజ్‌కు ఇవ్వాలన్న విషయంలో కొన్ని కండిషన్స్ డిక్టేడ్‌చేస్తే మీరు ఆ కండిషన్స్‌ను వయిలేట్‌చేసి లీజ్‌కు ఇచ్చిన మాట వాస్తవమేనా? ఆ కండిషన్స్ ఏమిటి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నాలుగు దరఖాస్తులు తప్ప నా ఫైలులో ఇంకేమీ లేవు. రామారావుగారి అప్లికేషన్‌మీద చాలా రోజుల తరువాత చర్య తీసుకొన్నాము. ఇక అది మొదటి దరఖాస్తా, రెండవ దరఖాస్తా అనేది చెప్పలేను. అది మైనింగ్ డిపార్ట్‌మెంట్‌ను అడగవలసింది, కాని.....

(అంతరాయము)

శ్రీ ఏ. మాధవరెడ్డి:– మైనింగ్ డిపార్ట్‌మెంట్ మినిస్టరును సమాధానం చెప్పమనండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నన్ను చెప్పనివ్వండి. మధ్యలో ఆపడం సాంప్రదాయం కాదు. మీకు అడిగే హక్కు ఉంది.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు చెప్పే సమాధానం వినండి; తరువాత మీకు అడిగే అవకాశం వుటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ప్రిజంప్షన్ ఏమిటంటే మొదటి లీజ్ రామారావుగారికి ఇచ్చారు, అంతకుముందు ఈ క్వారీలో వేరేవారికి ఇవ్వలేదు కనుక రామారావుగారే పస్ట్ అప్లికెంట్ అని మనం కంక్లూజన్‌కు రావచ్చు.

(అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు:– కంక్లూజన్ కాదు, ఫాక్ట్ చెప్పమనండి. నేను మంత్రి గారిని క్లియర్‌గా ఒకటి అడిగాను. Did Ramarao apply to the Mines Department first or to your department?

Sri P. Ramachandra Reddy:- I cannot say who is first.

Sri K. Vidyadhara Rao:- Is he answering on behalf of the Government?

(Interruptions)

You must come to our rescue. If you want to run the House....

(Interruptions)

Sri P. Ramachandra Reddy:- I am not so capable like you. I am a weak man. I will answer for each question.

శ్రీ కె. విద్యాధరరావు:- మీ తెలివితేటలు మాకు లేకపోలేదు, నేను డైరెక్టుగా క్వశ్చన్ అడుగుతున్నాను, రామారావుగారు మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్లయి చేసిన మాట వాస్తవమేనా? అప్లయిచేస్తే చీమకుర్తి మండలంలో అతని అప్లికేషన్ ఫస్ట్ అవుతుంది కనుక రాజుపాళెం లక్ష్మీపురంలో వున్న భూమిని లీజ్‌కు ఇవ్వవచ్చా లేదా అని మైన్స్ డిపార్ట్‌మెంట్‌వారు కలక్టరుకు రెఫర్ చేసిన మాట వాస్తవమేనా? 5 ఎకరాల లోపు నాలుగు లీజెస్ ఇచ్చిన మాట వాస్తవమేనా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ లీజెస్ ఏవైతే ఇచ్చారో –It is clearance from the land reforms..... అని మొదటి నుంచీ చెపుతున్నాను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయో నేను చెప్పలేను కాని మొదట రామారావుగారికి ఇచ్చారు. 25 ఎకరాల వరకు లీజ్‌కు ఇవ్వవచ్చునని మొదట జనరల్ ఆర్డర్ వేశారు, దానిలో 15 ఎకరాలు ఆయనకు ఇచ్చారు, తక్కిన 9 ఎకరాలు కూడా ఇవ్వాలని ఆయన కోర్టుకు వెడితే కేసు అక్కడ పెండింగులో ఉంది. కనుక రామారావుగారికే మొదట ఇచ్చారని మనం నమ్మవచ్చు. అయితే ఆయన దరఖాస్తే మొదటిదా లేక ఇంకా ఎవరిదైనా దరఖాస్తు వుండిందా అన్నది నాకు తెలియదు. అది రిలవెంట్ కూడా కాదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మూడు గంటల నుంచి ఓపికతో వున్నాం, మేము బయటకు కూడా పోకుండా ఆ వైపునుంచి, ఈ వైపునుంచి, ఈ వైపునుంచి చెప్పింది ఫాలో కావాలని కూర్చున్నాం. మంత్రిగారు చాలా మంచి ఆర్గ్యుమెంట్ చెప్పారు. కాని ఈ ఆర్గ్యుమెంట్‌కు రేజనింగ్ వుందా లేదా అనేది ఆయన మాట్లాడిన తరువాత నాకు అనుమానం వచ్చింది. ఆయన అనుకొంటున్నారు చాలా రీజనబుల్‌గా చెప్పానని.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నేను అనుకోవడంలేదు, మీకు తృప్తి అయిననాడు రీజనబుల్ అనుకొంటాను.

Sri P. Nageswara Rao:- I am not satisfied with the answer.

(అంతరాయము)

ఆయన రిప్లయి ఇస్తూ జడ్జిదగ్గర ప్లీడ్ చేసినట్లు చేశారు, బీ సోపర్టివ్ అన్నారు. మిమ్మల్ని మేమా, మమ్మల్ని మీరా శాటిస్ఫై చేస్తే కుదరదు, మనం ప్రజలను శాటిస్ఫై చేయాలి. వారు సుమారు గంటసేపు చెప్పారు, మేము బాగా ఫాలో కావడానికి మధ్యలో ఇంటరప్ట్ చేయకుండా విన్నాం. ఇప్పుడు ఇచ్చిన క్వొటేషన్స్ రెవిన్యూ క్లియరెన్స్ కదా, మ. అసలు మైనింగు క్లియరెన్స్ అట్లాగే ఉన్నది. ఈ ఆర్స్యమెంటుతో సభను, ప్రజలను ప్రక్కదారి పట్టించడం సాధ్యం కాదనే అభిప్రాయంతో ఉన్నాను. ఆఫ్టర్ హియరింగ్ ఇట్.. ఆనాడు రామారావుగారికి తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చారు. ఇంకొక రామారావుకు లీజ్‌కు ఏదో పద్ధతిలో ఇచ్చారు .... వెదర్ ఇట్ యూజ్ టూ మైన్స్..... 1.50

(ఇంటరప్షన్స్)

మేము ఏమీ పారిపోయేవారము కాదు. యు హావ్ టు అన్సర్ అజ్ .. ఒకవేళ తెలుగుదేశం ప్రభుత్వం చేస్తే ఆ ఫూట్ సెంప్స్‌లో మీరు ఎందుకు పోవాలని అడుగుతున్నాను. రామారావుకు లైసెన్సు యివ్వడం ఎఫ్.టి. రామారావు పొరపాటు అయి ఉండవచ్చు. నేను అంటున్నాను – నా పిజిమ్షన్ అది. ఆ గవర్నమెంటు ఒకవేళ పొరపాటు చేస్తే, మీరు సోపర్టివ్‌గా ఉండి అనాడు వారు తప్పు చేస్తే ఆ ఫూట్‌సెంప్స్‌లో మీరు ఎందుకు పోవాలి? ఇది చాలా విలువైనటువంటి గ్రానైట్. దురదృష్టవశాత్తూ, అదృష్టవశాత్తూ చీఫ్ మినిష్టర్‌గారి సన్ కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఎందుకు ఇన్ని గంటలు కూర్చుంటామని, ఇంత ప్రాధాన్యం ఉండవలసిన అవసరం లేదు. మేము చీఫ్ మినిష్టరుగారు బంధువుగాని, కొడుకులుగాని అప్లికేషన్స్ పెట్టుకోకూడదు, లైసెన్సు తెచ్చుకోకూడదు అని కాదు. దేగాట్ ఎవ్రీ రైట్ యాజ్ ఏ సిటిజన్ ఆఫ్ ఇండియా..... కాని ఫైల్ చూస్తే అంటే, రాకెట్ స్పీడ్‌తో పోయింది. డేట్స్ కూడా ఉన్నాయి. 5 డేస్‌లో ఇంకో డిపార్ట్‌మెంటుకు మూవ్ అయింది సమ్‌తింగ్ బియాండ్ ఇట్ ఏక్పెక్టెడ్ – ఇప్పుడు అన్‌డ్యూ ఇన్‌ఫ్లూయెన్సు – పెద్ద మాట అనను. దీన్ని హేజెన్ చేశారు With due respects to Shri P. Ramachandra Reddy garu, ఆయన నాకు బాగా తెలుసు ఇండిపెండెంటుగా ఉన్నారు అప్పుడు కూడా తెలుసు. విత్ డ్యూ రెస్పెక్ట్, నేను కొన్ని ప్రశ్నలు అడుగదలచుకున్నాను సమాధానం కావాలి? అధ్యక్షా, 500, 600 లెక్క ఇచ్చామన్నారు. ఐదు ఏళ్లకు ఇచ్చాము, ఇది ఫైనల్ కాదు అన్నారు నేను కూడా అప్లికేషన్, లేమాన్‌గా అడుగుతాను. మీరు ఏదో సమాధానం సరిగా చెప్పుతారని కాదు ప్రజలకు తెలియాలి నేను ఇప్పుడు అప్లికేషన్ పెడతాను. సరాసరి సెక్రటరీగారి దగ్గర పెట్టాలని ఇప్పుడు తెలిసింది ఫైనుంచి కిందకు పోయేటటువంటి అభిప్రాయం. అసలు కింది నుంచి పైకి పోవాలి ఇది ఫైనల్ కాదంటున్నారు. రాళ్లురప్పలు కాదు, పెద్ద విలువ కూడా లేదు కదా, ఒక 10 ఎకరాలు లీజ్ ఇప్పించండి? 600 కాదు, 6 వేలు ఇప్పిస్తాను; 60 వేలు ఇప్పిస్తాను Are you prepared to give it? Are you prepared to lease out?

Mr. Speaker:- It is a very important point. We must know its importance also.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎందుకంటే, మేము ఇది ఎందుకు ఓపికగా వింటున్నామంటే, యీ రాష్ట్రం యొక్క ఖనిజ సంపద చాలా విలువైనది; భారతదేశంలోనే చాలా విలువైనది. ఆంధ్రదేశం చాలా విలువ కలిగింది. వీటిని కొంతమంది ఉపయోగార్థం వేసుకోవడం మంచిది కాదు. మన అందరి అభివృద్ధి కోసం, పురోభివృద్ధి కోసం ఉపయోగపడాలి. మీరు, if you are not hasty - and if you are not guilty ఏమీ కాలేదు అంటే, విత్ ద్యూ రెస్పెక్ట్ టు అవర్ సీనియర్ మినిస్టర్ పి. రామచంద్రారెడ్డి, మేము అడుగుతున్నాము. మీరు ఇప్పటికైనా, కన్సల్ట్ చేసి కోట్ల రూపాయలు అంటున్నారు; ఆరు వేల కోట్లు అంటున్నారు; వీరారెడ్డిగారు 600 కోట్లు అన్నారు. మీరు కరెక్ట్ చేస్తే 60 కోట్లు అయినా ఈవెన్ దెన్ ఇట్ యీజ్ ఎ బిగ్ ఎమౌంట్. ఎన్నో కోట్ల రూపాయలు ఖనిజ సంపదకు సంబంధించినది. ఆర్డర్స్ 3, 4 నెలల్లో స్పీడ్ అప్ చేసి, ఒకే ఊరికి సంబంధించిన మూడు అప్లికేషన్లు, అన్‌ఫార్చ్యునేట్‌లీ, సి.ఎం. సన్‌గారు ఉన్నారు; కాబట్టి, మేము విజ్ఞప్తి చేస్తున్నాము. దురదృష్టవశాత్తూ ఇవన్నీ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. అందుకని, మీరు ఇప్పటికైనా విత్‌డ్రా చేస్తారా? I expect that he will be here and I know that he will be listening there. మా విజ్ఞప్తి ఏమిటంటే, ఏదో పొరుషం కొద్ది, గతంలో వారు చేశారు; మీరు ఇప్పుడు చేస్తున్నారు. తాలే ఫూట్ సెన్సెస్‌లో నడుస్తున్నారు - రోశయ్యగారు, సమరసింహారెడ్డిగారు అట్లా చెప్పే వారు కాదు; అవసరమైతే నీలబడతారు. ఆ రామారావుగారికి లైసెన్సు ఇచ్చారు; మేము 500 రూపాయలకు ఇచ్చాము అనే రీజనింగు నడువదు; ఇట్ యీజ్ నాట్ ఎ పాపర్ అర్గ్యుమెంటు? అప్పుడప్పుడు మీత్రులు అంటుంటారు. అర్గ్యుమెంటు చెప్పాలి; కాని లెగ్. అర్గ్యుమెంటు చెప్పకురా అని? నేను కూడా లా చదువుకున్నాను. ఇది రాష్ట్రానికి సంబంధించినది; మీ మనుషులే కారకులు; అందరిని కోరుతున్నాను. ఈవెన్ ఆఫ్టర్ ఆల్‌రీడీ తింగ్స్ వూడలు బయట అర్థం చేసుకుంటున్నారు. ఈనాడు అధ్యక్షా, 100 అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయి - ఎబౌట్ దిస్ పర్టిక్యులర్ ల్యాండు. హౌ కెను యు గివ్ ఇట్ టూ?..... మీ చేతిలో గవర్నమెంటు ఉన్నది కదాయని, రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారా ఇప్పుకోవచ్చని, ముఖ్యమంత్రి అని ఇప్పుకుంటారా అండి? వెన్ దేర్ ఆర్ పెండింగు అప్లికేషన్స్..... మీరు అంటున్నారు - ఇది రెవిన్యూ క్లియరెన్సు - మైనింగు క్లియరెన్సు లేదు. 70 అప్లికేషన్స్ ఇప్పుడు లాండులో వస్తాయి అండి.....

(ఇంటరప్షన్)

కాలమర్యాదగా ప్రవర్తిస్తున్నాము. మేము డెమాక్రాటిక్‌గా ఉండడానికి ప్రవర్తిస్తున్నాము. కేడెమాక్రాటిక్‌గా అంటే, మేము కూడా చేయగలుగుతాము. It is an easy thing -but I am asking that reason will prevail - బైపాస్‌చేసి నాలుగున్నర నెలల్లో

నలుగురికి 15 ఎకరాల చొప్పున ఇచ్చాము అంటున్నారు. ఏదో పంచాయతీ చేసినట్లుగా నాలుగు అప్లికేషన్స్ ఉన్నాయి, నలుగురికీ నాలుగు పదిహేనులు ఇచ్చాము అంటే కాదు. సమానత్వం ఉంటే 70 ప్లస్ 4 మొత్తం 74 అవుతాయి. తలా 70 సెంట్ల చొప్పున ఇస్తారా? నిజంగా ఈ క్వాలిటీలో 2.00 మ.
వారికి ఇంట్రెస్ట్ ఉంటే అట్లా చేస్తారా ఏమీ లేకపోతే? ప్లాడ్ చేస్తున్నారని కాదు. ఫ్లైలు పెనుక వచ్చిన బ్యాక్‌గ్రౌండ్ ఉంది. వేల్యుబుల్ ప్రాపర్టీ కనుక అందరికీ ఇంత ఆందోళన కలిగింది. మేము అడుగుతున్నాము. ఫ్లైల్స్ క్లియర్ చేసింది రామచంద్రారెడ్డిగారు. జూన్లో వచ్చింది, అప్పుడే క్లియర్ చేశామన్నారు. హవుస్ సెషన్‌లో ఉండగా, కనీసం మాకు చెప్పవచ్చు కదా? జీ.వో. ఎందుకు ఇష్యూ చెయ్యాలి? ఇంత హర్రీ ఏమిటి? నేను ముఖ్యమంత్రిగారిని కూడా అడుగుతున్నాను. ప్రజలకు అర్థం కావాలని మీ ద్వారా అడుగుతున్నాను. వారికి ఎంతవరకూ అర్థం అయిందో నాకు తెలియదు. ప్రాపర్‌గా ముఖ్యమంత్రి గారు ఉండి, కన్విన్స్ అయి, విత్‌డ్రా చేసుకుంటే, క్యాన్సిల్ చేసుకుంటే బాగుంటుంది. అందరిదీ కాకపోయినా, తన కొడుకు కూడా ఇన్‌వాల్వ్ అయి వున్నాడు కనుక..... వారి కుమారుడు పెట్టుకోరాదనేది మా అభిప్రాయం కాదు. ఇది చాలా బ్రహ్మాండమైన గ్రానైట్ అంటున్నారు. చాలా విలువైనది. ఖమ్మం జిల్లాలో ఉన్న రకం కాదు. చాలా విలువైన దంటున్నారు. గెలాక్సీ గ్రానైట్. అకేషనల్‌గా డిపాజిట్, ఇంక ఏ పిలేజ్‌లో కూడా లేదని. కనుక ఇది అన్‌డ్యూ ఇన్‌ఫ్లూయెన్స్ ద్వారా, ఇతర అప్లికేషన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్ ఉన్నా, వారికి లేని న్యాయం, ఈ నలుగురికీ ఇవ్వడంలో అర్థమేమిటి? వారి ప్రభుత్వం కనుక, అధికారం ఉంది కనుక ఈ విధంగా చెయ్యడం వాస్తవంగా మంచిది కాదు. మాసే వారికి ప్రతి ఒక్కరికీ అపార్థం కలుగచేసే విధంగా ఉంటుంది. కాబట్టి to clear the doubts – I request the Hon'ble Minister to approach the Hon'ble Chief Minister – and I am advising the Hon'ble Chief Minister to withdraw and cancel it on the spot.

Sri P. Ramachandra Reddy:- Sir, that aspect I have already dealt and it is left to the parties Sir. Secondly, in addition to Rs. 500/- which will go to the Revenue Head, the lease amount, there will be Rs. 500 fixed rate in minor head of account and 37% of the Cess on that – that is the ultimate rate Sir. Secondly, Sir, with the Government, there was no application. Mr. P. Nageswara Rao might be mentioning about the application pending in the Mining Directorate – it may be I cannot neither dispute – nor accept. Secondly I am not apologetic. I am always humble Sir, because I became a Minister. If I could have been an ordinary Legislator, I need not be. I always say, that, you have got a right to ask. I have to submit you my reply. I say "Submit" – but not the answer. Therefore in such a humble way, I told you Sir, that at the time of disposals of files, neither I suspected – they are, any common people nor, except knowing the fact that one of the applicants is son of a Chief Minister, because it is endorsed. I was not aware of it. When the matter has come for discussion, one Hon'ble Legislator asked my "My daughter also

one of them" which is absolutely nothing to do with Mr. Janardhan Reddy, Hon'ble Chief Minister. Please believe the people - and we will certainly take your guidance. I never thought that such importance will be given. Obviously Sir, I repeatedly said "Importance has come - because of the Chief Minister". నాగేశ్వరరావుగారు చక్కగా చెప్పారు. నిజమే. మా కొడుకులు అన్‌డ్యూ ఇన్‌ఫ్లుయెన్స్ చేసి సంపాదించవచ్చు కానీ తమ వృత్తులు చేసుకునే అధికారం ఉంది. మేము కూడా అంగీకరిస్తున్నాము. ఇంకా చర్చ బదులు.... ఒకటి మాత్రం చెబుతాను. ఇవి రొటీన్ జి.ఓ.లు. అసెంబ్లీ జరుగుతుండగా, చేయవచ్చా, లేదా అనేది స్క్రీనింగ్ కాలేదు. డిపార్ట్‌మెంట్స్‌లో జరుగుతూనే ఉంటాయి. నేను ఆర్డర్ వేసింది బుల్లెట్‌లో అప్పుడు అసెంబ్లీలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆయన ఎప్పుడు ఆర్డర్ వేసిన జి.ఓ. వచ్చింది 27.8.91న.

శ్రీ పి. రామచంద్రారెడ్డి.– 10 7.1991న ఆర్డర్ వేసినట్లు చెప్పాను. జి.ఓ. మొన్ననే ఇష్యూ అయింది. రాకెట్ స్పీడ్ అన్నారు కానీ అది ఇందులో కనిపించలేదు చాలా టైం తీసుకున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, 27.8.91 అని ఉంది చూడండి నేను పెద్ద అర్గ్యుమెంట్‌లోకి పోను. అంత శక్తి కూడా లేదు ఈ విషయానికి సంబంధించి చాలా కుంభకోణాలు జరిగాయనే, కావాలని దీనిని ప్రభుత్వ ఖజానాకు చేటు చ్చి రాకుండా, కొంచెం వ్యక్తులకు లాభం కలుగచెయ్యడానికి తీసుకున్న చర్య అనే చాలామంది చెప్పారు. అదే ఎకంగా ప్రభుత్వం తరఫున గౌరవ మంత్రిగారు – రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ ఇందులో కుట్ర ఏమీ లేదని అన్నారు. కేవలం నాలుగు అప్లికేషన్స్ వచ్చాయన్నారు. 27.9.89 నుంచి ఇప్పటి వరకూ ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? కలెక్టరుగారు ఈ భూమి సీలింగ్‌కు మించిన భూమి, ఇది ఏ రకంగానూ పేదవారికి సేద్యానికి ఇవ్వడానికి పనికిరాదు కనుక రాలు ఉన్నాయి కనుక ఎవరయినా దరఖాస్తు చేసుకుంటే మైనింగ్‌కు లీజుకు ఇవ్వడం మంచిదని ప్రభుత్వానికి వాగినట్లుగా చెప్పారు. తరువాత రామారావు అనే వ్యక్తికి లీజుకు ఇవ్వడం, ఆయన సబ్ లీజుకు మరొకరికి ఇవ్వడం జరిగింది. ఆ విషయాలలోకి పోను. ఇన్ని క్వారిఫికేషన్స్ తీసుకున్న ప్రభుత్వం, దానిలో గనులున్నాయని తెలిసిన తరువాత, అవెంత వేల్యుబుల్ అనేది తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాలి. ఈ రాష్ట్రంలో ఇంత విలువైన ఖనిజ సంపద ఉంది. దీనిని బయటకు తేవడం ద్వారా, మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు తోడ్పడాలని గతంలో కూడా చాలా సార్లు ప్రతిపక్షాలవారం ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇంత విలువైన ఖనిజ సంపద గురించి కలెక్టరు వాగిన తరువాత, ఏ రకమైన బాధ్యతా లేకుండా, బాధ్యతారహితంగా ఎవో రాళ్లు ఉన్నాయనే పద్ధతిలో వ్యవహరించామని చెప్పడంలో ఏ రకంగా సబబు ఉని ప్రశ్నిస్తున్నాను. ఖనిజ సంపదకు సంబంధించి కలెక్టరు వాగిన తరువాత దాని విలువ ఏ రకంగా ఉంటుందనేది తెలుసుకోవాలనే బాధ్యత లేకుండా, కాగితాల మీద సంతకాలు పెట్టడంవల్ల ప్రభుత్వ నిజాయితీని, శంకించవలసిన అవసరం ఉందా లేదా? గౌరవ సభ్యులందరూ కూడా

ఆలోచించాలని మనవి చేస్తున్నాను. నేను శాసన సభ్యుడిని అయ్యి 7 సంవత్సరాలు 2.10 ఇప్పటికి. నేను ఒక ఫైలు ముఖ్యమంత్రిగారికి పంపించాను. ఆ ఫైలు డిస్పోజల్ కావడానికిమ. రెండు సంవత్సరాల 11 నెలల 29 రోజులు పట్టింది. నేను సాధారణంగా సిరూపిస్తాను. ఆ ఫైలు వెంటనేను పడితే 2 సంవత్సరాలు 11 నెలల 29 రోజులయింది.

శ్రీ కె. బాపిరాజు:– ఆ ప్రభుత్వంలో....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఈ ప్రభుత్వంలో, ఈ ప్రభుత్వంలోనే. నేను చెబుతా నండి. వారి హయాములో మేము పెట్టుకున్నాము. కొద్ది టైం గడిచింది. మీ హయాములో ఇంత టైం పట్టింది.

మిస్టర్ స్పీకర్:– పా వాంట్స్ టు సే ఇద్దరున్నారని.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– బాపిరాజుగారు చాలా చక్కని పాయింట్ పట్టుకున్నారు. ఆల్లోచించవచ్చు. వారి హయాములో పెట్టుకున్నాము. ప్రాసెస్ అయింది మీ హయాములో. అందుకని చెబుతున్నాను. ఇంతత్వరగా మూడు నెలలలో ఈ ఫైలు డిస్పోజల్ అయి వచ్చిందీ అంటే ప్రభుత్వ నిజాయితీని నేను శంకిస్తున్నాను. నాకున్న అవగాహనలో 100 దరఖాస్తులు అంతకు పూర్వం మైనింగు ఇవ్వాలని వ్రాసినప్పటికీ, మైనింగు ఇవ్వాలని అప్లికేషను పెట్టు కున్నప్పటికీ మొట్టమొదటిగా రామారావుగారన్నతనికి ఇచ్చారు. వాళ్ల దగ్గర అప్లికేషన్లు పెండింగులో ఉన్నాయా, లేదా అని ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? 27.9.89 నుంచీ 27.8.91 వరకూ ఉన్న మొత్తం అప్లికేషన్ల సంఖ్య ఎంత? అది చెప్పలేదు. ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో ఇస్తూ రావాలి. అన్ని ఫార్మాలిటీస్ పదిలిపెట్టి చెప్పారు. ఇంకో విషయం ఏమంటే సీలింగుపై పెట్టిన భూమి ఏ వ్యక్తి ఇంత విలువ ఉందీ అనుకుంటే తిరిగి దానిని తీసుకోవడానికి హైకోర్టుకు పోయి పర్మిషన్ పొందవచ్చు. ఆ భూస్వామికి విలువయిన రాయి ఉందని తెలియదు. ఒకవేళ తెలిస్తే కోర్టుకు పోతాడేమోనని ముందుకు ముందే ఊహించి ఒక జి.ఓ తయారు చేసారు. ఆయన అడిగితే భూమి ఇవ్వడానికి వీలు లేదని డబ్బులు మాత్రమే ఇప్పించడానికి ఈనాడు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు మాత్రమె డబ్బులు పొందడానికి అర్హుడు అన్నటువంటి జి.ఓ.ను ముందుకు ముందే ఎందుకు ఆలోచించారు? జి.ఓ లో ఆ రకమైన పద్ధతి ఉన్నదా, లేదా? ఎందుకూ అన్నది మంత్రిగారు చెప్పాలి. నేను కోరేదల్లా ఒక్కటే ఇంతకన్నా అదనపు ఆర్గ్యుమెంటులోకి పోను. ప్రధానంగా దీనిలో ముఖ్యమంత్రిగారి కొడుకయినా ఎవరయినా కానీ ఆయన అప్లికేషను పెట్టుకోవడం, వ్యాపారం చేసుకోవడం నేరం, తప్పు అనను. ముఖ్యమంత్రిగారి కొడుకు ఉండడంవల్ల వచ్చింది అనను. ఇంత విలువయిన ల్యాండ్, కోట్లాది విలువ చేసే ల్యాండ్ ఆర్నువేల కోట్లు కావచ్చు 600 కోట్లు కావచ్చు కాకపోనూవచ్చు ఆ వివరాలలోకి పోను కానీ దీనిలో అనుమతించడానికి చాలా ఉన్నాయి. అందరూ ఆర్గ్యుమెంటు చెప్పారు కాబట్టి వారి ఆర్గ్యుమెంటులోకి పోను. తప్పని సరిగా ప్రభుత్వం దీనిని రద్దు చేయాలి పబ్లిక్ ఆక్షన్ భూగర్భ గనుల శాఖ ద్వారా పెట్టాలనే, ఆ వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ కట్టాలనే ఈ ప్రాసెస్ అంతా జరిగిన క్రమంలో అటు టి డి.పి కానీ, ఇటు ఈ ప్రభుత్వం

కానీ తప్పును పరిశీలించడానికి కమిటీ వేయాలని ముందు ఇది రద్దు కావాలనే కోరుతున్నాను

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– వారు చెప్పింది నేను చాలా శ్రద్ధగా విన్నాను. స్పీడ్ డిస్పోజల్ అంటే జూలైలో నేను ఆర్డరు వేసాను. 10.7.91 ఫైలు వచ్చింది. జీ.ఓ 27.8 91న ఇస్యూ అయింది నా డిపార్టుమెంటు వరకూ – నా క్రింద కార్పొరేషన్స్ కూడా ఉన్నాయి. వాళ్ళ స్టాట్యూటరీ కార్పొరేషన్స్ డే టు డే ఇంటర్‌ఫియర్ కాను కానీ ప్రజా ప్రతినిధులు ఏవయితే రిప్రజెంటు చేస్తారో నేను ఒక సిస్టం ఇంట్రడ్యూస్ చేసాను డైరెక్టుగా వాళ్ళను పిలిచి వాళ్ళ చేతికే ఇవ్వడం, దానికి సమాధానం శాసన సభ్యులకు వ్రాయడం దీనికి తగిన చర్య ఏమి జరిగిందీ అన్నది ఒక సిస్టం ఇంట్రడ్యూస్ చేసాను అది సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. నేను శాసన సభ్యులను కలిసినప్పుడు కూడా చెబుతాను ఇట్లా చాలా డిపార్టుమెంటులలో మార్పులు తెచ్చాము. స్పీడ్ కావాలన్న ఉద్దేశ్యంతో ఈ ఫైలు వ్రాసినట్లు చెబుతున్నారు ఇంత స్పీడుగా కావాలనీ, ఇందులో ఇంటరెస్టు అన్న ఉద్దేశ్యంతో చేయలేదు సస్పెన్షన్‌కు అవకాశం ఉందీ అన్నారు అనుమానం అక్కరలేదు ల్యాండ్ రిఫారమ్స్ క్లియరెన్సు తప్ప తక్కిన పొల్యూజరల్ చూసే అవసరం దీనిలో లేదు టోటల్ అప్లికేషన్స్ ఎన్ని ఉన్నాయని అన్నారు? అవి డైరెక్టర్ దగ్గర ఉండవచ్చు గవర్నమెంటులో మాత్రం 4 ఉన్నాయి. చాలా అప్లికేషన్సు ఉంటే నేను ఈ విధమయిన ఆర్డరు బహుశా వేయకపోదును అది ప్రాసెస్ చేయమన్నాను.

శ్రీ వి నాగేశ్వరరావు.– మాకు ఇక్కడ పెడితే వచ్చేస్తుందని తెలియదు మాకు రెవిన్యూ డిపార్టుమెంటులో పెడితే వచ్చేస్తుందని మాకు ఇస్తారనీ తెలియదు. వుయ్ యార్ ఇనోసెంట్. రేపయినా సరే

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి – ఎవరయినా శాసన సభ్యులు లెటరు ఇచ్చినట్లయితే నేను సెక్రటేరియట్‌కు, ఇన్‌వర్డ్, డౌట్‌వర్డ్‌కు పోయే పని చేయకుండా నా డిపార్టుమెంటు కనుక నేను వాళ్ళనే పిలిచి చేస్తాను. ప్రతి డిపార్టుమెంటుకూ ఒక ఫైలు చేసి ఎండార్స్‌మెంటు వేసి డైరెక్టుగా ఇస్తాను. వుయ్ ఎక్స్‌పెక్ట్ ది మ్యాటర్. కాంపెన్సేషన్ విషయం వెంకటేశ్వర రావుగారికి తెలుసనుకుంటాను. కొద్దిగా శ్రద్ధతో వినండి. మనం ల్యాండ్ రిఫారమ్స్ చట్టం చేసిన తరువాత ల్యాండ్ అసైన్‌మెంట్ చేసి పేదవాళ్ళకు ఇచ్చిన తరువాత కొన్ని చోట్ల రిజంప్షన్ అఫ్ ల్యాండ్ మేజర్ సర్‌ప్లస్ ఇచ్చేటప్పుడు మనం సరెండర్ చేసిన ల్యాండ్‌ను తిరిగి ఇవ్వవలసి వచ్చింది. ఆ విధంగా ఇచ్చేవరకు అప్పుడున్న గవర్నమెంటు ఒక నిర్ణయం తీసుకుని ఎప్పుడయినా ఒక భూమి రిటర్న్ చేయవలసి వస్తే కాంపెన్సేషన్ ఇవ్వాలి కానీ పేద రైతుకు ఇచ్చిన భూమిని తిరిగి తీసుకుని మళ్ళీ భూమి యజమానికి ఇవ్వకుండా అని ఆర్డర్ ఇదివరకే ఉంది. నేను కొత్తగా చేసింది ఏమీ లేదు. ఆ ఆర్డరు రిఫరెన్సులో ప్రకారం చేశాము. లిటిగేషన్ ఏమీ ఈ భూమి విషయం పెండింగులో లేదు. అతను 1982 లో సరెండర్

చేసాడు. 1991లో ఉన్నాము. కేసవుతుందన్న అప్రిహెన్షన్ నాకు తోచింది. ఇటువంటి చట్టంలో ఉన్నది సవరణ చేసాము. ఈరోజు ఎవరయినా సర్‌ప్లస్ ల్యాండ్‌ని కావాలని రిప్రిజెంట్ చేస్తే ఆ భూమి అతనికి తిరిగి ఇవ్వవలసిన అవసరం లేదు. కాంపెన్సేషన్ ఇస్తే సరిపోతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు సభూధానాలు చెప్పడంలో చాలా సమర్థులు. కానీ చాలా సిరియస్ విషయం. వారు చాలా విషయాలు చెప్పారు. వారు చెప్పిన వాటిలో ముఖ్యంగా వాటి మీద క్లారిఫికేషన్ అడిగే హక్కు మాకు ఉంటుంది. ఏ మేరకు ఇస్తారన్నది మీరుమ్మాసి అడగమంటే అడుగుతాము. వద్దంటే ముందే అడగడం. వారు ఒకటి స్పెసిఫిక్‌గా చెప్పారు. నేను ఎన్నడూ మంత్రి కాలేదు – ఎందుకంటే ముఖ్యమంత్రులకూ నాకూ పడకపోయేది అన్నారు. ఈ ముఖ్యమంత్రి బాగున్నారు కాబట్టి వారు మంత్రి అయ్యారన్న భావన నాకు కలిగింది. దీనిలో క్లారిఫికేషన్ ఇస్తే అడుగుతాము. లేకపోతే లేదు.

మిస్టర్ స్పీకర్:– నో క్లారిఫికేషన్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నో క్లారిఫికేషన్. థాంక్యూ. మంత్రిగారు భీష్మాచార్యులంతటివారని, నేను అయనకు కాంప్లిమెంటు ఇవ్వదలచుకున్నాను. అనాడు హైలులో సంతకం చేసేటప్పుడు ద్రౌపది వస్త్రాపహరణం జరుగుతుంటే భీష్మాచార్యుల వారు నిస్సహాయత వ్యక్తపరచినట్లు వ్యక్తపరచవచ్చు గాక. కానీ ఆనాడు భీష్మాచారుల వారిలో ఎప్పుడో ఒకసారి రియలైజేషన్ వచ్చింది.

(నవ్వులు)

ఈనాడు వారు ఇక్కడ రియలైజ అయ్యారన్న పాయింట్ వచ్చింది. అతి చాకచక్యంగా 30 సంవత్సరాలు ప్యాక్టీసు చేసామంటున్నారు. మీరు దీనిలో చూడండి. సీలింగు యాక్ట్‌లో ఇది ఏవిధంగా ఉందీ అంటే – పోయిన ప్రభుత్వంలో ఎన్.టి. రామారావుగారు ఒకటి ఇచ్చారు. గోల్డ్ మచ్చలు ఉంటే బ్లాక్ గ్రానైటు అంటారని ముద్దుకృష్ణమనాయుడుగారు చెప్పారు మెకనాస్ గోల్డ్ అని ఒక పిక్చరుంది. దాని మాదిరి వీళ్ళు పరుగెత్తుతున్నారు. కంట్రాక్టరు అట్లా పరుగెత్తుతుంటే మనం నిస్సహాయులుగా ఉండడానికి వీలు లేదని ఫస్ట్ వారు పరుగెత్తారు. దాని తరువాత మీరు పరుగెడుతున్నారు. చెన్నారెడ్డిగారూ తరువాత జనార్ధనరెడ్డిగారూ, పరుగెడుతుంటే మీరు మాత్రం పరుగెట్టవద్దని రామచంద్రారెడ్డిగారికి మనవి చేస్తున్నాను.

– – –

మిస్టర్ స్పీకర్:– మీరు పరుగెత్తకుండా ఉంటే పోయె

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అందుకని నేను చెబుతున్నాను ఒక క్లారిఫికేషన్ కావాలి. ఈ పరుగులెత్తకుండా ఉండడానికి Let us cancel. However, according to the Section 14(6)(1) of the Act, the Government

may lease out any land vested in the Government for such purposes on such terms and conditions as may be specified by them. చాలా చక్కగా ఉంది. దీనిని బ్రహ్మాండంగా ఉపయోగించుకుందామని రామచంద్రా రెడ్డిగారు ఉపయోగించుకున్నారు. ఇది డబల్ఎడ్జ్డ్ షార్ప్ వెపన్. ఈ క్లాజులో రామచంద్రా రెడ్డిగారు ఇప్పుడు అన్నారు. మేము ఏమీ లేదు చాలా క్లియర్గా చేస్తున్నామని. అల్టర్నేట్ ప్రపోజల్ యాక్సెప్టెడ్. 1461 క్రింద ఈ అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టంలో మీరు క్లియరెన్సు ఇవ్వండి. మైనింగు డిపార్టుమెంటుకు భూమిని అప్పచెప్పండి. ఏ కలక్టర్ అనా, ఏ ఐ.ఏ.ఎస్. ఆఫీసరయినా నేరుగా క్లియరెన్సు తీసుకుని, సీలింగు పరిమిషన్ తీసుకుని మైనింగు డిపార్టుమెంటును కాదని లైసెన్సు ఇచ్చే విధంగా రిపోర్టు ఇస్తే ఆ అధికారిని సస్పెండు చేయాలి. అసలు ఏ స్కూలు పిల్లవాడిని అడిగినా చెబుతాడు. గ్రామ పంచాయతీ చెట్టుక్రింద పంచాయతీ జరిపే పంచాయతీ సభ్యులను అడిగినా చెబుతారు. మీ ప్రొవిజన్ ఆసరాగా మీరు కాన్సిల్ చేయండి.

Mr. Speaker:- What you said is also a double - edged sharp weapon. This is because both of you are advocates.

(Laughter)

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– రామచంద్రారెడ్డిగారు క్లియర్గా చెబుతున్నారు. దీనికి మేము కేవలం సీలింగు క్లియరెన్సు ఇచ్చామన్నారు. మీరు క్లియరెన్సు ఇచ్చి మైనింగు డిపార్టుమెంటుకు హ్యాండోవర్ చేయండి. నాలుగు పేర్లను డిలీట్ చేయండి. ఆ నలుగురికి కాంపిమెంటు ఇవ్వండి అయ్యా మీరు చెప్పినందుకు బ్రహ్మాండమయిన బంగారు గనులను బయటకు తీసినందుకు మేము క్లియరెన్సు ఇస్తున్నాము. కాబట్టి కాంపిమెంటుగా మీరు వాళ్ల పేర్లను పెట్టండి. కానీ అధికారాలు కట్టబెట్టే అధికారం మనకు లేదని మనవి చేస్తున్నాను. లీక్షకు ఇస్తే రు. 600 పే చేస్తారట. మైనింగులో కావలసినన్ని ఫార్మాలిటీస్ ఉంటాయి. జి.ఓ. ఇస్యూ చేసారు. లేజుకు ఇచ్చారు. స్పష్టంగా ఫర్ మైనింగ్ అని క్లియర్ కట్గా ఉంది. మైనింగు డిపార్టుమెంటు వాళ్ల జ్యూరిస్డిక్షన్ మీరు తీసుకోవలసిన సీలింగు చట్టంలో అప్పుడు పి.వి. నరసింహారావుగారు అధికారం ఇవ్వలేదు దానిని సీలింగు చట్టంలో ఏ పర్పస్కయినా ఇవ్వవచ్చు కానీ మీకు లిమిట్ ఉంది అంతే. మైనింగు పర్పస్కు ఇస్తామన్న అధికారం కానీ, పర్టిక్యులర్ వ్యక్తులకు ఇచ్చే అధికారం కానే లేదని స్పష్టంగా ఉంది ఆ అధికారాలను దీనిలో ఆసరాగా తీసుకుని రిపోర్టులు ఇస్తే ఆ అధికారులను ముందుకు తీసుకురండి. వాళ్లందర్ని సస్పెండ్ చేయండి. కొత్త ఆఫీసర్లను వేయండి. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు చాలామంది ఉన్నారు. మంత్రిగారన్న మాటను కేవలం మీరు సీలింగు నుంచే క్లియరెన్సు ఇచ్చి మైనింగుకు ఇవ్వండి. ఈ నాలుగు పేర్లను మీరు డిలీట్ చేస్తారా అని మిమ్ములను అడుగుతున్నాను. మైనింగ్ డిపార్టుమెంటులో ఆల్రడీ లిస్టు ఉన్నది. ఆ లిస్టులో ప్రయారిటీని వారు కాంట్రావీస్ చేసినట్లు అవుతుంది. If you yourself accord permission ఆ లిస్టులో దీనికి చేయాలని

మనవి చేస్తున్నాను. అది ఏమి దురదృష్టమో ఏమో మన ప్రక్క రాష్ట్రమయిన కర్నాటక ముఖ్యమంత్రిగారు కూడా ఈ గ్యాన్సెట్ ఊబిలోనే మునిగిపోయారు.

(నవ్వులు)

ఇక్కడ కూడా ఈ మంత్రిగారు ఇదే ఊబిలో మునిగిపోయారు. తమరే కాపాడాలి. ఇంత నగ్నంగా, అపహాస్యంగా ప్రజలు దీనిని ఆలోచించకుండా వుండాలి. అందుచేత దీనిని వెంటనే కాన్సిల్ చేయాలి. తరువాత మైనింగ్ డిపార్ట్‌మెంట్‌ను ముఖ్యమంత్రిగారి కొడుకుకు యివ్వండి. రామచంద్రారెడ్డిగారి కూతురుకు యివ్వండి. మాకు ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, మీత్రులు విద్యాసాగరరావుగారు ప్రొవిజన్ ఆఫ్ లా చదివి వినిపించారు. అది సి.పి.సి. సెక్షన్ 151లో ఇన్‌హారెంట్ పవర్స్ వుంటాయో అది జనరల్ క్లాజ్. దీని క్రింద ఇది వాడుకోబడ్డది. మేము మొదటిసారి యివ్వలేదు, గతంలో 1989వ సంవత్సరంలోనే ఇచ్చినారు. నేను కాపీ చేసినాను అంతే. గతంలో ఇచ్చినది రిపీట్ చేసినాను అంతే కానీ నేను క్రియేటర్‌ను కాను, అసలు క్రెటర్‌ను కాను.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఎవరు ఇచ్చినా కూడా తప్పు తప్పే గదా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఫస్ట్ టైమ్ నేను లీజ్ మీద ఇవ్వలేదు. ఒక మార్గం చూపించారు. దానిప్రెన నేను నడిచాను కానీ నా అంతట నేను నడవలేదు.

(అంతరాయం)

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు గత ప్రభుత్వాన్ని మరచిపోవాలి. మరల వారు ఇక్కడకు రావాలని ఇంత త్వరగా ఎందుకు ఆలోచిస్తున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను నిజాయితీతో చెబుతున్నాను నా కాన్‌సెప్ట్ ఏమి వున్నదో అది వ్యాసాను. దీనిలో ఇన్ని కాంప్లికేషన్స్ వున్నాయని నా మైండ్‌లో లేదు. కాంప్లికేషన్ ఎందుకు అయిందంటే ముఖ్యమంత్రిగారి కొడుకు పేరు వున్నది కాబట్టి అయింది గదా? లేకుంటే రొటీన్‌లో వెళ్లిపోయేది. వారిని శాసనం చేయమనండి ఈ శాసన సభలో వున్న ఏ మంత్రి పిల్లవాడు కూడా ఏ వృత్తి చేయవద్దని చెబితే నేను ఏకీభవిస్తాను. అలా అన్నా చేయండి

(ఇంటరప్షన్)

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారి కొడుకే – తరువాత మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్‌లో ఒకవేళ అతను లీజ్ అవుట్ చేసుకుంటే నేను అభినందిస్తాను మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. సీలింగ్ పరిధిలో సి.పి.సి సెక్షన్ 151

ప్రొవిజన్ చూసి వారు చాకచక్యంగా చెబుతున్నారు. ల్యాండ్ తూ మైనింగ్ డిపార్ట్‌మెంట్ అనే పద్ధతి పెడితే వాళ్లు వాళ్ల సంగతి చూసుకుంటారు. వారే ఈ నలుగురి పేర్లమీద లేఖకు ఇచ్చే అధికారం ఏ విధంగా సంక్రమించింది? ఇది మిస్‌యూజ్ చేసే అధికారం వారికి ఎక్కడి నుంచి వచ్చింది?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, 84 ఎకరాలు మైనింగ్ డిపార్ట్‌మెంట్ మొత్తం కూడా మాకు రిలీజ్ చేయమని మొదట లెటర్ వ్రాస్తే బాగుండేది. 25 ఎకరాలకే వ్రాసారు. అది కూడా రామారావుగారు అప్లికేషన్ పంపిన తరువాత. అలా అయి వుంటే వారి ఆర్గ్యుమెంట్ కరెక్ట్‌గా వుండేది. అలా చేయలేదు. ఒక ఆయన దరఖాస్తు ఇస్తే 25 ఎకరాల వరకు క్లియర్ చేశారు. ఇంకో ముగ్గురు దరఖాస్తులు ఇస్తే 60 ఎకరాలు క్లియర్ చేశారు. దీనిలో డిఫరెన్స్ ఏమి వున్నది. వారు అడిగినది సమంజసంగా ఎప్పుడు వుండేదంటే టోటల్ ల్యాండ్ మాకు కావాలి, దీనిని మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చి వేయండి అంటే సమంజసంగా వుండేది.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు.– ఆ మైనింగ్ డిపార్ట్‌మెంట్ పొరపాటు చేసింది. వారు సంతకం పెట్టినప్పుడు పొరపాటు జరిగింది. ఇప్పుడు కరెక్ట్ చేయండి. తమరు భీష్మాచార్యుల వంటివారు. వాళ్లందరిని నేను కౌరవులు అనడం లేదు. తమరు భీష్మాచార్యులు నమస్కారం పెడతాను

మిస్టర్ స్పీకర్:– వాళ్లు కౌరవులు అయితే మొత్తం శాసనసభ్యులు అవుతారు. ఒక్కడే భీష్మాచార్యులు వుంటారు. కౌరవులు చాలా మంది వుంటారు. మంత్రిగారు ఇచ్చేందుకు సిద్ధంగా వున్నానని ఇప్పుడే చెప్పారు.

(అంతరాయం)

శ్రీ పి రామచంద్రారెడ్డి.– విద్యాధరరావు చెప్పిన సలహా నా పర్‌వ్యూలో వున్నది కాదు. మేము ఒక ఆర్డరు వేసాము చిత్తశుద్ధితో వేశానని రిపీట్ చేయడం, రీరీట్ చేయడం తప్ప అంతకన్నా ఏమీ లేదు

శ్రీ సివాచ్ విద్యాసాగరరావు – వారు చెప్పిన దానితో తమరు సాటిస్ఫై అయితే నేను కూర్చుంటాను. సీలింగ్‌లో వున్న ఈ 14 (6) (1) ప్రొవిజన్ ప్రకారంగా You can release the land to the Mining Department and to that extent you are entitled to give permission మరి నలుగురు మెంబర్లకు డైరెక్ట్‌గా వారే పర్మిషన్ ఇవ్వడం మంచిది కాదు అన్నప్పుడు మైనింగ్ డిపార్ట్‌మెంట్ చెప్పలేదన్నారు కాబట్టి కరెక్ట్ చేసి కాన్సిల్ చేయడంలో తప్పు ఏమీ లేదు.

Sri P. Ramachandra Reddy:- Whatever procedure is adopted in the earlier leases, we have adopted.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– వొరపాటు జరిగిందని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. మ్యానింగ్ వాళ్ళు వ్యాసేది వుండెనని అంటున్నారు.

Mr. Speaker:– He has not accepted the mistake. Whatever has happened earlier.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– రామచంద్రారెడ్డిగారికి ఎన్నో సంవత్సరాల ఎక్స్ పీరియెన్స్ వున్నది. వారు ఈ విధంగా.....

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– దయచేసి నన్ను వొగడవద్దు. నేను బ్రబుల్‌లో పడతాను.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– మంత్రి కావడమే వొరపాటు అయింది దయచేసి మ్యానింగ్ డిపార్ట్‌మెంట్‌లో కరెక్ట్ చేసి ఈ ల్యాండ్‌ను లీజ్ అవుట్ చేయాలి. మ్యానింగ్ లీజ్ యివ్వాలి.

శ్రీ కె. విద్యాధరరావు:– రామారావు విషయంలో ఏ పాలసీని ఫాలో అయ్యారో అదే పాలసీని ఫాలో అయ్యామని మంత్రిగారు చెప్పారు. ఇందాకే విద్యాసాగరరావు అడిగిన ప్రశ్నకు మ్యానింగ్ డిపార్ట్‌మెంట్ 25 ఎకరాలకు అడిగారు కాబట్టి అప్పుడు 25 ఎకరాలకు ఇచ్చారు. మిగతాది లీజ్ అవుట్ చేశామని అన్నారు. తరువాత గతంలో ఆ విధంగా ఫాలో అయ్యారు కాబట్టి ఇప్పుడు అదే ఫాలో అయ్యామన్నారు. మరి మ్యానింగ్ డిపార్ట్‌మెంట్ అడిగాకే వారు యివ్వవచ్చు. అంతవరకు వారికి ఇచ్చే హక్కు లేదు. అందుకని ఆ జి.ఓ.ను విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– ఈ సరెండర్ అయిన భూములలో సింగరేణి కాలరీస్‌వి కూడా వున్నాయి. సింగరేణి కాలరీస్‌వి వున్నప్పుడు ప్రయివేట్ వ్యక్తులకు ఎలా ఇస్తారు? కాబట్టి దయచేసి ఆ పేర్లు డిలిట్ చేసి మరల మ్యానింగ్ కార్పొరేషన్‌లో సీరియల్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసి ఆ విధంగా కాంట్రాక్ట్ యివ్వడానికి ఫస్ట్ కమ్ ఫస్ట్ అనే బేసిస్‌లో యివ్వడానికి సిద్ధంగా వున్నారా?

Sri P. Ramachandra Reddy:– Thank you very much for the suggestion. I regret that it is not acceptable.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– ఇంతకు ముందు రామారావుగారు అప్లికేషన్ పెట్టుకున్నారు అన్నప్పుడు అదే ప్రొసీజర్ ప్రకారంగా ఇచ్చామని అన్నారు. అప్పుడు మ్యానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి కూడా వచ్చిందా, లేదా? మ్యానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చినప్పుడు అక్కడ పెండింగ్ అప్లికేషన్ ఇదే పర్‌పస్‌కోసం వున్నప్పుడు డీవియేట్ చేయడం

సోం డైరెక్ట్ గవర్నమెంట్‌కు పెట్టారు ఒకవేళ అదే పరపస్ అయినప్పుడు సీనియారిటీ ప్రకారంగా ఇస్తారా?

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- మిత్రులు నేను సమాధానం చెప్పినప్పుడు సభలో లేరు కూర్చుంటాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- వున్నాను సార్.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- రామారావు కేసు అప్పుడు ఈ ల్యాండ్ అగ్రికల్చర్‌కు పనికి రాదు. ఇండస్ట్రీ కొరకు పనికి రాదు అని జనరల్ లెటర్ కలెక్టర్‌గారు గవర్నమెంట్‌కు రాసారు మరల దీని విషయం ప్రత్యేకంగా జడగవలసిన అవసరం లేదు ఇది రిపిటేషన్

శ్రీ ఎం వెంకటేశ్వరరావు:- రామారావు అప్లికేషన్ మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చిందా, లేదా?

శ్రీ పి రామచంద్రారెడ్డి - ఇది రిపిటేషన్. గవర్నర్ ఇచ్చిన సంభాషణ వినలేదను కుంటాను

(అంతరాయం)

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- ఇది అన్యాయం ఆ రోజు రామారావు అప్లికేషన్ ఇచ్చింది. ఆ రోజు సంబంధిత శాఖ నుండి వచ్చింది అక్కడ దేవ్దిల్స్ వున్నాయి

శ్రీ పి. రామచంద్రారెడ్డి - కలెక్టర్ గవర్నమెంట్‌కు వ్యాసారు మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు వ్యాసినట్లు మా దగ్గర రికార్డు లేదు.

Sri N. Chandrababu Naidu:- Is it not relevant?

Sri P. Ramachandra Reddy:- Relevant or not is a separate issue. Let us not create confusion. I don't know whether the hon. Member was sitting through out. We cannot give guarantee.

(Interruptions)

ఒక మెంబర్ మధ్యలో వచ్చి అడిగితే రిపిటేషన్ అవుతుందని అంటున్నాను. నాట్ ఫేర్. ఎందుకు అలా చేస్తారు. దయచేసి కూర్చోండి. చెబుతాను. If you want I can repeat, but this is not the way.

Sri N. Chandrababu Naidu:- He is hiding.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మేము మొదటే చెప్పినాము. గవర్నమెంట్ నుంచి 25 ఎకరాల వరకు లీజ్‌కు యివ్వమని ఆర్డరు వున్నది. మేము నామినేట్ చేయలేదు. మొదలు సెట్‌మెంట్‌లో చెప్పాను. నాకు వ్యతిరేకంగా అవుతుందని తెలిసి కూడా చెప్పాను. నాకు దాపరికం అనేది లేదు. నేను అన్నీ మీకు చెబుతాను అన్నాను. దానిని మరల హార్సింగ్ చేయవద్దు. మిత్రులు అడిగిన విషయంలో వేళ్ల అప్లికేషన్స్ తూ మెసింగ్ డిపార్ట్‌మెంట్ రాలేదని నేను చెప్పాను. డైరెక్ట్‌గా రెవిన్యూ సెక్రటరీకి వచ్చాయని చెప్పాను. మేము ఎంటర్‌టియిన్ చేసి ఫైల్‌లో వున్న అన్నిటికి ఆర్డర్స్ ఇచ్చినాము.

శ్రీ కె. విద్యాధరరావు:– 304లో సంతకాలు వున్నవాళ్లకు అవకాశం యివ్వండి. 2.30 ము.

Mr. Speaker:– When you asked me I gave one minute. Please take your seat.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అధ్యక్షా, ముందు బెంచీలలో వున్నవారే అసెంబ్లీ మెంబర్స్ అనుకుంటున్నారేమో నాకు తెలియదు. వెనుక బెంచీలలో వాళ్లకు స్పీకర్‌గారు అనుమతి యిచ్చినా కూడా మాట్లాడనివ్వకుండా చేయడం మంచి సంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను.

అనేక విషయాలు గౌరవమంత్రి రామచంద్రారెడ్డిగారు తెలిపారు. మేము కొత్తగా వచ్చిన వాళ్లం. బయట అనేక రాజకీయాలు వున్నాయి కానీ అసెంబ్లీలో కూడా ఈ రకమయిన దుర్మార్గమయిన విషయం వినడానికి చాలా బాధగా వుంది. రామచంద్రారెడ్డిగారు విషయాలు దాపరికం లేకుండా చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మీ ముఖ్య మంత్రిగారు ఆయన అల్లుడికి కన్నెషన్ యిచ్చారు, మీరు యిప్పుడు ఎందుకు గలాభా చేస్తారు అన్నదానికి వాస్తవంగా ఈనాడు భారతదేశంలో ఈరకంగా మొనాపలీస్ విపరీతంగా అయిపోయి, ధనవంతులు ఇంకా సంపన్నులు ఎందుకవుతున్నారనే విషయం, లాలూచీగా ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అడుగుజాడల్లోనే మేము కూడా పోతాము. ముఖ్యమంత్రి గారి కొడుకు పెట్టిన అప్లికేషన్ మీద మీరు ఎందుకు ఆబ్జెక్షన్ చేస్తున్నారు? అని అడగడం వింటే, ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని మొత్తం మీరంతా కలిసి పంచుకోవడం తప్ప మరొకటి కాదని నా విజ్ఞప్తి ఈ విషయంలో అనవసరంగా, ఈ రకంగా దేశాన్ని ఇంకా ఉన్న కొద్ది గొప్ప మంత్రుల కొడుకులు, అల్లుళ్లకు పంచడం అన్యాయం.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఈ హౌస్‌లో వేకర్ సెక్షన్స్ ప్రతినిధి కృష్ణయ్యగారు నేను కూడా స్పీకర్‌గా వున్నప్పుడు ఇండిపెండెంట్ సభ్యుడయిన ఆయనపట్ల చాలా కనికరం చూపేవాడను. ఆయన ఇండిపెండెంట్. ఆయనను హ్యూమిక్ట్ చేయడం భావ్యం. రామారావు గారి ప్రభుత్వం కానీ, ఇప్పుడు కానే ప్రతిపక్షంలో కూర్చొని మాకున్న అనుమానాల ప్రకారం ఎలిగేషన్స్ పెట్టి నిజాయితీ అయిపడ్డాక మానుకొని నిజాయితీని సపోర్ట్ చేశాము అన్నాము. వాళ్లు పంచుకున్నారు, మేమూ పంచుకుంటాము అనే ఉద్దేశ్యంతో అనలేదు. మాకు ఇన్ఫర్మేషన్ వస్తుంది. విచారణ కొరకు కమిటీ వేస్తే దానిమీద రికార్డ్ వస్తుంది.

కృష్ణయ్యగారికి ఇందులో ఏమీ లేదని చెబుతున్నాను. ఇందులో అనుమానపడవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ సిపాచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, రామచంద్రారెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ కల్చర్ అని అంటున్నారు. ఏ కాంగ్రెస్ కల్చర్ చెప్పండి. నేషనల్ కాంగ్రెసా, ఇందిరా కాంగ్రెసా లేక రెడ్డి కాంగ్రెసా? ఏ కాంగ్రెస్ కల్చరో చెప్పండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నేననేది ఇప్పుడు ప్రతిపక్షంలో వున్నవాళ్లు ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో వున్నవాళ్లు వున్నారు. రావి నారాయణరెడ్డిగారు, వెంకటేశ్వరరావుగారు, కొందరితో పడనివాళ్లు వుంటారు. సమయం వస్తే ఇన్ఫర్మేషన్ యిస్తారు. దానిని వెరిఫై చేసుకొని ఎంఫసైజ్ చేయకపోవడం, అది డెమొక్రటిక్ కల్చర్. అదే కాంగ్రెస్ కల్చర్. ఇక నన్ను వదిలిపేయండి అసలే డయాబిటీస్ వున్నవాడిని ఇప్పటికే చాలా టైమ్ అయింది. నన్ను అవస్థ పెట్టవద్దు.

శ్రీ బి. జనార్ధన్ (చెన్నూర్) - అధ్యక్షా, ఇంతకుముందు వచ్చిన అప్లికేషన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా వచ్చాయా? కాదా?

(ఇంటర్‌రప్షన్)

మిస్టర్ స్పీకర్:- మైక్ యిచ్చిన వారు మాట్లాడడం న్యాయం. ఇది మీ సమస్య కాదు. You please resume your seat. నేను ఎవరినీ మాట్లాడనన్నానో వాళ్లు మాట్లాడడం న్యాయం. మీరు మాట్లాడడం అన్యాయం. ఇది రూలింగ్.

శ్రీ బి. జనార్ధన్:- ఈ ల్యాండ్‌ను మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుండి ఏడ్చితే ఎలో చేశారో.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- చీఫ్ మినిష్టరుగారిని పిలిపించండి. I request the Hon'ble Speaker to call him. వారు వారికై ఏమీ చెప్పలేరు. చెప్పవలసిన చీఫ్ మినిష్టరుగారు చెప్పాలి.

(ఇంటరప్షన్)

Sri P. Ramachandra Reddy:- No. Sir, I do not advise it.

(Interruptions)

Mr. Speaker:- What is that? He may not come now. He will give reply whenever it is necessary.

Sri P.Ramachandra Reddy:- Let us maintain some tradition.

ఈ సబ్జెక్ట్‌లో ఇప్పుడు వున్న ముఖ్యమంత్రి పేరు ఇన్‌వాల్వ్ అయినప్పుడు వారు వచ్చి సమాధానం చెప్పే సంప్రదాయం లేదు. మేము దానిని అంగీకరించము.

శ్రీ బి. జనార్ధన్:– అధ్యక్షా, మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుండి కన్‌సెంట్ తీసుకున్నారా? లేదా? తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు? అధ్యక్షా, ఇప్పుడు అప్లికేషన్స్ గవర్నమెంట్ నుండి వచ్చాయి. వాళ్లు మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుండి కన్‌సెంట్ తీసుకోవాలి. ఎందుకు తీసుకోలేదని తమద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– వారు చెప్పిన దానికి నేను యిచ్చిన స్టేట్‌మెంట్‌లో చెప్పాను. మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు తిప్పి రిపోర్ట్ తీసుకోలేదు. ఈ ల్యాండ్ కలెక్టరుగారు వ్యవసాయానికి పనికిరాదనీ, మైనింగ్‌కు పనికివస్తుందనే చెప్పారు కాబట్టి జి.వో. నెం. 269.. ..

(ఇంటరప్ షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పలేక పోతున్నారు. చెప్పలేనని ఆయనే చెప్పారు. దయచేసి చీఫ్ మినిష్టర్‌గారిని పిలిపించండి.

Mr. Speaker:– He is not here. He is busy. He said he is not coming.

Sri P. Ramachandra Reddy:– Sir, I have nothing to say more than this. I leave it to the House.

(Interruption)

Mr.Speaker:– Please take your seats. It should not be like that. Mr. Madhava Reddy, your Deputy Leader is prepared to sit but not yourself. ఇప్పుడు మనం తీసుకునే సబ్జక్టు 4, 5, గంట లయినా తీసుకోవాలా లేక సాయంత్రం కూడా మీటింగ్ పెట్టాలా అని ఒకటి. మీటింగ్ వున్నా లేకున్నా ముఖ్యమంత్రిగారు రావాలి అని అందరూ లేవవలసిన అవసరం లేదు. జవాబు చెబుతారు. దానికి కూడా అందరూ లేచి ముఖ్యమంత్రి రావాలి అని అనవలసిన అవసరం లేదు.

(Interruptions)

I have called Mr. Chandrababu Naidu. But he has not spoken. Mr. Vidyadhara Rao and Mr. Vidyasagara Rao, there is no conflict. Better you decide. I have given opportunity to Mr. Vidyadhara Rao. Then it follows.

శ్రీ కె. విద్యాధరరావు – అధ్యక్షా, మిత్రులు వద్యాసాగరరావుగారు అడిగినప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ రెండు విషయాలు స్పష్టంగా చెప్పారు. 25 ఎకరాలు మైనింగ్ డిపార్టుమెంటు ముందు మమ్ములను అడిగింది అప్పుడు పి. రామారావు సంద ర్భంగా – 25 ఎకరాలు యిచ్చాము అన్నారు. ఈనాడు మైనింగ్ డిపార్టుమెంటును అడుగ లేదు. 14 (6) (1) ప్రకారం కూడా ల్యాండు సీలింగు యాక్టు ప్రకారము కూడ మైనింగ్ డిపార్టుమెంటుకు యిచ్చి లీజుకు యివ్వమని చెప్పే అధికారం మీకు వుంది గాని డైరక్టుగా లీజుకు యిచ్చే అధికారము మీకు లేదు అది విద్యాసాగరరావుగారు క్వశ్చన్ పోట్ చేసినప్పుడు మీరు అంగీకరించారు. 25 ఎకరాలకు అప్పుడు అడిగారు అందుకని 25 ఎకరాలు యిచ్చామన్నారు – మైనింగ్ డిపార్టుమెంటు – ఇవాళ మైనింగ్ డిపార్టు మెంటును అడగకుండా, ల్యాండు సీలింగు యాక్టు ప్రకారము మీకు డైరక్టుగా లీజుకు యిచ్చే అధికారము లేనప్పుడు మీరు ఏ రకంగా యిస్తారు?

Mr. Speaker:- That has already been asked.

శ్రీ కె. విద్యాధరరావు.– దానికి సమాధానం చెప్పలేదు. He has conceded that the Mining Department also asked 25 acres.

మిస్టర్ స్పీకర్:– ఇంతకన్నా రిప్లయి లేదని చెప్పారు. When they already answered it.....

శ్రీ కె. విద్యాధరరావు – 60 ఎకరాలు అధికారం లేకుండా నలుగురి పేర లీజు యిచ్చినట్లు మంత్రిగారు స్పష్టంగా అంగీకరించడం జరిగింది. దానికి, యింతకన్నా నేను చెప్పలేను అన్నారు దయచేసి ముఖ్యమంత్రిగారిని వచ్చి యీ డౌట్‌ను క్లియర్ చేయ మనండి. There is a stigma on the Chief Minister and on this Government. Therefore, let the Chief Minister come to the House and clarify. It will be more appropriate if the Hon'ble Chief Minister comes and answers because the Minister has conceded that he cannot again answer much more than this. ఇవాళ 60 ఎకరాలు యిచ్చారు, ఏవిధంగా యిచ్చారంటే యిచ్చాము అన్నారు రూలుకు వ్యతిరేకంగా యిచ్చినట్లు కూడ – లేగల్‌గా కూడ విద్యాసాగరరావుగారు పిన్ పాయింటు చేశారు – దానికి – తల వంచారు మినిష్టరు గారు

Mr. Speaker:- No. He has said that.....

Sri K. Vidyadhara Rao:- He has also said that the Mining Department has asked more than 25 acres. He has clearly said that he has no authority to give to particular persons on lease. Only the Government can vest the land with the Mining

Department and the mining department as per the priorities or as per the decisions of the Expert's Committee can lease out the land. మీరు ఎక్స్‌పర్ట్ కమిటీని వయలేట్ చేశారు, ల్యాండు సీలింగు యాక్టును వయలేట్ చేశారు. మైనింగ్ డిపార్ట్‌మెంటుకు తెలియకుండా – నో–మోటోగా, మీ రెవిన్యూ డిపార్ట్‌మెంటుకు అప్లయి చేశారని యిచ్చేశామని చెబుతున్నారు దేనికి సమాధానం లేదని అన్నారు ఇది న్యాయం కాదు. దయచేసి ముఖ్యమంత్రిగారిని పిలిపించండి ముఖ్యమంత్రి గారిని ఫర్దర్‌గా క్లారిఫై చేయమనండి ఎందుకంటే, వారికి సంబంధించిన శాఖ గాబట్టి ..

Mr. Speaker:- The Minister already said that nothing more is required than that. మినిష్టరుగారు దీనికి రిప్లయి యిస్తున్నారు గదా, రిప్లయి అయితే కావాలి గదా మినిష్టరు దగ్గర నుండి . మిస్టర్ విద్యాధర్, మీరు మాట్లాడితిరి, కూర్చుంటిరి. నేను అడిగిన దానికి చెప్పడం లేదు Minister should reply for you. Should not he reply then? మీరు వినకపోతే రిప్లయి ఎట్లా వస్తుంది?

శ్రీ కె విద్యాధరరావు – మంత్రిగారు, నేను చెప్పలేను అని చెప్పారు

మిస్టర్ స్పీకర్ – వారు వచ్చేది లేదని చెప్పారు.

శ్రీ సిపాచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, మీరు యీ సమస్య మీద పరిష్కార మార్గం కొరకు అన్వేషిస్తున్నారు అందుకు మేము చాలా ధన్యవాదాలు చెబుతున్నాము మంత్రిగారు నిస్సహాయతను ప్రకటించారు – నేను డయబిటిక్ పేషంటును, నాతో యిక కాదు జవాబు చెప్పడానికి అని – వారి ఆరోగ్యం కూడ మనము కాపాడుకోవలసిన అవసరం వుంది కాబట్టి ముఖ్యమంత్రి గారిని.. .

Mr.Speaker:- At least, you must thank me. నేను పరిష్కారమార్గం చూస్తున్నాను యింత టైము యిచ్చి.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు రావడం చాలా అవసరం ఎందుకంటే యీ సమస్య మీద ప్రతిపక్ష సభ్యులందరము కలిసికట్టుగా చెబుతున్నాము ప్రజలకు యీ అవినీతికరమైనటువంటి చర్యలు చాలా స్పష్టముగా నగ్నంగా కనబడుతున్నాయి ఎక్కడైనా ఒక దగ్గర మేము వత్తిడి తేసుకువచ్చి దీనిని ఉపసంహరింపుకునే విధంగా మేము ప్రవర్తించకపోతే మమ్ములను ప్రజలు క్షమించరు ఇది పూర్తిగా నగ్నంగా బయటపడి పోయింది కాబట్టి మాకు ఏదో కోడ్ ఆఫ్ కాండక్ట్, ప్రవర్తనా నియమావళి అని పెట్టి, మీ యిష్టం వచ్చినట్లు చేస్తే మేము వూరుకోవడానికి సిద్ధంగా లేము. అధ్యక్షా, మీ అధికారాన్ని వుపయోగించి ముఖ్యమంత్రి గారిని రప్పించండి, వారితో జవాబు ఇప్పించండి లేకపోతే మేము ప్రజాస్వామ్య పద్ధతిలో మిగతా ఏ కార్యక్రమము

లేకుండా చేయవలసినటువంటి పరిస్థితి మాకు ఏర్పడుతుంది. దానిని మీరు క్షమించాలి. ఈ కార్యక్రమాలను స్థంభింప చేయకపోతే యీ ప్రభుత్వానికి బుద్ధిరాదు.

(ఇంటరప్షన్స్)

ఇంత నగ్నంగా జరుగుతుంటే – శిశుపాలుడికి అయినా 100 తప్పులు మించినవి గాని యిక్కడ 1000 దాటిపోయినవి – యింకా వూరుకుంటే లాభం లేదు. విపరీతమైనటువంటి పరిస్థితి ఏర్పడింది. నగ్నంగా బయట పడింది యీ చర్చల ద్వారా – చదువుకుంటే మారుమూల ప్రాంతాలలో వున్న గ్రామ ప్రజలకు కూడ స్పష్టం అవుతుంది. ఇందులో అవినీతి కార్యక్రమము వుంది. కోట్లాది రూపాయలు దుర్వినియోగము చేయడానికి యీ ప్రభుత్వం సిద్ధం అయింది. దీనిని మేము ఆపదలచుకున్నాము. దయచేసి మీరు యిన్ ది యింటరెస్ట్ ఆఫ్ ది లెజిస్లేచర్, దీనిని సక్రమంగా నడపడానికి, రేపటి నుండి కార్యక్రమాలు సక్రమంగా నడవాలంటే మీరు వెంటనే ముఖ్యమంత్రిగారిని రప్పించండి. వారిచేత జి.ఓ.ను ఉపసంహరింపజేయండి. ఈ లోపుకు తేసుకున్న ల్యాండు విషయము డిపార్టుమెంటుకు పంపించి ప్రియారిటీ ప్రకారముగా యిప్పించండి యీ సమస్య పరిష్కారం అవుతుంది, లేకపోతే మీరు మమ్ములను క్షమించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- You must hear me also.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, వారు ఛైర్‌ను బెండ్ చేస్తున్నారు.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- Sir, action deserves to be taken against him. ఛైర్‌ను బెండ్ చేస్తున్నారనే పదం వాడడం, అలా మాట్లాడడం మంచిది కాదు. He must withdraw those words.

Mr. Speaker:- That will be again time killing. When you said it you must also hear me. ఇప్పుడు మంత్రిగారు చెప్పారు, He is authorised to say. ముఖ్యమంత్రిగారు లేరు. ముఖ్యమంత్రిగారిని రప్పించకుండా, ఒకవేళ వారు విత్‌డ్రా చేయకుంటే... అన్నారు మీ స్పీచ్‌లో – మరి విత్‌డ్రా చేసేది చేయనిది అనేది మీకు గాని... ముఖ్యమంత్రిగారు రావాలంటున్నారు మీరు; విత్‌డ్రా చేయడం చేయకపోవడం కాదు.. మీకు.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు.– విత్‌డ్రా చేసుకున్నా ఫర్వాలేదు, మీరు డైరక్షన్ యిచ్చినా ఫర్వాలేదు.

మిస్టర్ స్పీకర్:– వారు రాకున్నా మీకు ఎంతో టైము యిచ్చి క్లారిఫికేషన్ను అడిగి డానికి అవకాశం యిచ్చాను. స్థంభించడం అసెంబ్లీని కాదు... మీరు ఏమి చేస్తారని

కాదు, అసెంబ్లీని స్థంభింపజేయడం హౌస్‌సీజరు కాదు ఎందుకంటే అసెంబ్లీ హౌస్‌సీజర్ అసెంబ్లీదే.....

(ఇంటరప్షన్స్)

నేను మాట్లాడుతున్నప్పుడు వినే ఓపిక లేకపోతే నేను ఏమి చేయాలి? ఇప్పుడు వారి మీ ఏమి యాక్షనో మీ మీద అదే యాక్షను.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, సభను స్థంభింప చేసేది సదుద్దేశముతో ప్రభుత్వాన్ని వంచడానికి, అవినీతి కార్యక్రమాలను బయటపెట్టడానికి, కనీసం యి ప్రభుత్వాన్ని రక్షించడానికి – 5 సంవత్సరాలపాటు వుండడానికి ప్రజలు వారిని ఎన్నుకున్నార ఆ అయిదు సంవత్సరాలు మీరు పరిపాలన చేయండి అని చెప్పడానికి మేము అంటున్నాము గాని అప్రజాస్వామిక పద్ధతుల్లో మేము స్థంభింపజేయడానికి సిద్ధం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:– అసెంబ్లీ హౌస్‌సీడింగ్స్‌ను స్థంభింపజేయడం కాదు, మీరు ఏమి చేయాలో చేస్తారు, మీకు చెప్పే వాడిని కాదు.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– మీరు చేస్తే అయిపోతుంది.....

మిస్టర్ స్పీకర్:– నేను చేయడం కాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానము చెప్పరు, ఎందుకంటే ఆయన పేరు దీనిలో వుంది, ఆయన కుమారుడు ల్లెసెన్సు కొరకు అప్లికేషను యిచ్చాడు. సాంప్రదాయం కాదు, అట్లా ఎన్నడూ జరుగలేదు. నెంబరు 2. ఈ జి.వో.ను విత్‌డ్రా చేయము, ఇంకేమి మాట్లాడేది మాట్లాడండి.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- The reply has come. Mr. Vidyasagar, the reply has already come.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు – మంత్రిగారు జి.ఓ.ను విత్‌డ్రా చేయము అనే పద్ధతి మంచి పద్ధతి కాదు – మా పార్టీ ప్రయోజనాల కొరకు కాదు, అన్ని పార్టీలవారము కలిసి చేస్తున్నాము, వారు కూడ కలిస్తే మంచిది. ఆ వైపున కూడ చాలా మంది వుండవచ్చు మా వైపు వుండాలనుకునే వారు...

Mr. Speaker:- This is 304. Please take your seat. This has already been discussed for not less than three hours.-You please hear me.

 రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు. ఆక్టోపాలిష్ గ్యాస్నెట్ కంపెనీకి ప్రభుత్వ [illegible] కేటాయించుటను గూర్చి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా ఈ ప్రభుత్వం యొక్క అవినీతి కార్యక్రమాలను వారు అంగీకరిస్తున్నారు. రూల్సును ఉల్లంఘించి చేసినట్లుగా వారు అంగీకరిస్తున్నారు వారి సమాధానములో....

Sri P. Ramachandra Reddy:- Sir, I take a serious objection. నన్ను మిస్కోట్ చేస్తున్నారు చాలా సందర్భాలలో - నాకు యింటరప్ట్ అయ్యే అలవాటు లేదు కనీ నన్ను మిస్కోట్ చేయకండి. టేప్ రికార్డరు వుంది, రిపోర్టర్సు వ్రాస్తున్నారు - నేను ఏమి అన్నానో అందరిముందు అన్నాను [illegible] నుండి ఒక సారాంశం తీసి మీకు అనుకూలంగా కోట్ చేసి నన్ను బ్లేమ్ పెట్టకండి

శ్రీ కె. విద్యాధరరావు:- వారు అంగీకరించారు - 14(6)(1) ప్రకారము మీకు అధికారం లేదు - మెమొరాండం పేపర్సులోనుంచి 25 ఎకరాలు తీసివేయడం జరిగింది....

Sri P. Ramachandra Reddy:- You have received sufficient answer. Let me tell. You also do not know. We have given an elaborate and sufficient answer. What I said is true and what I said is on the basis of the record.

Sri D.K. Samarasimha Reddy:- One appeal through you to all the Members, Sir.

Mr. Speaker:- The answer has come. Nothing more than that is required. అనేది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, రూలు 304 క్రింద గౌరవ సభ్యులు ఒక అంశం సభలో లేవనెత్తారు. వివరంగా వారి అభిప్రాయాలన్నింటిని ఎంత చెప్పాలో అంత చెప్పారు. We are not coming in the way. ఇటువైపునుండి దానికి మంత్రి గారు జవాబు చెప్పారు. వారు అడిగిన సప్లిమెంటరీస్‌కు జవాబు చెప్పారు. All right. You cannot expect the Minister to answer to your satisfaction for every question whatever you put. Let me say. Whatever it is - every thing will go to the Press. Let us leave it to the people. We have supplied our answer. There is nothing more to add. If you go on insisting upon to say that he must come, there is no end for it. My appeal to the Hon'ble Members is, let us leave it there. Let us leave it to the people. That is all.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము ఒప్పుకుంటాము. వారు ఒకవేళ మేము చెప్పే సమాధానం చెప్పాము, మేము జి.ఓ. విత్‌డ్రా చేసుకోము అంటున్నాము, మేము ఏమి చేసినా కూడా చెప్పుకుంటాం అంటే మాకేమి లేదు. నేను బట్టలు విప్పుకొని తిరుగుతాను అంటే law is there to arrest him. You are not supposed to do. You are not allowed to do it.

Sri A. Madhava Reddy:- Mr. Speaker, Sir...

Mr. Speaker:- We have discussed it for three hours. Is that the way? Action has to be taken against you. The trouble is you do not hear me. We have discussed it for 3 hours. 2.50 మ.

(ఇంటరప్షన్స్)

మూడు గంటలు డిస్కషను అయింది, ఎలాబరేట్ ఆన్సర్ వచ్చింది. అంతకన్నా ఎక్కువ ఆన్సరు రాదు.

(ఇంటరప్షన్స్)

భగవంతుడు వినడానికి రెండు చెవులు ఇచ్చాడు, మాట్లాడడానికి నోరు ఇచ్చాడు. ఇంతకన్నా నాకు రిప్లయి లేదని మంత్రిగారు చెప్పారు. నేను అది కూడా విన్నాను. మీరు అది వినకుండా ఉంటే ఎలాగా మీరు ఎన్ని అడిగినా రిప్లయి మాత్రం ఇంతే, ఇంతకన్నా ఎక్కువ లేదు, ఆయన ఆన్సరు ఇచ్చేది లేదని మంత్రిగారు చెప్పారు. I cannot compel the Government also. మీరు ఏమిటీ ఇప్పుడైనా దానిని క్లోజు చేద్దాము Let us close it. Let us go to the next subject.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు కంప్లీట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- కంప్లీట్ చేసారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మేము అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాలేదు

Mr. Speaker:- You cannot expect more than that.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి.- అధ్యక్షా, అది ఎలాగుందంటే - They wanted to call 'black colour' as 'white colour' మీరు బ్లాక్ అని ఒప్పుకునే వరకు మేము ఒప్పుకోము, అది జరగాల్సిందే అంటే Where is the end? We will say it is only 'white'.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు.- అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:- నేను కూడా అంటున్నాను. అంతకన్నా జవాబు రాదు, వచ్చేది లేదు. మళ్లీ మీరు మాట్లాడతానని అంటే చివరకు ఇంకొకరికి ఛాన్సు ఇచ్చాను

శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ 15.5.1991వ తేదీన ఒక లెటరు, 28.6.1991వ తేదీన ఒక లెటరు - రెండు లెటర్సు వ్రాసారు. 28.6.1991వ తేదీన వ్రాసిన లెటరులో 100 అప్లికేషన్సు మా దగ్గర

పెండింగులో ఉన్నాయి, మీరు ఏమైనా ఇచ్చేది ఉంటే మా మైనింగు డిపార్టుమెంటుకు ఇవ్వండి, మేము ప్రయారిటీ ప్రకారం ఇస్తామని క్లియర్‌గా చెప్పారు. ఇదే విషయం మీరు డైరక్టర్ ఆఫ్ మైన్సు అండ్ జియాలజీని క్లారిఫికేషను అడిగితే 28-6-1991వ తేదీన ఆయన మీకు లెటరు వ్రాసారు. దానిలో ఆయన ఏమీ అన్నారంటే మా దగ్గర 100 అప్లికేషన్సు ఉన్నాయి, మీరు ఆ నలుగురికి ఇచ్చేందుకు వీలుపడదు, మీరు మాకు ఆ లాండు సరండరు చేయండి, మేము ప్రయారిటీనిబట్టి ఇస్తామని వ్రాసారు. ఆ లెటరు వ్రాసిన తరువాతనే మీరు వారికి లీజుకు ఇచ్చారు. ఇది ఇంపోర్టెంట్, ఇల్లీగల్. కర్నాటక అసెంబ్లీలో రెండు రోజులు కంటిన్యువస్‌గా యాజిటేషను జరిగింది. అప్పుడు అక్కడ ముఖ్య మంత్రిగారు దీనికి సంబంధించిన జి.ఓ.ను విత్ డ్రా చేసుకున్నారు. ఇది రెండు రోజుల ముందు జరిగింది. అక్కడి ప్రతిపక్షం అంతా రెండు రోజుల కర్నాటక అసెంబ్లీని స్తంభింపజేసింది. అది మూడండి, సిన్నటి పేపర్లలో వచ్చింది. Karnataka Government has withdrawn. ఇక్కడ ఇది 6 వేల కోట్లకు సంబంధించిన అంశం కనుక ఆ జి.ఓ. విత్ డ్రా చేసుకునేవరకు మేము మాత్రం ఒప్పుకునేది లేదు. ప్రజలు మమ్ములను ఇక్కడికి ప్రతిపక్షంగా పంపించారు. ఈ ప్రభుత్వం చేసే అవకతవకలను ప్రజలకు తెలియచేయుటకు, కంట్రోలుచేయుటకు మేము ఇక్కడ ప్రతిపక్షంగా ఉన్నాము. We are elected by the people to control you. మీరు చేసే తప్పులను ఇక్కడ మేము కంట్రోలు చేయాలి. అందువల్ల మేము ఆ జి.ఓ విత్ డ్రా చేయనిదే ఒప్పుకునేది లేదు. ఇది ఇల్లీగల్. ముఖ్యమంత్రికి అశ్రితపక్షపాతం చూపించారు కాబట్టి ముఖ్యమంత్రి కొడుకుకు ఫేవర్ చూపించారు కాబట్టి తప్పకుండా ఆ జి.ఓ.ను విత్ డ్రా చేసుకోవలసిందే. అప్పటివరకు మేము మాత్రం ఇది వదలిపెట్టం. శ్రీ రామచంద్రారెడ్డిగారు ఎన్నో నీతులు చెబుతున్నారు. ఆయన అడ్వకేటుగా 30 సంవత్సరాలు చేసాననీ చెప్పారు, చాలా సంతోషం. గొప్పవని చేసారు. కాని దీనిలో ఉండే నేకెడ్ ఇల్లీగాలిటీ మీకు అగుపించ లేదంటే అది ఈ సభయొక్క దురదృష్టం అని మనవిచేస్తున్నాను. అది ప్రజలయొక్క దురదృష్టం. ఇంత డైరక్టుగా ముఖ్యమంత్రి కొడుకులకు, ముఖ్యమంత్రి బంధువులకు, ఒకే జిల్లాకు చెందినవారికి, ఒకే గ్రామానికి చెందిన వారికి దాదాపు 6 వేల కోట్ల రూపాయల గ్రానేట్‌ను ఇచ్చి ఈ విధంగా వేకెడ్‌గా కరప్షనుకు ఈ ప్రభుత్వం పాల్పడుతున్నది.

Mr. Speaker:- You are telling the same thing. You cannot go more than that.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:– టెలిఫోన్సు మీద శ్రీ ఎన్.టి. రామారావుగారు ఇదే సభలో చేసారు. శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పారు శ్రీ ఎన్.టి రామారావుగారు ఇట్లాగే ఆవేశంతో చెప్పారు, హౌసు కమిటీ వేసారని – చెప్పి చెప్పారు, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు హౌసుకు రావాలి వారు సమాధానం చెప్పాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– పాయింటు ఆఫ్ ఆర్డరు. ఈ హౌసు టైము కన్నా ఎక్స్‌టెండు కావాలంటే హౌసు సమ్మతి అవసరం. మీరు హౌసు ఇవీనియన్ తీసుకొని

కంటిన్యూ చేద్దామని లేకపోతే హౌసును ఎడ్జర్న్ చేయాలి. ఇది ఎంతసేపు చర్చిస్తాము అని అడుగుతున్నాను. I am only referring to the Rules. Neither the Opposition nor the treasury benches have no right to continue the business after 1.30, unless the House consents.... 304 matter has taken so much time....

(Interruptions)

Mr. Speaker:- Let all the Members resume their seats. I do not allow them to interfere....

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారికి అసహనం రావచ్చు, అందరికీ ఇబ్బందులు ఉండవచ్చు. మొన్న 3–20 నిముషముల వరకు కూర్చున్నాము. ఎవరి పర్మిషను తీసుకొని కూర్చున్నాము, మీ పర్మిషనుతో కూర్చున్నాము.

మిస్టర్ స్పీకర్:– అది సెకండరీ. ఇప్పుడు ఈ సబ్జక్టు మీద ఇంతకన్నా ఎక్కువ ఆన్సరు వచ్చేది లేదు, ముఖ్యమంత్రిగారు వచ్చి చెప్పేది లేదు, ఇంతకన్నా ఎక్కువ ఆన్సరు లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, వారు వచ్చినా ఏమీ చెప్పేది లేదని మీరు చెప్పడం సరైనది కాదు. నాకు తెలిసినంతవరకు wisdom will prevail upon him..... మా రీజను విన్న తరువాత ఏమైనా చెబుతారేమో అని మా ఆశ. క్లోజ్డ్ మైండుతో మనం ముందే మాట్లాడుకున్నామా? Nothing will come.

(Interruptions)

Mr. Speaker:- I have given ample time.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీరు టైము ఇచ్చినందుకు అభివందనములు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ముఖ్యమంత్రిగారు వచ్చేది లేదు, ఆయన ఇంతకన్నా ఆన్సరు లేదన్నప్పుడు ఈ విధంగా చేయడం మంచిది కాదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మాకు కావలసింది – సమస్య పరిష్కారం కావాలని కోరుతున్నాము.

Mr. Speaker:- No withdrawal of the G.O., they said. They have given the answer.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇంతకన్నా సమాధానం ఏం చెప్పలేమని చెప్పేది – ఆయనతో ఫైనల్ అని మేము అనుకోవడం లేదు. మా రీజన్ కూడా వింటే ముఖ్యమంత్రిగారు చెబారేమో, మేము చెప్పేది విన్నతరువాత ఏమైనా చెబుతారేమోనని మా కోరిక. కాదు, మేము క్లోజ్డ్ మైండుతో ఉన్నామని అంటే అది వేరే విషయం.

Sri P. Ramachandra Reddy:- I will not suggest that the Chief Minister to come here, because his name is taken. His son is involved and so no debate on that....

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇప్పుడు సభను ఎడ్జర్న్ చేయడానికి ఒక సొల్యూషను ఉంది. మాకు మెజారిటీ ఉంది కనుక ఓటింగు తీసుకోవాలని శ్రీ రామచంద్రా రెడ్డిగారు అంటున్నారు. అది మంచి పద్ధతి కాదు. వారు ఇచ్చినటువంటి జి.ఓ.లో పాయింట్ 11 లో ఉంది. మెన్నున్న డిపార్ట్మెంటువారు లెటరు వ్రాసారు. అది ఇవ్వడానికి వీలులేదని వ్రాసారు. ఈ జి.ఓ.ను వారు సమర్థిస్తున్నారు. ఈ జి.ఓ.ను వీళ్ళు డ్రా చేయడానికి వీలులేదని అంటున్నారు. కాని మంత్రిగారు 11వ పాయింటులో మెన్నున్న డిపార్ట్మెంటువారు ఏదైతే విషయం చెప్పారో ఆ విషయం నాకు తెలియదని అన్నారు. కనుక అది తెలుసుకొనడానికి మీరు హౌసును ఎడ్జర్న్ చేయండి, మళ్ళీ చర్చించుకుందాము.

(Interruptions)

Sri P. Ramachandra Reddy:- We are not going to discuss on this any further.

Sri N. Chandrababu Naidu:- Why?

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మెన్నింగు డిపార్ట్మెంటువారు క్లియర్గా చెప్పారు. నాయనా, మీరు లీజుకు ఇవ్వడానికి వీలులేదని. లీజు ఇవ్వడానికి వీలులేదని మీకు వ్రాసిన లెటరుయొక్క పర్పిక్యులర్స్ మీకు తెలియదని అన్నారు. మెన్నింగు డిపార్ట్మెంటువారు స్పష్టంగా వ్రాసారు. మీరు లీజు ఇవ్వడానికి వీలులేదు. ఇది మా డిపార్ట్మెంటుకు సంబంధించిన విషయం, ఈ నలుగురు వ్యక్తులకు మీరు ఇవ్వడానికి వీలులేదని స్పష్టంగా కరస్పాన్డెన్సు ఉంది. ఆ కరస్పాన్డెన్సు మీ దగ్గర లేదని అంటున్నారు.

Sri P. Ramachandra Reddy:- Do not repeat what I have not quoted.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఒకవేళ మంత్రిగారి దగ్గర ఉంటే చెప్పమనండి. దానికి సమాధానం చెప్పలేరు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– దీనిని పొలిటికలైజ్ చేసారు, దీనికి నిర్ణయం అనేది ఉండదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పొలిటికలైజ్ కాదు సర్. తెలుగుదేశం హయాంలో జరిగితే అది కాన్సిలు చేయండి, ఇదీ కాన్సిలు చేయండి, ఆ విషయం గురించి మేము

ఆలోచించడం లేదు. మీరు సరైన పరిపాలన ఇవ్వాలని సజెస్టు చేస్తున్నాము. మేము ఆ ప్రభుత్వాన్ని ఈ ప్రభుత్వాన్ని సపోర్టు చేయడం కాదు. అందులో తప్పు ఉంటే అది కొన్సిలు చేయండి. దేనిమీద అయితే మీరు ఆధారపడుతున్నారో అది ఇరెగ్యులర్‌గా ఉంది, దానిని సబ్‌లీజుకు ఇచ్చారు అంటే దానిని కొన్సిలు చేయండి.

Mr. Speaker:- You cannot get more than that.

(Interruptions)

I have given sufficient time. అంతకన్నా ఏమి వస్తుందండి. అంతకన్నా రాదండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ముఖ్యమంత్రిగారిని పిలిపించి క్లారిఫై చేయిస్తామని చెప్పినారు.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారిని నేను పిలిచిస్తాను అని అనలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రామచంద్రారెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు. మైనింగు డిపార్టుమెంటునుంచి వచ్చిన లెటరు సంగతితనకు తెలియదని చాలా ఇగ్నోరెంట్‌గా ప్లీడ్ చేసారు. He has stated like that. ఆ విషయం తెలియకుండా నిండు సభలో జి.ఓ.ను సమర్థించుకున్నారు. సమరసింహారెడ్డిగారూ సమర్థిస్తూ ఉన్నారు.

Mr. Speaker:- "More than that, no answer". He has stated that. Now, the remaining notices under Rule 304 and 74 are postponed. All the Powers that are to be placed on the Table are deemed to have been laid on the Table. నేను యిప్పటికే చాలా టైము యిచ్చాను. సి.యం.గారు వచ్చేది కాదు. పది సార్లు చెప్పినా వినకుంటే నేను ఏమి చేస్తాను.

(తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు ముఖ్యమంత్రిగారు
సభకు రావాలి అని కేకలు వేశారు)

(Interruptions)

Mr. Speaker:- I have given ample time. నాలాసార్లు అవకాశం ఇచ్చాను. మీ లీడరు చెప్పినా కూడా మీరు కూర్చోవడం లేదు. మీరు ఏమి మాట్లాడుతున్నారో.... You cannot get much more than that....

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- రిఫరెన్సు నెంబరు 11లో డైరక్టరు ఆఫ్ మైన్స్ రెండు లెటర్సు వ్రాశారు. లెటర్సులో ఎవరికి ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు. ఆ లెటర్సును మినిష్టరు డిస్‌ప్యూట్ చేయడం లేదు. Let the Minister dispute the letter.

విషయము: ఆక్టోపాలిష్ గ్రానైట్ కంపెనీకి ప్రభుత్వ భూమిని కౌలుకు కేటాయించుటను గూర్చి.

మిస్టర్ స్పీకర్:- వారు డిస్ప్యూట్ చేస్తే అయిపోయినట్లేనా? యిక మీరు మాట్లాడరా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయన యింతవరకు జవాబు చెప్పలేదు ఆ లెటర్సు మీద. విద్యాసాగరరావుగారు, ముద్దుకృష్ణమనాయుడుగారు.....

(Interruptions)

Mr. Speaker:- If you get the answer, is it sufficient?

Sri K. Vidyadhara Rao:- Sir,

(Interruptions)

Sri P. Ramachandra Reddy:- I have placed all the facts before you.

(Interruptions)

I have put before the House all the facts. Nothing to add.

(Continuous Interruptions from the Opposition Benches)

I know the people.

(Interruptions and Shouts from the Opposition Benches)

Do not threat. మీరుభయపెడితే ఎవరు భయపడరు ఇక్కడ. What all I wanted to say, I have said. Do not mis-quote me. I am not prepared to say anything or add. What all I say is do not mis-quote me.

(Continuous Interruptions and Shouts from Opposition)

This is fascism. It should be stopped. This is clear fascism. It is not the way in the House.....

(Interruptions)

I request the Chair to adjourn the House.

సభా సమక్షములో వుంచిన పత్రము

Re: Copy of the Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1988-89.

Copy of the Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1988-89, as required under sub-section (1) of Section 75 of the Electricity (Supply) Act, 1948.

Mr. Speaker:- The House adjourned to meet again at 8.30 a.m. tomorrow, Thursday, the 5th September, 1991.

(The House, then adjourned at 3.05 P.M. till 8.30 A.M. on Thursday, the 5th September, 1991.)